గ్రామీణాభివృద్ధి

ఎం.ఏ. అర్థశాస్త్రం, రెండవ సంవత్సరం

సెమిస్టర్-III, పేపరు-V (B)

పాఠ్య రచయితలు

డా॥ వై. ఇందిరా కుమారి,
ఎం.ఏ., పిహెచ్.డి.
రీడర్ మరియు శాఖాధ్యక్షులు
అర్థశాస్త్ర విభాగము,
మేరిస్ స్టెల్లా కళాశాల, విజయవాడ.

శ్రీమతి ఎస్. సుబ్బలక్ష్మి
ఎం.ఏ., ఎం.ఫిల్.
అర్థశాస్త్ర విభాగము,
మేరిస్ స్టెల్లా కళాశాల, విజయవాడ.

డా॥ షేక్ అమీర్,
ఎం.ఏ., ఎం.ఫిల్., పిహెచ్.డి.
అకడమిక్ కౌన్సిలర్,
దూరవిద్య కేంద్రము,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్, గుంటూరు.

డా॥ నంబూరు బాబు,
ఎం.ఏ., ఎం.ఎస్.డబ్ల్యు., ఎం.ఫిల్., పిహెచ్.డి., పి.డి.ఎఫ్.
అధ్యాపకులు
అర్థశాస్త్ర విభాగము,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్, గుంటూరు.

డా॥ పందిటి శాంసన్,
ఎం.ఏ., ఎం.బి.ఏ., పిహెచ్.డి.
అధ్యాపకులు
అర్థశాస్త్ర విభాగము,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్, గుంటూరు.

సంపాదకులు

ప్రొఫెసర్ కడిమి మధుబాబు,
ఎం.ఏ., ఎం.ఫిల్., పిహెచ్.డి.
విభాగాధిపతి
అర్థశాస్త్ర విభాగము,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్, గుంటూరు.

డైరక్టర్

డా॥ నాగరాజు బట్టు,
ఎం.హెచ్.ఆర్.ఎం., ఎం.బి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.ఏ. (సై.), ఎం.ఏ (సో.), ఎం.ఇడి., ఎం.ఫిల్., పిహెచ్.డి.

దూర విద్యా కేంద్రము

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్-522 510.

ఫోన్ నెం.: 0863-2346208, 0863-2346222, 0863-2346259 (స్టడీ మెటీరియల్)

వెబ్‌సైట్: www.anucde.info ఇ-మెయిల్: anucdedirector@gmail.com

ఎం.ఏ. అర్థశాస్త్రము -గ్రామీణాభివృద్ధి

First Edition: 2023

No. of Copies:

© Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of **M.A. ECONOMICS - RURAL DEVELOPMENT**, Semester III, Centre for Distance Education, Acharya Nagarjuna University and this book is mean for limited circulation only.

Published by:

Dr. NAGARAJU BATTU

Director

Centre for Distance Education

Acharya Nagarjuna University

Printed at:

ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAACచే గ్రేడ్ 'A'ను సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పీజి స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో 2003–04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తిస్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు ఈ దూర విద్యాకేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్సి., పీజీ స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్సి., ఎం.సి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.బి.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా జీవన నైపుణ్యాలు అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు సులభంగాను, సరళంగాను విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకునేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైనవారు ఇచ్చే సలహాలు, సూచనలు, సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలు గ్రహించి మున్ముందు మరింత నిర్దిష్టంగా అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, అభివృద్ధి కోసం సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే కాక చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వార దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూరవిద్యాకేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని అకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూర విద్యాకేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కోఆర్డినేటర్లకు, అకడమిక్ కౌన్సిలర్‌లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

ప్రొఫెసర్. పి. రాజశేఖర్

ఉపకులపతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

సిలబస్

ఎం.ఏ. అర్థశాస్త్రము

సెమిస్టర్-III, పేపరు-V (B)

306EC21- గ్రామీణాభివృద్ధి

Module I:

Development, Meaning Basic elements and objectives Rural Development; meaning, objectives, scope and importance of rural development. Approaches, Gandhian approach; Community Development Approach, Sectoral Approach; Participatory Development approach.

Module II:

Agriculture and Rural Development- Share of agriculture in the national income- Agriculture as a source of livelihood and employment- Agriculture as a source of raw materials, capital for development, manpower, Agriculture Development Programmes; objective, target group, strategies and evaluation of Intensive Agriculture Development Progremme(IADP), Intensive Agriculture Area Programme(IAAP) and High Yield Variety Programme(Green revolution,

Module III:

Alleviation of rural poverty: Meaning,concept, measurement of poverty, causes and consequences, Poverty eradication programmes: objectives, activities and target group, evaluation of PDS, Swarna Jayanthi Grama Swarajgar Yogana, National Rural Employment Guaranty Scheme. Self Helf Groups(SHG) as a community organization- structure and functions of SHG- performance of SHG in Andhra Pradesh

Module IV:

Cooperatives and rural development -meaning and principles of cooperation, Objectives, functions, structure and performance of rural credit and non-credit. Rural Development programmes in Andhra Pradesh.

Model V:

Administration of rural development in India- administrative structure for rural development in Andhra Pradesh- District rural Development Agency (DRDA): Structure and functions; Panchayat Raj Institutions (PRI); Structure and functions; Non Governmental Organization(NGO); Meaning and functions.

READING LIST:

1) **B.P. Tyagi:** Agricultural Economics and Rural Development.
2) **G.R. Madan:** India's Developing Villages.
3) **Katar Singh:** Rural Development.

4) **K.V. Reddy:** Agriculture and Rural Development, Himalaya Publishing House.

5) **J.S. Brara:** The Political Economy of Rural Development.

6) **Desai, Vasant:** A Study of Rural Economics, Mumbai, Himalaya Publishing House, First Edn., 1983.

7) **Desai, A.R.:** Rural Sociology in India, Mumbai, Popular Prakashan, 5th Edn., 1978.

8) **Dhingra, I.C.:** Rural Economics, New Delhi, Sultan Chand & Sons Publishers, 1984.

9) **Hanumantha Rao C.H.:** Agricultural Production and Returns in India, Institute of Economic Growth, Delhi, Asia Publishing House, 1965.

10) **Myrdal, Gunnar:** Asian Drama - An Enquiry into the Poverty of Nations, Vol.II, London. The Penguin Press, 1968.

11) **Shah C.H.:** Agricultural Development of India - Policy and Problems, Mumbai, Orient Longman, 1979.

12) **Srinivas, M.N.:** India's Villages, Mumbai, Media Promoters and Publishers Pvt. Ltd., 2nd Edn., 1978.

13) **Subramaniam, C.:** "Strategy for Integrated Rural Development, Community Development and Panchayat Raj Digest", April 8, 1977.

విషయ సూచిక

గ్రామీణాభివృద్ధి

సంఖ్య	పాఠం	పుట
1.	గ్రామీణాభివృద్ధి-పరిధి-ఆవశ్యకత	1.1 - 1.8
2.	గ్రామీణాభివృద్ధి పరిచయం	2.1 - 2.10
3.	మహాత్మాగాంధీ నమూనా	3.1 - 3.6
4.	సమాజ అభివృద్ధి విధానం	4.1 - 4.10
5.	జాతీయ ఆదాయంలో వ్యవసాయం వాటా	5.1 - 5.10
6.	జీవనోపాధి మరియు ఉద్యోగిత	6.1 - 6.11
7.	వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు	7.1 - 7.16
8.	హరిత విప్లవం	8.1 - 8.14
9.	పేదరికం-కారణాలు-పరిమాణం-గ్రామీణాభివృద్ధిలో పేదరిక నిర్మూలనా పధకం	9.1 - 9.16
10.	ప్రజా పంపిణీ వ్యవస్థ	10.1 - 10.14
11.	స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన	11.1 - 11.11
12.	జాతీయ గ్రామీణ ఉపాధి హామి పధకం	12.1-12.12
13.	స్వయం సహాయక సంఘాలు	13.1-13.18
14.	గ్రామీణాభివృద్ధిలో సహకార సంస్థలు	14.1-14.10
15.	గ్రామీణ ఋణగ్రస్థత	15.1-15.17
16.	భారతదేశంలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు-నిర్మాణాలు	16.1-16.18
17.	భారతదేశంలో గ్రామీణాభివృద్ధి నిర్వహణ	17.1-17.19
18.	పంచాయితీ రాజ్ సంస్థల నిర్మాణం మరియు విధులు	18.1-18.15
19.	జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ	19.1-19.10
20.	ప్రభుత్వేతర సంస్థలు	20.1-20.10

పాఠం - 1

గ్రామీణాభివృద్ధి-పరిధి-ఆవశ్యకత

1.0. లక్ష్యం:

ఈ పాఠ్య భాగము చదివిన తరువాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

- గ్రామీణాభివృద్ధి అనగానేమి?
- జాతిపిత మహాత్మాగాంధీ ఊహ ప్రకారము భారతదేశంలోని గ్రామాలు ఏ విధంగా ఉండాలి?
- మన దేశంలోని ప్రాచీన గ్రామాలకు, ఈ నాటి గ్రామాలకు తేడా ఏమిటి?
- గ్రామీణాభివృద్ధి యొక్క స్వభావమేమి?
- గ్రామీణాభివృద్ధి పరిధిలోనికి తీసుకొనబడు అంశములేమి?
- గ్రామీణాభివృద్ధి యొక్క అవసరమేమి?
- గ్రామీణాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధికి గల సంబంధము గురించి తెలుపగలరు?

పాఠ్య నిర్మాణ క్రమం:

1.1. పరిచయం

1.2. గ్రామీణాభివృద్ధి అర్థము

1.3. మహాత్మా గాంధీ – ఆదర్శ గ్రామము

1.4. భారతదేశంలోని ప్రాచీన గ్రామాలు

1.5. భారతదేశంలోని ఈనాటి గ్రామాలు

1.6. గ్రామీణాభివృద్ధి – స్వభావము – పరిధి

1.7. గ్రామీణాభివృద్ధి – ఆవశ్యకత

1.8. గ్రామీణాభివృద్ధి – ఆర్థికాభివృద్ధి

1.9. సారాంశము

1.10. మాదిరి పరీక్ష ప్రశ్నలు

1.11. ఆధార గ్రంథాలు

1.1. పరిచయం:

భారతదేశపు ఉనికిని తెలియ చెప్పేవి గ్రామాలు. మన దేశంలోని ప్రాచీన గ్రామాలు పరిపాలనలోను, వృత్తులలోను వికేంద్రీకరణను కలిగి ఉండి సౌభాగ్యంలో ప్రజాస్వామ్య వికేంద్రీకృత పరిపాలనకు పట్టుకొమ్మలుగా ఉండగా ఈ నాటి గ్రామాలు నిర్మానుష్యమై, నిర్జీవమై పాలక కర్తల నిర్లక్ష్యానికి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయో అట్టి గ్రామాలు దేశ ప్రగతికి

అవరోధాలు. దేశంలోని అధిక జనాభా నివసిస్తున్న ఈ గ్రామాల అభివృద్ధికి అర్థము, పరిధి తెలుసుకొనవలసిన అవసరం ఉన్నది. గ్రామీణాభివృద్ధి ప్రాధాన్యత ఎంత ఉన్నదో అవగాహన చేసుకుంటే గ్రామాల అభివృద్ధి ఆర్థికాభివృద్ధికి ఎంత దోహదపడుతుందో తెలియగలదు.

1.2. గ్రామీణాభివృద్ధి అర్థము:

మహాత్మాగాంధీ ప్రకారం భారతదేశపు ఉనికిని చాటి చెప్పేవి గ్రామాలు. గ్రామాల అభివృద్ధి దేశాభివృద్ధి. గ్రామాలు నశించినచో దేశము వెనకబడుతుంది. ప్రపంచ దేశాలలో భారతీయతకున్న ప్రాధాన్యతను మనం పోగొట్టుకుంటున్నాము.

"I would say that if the village perishes, India will perish too. India will no more be India. Her own mission in the world will get lost."

అభివృద్ధి అను భావనను ప్రత్యేకంగా గ్రామీణ (భారతీయతకు) భారతదేశానికి అనువర్తింపజేస్తే గ్రామీణాభివృద్ధికి కొత్త అర్థం స్ఫురిస్తుంది. గ్రామీణాభివృద్ధి అంటే కేవలం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మాత్రమే కాదు. ప్రధానంగా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల అభివృద్ధి గ్రామీణాభివృద్ధిని తీసుకువస్తుంది. ప్రజల అభివృద్ధి అంటే ఏమిటి? కేవలం తలసరి ఆదాయము పెరగటమా? లేక జీవన ప్రమాణ స్థాయి పెరగటమా? ఈ రెండూ ఆర్థికవృద్ధికి సంకేతాలు. గ్రామీణాభివృద్ధి అంటే ఈ రెండింటితోపాటు గ్రామీణ ప్రజల మానసిక వికాసము. ఆదాయ సంపదల కంటే గ్రామీణుల మానసిక సంతృప్తి, వికాసము అభివృద్ధికి కొలమానము. గ్రామీణాభివృద్ధి అంతిమ లక్ష్యము గ్రామీణుల మానసిక వికాసము, శ్రేయస్సు, వారి సంతృప్తి. గ్రామీణులు సాంఘిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక జీవన విధానంలో పురోగతిని తీసుకుని వచ్చు ఒక పథకమే గ్రామీణాభివృద్ధి అని చెప్పవచ్చు. పెక్కు దిశలుగా, పెక్కు ప్రమాణాలలో తీసుకురాబడిన ఈ పురోగతి గ్రామీణుల వ్యక్తిత్వ వికాసానికి, మానసిక సంతృప్తికి దోహదం చేస్తుంది. అదే గ్రామీణాభివృద్ధి.

1.3. మహాత్మా గాంధీ – ఆదర్శ గ్రామము:

గ్రామీణాభివృద్ధి పథకం క్రింద మహాత్మాగాంధీ అభివర్ణించిన ఆదర్శవంతమైన గ్రామం ఈ క్రింది విధముగా ఉండవలెను.

1. ఆదర్శ గ్రామ నిర్మాణములో పారిశుద్ధతకు ఎక్కువ ప్రాధాన్యమివ్వవలెను.
2 గృహములు తగిన ఎత్తులో ధారాళమైన గాలి, వెలుతురు కలిగి ఉండవలెను.
3. ప్రతి ఇంటికి విశాలమైన పెరడు, అందులో పోషక విలువలనివ్వగలిగిన కూరగాయల చెట్లు పెంచబడాలి.
4. గ్రామాలలోని రహదారులు పరిశుభ్రముగా ఉండాలి.
5. గ్రామ ప్రజలందరికీ ఉపయోగపడేటట్లుగా గ్రామంలో పలుచోట్ల త్రాగునీటి సౌకర్యార్థం బావులు త్రవ్వబడాలి.
6. వివిధ మతాల వారికి ప్రత్యేకంగా ప్రార్థనా స్థలాలు ఉండాలి. అవి సౌభ్రాతృత్వ భావనను, పరస్పర అవగాహనను పెంచేటట్లుగా కూడలి సఫలాలుగా కూడా ఉండాలి.
7. ప్రతి గ్రామంలోనూ తప్పనిసరిగా ఒక సహకార పాల కేంద్రం, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాల ఉండాలి.
8. పరిపాలనా వికేంద్రీకరణను సూచిస్తూ స్వయం పరిపాలనా సంస్థలైన గ్రామ పంచాయితీ ఉండాలి.

9. ఈ పంచాయితీ సంస్థలు, పరిపాలనతో తోడు గ్రామ కలహాలను తీర్చాలి, అస్పృశ్యతను నివారించాలి. పేదిరక నిర్మూలనకు బాధ్యత వహించాలి.
10. ఖాదీ పరిశ్రమ ద్వారా ప్రజలు తమకు కావలసిన వస్త్రములు తయారు చేసుకోగలగాలి.
11. వ్యవసాయాభివృద్ధి ద్వారా ఆహార ధాన్యాలను అవసరం మేరకు పండించుకోగలగాలి.
12. గృహ నిర్మాణానికి స్థానిక వనరులను ఉపయోగపరుచుకోవాలి.

1.4. భారతదేశంలోని ప్రాచీన గ్రామాలు:

సర్ చార్లెస్ మెటీకాల్ఫ్ వంటి సామాజిక శాస్త్రవేత్తలు భారతదేశంలోని ప్రాచీన గ్రామాలను (Little Republics) చిన్న చిన్న గణతంత్ర రాజ్యాలుగా అభివర్ణించారు. అనగా అవి తమకు కావలసిన ప్రాథమిక అవసరాలనన్నింటిని తామే ఉత్పత్తి చేసుకుంటూ స్వయం సమృద్ధంగా ఉండాలి. మనకు లభ్యమగుచున్న అనేక పౌరాణిక, ఇతిహాస, చారిత్రాత్మక గ్రంథాలు, ప్రాచీన గ్రామాలలోని సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక వివరాలను వర్ణిస్తూ ఆనాటి గ్రామాలు స్వయం సమృద్ధంగాను, సౌభాగ్యంగాను ఉన్నాయని తెలుపుతున్నవి. గ్రామాలు చైతన్యవంతంగా ఉండేవి. గ్రామాలలో వ్యవసాయదారులు మాత్రమే కాక, కుమ్మరి, కమ్మరి, జౌళి, చర్మకారులు, కంసాలి, వడ్రంగి ఆదిగా అన్ని వృత్తుల వారు పరస్పర సహకార భావములతో ఉండి గ్రామాలను స్వయం సమృద్ధం చేసారు. వృత్తి వైవిధ్యత, వికేంద్రీకరణ వలన భూమి, శ్రామికుల మధ్య నిష్పత్తి (Land Labour Ratio) అభిలషణీయంగా ఉండేవి. ప్రార్థనా స్థలాలలో గ్రామీణులు తమ అభిప్రాయాలను పరస్పరం చర్చించుకుంటూ సౌభ్రాతృత్వ, సహకార భావంతో ఉండేవారు. గ్రామాలలో వివిధ కులాల మతాలకు సంబంధించిన పండుగలు, సభాసమావేశాలలో అందరూ పాల్గొనేవారు. సంతలలో వస్తు మార్పిడి పద్ధతి కూడా అమలులో ఉండేది. గ్రామాలు పరిశ్రుభంగాను, గ్రామీణులు ఆరోగ్యంగాను ఉండేవారు. అతిధి మర్యాద గ్రామాలలో ప్రత్యేకంగా చెప్పుకొనవలసిన సామాజిక లక్షణం. గ్రామీణులలో ఉన్న విద్య లేకపోయినా మానవత్వం, మంచితనం కనిపించేవి.

1.5. భారతదేశంలోని ఈనాటి గ్రామాలు:

పారిశ్రామికరణ, పాశ్చాత్య ప్రభావాల వలన వ్యవసాయం తప్ప ప్రత్యామ్నాయ ఉద్యోగ అవకాశాలు లేకపోవడం చేత ఈనాటి గ్రామాలు నిర్జీవంగాను, నిర్మానుష్యంగాను ఉంటున్నవి.

ఒక సగటు భారతీయ గ్రామం కొన్ని వందల ఎకరాల నివాస స్థలాన్ని కలిగి ఉంటుంది. ప్రతి గ్రామంలోను దాదాపుగా 50 నుంచి 200 వరకూ కుటుంబాలు ఉండవచ్చు. ఒక సాధారణ గ్రామాన్ని పరిశీలిస్తే ఇందులోని గృహాలు ఎక్కువగా రెల్లుతోనూ, తాటాకులతోనూ, మట్టితోనూ నిర్మింపబడి ఉంటాయి. సన్నగా వంకరగా ఉండే రహదారులు ప్రణాళికా బద్ధంకాని గ్రామీణ వ్యవస్థను తెలుపుతాయి. భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా కేరళ రాష్ట్రంలో ఒక గ్రామం ఎక్కడ అంతమౌతున్నది? వేరొక గ్రామం ఎక్కడ మొదలవుతున్నదనేది తెలుసుకోలేము. గ్రామీణులు తీసుకునే అసంతులిత ఆహారం, ఆరోగ్య సదుపాయాల లేమి, అపరిశుభ్రత పరిమితంగా ఉన్న ప్రాథమిక సదుపాయాలు గ్రామాలలోని తక్కువ జీవన ప్రమాణ స్థాయిని సూచించును. గ్రామీణులు మార్కెట్‌ను, ఆరోగ్య కేంద్రాన్ని, బస్టాండ్, రైల్వే స్టేషన్‌ను చేరుకోవాలంటే కొన్ని కిలోమీటర్ల దూరం నడవవలసి ఉంటుంది. చాలా గ్రామాలలో రక్షిత మంచి నీటి సదుపాయం 1.6 కి.మీ. నడిస్తే కాని దొరకదు. గ్రామాలలో నీరు లభిస్తున్నప్పటికి ఆ నీటిలో ఎక్కువగా ఫ్లోరైడ్‌లు, క్లోరిన్, ఇనుము, ఉప్పతనము పరిమితిని మించి

ఉండుట వలన అనేక అనారోగ్యాలు సంక్రమించుచున్నవి. ఆపరిశుభ్ర నీటి సరఫరా గ్రామాలలో కలరా, కామెర్లు మొదలగు అంటు వ్యాధులను కలగ చేయుచున్నవి. ఈనాటికి అనేక గ్రామాలలో ప్రజలు మట్టి పాత్రలను మాత్రమే ఉపయోగించ గలుగుతున్నారు. కాలుష్యాన్ని కలిగించే ఇంధనములను (పిడకలు, కట్టెలు) వంటకు ఉపయోగించుట చేత గృహంలో ఉండే స్త్రీలు, శిశువులు, వృద్ధులు అనేక అనారోగ్యాల బారిన పడుతున్నారు. విద్యుచ్ఛక్తి కొరత వలన ప్రజలు ఇక్కట్ల పాలవుతున్నారు. వ్యవసాయము, లఘు కుటీర పరిశ్రమలు వెనకబడుతున్నవి. చాలా కొద్ది మంది గ్రామీణులు మాత్రమే పశు సందను కలిగి ఉంటారు. పైన పేర్కొన్న గ్రామీణుల జీవన సరళి, వారి అమాయకత్వం, అవిద్య, అపరిశుభ్రత భారతదేశంలోని అనేక గ్రామాలు ఈనాటికి అన్ని విధాలుగాను వెనుకబడి ఉన్నవని, మహాత్మాగాంధీ కలలకు విరుద్ధంగా ఉన్నాయని తెలుస్తున్నది.

1.6. గ్రామీణాభివృద్ధి – స్వభావము – పరిధి:

భారతదేశంలో గ్రామాలు ఎక్కువ. కాబట్టి మన దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి, గ్రామాల అభివృద్ధిపై ఆధారపడి ఉన్నది. 1901వ సంవత్సరంలో గ్రామీణ జనభా 212.6 మిలియన్లు కాగా 2001వ సంవత్సరం నాటికి ఈ జనాభా 721.1 మిలియన్లకు పెరిగింది. దాదాపు వెయ్యి మిలియన్ల జనాభాలో అధిక భాగం గ్రామాలలో నివసిస్తున్నప్పుడు అట్టి గ్రామీణా జనాభా అభివృద్ధి ఆవశ్యకత ఎంతైనా వున్నది. గ్రామీణాభివృద్ధి ఆవశ్యకతను తెలుసుకోవటానికి ముందుగా పరిధిని గురించి చదువుకుందాము.

ప్రణాళికాభివృద్ధి ఫలాలను గ్రామీణులకు అందించుటే గ్రామీణాభివృద్ధి. అభివృద్ధి పథకాలలో గ్రామీణుల భాగస్వామ్యము ఏ ప్రత్యేక సమూహములుగా ఉన్న పేద గ్రామీణుల ఆర్థిక, సాంఘిక, సామాజిక జీవన విధానాన్ని వృద్ధి చేయటానికి ఉద్దేశించబడిన విధంగా ఉండాలి? అనే విషయాన్ని చర్చించుట గ్రామీణాభివృద్ధిగా చెప్పవచ్చు. గ్రామీణాభివృద్ధి పరిధిలో ఉన్న ఇతర అంశాలు–

1) శాస్త్ర సాంకేతిక పురోగతిని ప్రాచీన, సంప్రాయబద్ధమైన గ్రామీణ కార్యకలాపాలకు అనువిర్తంపజేయుట ద్వారా వాటి ఆధునీకరణ చేయుట.
2) గ్రామీణుల జీవన శైలిలో నాణ్యతను తీసుకుని వచ్చు ప్రయత్నాలు.
3) వ్యవసాయ, వ్యవసాయ అనుబంధిత రంగాలలో అభివృద్ధి తీసుకుని వచ్చుట.
4) గ్రామీణ లఘు కుటీర పరిశ్రమల వృద్ధి.
5) గ్రామాలలో భౌతిక, సామాజిక అవస్థాపనా సదుపాయాల పెంపు.
6) గ్రామీణ ప్రాంతాలలో మానవ వనరుల నైపుణ్యాల వృద్ధి.
7) గ్రామాలలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు (వ్యవసాయదారులు, వ్యవసాయ కార్మికులు, చేతి పని వారు) లాభాలను సమకూర్చు కార్యక్రమాలు.
8) పూల తోటలు, పండ్ల తోటల పెంపకము, పాడి, కోళ్ళ పరిశ్రమ, సామాజిక అడవుల పెంపకము, వ్యవసాయ ఆధార పరిశ్రమల అభివృద్ధి.
9) గ్రామాలలో పలు ప్రాంతాలలో ఉన్న స్థానిక వనరులు వాటి మధ్య అనుసంధానతకు పూరతకను సమకూర్చుట ద్వారా గ్రామీణాభివృద్ధి.

10) గ్రామీణ ప్రజల దృక్పథాలలో మార్పును తెచ్చి, గ్రామాన సామాజిక వ్యవస్థ స్వరూపమును మార్చుట.

11) స్థానిక స్వయం పాలనా సంస్థలను ప్రజాస్వామ్య పద్ధతులలో అభివృద్ధి పరచుట, తగిన స్థానిక నాయకత్వాన్ని ప్రోత్సహించుట.

12) ప్రాథమిక అవసరములగు ఆరోగ్యము, పారిశుధ్యము, రవాణా, రక్షిత మంచినీరు, ఉద్యోగిత, గృహ సదుపాయము మొదలగునవి సమకూర్చు పథకాలు.

గ్రామీణాభివృద్ధి పరిధిలో గల పైన పేర్కొన్న అనేక అంశములను గమనించినట్లయితే గ్రామీణాభివృద్ధి అను భావన ఒక్క దిశలో చూడవలసినది కాదు అని అవగతమగును. అనేక భౌతిక, సాంఘిక, సామాజిక, వ్యవస్థా పూర్వక సాంకేతిక, సాంస్కృతిక, సంస్థాగతమైన అంశాల మధ్య పూరకత, అనుసంధానతే గ్రామీణాభివృద్ధి.

1.7. గ్రామీణాభివృద్ధి – ఆవశ్యకత:

భారతదేశంలో 76% ప్రజలు గ్రామాలలో నివసిస్తున్నారు. భారతదేశంలోని గ్రామాలు పేదరికంతో ఉండుట వలననే భారతదేశంలో 1999 – 2000 నాటికి 26.1* శాతం. ప్రజలు పేదరికపు రేఖ దిగువన ఉన్నారు. గ్రామాలు సౌభాగ్యంతో ఉంటే దేశం అభివృద్ధి చెందుతుంది. కాబట్టి గ్రామాలలోని పేదరిక నిర్మూలననే మనకున్న ప్రధాన సమస్య. కాబట్టి దేశాభివృద్ధికి గ్రామీణాభివృద్ధి యొక్క ఆవశ్యకత ఎంతైనా ఉంది.

1) పాల్‌స్టీటెన్ వంటి ప్రముఖ ఆర్థికవేత్తం అభిప్రాయం ప్రకారం పేదరికం ఎక్కడ ఉన్నా అది అభివృద్ధికి అవరోధము. అందువలన దేశ సంపదల గురించి తెలుసుకోవటం కన్నా గ్రామాలలో ఉండే పేదరికం గురించి తెలుసుకొను ముఖ్యం. అందువలన గ్రామీణాభివృద్ధి అను భావనకు ప్రాధాన్యత పెరిగింది.

2) స్వాతంత్ర్యానంతరం ఏర్పరచబడిన భారత రాజ్యాంగం సామ్యవాద సమాజ స్థాపనను ముఖ్య ధ్యేయంగా ఎంచుకున్నది. సామ్యవాద సమాజ స్థాపన అంటే కేవలం జాతీయాదాయంలో పెరుగుదల మాత్రమే కాదు, పెరిగిన జాతీయాదాయం ప్రణాళికాయుతంగా దేశంలోని అన్ని వర్గాల ప్రజల మధ్య అంతర్గతంగా సక్రమంగా సమానంగా పంపిణీ చేయబడాలి. దీనికి విరుద్ధంగా మన దేశంలో గ్రామీణ ప్రాంతాలలో పేదరికము, నిరుద్యోగత ప్రబలుతున్నది. ఈ సమన్యల పరిష్కారానికి గ్రామీణాభివృద్ధి ఆవశ్యకత ఉన్నది.

3) వ్యవసాయోత్పత్తులు ఎక్కువగా వర్షాధారం కావటం చేత శీతోష్ణస్థితిలోని మార్పులు, వ్యవసాయ ఉత్పత్తులలో భారీగా హెచ్చు తగ్గులను తెస్తాయి. ఈ హెచ్చు తగ్గులు వ్యవసాయ వస్తువుల వరంలోనూ, రైతుల ఆధామాలలోను విపరీతంగా మార్పులు తెస్తాయి. వ్యవసాయ వస్తువులు అతి తక్కువ తర డిమాండు వ్యాకోచత్వాన్ని కలిగి ఉంటాయి. పైగా ఎక్కువ మంది మన దేశంలో సన్నకారు, ఉపాంత రైతులు కావటంతో వీరు వ్యవసాయ వస్తువుల ధరలోని ఈ విపరీతమైన మార్పులకు తట్టుకోలేకపోతున్నారు. కాబట్టి పేద రైతుల అభివృద్ధికి వ్యవసాయోత్పత్తుల ధరలను స్థిరీకరించటానికి ప్రభుత్వం పటిష్టమైన వ్యవసాయ ధరల విధానం (Agricultural Pricing Policy) అవలంభించాలి. Procurement మరియు సపోర్ట్ ధరల విధానం ద్వారా రైతులకు సహాయపడాలి. ఇవి అన్నీ గ్రామీణాభివృద్ధి పథకాల ద్వారా అమలుపరచబడాలి.

4) మనదేశంలోని గ్రామీణుల తలసరి ఆదాయం తక్కువగా ఉండటం మాత్రమే కాక గ్రామీణ ఆదాయాలలో వ్యత్యాసం కూడా ఎక్కువ. గ్రామాలలో ముఖ్యమైన ఉత్పాదక వనరు అయిన భూమి అతి తక్కువ మంది భూస్వాముల చేతులలో కేంద్రీకృతం అయి ఉన్నది. భూకమతాల పంపిణీలోని అసమానతలే కాక అనేక గ్రామీణ ఉత్పాదక వవరులు. పేదవారికి అందుబాటులో లేవు. ఇట్టి వ్యవస్థాపూర్వక లోపాలను తొలగించటానికి గ్రామాభివృద్ధి పథకాల అమలుకు ప్రభుత్వ జోక్యము అవసరము.

5) గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అసంఘటితమై ఉన్నది. గ్రామీణ పరిశ్రమలు సంఘటితంగా లేక చెల్లాచెదరుగా (Scattered) ఉండుట చేత గ్రామీణులు కొనుగోలు, అమ్మకాలు రెండు వైపుల నుంచీ బేరమాడు శక్తిని పోగొట్టుకుంటున్నారు. ముడి పదార్థాల కొనుగోలులో భారీ పరిశ్రమల పోటీకి తట్టుకోలేక నాణ్యత తక్కువగా ఉన్న ముడి పదార్థంతో వస్తువులు ఉత్పత్తి చేయుట వలన సరసమైన ధరలను పొందలేకపోతున్నారు. విక్రయం విషయంలో కూడా వీరి వస్తువులకు తగిన మార్కెట్ సదుపాయం లేదు. ఈ సమస్యలను పరిష్కరించటానికి, లఘు కుటీర పరిశ్రమలకు బలోపేతం చేయటానికి ప్రభుత్వం K.V.I.C. మొదలగు సంస్థం ద్వారా గ్రామీణులకు సహకారం అందించాలి.

6) గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మరో ముఖ్య లోపం తగిన ప్రాధమిక అవస్థాపనా సదుపాయాలు లేకపోవుట, రవాణా సమాచార పదుపాయాలు, మంచి వీరు, విద్యుచ్ఛక్తి, విద్య, వైద్యము, పారిశుధ్యము రక్షణ వ్యవస్థ మొదలగు ప్రభుత్వ సేవలు సక్రమముగా అందకపోవడం లేదా సక్రమంగా నిర్వహింపబడకపోవటం గ్రామీణ వ్యవస్థ వెనకబడటానికి కారణాలు. కాబట్టి ఈ లోపాల సవరణకు గ్రామీణాభివృద్ధి ఆవశ్యకత ఎంతైనా ఉంది.

7) గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నది. కాబట్టి వ్యవసాయ రంగంలో ఉన్న వ్యవస్థాపూర్వక, సంస్థాగతమైన లోపాలను గ్రామీణాభివృద్ధి పథకాల ద్వారా సవరించాలి. భూ సంస్కరణలు భూకమతాల పంపిణీలోని అసమానతలను తొలగించగలవు. సాంకేతిక పరిజ్ఞానాన్ని శాస్త్రీయంగా వ్యవసాయ రంగాలని అనువర్తింప చేయటం ద్వారా ఫలసాయం పెంపు చేయవచ్చు. ఉదాహరణకు ఇజ్రాయిల్ దేశంలో శాస్త్రీయ పద్ధతుల ద్వారా బీడుభూములను పచ్చిక బయళ్ళుగాను సాగు భూమిగాను మార్చటం జరిగింది.

8) అటవీ సంపద పరిరక్షణకై గ్రామీణాభివృద్ధి పథకాల అవసరం ఉన్నది. సరియైన సామాజిక అటవీ విధానం ద్వారా గ్రామీణుల ఆదాయాలను పెంచవచ్చు.

9) గ్రామాలలో పూల, పండ్ల తోటల పెంపకం ప్రభుత్వం సరియైన అభివృద్ధి పథకాలను అమలుపరిస్తే గ్రామాలలో స్వయం ఉపాధి ద్వారా నిరుద్యోగితను, భూమి పై ఒత్తిడిని తొలగించి గ్రామీణాభివృద్ధిని పొందవచ్చు.

10) వ్యవసాయ అనుబంధ పరిశ్రమలైన పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకం, చేపల పరిశ్రమ మొదలగు వాటిని గ్రామాలలో ప్రోత్సహించటం ద్వారా గ్రామీణుల జీవన ప్రమాణ స్థాయిని పెంచవచ్చును.

11) వ్యవసాయ వస్తువులను ముడి పదార్థాలుగా వాడు పరిశ్రమలు గ్రామాలలో స్థాపించబడాలి. వీటికి కావలసిన శిక్షణను, కొద్దిపాటి మూలధనాన్ని ప్రభుత్వం స్వయం సహాయ సంఘాలను ప్రోత్సహించటం ద్వారా ఏర్పాటు చేయాలి. మైక్రో పద్ధతి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడటానికి సహాయపడగలదు. పైన పేర్కొన్న అంశాలన్నీ గ్రామీణాభివృద్ధి ఆవశ్యకతను విశదపరుచుచున్నవి.

1.8. గ్రామీణాభివృద్ధి-ఆర్థికాభివృద్ధి:

"భారతదేశంలో అధిక జనాభా గ్రామాలలో నివసిస్తున్నారు. కాబట్టి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందనేది గ్రహించవలసిన విషయం. నిజమైన భారతదేశం గ్రామాలలో ఉన్నది. వెనుకబడిన వారిని, గిరిజనులను పైకి తీసుకురాలేకపోతే భారతదేశ భవిష్యత్తు అంధకారమే" అని స్వామి వివేకానంద తెలియచెప్పారు.

"The real India lives in villages. Unless we are able to uplift the tribals and backward classes, India faces a dark future." - Swami Vivekananda.

ఇదే అభిప్రాయాన్ని జాతిపిత మహాత్మాగాంధీ మరియు పండిత జవహర్‌లాల్ నెహ్రూ వ్యక్తపరిచారు.

ప్రముఖ అర్థశాస్త్రవేత్తలైన పాలిస్ టెనరీ, మాంటేన్ అహ్లూవాలియా ప్రకారం గ్రామీణాభివృద్ధి జరిగితేనే, ఆర్థికాభివృద్ధి ఒక దేశంలో సాధ్యపడుతుంది. వారిచే తయారు చేయబడిన ఇంటర్నేషనల్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ గ్రామీణాభివృద్ధి నమూనా (International Government Organisation Model of Rural Development) ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రభుత్వ వనరుల కేటాయింపు ధోరణి మారాలని, కొన్ని నిధులకైనా ప్రత్యక్షంగా గ్రామీణాభివృద్ధికై (Trickle up benefit theory) తరలించబడాలని ఈ శాస్త్రవేత్తలు తమ అభివృద్ధి నమూనాలో సూచించారు.

ప్రభుత్వ పెట్టుబడులు గ్రామీణాభివృద్ధికై తరలించినపుడు, గ్రామాలలో ఉండే సన్నకారు. ఉపాంత రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతర చేతి వృత్తుల వారి ఆదాయ స్థాయి పెరుగుతుంది. అప్పుడు పారిశ్రామీకరణ ద్వారా పట్టణాలలో ఉత్పత్తి చేయబడే వస్తువులకు సార్థక డిమాండ్ పెరిగి మార్కెట్లు విస్తృతమౌతాయి. అధిక జనాభా గ్రామాలలో ఉన్నారు. కాబట్టి వారి కొనుగోలు శక్తి పెరగనిదే స్వదేశీ మార్కెట్లకు వ్యాకోచత్వం ఉండదు. అంటే సేవల రంగం, పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందాలంటే ఆయా రంగాలు అందిస్తున్న సేవలు, ఉత్పత్తి చేయబడుతున్న వస్తువులకు డిమాండు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నుంచి రావాలి. గ్రామీణాభివృద్ధి జరిగితేనే దేశంలోని ఆర్థిక రంగాలు వృద్ధి చెంది దేశం ఆర్థికంగా ముందుకు నడుస్తుంది.

1.9. సారాంశము:

పై అంశాలను పరిశీలిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పెరుగుపడాలి అంటే మొదటగా గ్రామీణాభివృద్ధి అంటే ఏమిటో తెలుసుకోవాలి. గ్రామీణాభివృద్ధి పరిధిలో చేరగల అంశాలు తెలిస్తే, గ్రామీణ వ్యవస్థలో ఉన్న లోటుపాట్లను తెలుసుకుని వాటిని సవరించటానికి గ్రామీణాభివృద్ధి పథకాలను ఏ విధంగా అమలు పరచాలో తెలుసుకోవచ్చు. చివరగా ఈ పాఠంలో గ్రామీణాభివృద్ధిని, ఆర్థికాభివృద్ధికి ఉన్న సంబంధాన్ని సూచించటం జరిగింది.

1.10. మాదిరి పరీక్ష ప్రశ్నలు:

1) గ్రామీణాభివృద్ధి అనగానేమి? మహాత్మాగాంధీ ఆదర్శ గ్రామాన్ని వర్ణించండి?

2) భారతదేశంలో ప్రాచీన గ్రామాలకు, నేటి గ్రామాలకు మధ్య ఉన్న తేడాలను వివరించండి?

3) గ్రామీణాభివృద్ధి పరిధిని, ఆవశ్యకతను విశ్లేషించండి?

4) ఆర్థికాభివృద్ధి మరియు గ్రామీణాభివృద్ధిల గురించి వివరించండి?

1.11. ఆధార గ్రంథాలు:

1) Vasant Desai - Issues and Problems & Rural Development, Vol. I, Himalaya Publishing Home.

2) Katarsingh - Rural Development, Principles, Policies & Management, Suge Publications.

3) Vasant Desai - Rural Developement in India, Past, Present & Future. A Challange in the Crisis.

4) Vasant Desai - A Study of Rural Economics.

5) I. Satyasundaram - Rural Developement, Himalaya Publishing House.

6) J.K. Mehta - Gandhian Thought, An Analytical Study as High Publishing House- 1995.

- శ్రీమతి. యస్. సుబ్బలక్ష్మి

పాఠం - 2

గ్రామీణాభివృద్ధి పరిచయం

2.0. లక్ష్యం:

ఈ పాఠ్య భాగము చదివిన తరువాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

- గ్రామీణాభివృద్ధి భావన
- గ్రామీణాభివృద్ధి స్వభావం
- గ్రామీణాభివృద్ధి లక్ష్యములు
- గ్రామీణాభివృద్ధి ప్రాముఖ్యత
- గ్రామీణాభివృద్ధి యొక్క కార్యక్రమాల గురించి అర్థం చేసుకోగలుగుతారు.

పాఠ్య నిర్మాణ క్రమం:

2.1. పరిచయం

2.2. గ్రామీణ అభివృద్ధి–భావన

2.3. గ్రామీణ అభివృద్ధి–స్వభావం

2.4. గ్రామీణాభివృద్ధి–పరిధి

2.5. గ్రామీణాభివృద్ధి–లక్ష్యాలు

2.6. గ్రామీణాభివృద్ధి–ప్రాముఖ్యత

2.7. గ్రామాభివృద్ధికి కార్యక్రమాలు

2.8. సారాంశం

2.9. మాదిరి పరీక్ష ప్రశ్నలు

2.10. ఆధార గ్రంథాలు

2.1. పరిచయం:

భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశం గ్రామీణ అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం, నిరక్షరాస్యత మరియు నిరుద్యోగ శాతం ఎక్కువగా ఉంది. ఫలితంగా గ్రామీణాభివృద్ధిలో ఆర్థికాభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్య త లభిస్తుంది. గ్రామీణాభివృద్ధి అనేది దేశంలోని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసే ప్రక్రియ. రూరల్ డెవలప్‌మెంట్ అనేది యాక్షన్ ఓరియెంటెడ్ ప్రోగ్రామ్, అలాగే గ్రామీణ సమాజాన్ని మరియు వారి సమస్యలను అధ్యయనం చేసే సామాజిక శాస్త్రం. ఇతర సామాజిక పరిధి (విస్తీర్ణం) సామాజిక జీవితంలోని నిర్దిష్ట కోణానికి పరిమితం చేయబడింది, అయితే గ్రామీణాభివృద్ధి యొక్క సాంఘిక శాస్త్రం విస్తృతమైన పరిధితో వ్యవహరిస్తుంది. గ్రామీణ అభివృద్ధియొక్క సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక అంశాలు ఈ అధ్యయనంలో పరిగణనలోకి తీసుకోబడ్డాయి.

అభివృద్ధి చెందుతున్న దేశాల జనాభా ఇప్పటికీ ఎక్కువగా గ్రామీణ ప్రాంతమే – మొత్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో 60 శాతానికి పైగా మరియు ఆగ్నేయాసియాలో 70 శాతం. ఒక అంచనా ప్రకారం మరో ఇరవై సంవత్సరాల వరకు మెజారిటీ నిస్సందేహంగా గ్రామీణులుగానే ఉంటారు. సమాజంలోని గ్రామీణ మరియు వ్యవసాయ రంగాలలో జనాభా సమస్యలు లోతుగా పాతుకుపోయాయి. వాస్తవంగా ప్రతి చోటా, పట్టణ సంతానోత్పత్తి కంటే గ్రామీణ సంతానోత్పత్తి ఎక్కువగా ఉంది. గ్రామీణ వలసలు తరచుగా అధిక వేగవంతమైన పట్టణీకరణకు ప్రధాన కారణం. ఆగ్నేయాసియాతో సహా అభివృద్ధి చెందుతున్న దేశాలలో అత్యధిక జననాలు గ్రామీణ ప్రాంతాలలో జరుగుతూనే ఉన్నాయి మరియు మరో పావు శతాబ్దం లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు కొనసాగుతాయి. ఆ కాలంలో మరియు అంతకుమించి, మాతా మరియు శిశు మరణాలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలోనే ఉంటాయి. ఈ కొన్ని ముఖ్యమైన కానీ స్పష్టమైన కారణాల వల్ల, గ్రామీణ ప్రాంతాలలో జనాభా గతిశీలత అభివృద్ధి విధానం మరియు కార్యక్రమాలలో ఇప్పటి వరకు పొందుతున్న దానికంటే చాలా ఎక్కువ శ్రద్ధ అవసరం.

భారతీయ సామాజిక జీవనశైలిలో గ్రామీణ జీవితం ప్రాముఖ్యతను సంతరించుకుంది. భారతదేశం గ్రామాల దేశం. భారతదేశంలో 6,27,000 గ్రామాలు ఉన్నా యి. భారతదేశంలోని మొత్తం జనాభాలో 75% మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. చాలా గ్రామాలు చాలా చిన్నవి. కొన్ని గ్రామాలు నగరాలకు దూరంగా కొండ ప్రాంతాలలో లేదా లోతైన లోయలలో ఉన్నాయి. భౌగోళిక వైవిధ్యం ప్రకారం కొన్ని గ్రామాలు ఎడారి ప్రాంతాలలో, హిమాలయ పర్వత శ్రేణులలో, సముద్ర తీరాలలో ఉన్నాయి. మారుమూల ప్రాంతాల్లోని గ్రామాలు మరియు నగరాల ప్రధాన స్రవంతి నుండి వేరు చేయబడ్డాయి. ఫలితంగా ఈ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో జీవితం కష్టాలతో నిండి ఉంది మరియు అభివృద్ధి చెందలేదు.

స్వాతంత్ర్యం వచ్చి 63 ఏళ్లు గడిచినా ఈ వెనుకబడిన గ్రామీణ సమాజం కనీస సౌకర్యాలు కూడా పొందడం నిషేధించబడింది. ఈ సమాజానికి కనీస సౌకర్యాలు కల్పించడం చాలా అవసరం. గ్రామీణాభివృద్ధి అంటే నేటి ప్రాథమిక అవసరాలైన తాగునీరు, విద్య, ఆరోగ్యం, గృహ సౌకర్యాలు, సరైన ఆహార పదార్థాలు మొదలైన వాటిని అందించడం. గ్రామాలు భారతదేశానికి ఆత్మ "గ్రామాలను పరిరక్షించడం అంటే మానవ జాతిని కాపాడటం" అని రవీంద్రనాథ్ ఠాగూర్ సరిగ్గానే చెప్పారు. మహాత్మా గాంధీ ప్రకారం– "గ్రామాలను నాశనం చేయడం భారతదేశ విధ్వంసం". అందువల్ల సహజ వనరుల సామర్థ్యాన్ని తెలుసుకోవడం, దానిని శోధించడం మరియు అభివృద్ధి చేయడం చాలా అవసరం, ఇది గ్రామీణాభివృద్ధిలో ఆశించబడుతుంది.

2.2. గ్రామీణ అభివృద్ధి–భావన:

గ్రామీణాభివృద్ధికి సంబంధించి సరైన భావన కనిపించనప్పటికీ, కొంతమంది ఆలోచనాపరులు యాదృచ్ఛికంగా గ్రామీణాభివృద్ధికి సంబంధించిన కొన్ని అంశాలను ముందుకు తెచ్చారు. కానీ మీరు గ్రామీణ అభివృద్ధి భావనను అర్థం చేసుకునే ముందు ఈ రెండు పదాల అర్థాన్ని అర్థం చేసుకోవడం చాలా అవసరం–రూరల్ మరియు డెవలప్‌మెంట్.

గ్రామీణ:

'రూరల్' అనే పదం గ్రామీణ సమాజంతో ముడిపడి ఉంది. నిర్దిష్ట ప్రత్యేక లక్షణాలను కలిగి ఉన్న భౌగోళిక ప్రాంతాలను గ్రామీణ ప్రాంతం అంటారు. కొంతమంది సామాజిక శాస్త్రవేత్తల ప్రకారం గ్రామం నగరం కాదు. భూమిని

సాగుచేసే వ్యక్తిని గ్రామస్థుడు మరియు అది నివసించే ఈ గ్రామస్తుల సమాజాన్ని గ్రామం అని పిలుస్తారు. ఒక భౌగోళిక ప్రాంతంలో ప్రజల ప్రధాన వృత్తి మరియు జీవన సాధనం వ్యవసాయం అయితే ఆ సమాజాన్ని గ్రామీణ సమాజం అంటారు. ఒక భౌగోళిక ప్రాంతంలో 50% లేదా అంతకంటే ఎక్కువ ప్రజల ప్రధాన వృత్తి లేదా జీవనోపాధి వ్యవసాయం అయితే ఆ సంఘం గ్రామీణ సంఘంగా చెప్పబడుతుంది. ఒక భౌగోళిక ప్రాంతంలో జనాభాలో 50% కంటే ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి ఉంటే ఆ ప్రాంతం గ్రామీణ ప్రాంతంగా చెప్పబడుతుంది.

అభివృద్ధి:

అభివృద్ధి అనే పదాన్ని ఆర్థికశాస్త్రంలో ఎక్కువగా ఉపయోగిస్తారు. గ్రామీణాభివృద్ధికి సంబంధించి అభివృద్ధి అనే పదం మూడు భాగాలను కలిగి ఉంటుంది, ఇందులో వ్యవసాయ అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి మరియు గ్రామీణ సమాజంయొక్క మొత్తం అభివృద్ధి ఉన్నాయి. గ్రామీణాభివృద్ధికి సంబంధించిన మూడు ముఖ్యమైన అంశాలు ఇవి. 'అభివృద్ధి' అంటే ఆర్థికంగా బలహీనంగా ఉన్న సంఘం ఆర్థిక పరిస్థితిని మార్చడం.

గ్రామీణాభివృద్ధి:

1. రాబర్ట్ మెకనమరా ప్రకారం–చిన్న రైతులు, భూమిలేని రైతులు మరియు గ్రామీణ కళాకారులు వంటి బలహీనమైన లేదా బలహీనమైన గ్రామీణ సమాజం యొక్క అభివృద్ధిపై ఒత్తిడిని ఇవ్వడం మరియు గ్రామీణ ప్రాంతం యొక్క మొత్తం అభివృద్ధి గ్రామీణాభివృద్ధి.
2. డా॥ స్వామినాథన్ ప్రకారం–గ్రామీణ సమాజంలోని బలహీన వర్గాలను అభివృద్ధి చేసి, వారిని అన్ని అంశాలలో బలపరిచే ప్రక్రియ గ్రామీణాభివృద్ధి.
3. గ్రామీణాభివృద్ధి కేవలం వ్యవసాయానికే పరిమితం కాదని, చిన్న తరహా పరిశ్రమల ప్రమాణాలు, విద్యాభివృద్ధి, అధునాతన కమ్యూనికేషన్, గ్రామీణ విద్యు దీకరణ, గ్రామీణ ఆరోగ్యం , జనాభా నియంత్రణ కేంద్రం, గ్రామీణ సంస్కృతికి ప్రోత్సాహం అందించడమే గ్రామీణాభివృద్ధి అని చెస్టర్ బోల్స్ చెప్పారు.
4. గ్రామీణ జనాభా స్వీయ–ఆధారిత జీవితాన్ని గడపడం ప్రారంభించాలి, గ్రామీణ జనాభాకు తన ప్రయత్నాలకు సాంకేతిక మరియు ఇతర సౌకర్యాలను అందించడం మరియు తనలో మార్పు తీసుకురావడం అంటే గ్రామీణాభివృద్ధి.
5. గ్రామీణ ప్రాంతాల పేదరికం, నిరుద్యో గం, నిరక్షరాస్యత మరియు ఆరోగ్యం వంటి సమస్యలను పరిష్కరించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను పెంచడం మరియు గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిపై ఒత్తిడిని ఇవ్వడం గ్రామాభివృద్ధిని సూచిస్తుంది.
6. గ్రామీణ సమాజంలోని పేద వర్గాల్లోని పేద వర్గాల్లో అభివృద్ధి మార్పు తీసుకురావడానికి అందుబాటులో ఉన్న సహజ వనరులను సక్రమంగా మరియు తగినంతగా ఉపయోగించుకోవడం గ్రామీణాభివృద్ధి. గ్రామీణాభివృద్ధి అనేది గ్రామీణ సమాజంలోని అత్యం త పేద వర్గానికి చెందిన ఆర్థిక స్థితిగతులలో అభివృద్ధిపరమైన మార్పును తీసుకురావడం తప్ప మరొకటి కాదని పై భావనల నుండి చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఇందుకోసం పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దీనితో పాటు కనీస అవసరాలను తగ్గించడానికి సమాజాన్ని తీసుకునే ప్రయత్నం

అభివృద్ధి చెందాలి. గ్రామీణ జీవితం, గ్రామీణ సమాజం, గ్రామీణ ప్రాంతాలు మరియు వారి సమస్యలు మరియు వాటికి పరిష్కారం కనుగొనడం చాలా అవసరం మరియు గ్రామీణ అభివృద్ధి ప్రక్రియను అధ్యయనం చేయడం మరియు అభివృద్ధికి కొత్త మార్గాలను కనుగొని గ్రామీణ సమాజం అమలు చేయడం చాలా అవసరం.

గ్రామాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా వివరిస్తూ ఈ క్రింది విషయాలను పొందుపరచాలి.

1. కనీస అవసరాలను తీర్చడం. ఈ క్రమంలో ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు, సరసమైన ధరకు మంచి నాణ్యమైన ఆహార ధాన్యాలు అందించడం, నివాసం, గ్రామీణ విద్యుదీకరణ, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సదుపాయాలు మొదలైన వాటిని సృష్టించాలి.
2. గ్రామ స్థాయిలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను సృష్టించడం, ఈ పరిశ్రమలకు ప్రాథమిక సౌకర్యాలను సృష్టించడం, రవాణా, కమ్యూనికేషన్ మరియు మార్కెట్ సౌకర్యాలను అందించడం.
3. గ్రామ స్థాయిలో లేదా సమీప ప్రాంతాలలో ఉపాధి అవకాశాలను సృష్టించడం మరియు శాశ్వత ఉత్పాదక రాజధానిని సృష్టించడం.
4. గ్రామం, గ్రామాలలో ప్రాథమిక విద్యా సౌకర్యాలను సృష్టించడం, గ్రామంలోని కేంద్ర స్థానంలో మాధ్యమిక పాఠశాలను అందించడం, సాధ్యమైన చోట జూనియర్ కళాశాలలను అందించడం మరియు గ్రామీణ సమాజంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం.
5. లైబ్రరీ సౌకర్యాలను అందించడం, సాంస్కృతిక అభివృద్ధి మరియు సామాజిక మార్పు కోసం టెలివిజన్ సెట్ వ్యవసాయ విస్తరణ సేవలు.
6. మూఢ నమ్మకాలను రూపుమాపడానికి కార్యక్రమాలను అమలు చేయడం, ఆరోగ్య సౌకర్యాలను ఉచితంగా లేదా రాయితీపై అందించడం, మానవ వనరుల సామర్థ్యాన్ని పెంచడానికి ఆరోగ్య కేంద్రాలను సృష్టించడం మరియు అభివృద్ధి ప్రక్రియలో ఈ వనరులను పూర్తిగా ఉపయోగించుకోవడం.
7. స్వతంత్రత, సహకారం మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం మరియు సమస్యలను స్వయంగా పరిష్కరించడానికి ప్రయత్నించడం.
8. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు మార్గాల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం, కచ్చా రోడ్లను శాశ్వత పక్కా రోడ్లుగా అభివృద్ధి చేయడం, రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయడం మరియు నగరాల్లో గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తులకు పెద్ద మార్కెట్ సౌకర్యాన్ని కల్పించడం.
9. అందుబాటులో ఉన్న సహజ వనరులను అభివృద్ధి చేయడం మరియు ఆర్థిక అభివృద్ధికి నిద్రాణమైన సహజ వనరులను ఉపయోగించడం మరియు అవసరమైన పదార్థాలను పునరుత్పత్తి చేయడం.
10. వ్యవసాయం మరియు అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలు మరియు అనుబంధ వృత్తులను అభివృద్ధి చేయడానికి ప్రాథమిక సౌకర్యాలు మరియు తగినంత మూలధనాన్ని అందించడం.

2.3. గ్రామీణ అభివృద్ధి-స్వభావం:

గ్రామీణాభివృద్ధి స్వభావాన్ని స్పష్టం చేస్తున్నప్పుడు సామాజిక శాస్త్ర (సామాజిక శాస్త్రం) నిర్మాణాన్ని మరియు గ్రామీణ అభివృద్ధి ప్రక్రియను స్వతంత్రంగా అర్థం చేసుకోవడం చాలా అవసరం.

2.3.1. రూరల్ డెవలప్‌మెంట్ సోషల్ సైన్స్:

1) గ్రామీణ సమాజం మరియు వారి సమస్యల అధ్యయనం: ఇక్కడ గ్రామీణ వాతావరణం మరియు దానిలో నివసించే సమాజం గురించి అధ్యయనం చేయబడుతుంది. గ్రామీణ వాతావరణంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు సాంస్కృతిక అధ్యయనాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. పేదరికం, నిరక్షరాస్యత, మూఢ నమ్మకాలు, అనారోగ్యం, ప్రేరణ లేకపోవడం, ప్రాణాంతక వైఖరి, జీవనశైలిని మార్చుకోవడానికి తీసుకురావాల్సిన మార్పులను వ్యతిరేకించడం లేదా తమను తాము మార్చుకోవడంలో ఆసక్తి లేకపోవడం వంటి సమస్యలను మనం చూడవచ్చు. గ్రామీణాభివృద్ధిలో సామాజిక శాస్త్రాల అధ్యయనంలో పైన పేర్కొన్న అంశాలకు వివరణ ఇవ్వబడింది.

2) ఆదర్శవంతమైన చర్చ గ్రామీణ సమాజాన్ని మరియు వారి సమస్యలను అధ్యయనం చేస్తున్నప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సంచికలో చర్చించబడింది. గ్రామీణ వైవిధ్యం, నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించడం, గ్రామసభల ద్వారా గ్రామీణ ప్రజలు చురుగ్గా పాల్గొనడం, గ్రామసభల ద్వారా ప్రణాళికలు రూపొందించడం, స్వచ్ఛంద సంస్థల ద్వారా అవగాహన కల్పించడం, సహకారం ద్వారా సమాజంలోని బలహీనవర్గాల అభివృద్ధి వంటి చర్యలు సూచించారు. మహాత్మా గాంధీజీ గ్రామ స్వరాజ్య భావన మరియు ప్రజాస్వామ్య వికేంద్రీకరణ భావన గ్రామీణ సమాజంలో మార్పు తీసుకురావడానికి ఆదర్శవంతమైన భావనలు. ప్రస్తుత పరిస్థితిని ఆదర్శవంతమైన పరిస్థితికి మార్చడానికి గ్రామీణాభివృద్ధి సామాజిక శాస్త్రంలో మార్గదర్శకత్వం ఇవ్వబడింది.

3) శాస్త్రీయ దృక్పథం మరియు సూచించబడిన అంశాలు గ్రామీణాభివృద్ధికి సంబంధించిన సామాజిక శాస్త్రాలలో సూచించబడిన అంశాలు చాలా ముఖ్యమైనవి. ఎందుకంటే గ్రామీణాభివృద్ధి అనేది ఒక కార్యాచరణ ఆధారిత సామాజిక శాస్త్రం. గ్రామీణ సమాజ సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో గ్రామీణ సామాజిక శాస్త్రం ముందుకు వచ్చింది. అందుకే ఈ గ్రామీణ సామాజిక శాస్త్రంలో ప్రోగ్రామ్‌లు ప్రభుత్వమైనా లేదా ప్రభుత్వేతరమైనా వాటి అధ్యయనం జరుగుతుంది.

4) పరస్పర సంబంధం ఉన్న శాస్త్రీయ కోణాలు గ్రామీణాభివృద్ధి ఒక సామాజిక శాస్త్రం అయినప్పటికీ అది భౌతిక, మానవీయ, శాస్త్రీయ దృక్పథంతో వ్యవహరిస్తుంది. వ్యవసాయం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, జన్యు ఇంజనీరింగ్ మరియు పర్యావరణ శాస్త్రం దీనికి భిన్నమైన కోణాలు. ఇది ఈ కోణం యొక్క అన్ని సమస్యలను పరిగణలోకి తీసుకుంటుంది.

2.4. గ్రామీణాభివృద్ధి-పరిధి:

దీని వైశాల్యం 32,87,263 చ.కి.మీ. దేశ జనాభా 120 కోట్ల కంటే ఎక్కువ, అయితే 70% మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. భౌగోళిక పరిస్థితి ప్రతిచోటా భిన్నంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో వాతావరణం, వర్షపాతం,

నేల నాణ్యత, సహజ వనరులు, వివిధ వృత్తులలో అపారమైన వైవిధ్యం ఉంది. వివిధ ప్రాంతాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో వివిధ సమస్యలు ఉన్నాయి. స్వాతంత్ర్యానంతర కాలంలో అనేక చర్యలు తీసుకున్నప్పటికీ ఈ సమస్యలకు పరిష్కారం లభించలేదు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి గ్రామాభివృద్ధి ప్రాధాన్యత సంతరించుకుంది. అందువల్ల గ్రామీణాభివృద్ధి పరిధి విస్తృతమైంది. ఈ క్రింది అంశాల నుండి దీనిని అర్థం చేసుకోవచ్చు . గ్రామీణ వృత్తి నిర్మాణంలో మార్పు తీసుకురావడానికి గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం ప్రధాన వృత్తి. మొత్తం జనాభాలో 64.5% జనాభా నేరుగా వ్యవసాయంలో నిమగ్నమై ఉన్నారు. కానీ మెజారిటీ చిన్న రైతులు మరియు సన్న కారు రైతులు సాం ప్రదాయ వ్యవసాయ పద్ధతిని ఉపయోగిస్తున్నా రు, దాని కారణంగా వారు పురోగతి సాధించలేరు. అస్థిర ఆర్థిక పరిస్థితి కారణంగా వ్యవసాయ రంగంలో పెట్టుబడి పెట్టడం సాధ్యం కాలేదు. ఫలితంగా వ్యవసాయం అభివృద్ధి చెందలేదు. అందువల్ల వ్యవసాయ రంగానికి రుణ సరఫరా, నీటి సౌకర్యాలు, వ్యవసాయ పనిముట్లు మరియు అనుబంధ మరియు అనుబంధ వృ త్తిని అందించడం చాలా ముఖ్య మైనది. గ్రామీణ జనాభాకు కొన్ని వృత్తులు కల్పిస్తే కుటుంబాలకు క్రమమైన ఆదాయాన్ని సమకూర్చే సాధనంగా ఉంటాయి. కాబట్టి గ్రామీణ వృత్తులు మరియు పరిశ్రమల దృక్కోణంతో గ్రామీణాభివృద్ధి యొక్క పరిధి విస్తృతంగా ఉందని మనం చెప్పగలం.

ప్రాథమిక అవసరాలు:

ప్రాథమిక అవసరాలు గ్రామీణాభివృద్ధికి అనుకూలమైన పరిస్థితులను సృష్టించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో కనీస అవసరాలను అందించడం చాలా అవసరం. రవాణా, కమ్యూనికేషన్, నిరుద్యోగం, మార్కెట్లు, విద్యుత్ సరఫరా, నీటి సరఫరా వంటి సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి మరియు అందించడానికి గ్రామీణ అభివృద్ధి పరిధి విస్తృతమైంది.

పారిశ్రామిక అభివృద్ధి:

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వృత్తి ప్రాథమిక రంగానికి చెందినది. దీని నుండి ముడి పదార్థం సృష్టించబడుతుంది. కానీ ముడిసరుకుపై ప్రాసెసింగ్ పరిశ్రమలు నగరాల్లో గరిష్టంగా ఉన్నాయి. అందువల్ల ఉత్పత్తి యొక్క ప్రయోజనాలు నగరాల్లోని వ్యాపారులకు చేరుతాయి, దీని కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితి మెరుగుపడదు. అందువల్ల గ్రామీణ ప్రాంతాల్లోనే ముడిసరుకు పరిశ్రమలపై ప్రాసెసింగ్‌ను ఏర్పాటు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

సామాజిక అభివృద్ధి:

గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కులాలు, మతాలకు చెందిన వారు నివసిస్తున్నారు. అలాగే అనేక సాంప్రదాయ, అవాంఛనీయ ఆచారాలు గ్రామీణ సమాజంలో కనిపిస్తాయి. ఇది గ్రామీణ సమాజ ప్రగతిపై దుష్ప్రభావాలకు దారి తీస్తుంది. గ్రామీణ సమాజం చెల్లాచెదురుగా ఉంది మరియు వెనుకబడిన సమాజంలో చాలా సమస్యలు ఉన్నాయి. ఈ మొత్తం సమాజాన్ని అభివృద్ధి చేయడం మరియు అభివృద్ధి ప్రక్రియలో వారిని చేర్చడం చాలా అవసరం. ప్రాథమిక సమస్యలను పరిష్కరించడానికి మరియు ఈ సంఘం యొక్క సామాజిక అభివృద్ధిని తీసుకురావడానికి గ్రామీణాభివృద్ధి పరిధి విస్తృతమైంది.

మానవ వనరులను అభివృద్ధి చేయడం:

గ్రామీణ మానవ వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటేనే అందుబాటులో ఉన్న మానవ వనరుల మొత్తం వినియోగం సాధ్యమవుతుంది. దీని కోసం విద్య వ్యాప్తి మరియు ఉన్నత విద్యను అందించడం అవసరం. మానవ వనరులలో నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ సౌకర్యాలు కల్పించాలన్నారు. సామర్థ్యాన్ని పెంచడానికి మరియు మానవ వనరులను

కాపాడుకోవడానికి ఆరోగ్య సౌకర్యాలు అవసరం. అప్పుడే మనం మానవ వనరులను అభివృద్ధి ప్రక్రియలో పూర్తి స్థాయిలో వినియోగించుకోగలం. అందువల్ల గ్రామీణ మానవ వనరుల అభివృద్ధిలో విస్తృతమైన పరిధి ఉంది, ఇది ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది.

సహజ వనరులను అభివృద్ధి చేయడం:

గ్రామీణ ప్రాంతాల్లో సహజ వనరులు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి. ఈ సహజ వనరులను వినియోగించుకోనందున అది నిద్రాణ స్థితిలోనే ఉంది. ఈ సహజ వనరుల మూలధనాన్ని అభివృద్ధి చేయడానికి పెద్ద మొత్తంలో అవసరం, తద్వారా ఇది ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడుతుంది. భూమి, నీరు, ఖనిజాలు, జంతు వనరులు, సముద్ర సంపద వంటి అంశాలను సరియైన నిష్పత్తిలో అభివృద్ధి చేసి ఆర్థికాభివృద్ధిలో వినియోగించుకోవాలంటే గ్రామీణాభివృద్ధి పరిధి విస్తృతంగా ఉండాలి.

జనాభా నియంత్రణ:

గ్రామాభివృద్ధికి ప్రధాన అవరోధం వేగంగా పెరుగుతున్న జనాభా. జనాభా నియంత్రణలో లేకుంటే అభివృద్ధి ఎట్టి పరిస్థితుల్లోనూ సాధ్యం కాదు. జనాభా నియంత్రణ ఒక ముఖ్య మైన అంశం కాబట్టి గ్రామీణ పరిధి విస్తృతంగా ఉండాలి.

2.5. గ్రామీణాభివృద్ధి–లక్ష్యాలు:

బ్రిటీష్ కాలంలో స్వయం సమృద్ధి కలిగిన గ్రామాలు నాశనమై అనేక సమస్యలకు దారితీశాయి. స్వాతంత్ర్యం తర్వాత భారత ప్రభుత్వం ప్రణాళిక ద్వారా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసే కార్యక్రమాలపై మరింత ఒత్తిడిని ఇచ్చింది. గ్రామాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు మరియు పథకాలను అమలు చేయడానికి ముందు కొన్ని లక్ష్యాలను నిర్ణయించారు. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1) వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం:

మొత్తం జనాభాలో 64.5% జనాభా నేరుగా వ్యవసాయంపై ఆధారపడి ఉంది. అత్యధిక జనాభా వ్యవసాయంలో నిమగ్నమై ఉన్నందున వ్యవసాయ అభివృద్ధి ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం అవసరం. గ్రామీణాభివృద్ధి యొక్క ప్రధాన లక్ష్యం వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం, కొత్త సాంకేతికత అంటే కొత్త సాంకేతికతలను ఉపయోగించడం, ఎకరానికి ఉత్పత్తిని పెంచడానికి వ్యవసాయ రుణాన్ని అందించడం.

2) పరిశోధన మరియు శిక్షణ గ్రామీణాభివృద్ధికి పరిశోధన కేంద్రాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వ్యవసాయ కళాశాలలు ఏర్పాటు చేయడం. అధిక దిగుబడినిచ్చే వివిధ రకాల విత్తనాలను పరిశోధన ద్వారా కనిపెట్టి, అది ఉత్పత్తిదారులకు చేరవేయాలి మరియు వారికి శిక్షణ ఇవ్వాలి, వ్యవసాయ విస్తరణ సేవలను అభివృద్ధి చేయాలి, అనుబంధ మరియు అనుబంధ వృత్తులను ప్రోత్సహించాలి, కొత్త సాంకేతికత మరియు సాంకేతికత రైతులకు చేరవేయాలి మరియు వారిని ఒప్పించాలి.

3) అగ్రికల్చరల్ ప్రాసెసింగ్ పరిశ్రమలను అభివృద్ధి చేయడం:

ముడిసరుకు ప్రాసెసింగ్ పరిశ్రమలు ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయబడుతున్నాయి, ఫలితంగా రైతులు ముడిసరుకును చాలా తక్కువ ధరకు విక్రయించాల్సి వస్తుంది. ముడిసరుకు కావలసిన మరియు సహేతుకమైన రేటుకు

విక్రయించబడదు. రైతు జీవన ప్రమాణాలు దిగజారడానికి ఇది మరో కారణం. కాబట్టి రైతుకు ప్రయోజనం కలగాలంటే పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల్లోనే ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. గ్రామీణాభివృద్ధి లక్ష్యాల్లో ఇది కూడా ఒకటి.

4) అనుబంధ కార్యకలాపాలు మరియు అనుబంధ వృత్తులు:

దేశంలోని మొత్తం భూమిలో 77% సాగునీటి సరఫరాపై ఆధారపడి ఉంది. అందువల్ల వర్షాకాలం కాకుండా మిగిలిన 8 నెలలు నిరుద్యోగం కొనసాగుతుంది. అందువల్ల అనుబంధ మరియు అనుబంధ వృత్తులను అభివృద్ధి చేసే లక్ష్యం పరిగణనలోకి తీసుకోబడింది, తద్వారా ఈ మాధ్యమం ద్వారా ఉపాధిని సృష్టించవచ్చు.

5) సహకారం ద్వారా బలహీన వర్గాల అభివృద్ధి:

గ్రామీణ సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాలను ఏకం చేయడం. సహకార సంఘాలను ఏర్పాటు చేయడం ద్వారా చిన్న రైతులు, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, చిరు వ్యాపారుల పట్ల జరుగుతున్న అవమానాలను అరికట్టడం. సహకారం ద్వారా రైతులకు కొత్త ఉత్పత్తి పద్ధతుల ప్రయోజనాలను అందించడం, వడ్డీ వ్యాపారుల నుండి రైతుల దోపిడీని అరికట్టడానికి సహకార రుణ సంఘాలను స్థాపించడం మరియు గ్రామీణ సమాజంలోని బలహీన వర్గాలను శక్తివంతం చేయడం దీని లక్ష్యాలు.

2.6. గ్రామీణాభివృద్ధి –ప్రాముఖ్యత:

గ్రామీణాభివృద్ధిలో గ్రామీణ సమాజాన్ని అధ్యయనం చేసేందుకు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడం చాలా ముఖ్యం. ఈ మాధ్యమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను అధ్యయనం చేయడంతో పాటు ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవచ్చు. గ్రామాభివృద్ధికి సంబంధించి మహాత్మాగాంధీ అభిప్రాయాలు చాలా ముఖ్యమైనవి. భారతదేశం గ్రామాల భూమి అని, ఈ గ్రామాలు అభివృద్ధి చెందకపోతే గ్రామాభివృద్ధి సాధ్యం కాదు అప్పటి వరకు దేశం అభివృద్ధి చెందిందని చెప్పలేము. మొత్తం భౌగోళిక ప్రాంతంలో 80% గ్రామీణ ప్రాంతం. గరిష్ట భౌగోళిక ప్రాంతంలో నివసించే గరిష్ట జనాభా అంటే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందే వరకు దేశం అభివృద్ధి చెందుతుందని మనం చెప్పలేము. భారత రాజ్యాంగం న్యాయం మరియు సమానత్వం యొక్క లక్ష్యాలను స్వీకరించింది. ఈ లక్ష్యాలను సాధించడానికి గ్రామీణ ప్రాంతాలకు ఆహారం, దుస్తులు, నివాసం, విద్య మరియు ఆరోగ్య సౌకర్యాలు వంటి ప్రాథమిక అవసరాలను అందించాలి. గ్రామీణ ప్రాంతాలు స్వయం ఆధారితంగా మారితేనే, అసలు అర్థంలో గ్రామీణాభివృద్ధి జరిగిందని చెప్పవచ్చు . గ్రామీణాభివృద్ధి ముఖ్యం ఎందుకంటే ఇది గ్రామీణ ప్రజలు తమను తాము అభివృద్ధి చేసుకోవడానికి సహాయపడుతుంది మరియు దానితో పాటు దేశాలు ఆర్థిక స్థితిని చైతన్యవంతం చేస్తాయి.

2.7. గ్రామాభివృద్ధికి కార్యక్రమాలు:

స్వాతంత్ర్యానంతరం కొన్ని ముఖ్యమైన గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అమలు చేయబడిన కార్యక్రమాలు క్రింది విధంగా ఉన్నాయి:

1) కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్:

1952వ సంవత్సరంలో గ్రామీణ సమాజాన్ని కేంద్రబిందువుగా పరిగణిస్తూ ఈ సమాజం యొక్క సమగ్ర అభివృద్ధి కోసం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమం ప్రారంభించబడింది. వ్యవసాయాభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం, గ్రామీణాభివృద్ధిలో బాధ్యతాయుతమైన మరియు నిర్మాణాత్మక నాయకత్వాన్ని సృష్టించడం, ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో అభివృద్ధిని తీసుకురావడం మరియు గ్రామీణ ప్రాంతాల్లో కనీస అవసరాలు అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.

2) సెక్టోరల్ (డివిజనల్) అభివృద్ధి కార్యక్రమం:

సెక్టోరల్ డివిజన్ దృష్ట్యా ఈ కార్యక్రమాలు ప్రారంభించారు. వివిధ ప్రాంతాల్లోని వివిధ సమస్యలను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా ఒకే కార్యక్రమాన్ని అమలు చేయకుండా వివిధ ప్రాంతాలకు వ్యక్తిగత కార్యక్రమాలు ప్రారంభించి, దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను పరిష్కరించారు.

3) ఉపాధి కల్పన కార్యక్రమాలు వివిధ రకాల నిరుద్యోగం కాలానుగుణ నిరుద్యోగం, నిరుద్యోగం, దాగి ఉన్న నిరుద్యోగం రూపంలో కొనసాగుతుంది లేదా ప్రజలు కొన్ని రోజులు నిమగ్నమై ఉంటే మళ్లీ వారు నిరుద్యోగులుగా ఉంటారు. గ్రామీణ ప్రజల కనీస అవసరాలు తీర్చేందుకు ఉపాధి కల్పించాలి. దీని కోసం అనేక ఉపాధి కల్పన కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి, దీని ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను సృష్టించవచ్చు.

4) కనీస అవసరాల కార్యక్రమం గ్రామీణ ప్రజల ప్రాథమిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని కనీస అవసరాల కార్యక్రమం అమలు చేయబడుతుంది. ఈ కార్యక్రమం ఆహారం, దుస్తులు, వసతి, విద్య , ఆరోగ్యం, తాగునీరు, గ్రామీణ విద్యుదీకరణ, రోడ్ల నిర్మాణం, అపరిశుభ్రమైన గ్రామీణ ప్రాంతాల పునరుద్ధరణ మరియు ఇతర అవసరాలు మరియు అవసరాలు వంటి ప్రాథమిక అవసరాలను నెరవేర్చింది. కనీస అవసరాలు తీర్చే ప్రయత్నం చేశారు.

5) సమగ్ర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం:

గ్రామీణ సమాజంలోని బలహీన వర్గాలు తమ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం అమలు చేయబడింది. సమాజంలోని బలహీన వర్గాలకు ఆర్థిక సహాయం అందించబడింది, తద్వారా వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలతో పాటు చిన్న మరియు కుటీర పరిశ్రమలు కూడా ప్రారంభించబడ్డాయి. పేదరికాన్ని కొంతమేరకు నిర్మూలించడంలో ఇది ఎంతగానో ఉపయోగపడింది.

2.8. సారాంశం:

పట్టణ ప్రాంతంతో పోలిస్తే గ్రామీణ ప్రాంతం విస్తారంగా ఉంది, ఎందుకంటే 70% ప్రజలు గ్రామాల్లో నివసిస్తున్నారు. గ్రామీణ ప్రాంతం కొండ ప్రాంతాల నుండి దేశమంతటా సముద్రతీర ప్రాంతాల వరకు విస్తరించి ఉంది. వివిధ ప్రాంతాలకు భిన్నమైన సమస్యలు ఉన్నాయి. సంప్రదాయ విధానాలపై నమ్మకం కారణంగా గ్రామీణ సమాజం ఆర్థికాభివృద్ధికి దూరమైంది. ఈ కారణంగానే ప్రకృతి, పరిధి, లక్ష్యాలు, ప్రాముఖ్యత మరియు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు వంటి అంశాలు ఇక్కడ అధ్యయనం చేయబడ్డాయి. గ్రామీణ ప్రాంతాల్లోని వివిధ సమస్యలను అర్థం చేసుకుని తదనుగుణంగా కార్యక్రమాలను అమలు చేసేందుకు ప్రయత్నించాలన్నారు.

భారతదేశం తన ఆర్థిక పురోగతిలో గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుంది. గ్రామాలు అభివృద్ధి చెందితేనే నిజమైన అర్థంలో భారతదేశం అభివృద్ధి చెందినట్లు చెప్పవచ్చు. బ్రిటిష్ రాజ్యానికి ముందు భారతదేశ గ్రామాలు స్వయం సమృద్ధిగా మరియు స్వతంత్రంగా ఉండేవి. అనుభవజ్ఞులైన గ్రామ పంచల చేతుల్లో గ్రామాల పరిపాలన ఉండేది. బ్రిటీష్ కాలంలో దేశంలో స్వయం సమృద్ధి గ్రామాల స్వభావం అంతరించి, ఫలితంగా అనేక సమస్యలు ఉనికిలోకి వచ్చాయి.

స్వాతంత్ర్యానంతరం అనేక గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు అమలులోకి వచ్చాయి. నిర్ధిష్ట లక్ష్యాలు నిర్ణయించబడ్డాయి– గ్రామాభివృద్ధి అంటే ఏమిటి? గ్రామీణాభివృద్ధి యొక్క స్వభావం, పరిధి మరియు ఇతర పాయింట్ల లక్ష్యాలను పరిగణనలోకి తీసుకొని ముందుకు తెచ్చారు. గ్రామీణాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధికి లింక్ ఉందని చెప్పారు.

2.9. మాదిరి పరీక్ష ప్రశ్నలు:

1) గ్రామీణాభివృద్ధి అంటే ఏమిటి? దాని స్వభావాన్ని వివరించండి?

2) గ్రామీణాభివృద్ధికి అర్థం మరియు గ్రామీణాభివృద్ధి పరిధిని తెలియజేయండి?

3) గ్రామీణాభివృద్ధి భావనను వివరించండి మరియు దాని లక్ష్యాలను తెలియజేయండి?

4) గ్రామీణాభివృద్ధి యొక్క పరిధి ఏమిటి మరియు దాని ప్రాముఖ్యతను ఇవ్వండి?

5) వివిధ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను సంక్షిప్తంగా వివరించండి?

2.10. ఆధార గ్రంథాలు:

(1) www.gov.nic.in HYPERLINK "http://www.gov.nic.in/" www.slideshare.com

(2) Mishra S. K. & Puri V. K., Himalaya Publishing House, New Delhi, 2006 "Development Issues of Indian Economics".

(3) Desai Vasant, Himalaya Publishing House, Mumbai, 2005 "Rural Development in India -Past Present and Future".

(4) Rudra Dutt & K.P.M. Sundaram, S. Chand & Company, Delhi, 2000 - "Indian Economics".

(5) Rural India, Publication Division, Ministry of Information and Broadcasting, GOI.

(6) Kurukshetra, Publication Division, Ministry of Information and Broadcasting, GOI.

– డా॥ పందిటి శాంసన్

పాఠం - 3

మహాత్మాగాంధీ నమూనా

3.0. లక్ష్యం:

ఈ పాఠ్య భాగము చదివిన తరువాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

- మహాత్మాగాంధీ నమూనాలోని ప్రధాన అంశాలు గురించి.
- స్వాతంత్ర్యానంతరం ఆ నమూనాని పాటించనందున ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యల గురించి.
- ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థలోని లోపాల సవరణకు మహాత్మాగాంధీ నమూనా అమలు గురించి తెలుసుకోగలరు.
- భారతదేశ గ్రామీణాభివృద్ధికి మార్గదర్శకత గురించి తెలుసుకోగలరు.

పాఠ్య నిర్మాణ క్రమం:

3.1. పరిచయం

3.2. ఆదర్శ గ్రామము

3.3. పరిపాలనా వికేంద్రీకరణ

3.4. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

34.1. వ్యవసాయము

3.4.2. ఉద్యోగిత

3.4.3. పారిశ్రామికీకరణ

3.5. ధర్మకర్తృత్వము

3.6. మహాత్మాగాంధీ నమూనా – భారతదేశ గ్రామీణాభివృద్ధికి మార్గదర్శకత

3.7. సారాంశం

3.8. మాదిరి పరీక్ష ప్రశ్నలు

3.9. ఆధార గ్రంథాలు

3.1. పరిచయం:

పలువురి అభిప్రాయం ప్రకారం మహాత్మాగాంధీ గ్రామీణ అభివృద్ధి నమూనా, ప్రస్తుత ప్రపంచ పరిస్థితులలో ఆదర్శప్రాయమైనదే కాని ఆచరణ సాధ్యమైనది కాదు. కాని ఈనాటి మన దేశ సమస్యలను పరిశీలన చేస్తే వాటికి పరిష్కార మార్గం మహాత్మాగాంధీ నమూనాలో ఉన్నదని ద్యోతకమౌతుంది. భారతదేశానికి పల్లెలు పట్టుకొమ్మలు. అటువంటి పల్లెల అభివృద్ధికి మార్గమును గాంధీ గ్రామీణ అభివృద్ధి నమూనా తెలియచేస్తున్నది. భారతదేశములోని గ్రామాల అభివృద్ధికి మహాత్మాగాంధీ నమూనాను అమలుపరుచుటే అన్నింటికన్నా మేలైన మార్గము.

సామాజిక వ్యవస్థను పునరుద్ధరించటానికి మహాత్మాగాంధీచే సూచించబడిన అభివృద్ధి నమూనాలో భౌతికాంశాల కన్నా నైతిక విలువలకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడినది. కాబట్టి దీనిని పలువురు ఆదర్శప్రాయమైన సమాజం రామరాజ్యంలాగా ఉండాలి. అంతమాత్రం చేత గాంధీ రాచరిక ప్రభుత్వాన్ని సమ్మతించినట్లు కాదు. రామరాజ్యంలో ప్రజాభిప్రాయానికి ఉన్నంత విలువ ఆదర్శ గ్రామ పరిపాలనలో ఉండాలనేది ఆయన అభిమతం. ప్రజలకు అనంతమైన అధికారాలు ఉండాలని ఈ అధికారాలు నైతిక విలువలకు లోబడి ఉండాలి అన్నారు. అనగా ఆదర్శ సమాజంలో ప్రజలకు సార్వభౌమాధికారాలు (Sovereign Powers) ఉండాలి. కాని వారు నీతి, న్యాయాలకి, ధర్మానికి కట్టుబడి ఉండాలని మహాత్మాగాంధీ సూచించారు.

3.2. ఆదర్శ గ్రామము:

భారతదేశంలోని అధిక జనాభా పల్లెలలో నివసిస్తున్నారు. గ్రామాలు భారతదేశ అభివృద్ధికి పట్టుకొమ్మలు. అటువంటి గ్రామాలు నశ్వరమైతే దేశం అభివృద్ధి చెందదని చెప్తూ గ్రామాల ప్రాధాన్యతను మహాత్మాగాంధీ విశదీకరించారు. మనదేశంలో ప్రాచీన కాలం నుంచీ కూడా బలమైన స్థానిక సంస్థలుండేవి. అది ప్రజలను విదేశీ దండయాత్రల నుంచి రక్షించి ప్రజలకు ప్రశాంతమైన జీవితాన్ని అందినవి. బ్రిటీష్ పరిపాలనకు ముందర భారతదేశంలో గల ఇట్టి గ్రామాలు వృత్తి వికేంద్రీకరణలో స్వయం సమృద్ధంగా ఉండేవని గాంధీ తెలిపారు. ఇట్టి స్వయం పోషకాలైన గ్రామాలను బ్రిటీష్‌వారు భారత దేశాన్ని వలస ఆర్థిక వ్యవస్థగా చేసుకుని క్రమమైన పథకం ప్రకారం నాశనం చేశారు. అన్యాగారాల వలె ఉన్న గ్రామాలను బ్రిటీష్ ప్రభుత్వం "శాశ్వత శిస్తు నిర్ణయ విధానం" వంటి భూస్వామ్య పద్ధతుల ద్వారా నాశనం చేశారు. వ్యవసాయదారులను వ్యవసాయ కూలీలుగా చేశారు. స్వేచ్ఛా వ్యాపారం మిషతో కుల వృత్తులను కూలదోశారు. వారు ప్రవేశపెట్టిన రైలు మార్గాల వలన గ్రామీణ ప్రజలు పాశ్చాత్య నాగరికతకు అలవాటుపడి వ్యవసాయోత్పత్తులు అమ్మగా వచ్చిన ద్రవ్యాన్ని విదేశీ వస్తువులపై మోజులో మంచినీళ్ళలాగా ఖర్చు పెట్టారు. "స్వదేశీ" భావనను మరిచారు. గాంధీజీ ప్రకారం "స్వదేశీ" అనగా భారతీయత అని అర్థం. అట్టి భారతీయతను ప్రతిబింబిస్తూ స్వయం సమృద్ధంగా స్వయం పోషకాలుగా ఉండే గ్రామాల నిర్మాణానికి కావలసిన ప్రధాన అంశాలు ఈ క్రింది విధంగా పేర్కొనబడ్డాయి.

3.3. పరిపాలనా వికేంద్రీకరణ:

బి) భూమిని ఒక యజమాని తిరిగి ప్రారంభించవచ్చు, ఒకవేళ 'వ్యక్తిగత సాగు' కోసం మాత్రమే మరియు పునఃప్రారంభించబడిన సందర్భంలో, కౌలుదారు నిర్దేశించిన కనీస విస్తీర్ణానికి హామీ ఇవ్వబడుతుంది.

అద్దెదారులకు యాజమాన్య హక్కు:

భూ సంస్క రణలు కౌలుదారులకు యాజమాన్య హక్కులను కల్పించాయి. కౌలుదారులకు భూమిపై యాజమాన్య హక్కులను కల్పించడం అనేది రెండవ పంచవర్ష ప్రణాళిక ద్వారా రాష్ట్రంతో ప్రత్యక్ష సంబంధంలో ఉన్న కౌలుదారులను తిరిగి ప్రారంభించలేని ప్రాంతంలో తీసుకురావడానికి చాలా కావాల్సినదిగా భావించబడింది. దీని ప్రకారం, అద్దెదారులపై యాజమాన్య హక్కును అందించడానికి కొన్ని రాష్ట్రాలు చట్టాలను అవలంబిస్తాయి. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్, కర్ణాటక మరియు కేరళ ఇతర రాష్ట్రాలు అటువంటి చట్టాలను ఆమోదించిన దానికంటే ఎక్కువ విజయాన్ని సాధించాయి. ఈ చట్టం 6.32 మిలియన్ హెక్టార్ల భూమిపై దాదాపు 12.42 మిలియన్ల కౌలుదారులకు యాజమాన్య హక్కులను ఇచ్చింది. అయితే, ఈ చట్టం యొక్క మొత్తం విజయం అంచనాలకు దూరంగా ఉంది.

సి. వ్యవసాయ పునర్ వ్యవస్థీకరణ వ్యవసాయ హోల్డింగ్‌ల సీలింగ్:

వ్యవసాయ హోల్డింగ్‌లపై సీలింగ్ అనేది ఒక వ్య క్తి కలిగి ఉన్న భూమిపై చట్టబద్ధమైన సంపూర్ణ పరిమితిని సూచిస్తుంది. భూసంస్క రణలు నిర్దిష్ట పరిమితికి మించిన భూస్వాముల అన్ని భూములను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని చిన్న యజమానులకు వారి హోల్డింగ్‌లను ఆర్థికంగా లాభదాయకంగా మార్చడానికి లేదా భూమి డిమాండ్‌ను తీర్చడానికి భూమి లేని కార్మికులకు పంపిణీ చేసే నిబంధనను రూపొందించింది.

భారతదేశం రాష్ట్రాలు భూమిపై సీలింగ్ విధించడానికి సంబంధించిన విధానాలను రూపొందించడానికి, జూలై 1972వ సంవత్సరంలో ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో చేపట్టిన భూ హోల్డింగ్‌లపై సీలింగ్‌పై కొత్త విధానం యొక్క ముఖ్య మైన అంశాలు:

- 18 ఎకరాల తడి భూమి మరియు 54 ఎకరాల నీటిపారుదల భూమికి పైకప్పును తగ్గించడం.
- ఐదుగురు కుటుంబానికి తగ్గిన సీలింగ్ భూమిని నిర్ణయించడానికి యూనిట్‌గా వ్యక్తిగతంగా కాకుండా కుటుంబాన్ని మార్చడం.
- సీలింగ్ నుండి తక్కు వ మినహాయింపులు. బినామీ లావాదేవీలను శూన్యమని ప్రకటించడం కోసం రిట్రోస్పెక్టివ్ అప్లికేషన్ న్యాయస్థానాలలో సవాలు నుండి చర్యలు తీసుకోవడానికి, సివిల్ కోర్టుల అధికార పరిధి నిరోధించబడింది.
- ఈ చట్టాలు చాలా వరకు రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చబడ్డాయి, ఇది ఫండమ్ ఉల్లంఘన ఆధారంగా న్యాయస్థానాలలో ఎటువంటి సవాలుకు మించి ఉంచుతుంది.

హోల్డింగ్‌ల ఏకీకరణ:

ఎంటల్ హక్కు లు. భారతదేశంలోని భూభాగాలు చిన్నవి మరియు చిన్నవిగా ఉన్నాయి. చిన్న మరియు ఛిన్నాభిన్న మైన హోల్డింగ్‌లు యాంత్రీకరణను పరిమితం చేయడం, భూమిని వృధా చేయడం, భూ నిర్వహణలో సమస్యలను సృష్టించడం మొదలైన వాటి ద్వారా వ్యవసాయాన్ని ప్రభావితం చేస్తాయి. భూమి యొక్క ఫ్రాగ్మెంటేషన్ సమస్యను పరిష్కరించడానికి, హోల్డింగ్ యొక్క ఏకీకరణ కొలత చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని ప్రకారం, భారత ప్రభుత్వం హోల్డింగ్‌ల ఏకీకరణ పద్ధతిని అవలంబించింది, దీని ద్వారా ఒక రైతు / ఆమె కలిగి ఉన్న వివిధ ప్లాట్లలోని మొత్తం భూమికి సమానంగా ఒక ఏకీకృత

హోల్డింగ్‌ను ఇవ్వ బడుతుంది.

హోల్డింగ్ యొక్క ఏకీకరణ కార్యక్రమం ప్రారంభంలో స్వచ్ఛందంగా చేయబడింది, కానీ తరువాత అది తప్పనిసరి చేయబడింది. హోల్డింగ్ యొక్క ఏకీకరణ పురోగతి చాలా నెమ్మదిగా ఉంది. మార్చి 31, 2002 నాటికి, 142 మిలియన్ హెక్టార్ల మొత్తం సాగు విస్తీర్ణంలో 66.10 మిలియన్ హెక్టార్లు మాత్రమే ఏకీకృతం చేయబడ్డాయి. ఆ విధంగా, దేశంలోని కన్సోలబుల్ ఏరియాలో 1/3వ వంతు మాత్రమే ఏకీకృతం చేయబడింది. భారతదేశంలో హోల్డింగ్‌ల ఏకీకరణలో ఒక సాధారణ సమస్య ఏమిటంటే, ధనవంతులు మరియు ప్రభావవంతమైన సమూహం తరచుగా ఫలవంతమైన టైల్ మరియు బాగా ఉన్న భూమిని పొందగలుగుతారు, అయితే పేద మరియు ప్రభావం లేనివారు తక్కు వ భూమిని పొందుతారు.

7.6. కీలక పదాలు:

GDP: స్థూల దేశీయ ఉత్పత్తి.

విధానం: సాధించడానికి లక్ష్యంగా ఉన్న డాక్యుమెంటరీ ధోరణి మరియు ప్రేమ్‌వర్క్.

సంస్కరణ: ఇప్పటికే ఉన్న ఫ్రేమ్‌వర్క్ రూపాలను మెరుగుపరచడం మరియు పునర్ నిర్వచించడం.

ఏకీకరణ: చెల్లాచెదురుగా మరియు ఛిన్నాభిన్నమైన భూమిని సరిచేయడం మరియు కలపడం.

7.7. మాదిరి పరీక్ష ప్రశ్నలు:

1) భారతీయ వ్యవసాయంలో వృద్ధి మరియు ఉత్పాదకత పోకడలను చర్చించండి. భారతదేశంలో వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉండటానికి కారణాలు ఏమిటి? కొన్ని నివారణలను సూచించండి.

2) భారతదేశంలో వ్యవసాయంపై ఆర్థిక సంస్కరణల ప్రభావాలను చర్చించండి?

3) భారత ప్రభుత్వం చేపడుతున్న వివిధ వ్యవసాయ విధానాలను చర్చించండి?

4. భారతదేశంలో భూ సంస్కరణల భాగాలు ఏమిటి? భూ సంస్కరణలను మూల్యాంకనం చేయండి?

7.8. ఆధార గ్రంథాలు:

1) Chand, R (2016): Doubling Farmers' Income: Strategy and Prospects, Presidential address, Seventy Sixth Annual Conference, The Indian Society of Agricultural Economics.

2) Datt, Ruddar and K.P.M Sundharam (2001): Indian Economy, S. Chand & Company LTD., New Delhi.

3) Dhar, P. K. (2003): Indian Economy: Its Growing Dimensions, Kalyani Publishers, Delhi.

4) Misra, S. K. and V. K. Puri (2008): Indian Economy Its Himalaya Publishing House, Nagpur.

5) Singh, R.M (2017): Development Experience, "Doubling farmers income by 2022: Here is a 7 step path to move forward', Financial Express , September, 15, 2017.

6) Soni, R.N. (2004): Leading Issues in Agricultural Economics (Theo Vishal Publishing Co., Jalandhar.

– డా॥ పందిటి శాంసన్.

పాఠం - 8

హరిత విప్లవం

పాఠ్య నిర్మాణ క్రమం:

8.0. ఉద్దేశ్యాలు

8.1. పరిచయం

8.2. హరిత విప్లవం

8.3. హరిత విప్లవం చరిత్ర

8.4. మెక్సికోలో హరిత విప్లవం అభివృద్ధి

8.5. ఐఆర్-8 బియ్యం ఫిలిప్పిన్స్

8.6. హరిత విప్లవం - భారతదేశం

8.7. హరిత విప్లవం ప్రభావం

8.7.1. సాంద్ర వ్యవసాయ జిల్లా పధకం (IADP) **1960**

8.7.2. సాంద్ర వ్యవసాయ ప్రాంతాల పధకం (IAAP) **1964**

8.7.3. అధిక దిగుబడినిచ్చే విత్తనాలు (HYVP) **1964**

8.7.4. ఆధునిక సాంకేతిక పద్ధతులు

8.7.5. నీటిపారుదల సౌకర్యం

8.7.6. బ్యాంకుల జాతీయీకరణ

8.7.7. ప్రధాన పంటల సాగు విస్తీర్ణం-సాంకేతిక పరిజ్ఞానం ప్రభావం

8.7.8. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రభావం

8.7.9. వ్యవసాయ యాంత్రీకరణ

8.7.10. రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు

8.7.11. అల్ప ఫలన కాలపు పంటలు

8.8. హరిత విప్లవం-లాభాలు

8.9. హరిత విప్లవం-నష్టాలు

8.10. రెండవ హరిత విప్లవం

8.11. హరిత విప్లవం-విమర్శ

8.11.1. భారతదేశ ఆర్థిక సార్వభౌమాధికారంపై ప్రభావం

8.11.2. సరళీకృత ఆర్థిక విధానం-రైతులపై ప్రభావం

8.11.3. రైతుల ఆత్మహత్యలు

8.11.4. పర్యావరణ నష్టం

8.11.5. పెరిగిన ప్రాంతీయ సమానతలు

8.12. భారత ఆర్థిక వ్యవస్థపై హరిత విప్లవం ప్రభావం

8.13. ముగింపు

8.14. సాంకేతిక పదాలు

8.15. మాదిరి పరీక్ష ప్రశ్నలు

8.16. ఆచూకి గ్రంధాలు

8.0. ఉద్దేశ్యాలు:

- భారతదేశంలో 1965-68 సంవత్సరాల కాలంలో హరిత విప్లవం ప్రారంభమైనది.
- ఆధునిక పద్ధతులు మరియు సాంకేతికతలను అనుసరించడం వలన భారతీయ వ్యవసాయం పారిశ్రామిక వ్యవస్థగా మార్చబడిన కాలంగా హరిత విప్లవాన్ని సూచిస్తారు.
- భారతీయ వ్యవసాయ రంగం పురాతన మరియు శ్రమ సాంద్రత పద్ధతుల నుండి నూతన, వినూత్న మరియు సాంకేతిక పద్ధతుల నుండి పరివర్తన చెందింది.
- అధిక దిగుబడినిచ్చే వెరైటి (HYV) విత్తనాలు, ట్రాక్టర్లు, నీటిపారుదల సౌకర్యాలు, పురుగుమందులు మరియు ఎరువుల లాంటి ఉత్పత్తుల వినియోగాన్ని కలిగి ఉన్నది.
- భారత హరిత విప్లవం ఎం.ఎస్. స్వామినాధన్ ఆలోచన కాబట్టి హరిత విప్లవ పితామహుడు అంటారు.
- హరిత విప్లవం ముఖ్యంగా పంజాబ్, హర్యానా మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుదలకు దారితీసింది.

8.1. పరిచయం:

అప్పటి ప్రధానమంత్రి 'శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి', కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి 'శ్రీ సి. సుబ్రహ్మణ్యన్' ఆధ్వర్యంలో 'ఎమ్.ఎస్. స్వామినాధన్' అమలు చేసిన వ్యవసాయ విప్లవమే హరిత విప్లవం. నోబెల్ గ్రహీత, ప్రపంచ హరిత విప్లవ పితామహుడైన 'నార్మన్ బోర్లగ్' పర్యవేక్షణలో మొదలైన ఈ మహత్తర పధకం భారతదేశ వ్యవసాయ రంగ భవితను తిరగరాసి, ఆహార ధాన్యాల కొరతను మరచి, మిగులుపై ఆధారపడే విధంగా చేసింది.

దేశ స్వాతంత్ర్యం సమయానికి దేశంలో 90.0% జనాభా వ్యవసాయమే జీవనోపాధిగా పల్లెల్లో ఉండేది. పెరుగుతున్న జనాభా, ఎన్నో ఏళ్ళుగా మారని సేద్య పద్ధతులు, వ్యవసాయంలో తగినంత పురోగతి లేకపోగా దేశ వృద్ధిని ప్రతికూలంగా ప్రభావితం చేశాయి. 1961వ సంవత్సరంలో దేశం ఎదుర్కొన్న క్షామం వలన తీవ్ర ఆహార కొరత ఏర్పడినది. 1964వ సంవత్సరం వరకు వ్యవసాయ రంగానికి తగిన ఊతమివ్వటంలో ప్రభుత్వ విధానాలు సైతం విఫలమయ్యాయి.

మొదటి పంచవర్ష ప్రణాళిక తరువాత ఉపేక్షకు గురియైన వ్యవసాయ రంగం గురించి అప్పటి ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రకారం "స్వాతంత్ర్యం వచ్చిన పదేళ్ళ తరువాత కూడా వ్యవసాయ ప్రధాన దేశమైన మనదేశం, మనకు తగినంత ఆహారం పండించుకోవడంలో విఫలం అయ్యాం, దేవుడి పైనో, వరదల పైనో, క్షామం పైనో నెపముంచి లాభం లేదు. మన ప్రణాళికలలోనే లోపం ఉన్నదన్న విషయాన్ని ఒప్పుకోవాలి అని అన్నారు.

1950వ సంవత్సరం నుండే PL-480 (పబ్లిక్ లా) అనే అమెరికన్ చట్టం ప్రకారం వారి నుండి గోధుమలు పెద్ద ఎత్తున భారతదేశానికి దిగుమతి అయ్యేవి. 1960-64 సంవత్సరాల మధ్య కాలంలో అత్యధికంగా 16 మిలియన్ టన్నుల గోధుమలు దిగుమతి అయ్యాయి. ఈ దిగుమతుల వలన ప్రపంచం భారతదేశాన్ని ఒక "బాస్కెట్ కేస్" లా చూడసాగింది. ముఖ్యంగా 02-06-1964 వ సంవత్సరంలో ప్రధానమంత్రిగా శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అయ్యేనాటికి మన దేశంలో వ్యవసాయ రంగం ఈ క్రింది ప్రధానమైన సమస్యలను ఎదుర్కొంటున్నది. అవి:

- ధాన్యం కొరత
- ధరల పెరుగుదల
- వ్యవసాయంలో తిరోగతి
- పారిశ్రామికాభివృద్ధి నెమ్మదించి నిరుద్యోగ సమస్య పెరుగుదల సంభవించినది.
- విదేశీ మారక నిల్వలు దాదాపు ఖాళీ అయ్యాయి.

ఈ సమస్యలను ఎదుర్కొనుటకు ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి వ్యవసాయ సంస్కరణలను పెద్దపీట వేసి, మేధావి అయిన శ్రీ సి. సుబ్రహ్మణ్యన్‌ను ఆహార వ్యవసాయ శాఖ మాత్యులుగా నియమించారు. శ్రీ సి. సుబ్రహ్మణ్యన్ నార్మన్ బోర్లాగ్ గురించి ఆయన మెక్సికోలో విజయవంతంగా పండించిన నూతన వంగడం HYV - హై ఈల్డ్ వెరైటి (తక్కువ సమయంలో అధిక దిగుబడి), మరగుజ్జు గోధుమ వంగడాల గురించి తెల్సుకొని, వాటి దిగుమతికి ప్రణాళిక సిద్ధం చేశారు.

ప్రత్యేక విమానాలలో 16,000 టన్నుల మరగుజ్జు గోధుమ విత్తనాలను దిగుమతి చేసుకున్నారు. అదేవిధంగా పెద్ద ఎత్తున ఎరువుల దిగుమతి, ఎరువుల పరిశ్రమలో విదేశి ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానించారు. ఎమ్.ఎస్. స్వామినాధన్ మరియు బి. శివరామ్‌ల ఆధ్వర్యంలో దేశం నలుమూలలా ఆ గోధుమల సాగును వ్యాపింపజేశారు. ఆ విధంగా సాగుకు ఆధునిక పద్ధతుల అవసరం ఉండటంతో ట్రాక్టర్లు, ఇతర పరికరాలు, పనిముట్ల గిరాకి పెరిగి పారిశ్రామిక రంగం కూడా అభివృద్ధి సాధించింది. అదేవిధంగా, అధిక శ్రమ అవసరంతో వ్యవసాయ కూలీలకు తగినంత పని, తద్వారా ఆదాయ, వ్యయ స్థాయిలలో పురోగతి ప్రారంభమైనది.

8.2. హరిత విప్లవం అర్థం:

హరిత విప్లవం లేదా మూడవ వ్యవసాయ విప్లవం (నియోలిథిక్ విప్లవం మరియు బ్రిటీష్ వ్యవసాయ విప్లవం తరువాత) 1950-60 సంవత్సరాల మధ్యకాలంలో జరిగిన పరిశోధన సాంకేతిక బదిలీ అంశాల కారణంగా హరిత విప్లవం ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో వ్యవసాయ ఉత్పత్తిని అధికం చేసింది. ముఖ్యంగా 1960వ సంవత్సరంలో తృణ ధాన్యాలు, గోధుమలు మరియు బియ్యంతో సహా అధిగ దిగుబడినిచ్చే రకాలు (HYV) తో సహా నూతన సాంకేతికతలను స్వీకరించడానికి

దోహదపడినది. ఇందులో రసాయన ఎరువులు, వ్యవసాయ రసాయనాలతో ముడిపడి ఉన్నది. నియంత్రిత నీటి సరఫరా మరియు యాంత్రీకరణతో సహా నూతన సాగు పద్ధతులు మొదలగునవి సాంప్రదాయ సాంకేతికతలను అధిగమించడానికి సాధనాల ప్యాకేజ్‌గా పరిగణింపబడినాయి. హరిత విప్లవం యొక్క ముఖ్యమైన అంశాలను ఈక్రింది విధంగా వివరించవచ్చును. అవి:

- అత్యాధునిక సాంకేతిక మరియు మూలధన ఉత్పత్తుల ఉపయోగం.
- వ్యవసాయంలో ఆధునిక శాస్త్రీయ పద్ధతులను వినియోగించడం.
- అధిక దిగుబడినిచ్చే విత్తనాల వినియోగం.
- రసాయన ఎరువుల వినియోగం.
- భూ కమతాల ఏకీకరణ.
- నూతన యంత్ర పరికరాల వినియోగం.

హరిత విప్లవం ఫోర్డ్ ఫౌండేషన్ మరియు రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ మెక్సికోలో అభివృద్ధిలో కృషి చేశాయి. దీనిలో వ్యవసాయ శాస్త్రవేత్త నార్మన్ బోర్లాగ్‌ను హరిత విప్లవ పితామహుడు అంటారు. మెక్సికోలో ఆకలి నుండి ఒక బిలియన్ పైగా ప్రజలను రక్షించిన వ్యక్తి. అధిక దిగుబడినిచ్చే తృణ ధాన్యాల రకాలను అభివృద్ధి చేయడం, నీటిపారుదల, మౌళిక సదుపాయాల విస్తరణ, నిర్వహణ పద్ధతుల ఆధునీకరణ, హైబ్రిడైజ్డ్ విత్తనాలు, కృత్రిమ ఎరువులు, రైతులకు పురుగు మందుల పంపిణీ, మొదలగు వాటి ద్వారా హరిత విప్లవం అభివృద్ధిలో ప్రధాన పాత్ర వహించాయి.

8.3. హరిత విప్లవం చరిత్ర:

హరిత విప్లవం అనే పదాన్ని మొట్టమొదటి సారి యుస్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ నిర్వాహకుడు విలియం. ఎస్. గాండ్ 08-03-1968వ సంవత్సరంలో ఒక ప్రసంగంలో ఈక్రింది విధంగా పేర్కొన్నాడు. వ్యవసాయ రంగంలో హరిత విప్లవం మరియు ఇతర పరిణామాలు నూతన విప్లవం యొక్క రూపాలను కలిగి ఉన్నాయి. ఇది సోవియట్ యూనియన్ వలే హింసాత్మక ఎర్ర విప్లవం కాదు లేదా ఇరాన్ షా లాంటి శ్వేత విప్లవం కాదు. నేను దానిని హరిత విప్లవం అని పిలుస్తాను అని అన్నారు.

8.4. మెక్సికోలో హరిత విప్లవం అభివృద్ధి:

మెక్సికోను హరితవిప్లవానికి జన్మ స్థలం మరియు స్మశాన వాటిక అని పిలుస్తారు. ముఖ్యంగా 20వ శతాబ్దంలో రెండు విప్లవాలు గ్రామీణ మెక్సికోను మార్చాయని నిరూపించబడినది. మొదటిది మెక్సికన్ విప్లవం (1910-20) మరియు హరిత విప్లవం (1950-70).

అమెరికా ప్రభుత్వం UNO, FAO మరియు రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ మద్దతుతో అమెరికా ప్రభుత్వానికి దాని పొరుగు దేశం మెక్సికోలో అంతర్జాతీయ వ్యవసాయ అభివృద్ధికి సమానంగా మారిన వ్యవసాయంలో సాంకేతికత మరియు శాస్త్రీయ నైపుణ్యాన్ని ఉపయోగించడంలో ఒక ముఖ్యమైన పరణామం. ముఖ్యంగా మెక్సికో వ్యవసాయ ఉత్పాదకతను మార్చడానికి ప్రయత్నం చేసింది. ప్రత్యేకించి దాని వాయువ్య ప్రాంతంలో పోడి భూమి సాగుతో కాకుండా నీటి పారుదల

ద్వారా, ఆహార స్వయం సంవృద్ధి లేకపోవడం వలన, ఈ సమస్య పరిష్కరించడానికి పెద్ద ఎత్తున ఉత్పత్తి సవాళ్ళను ఎదుర్కొన్న మెక్సికో మధ్య మరియు దక్షిణ మెక్సికో ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తి మందగించడం ప్రారంభమైంది. హరిత విప్లవం ద్వారా పెరిగిన వ్యవసాయోత్పత్తి మెక్సికోలో ఆహార స్వయం సంవృద్ధిని సాధించింది. తద్వారా పెరుగుతున్న పట్టణీకరణ, జనాభాకు ఆహారం అందించడానికి, పేదలకు ఆహారం అందివ్వడానికి విలువైన మార్గంగా హరితవిప్లవం ద్వారా కృషి జరిగింది. సాధారణంగా హరిత విప్లవం యొక్క విజయం వ్యవసాయంలో యంత్రాల వినియోగంపై ఆధారపడి ఉంటుంది.

మెక్సికన్ అధ్యక్షుడు మాన్యుయెల్ అవిలా కమాచో (1940-46) పరిపాలనలో ప్రభుత్వం నూతన జాతుల మొక్కలను అభివృద్ధి చేయడానికి వనరులను సమీకరించింది. 1941 వ సంవత్సరంలో అమెరికా శాస్త్రవేత్తల బృందం రిచర్డ్ బ్రాడ్‌ఫీల్డ్ పాల్ సి మాంగెల్స్ డోర్ఫ్ మరియు ఎల్విన్ చార్లెస్ స్టాక్‌మూన్‌లు మెక్సికన్ వ్యవసాయంలో నూతన విధానాలు, పద్ధతులను సిఫార్సు చేశారు. 1943వ సంవత్సరంలో మెక్సికన్ ప్రభుత్వం అంతర్జాతీయ మొక్కజొన్న మరియు గోధుమ అభివృద్ధి కేంద్రాన్ని స్థాపించింది. ఆ విధంగా మెక్సికో అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధనలకు స్థావరంగా మారింది.

8.5. ఐఆర్-8 బియ్యం ఫిలిప్పిన్స్:

1960వ సంవత్సరంలో ఫోర్డ్ ఫౌండేషన్ మరియు రాక్ ఫెల్లర్ ఫౌండేషన్‌లతో సంయుక్తంగా ఫిలిప్పిన్స్ రిపబ్లిక్ ప్రభుత్వం బ్రిడ్జేట్ బి. అంతర్జాతీయ వరి పరిశోధన కేంద్రం (ఐఆర్ఆర్ఐ) స్థాపించింది. డీ-జియో-వూ-జేన్ మరియు పేట మధ్య వరి క్రాసింత్ 1962 వ సంవత్సరంలో ఐఆర్ఆర్ఐ లో జరిగింది. అదేవిధంగా 1966వ సంవత్సరంలో బ్రీడింగ్ క్రమంలో నూతన సాగుగా మారింది. ఐఆర్-8 బియ్యం, ఐర్-8 కి ఎరువులు మరియు పురుగుమందుల వాడకం అవసరం, కానీ సాంప్రదాయ సాగు కంటే అధిక దిగుబడినిచ్చింది. తద్వారా ఫిలిప్పిన్స్‌లో వార్షిక బియ్యం ఉత్పత్తి రెండు దశాబ్దాలలో 3.7 నుండి 7.7 మిలియన్ టన్నులకు పెరిగినది.

8.6. హరిత విప్లవం - భారతదేశం:

1961వ సంవత్సరంలో భారతదేశం సామూహిక కరువు అంచున ఉన్నది. నార్మన్ బోర్లాగ్‌ను భారతదేశ వ్యవసాయ శాఖ మంత్రి డా. ఎమ్.ఎస్. స్వామినాధన్ సలహాదరు భారతదేశానికి ఆహ్వానించారు. భారతదేశం యొక్క ధాన్యంపై గుత్తాధిపత్యం విధించిన పాలన పరమైన అడ్డంకులు ఉన్నప్పటికి ఫోర్డ్ ఫౌండేషన్ మరియు భారత ప్రభుత్వం అంతర్జాతీయ మొక్కజొన్న మరియు గోధుమ అభివృద్ధి కేంద్రం నుండి గోధుమ విత్తనాలను దిగుమతి చేసుకోవడానికి సహకరించాయి. మన దేశంలో పంజాబ్ నీటిసరఫరా సింధూ మైదానాలలో ముఖ్యమైనవిగా మరియు వ్యవసాయ విజయ చరిత్ర కారణంగా నూతన పంటలను ప్రయత్నించే మొదటి ప్రాంతంగా భారత ప్రభుత్వంచే ఎంపిక చేయబడినది. అదేవిధంగా మన దేశం మొక్కల పెంపకం, నీటిపారుదల అభివృద్ధి మరియు వ్యవసాయ రసాయనాల కొరకు తన స్వంత హరిత విప్లవ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

మనదేశం ఐఆర్-8 ను స్వీకరించింది. అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థచే అభివృద్ధి చేయబడిన ఒక పాక్షిక మరుగుజ్జు వరి రకం, ఇది కొన్ని ఎరువులు మరియు నీటిపారుదలతో పెరిగినప్పుడు ఒక్కో మొక్కకు అధిక వరి గింజలను ఉత్పత్తి చేయగలదు. 1968వ సంవత్సరంలో, భారతీయ వ్యవసాయ శాస్త్రవేత్త ఎస్‌కె.డి. దత్తా ఐఆర్-8 వరి హెక్టారుకు ఎరువులు లేకుండా దాదాపు '5' టన్నులు మరియు సరియైన టన్నుల దిగుబడిని ఇచ్చిందని పేర్కొన్నాడు. ఇది సంప్రదాయ వరి దిగుబడి కంటే 10 రెట్లు అధికం. ఐఆర్-8 ఆసియా అంతటా విజయవంతమైనది మరియు దీనిని "మిరాకిల్ బియ్యం" అని అంటారు.

8.7. హరిత విప్లవం ప్రభావం:

భారతదేశంలో హరిత విప్లవం ప్రభావాన్ని ఈక్రింది విధంగా వివరించవచ్చును. అవి:

8.7.1. సాంద్ర వ్యవసాయ జిల్లా పథకం (IADP) 1960:

మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో (1961-66) భారతదేశ వ్యవసాయ రంగంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆహార కొరత ఏర్పడి, విదేశాల నుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినది. ఫోర్డ్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటైన నిపుణుల బృందం చేసిన సూచనతో భారత ప్రభుత్వం 1960వ సంవత్సరంలో '7' రాష్ట్రాలలో '7' జిల్లాలో సాంద్ర వ్యవసాయ జిల్లా పథకం (ఐఏడిపి) ని ప్రారంభించింది. దీనిలో ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి, బీహార్‌లోని షాహాబాద్, మధ్యప్రదేశ్ (ప్రస్తుతం ఛత్తీస్‌ఘడ్) లోని రాయ్‌పూర్, తమిళనాడులోని తంజావూరు జిల్లాలను వరి ఉత్పత్తికి, పంజాబ్‌లోని లుధియానా, ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ జిల్లాలను గోధుమ ఉత్పత్తికి ఎంపిక చేశారు.

8.7.2. సాంద్ర వ్యవసాయ ప్రాంతాల పథకం (IAAP) 1964:

ఈ పథకాన్ని అక్టోబర్-1964 వ సంవత్సరంలో 114 జిల్లాలలో సాంద్ర వ్యవసాయ ప్రాంతాల పథకం (IAAP) పేరుతో మిగతా రాష్ట్రాలకు విస్తరించారు. IAAP యొక్క ప్రధాన తత్వ శాస్త్రం ఏమిటంటే, అధిక ఉత్పాదక వ్యవసాయం యొక్క అభివృద్ధికి మరింత అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. దీనిని దేశంలోని సాగు విస్తీర్ణంలో కనీసం 20.0% విస్తరించాలనే ఆలోచన ఉన్నది. గోధుమలు, వరి, మినుములు, పత్తి, చెరకు, బంగాళదుంపలు మరియు పప్పులు మొదలైన దిగుమతి పంటలపై దృష్టి కేంద్రీకరించబడినది. IAAP దేశంలో హరిత విప్లవానికి మార్గం సుగమం చేసింది.

తక్కువ వ్యయంతో, తక్కువ కూలీలతో దేశంలోని వివిధ ప్రాంతాలలో వ్యవసాయం మెరుగైన సాంకేతికత ప్రయోజనాలను విస్తరించాలని ప్రభుత్వం ఆలోచించేలా చేసింది. ఐఏఏపి ప్రారంభంలో 114 జిల్లాలు ఎంపిక చేయబడ్డాయి. ఆ తరువాత 150 జిల్లాలకు విస్తరించబడింది.

దేశంలోని 114 జిల్లాలలో విస్తరించి ఉన్న 1410 కమ్యూనిటి బ్లాక్‌లలో ప్యాకేజి విధానం అమలు చేయబడింది. కర్ణాటకలో 57 సిడి, 14 జిల్లాలలో విస్తరించి ఉన్న బ్లాకులలో అమలు చేయబడినది. సాగు విషయంలో అధికారులు మరియు అనధికారుల మధ్య సమర్ధవంతమైన సమన్వయం సాధించబడినది.

8.7.3. అధిక దిగుబడినిచ్చే విత్తనాలు (HYVP) 1965:

వ్యవసాయ శాస్త్రవేత్తలు మొక్కజొన్న, గోధుమలు మరియు వరి సాగులను సాధారణంగా HYV లు లేదా అధిక దిగుబడినిచ్చే రకాలుగా సూచిస్తారు. HYV లు ఇతర రకాలు కంటే అధిక నైట్రోజన్ శోషక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. అదనపు నత్రజనిని శోషించే తృణధాన్యాలు పంటకుముందే పడిపోతాయి. కాబట్టి సెమీ-డ్వార్ఫిన్ జన్యువులు వాటి జన్యువులలోకి మారతాయి. ముఖ్యంగా జపాన్ వ్యవసాయ శాస్త్రవేత్త గోంజిరో ఇనాజుకా అభివృద్ధి చేసిన పొట్టి గోధుమ సాగు నోరిన్-10, ఇది హరిత విప్లవం గోధుమ సాగును అభివృద్ధి చేయబడిన మొట్టమొదటి విస్తృతంగా అమలు చేయబడిన HYV బియ్యం, 'పేట' అనే ఇండోనేషియా రకం మరియు డీ-జీ-వో-జిన్ అనే చైనీస్ రకం మధ్య క్రాస్ ద్వారా సృష్టించబడినది.

సాధారణంగా హరిత విప్లవ పితామహుడిగా గుర్తింపుపొందిన డా. నార్మన్ బోర్లాగ్, బలమైన మరియు ధృడమైన అధిక స్థాయి ఫలదీకరణంలో తీవ్రమైన వాతావరణంలో పడకుండా వాటిని నిరోధిస్తాయి.

మొక్కల శాస్త్రవేత్తలు అధిక దిగుబడికి సంబంధించిన అనేక పారామితులను కనుగొన్నారు మరియు మొక్కల ఎత్తు మరియు టిల్లర్ సంఖ్యను నియంత్రించే సంబంధిత జన్యువులను గుర్తించారు. పొట్టి మొక్కలు సహజంగా యాంత్రికంగా మరింత స్థిరంగా ఉండటంతో కాండంపై కిరణ జన్య సంయోగ క్రియ పెట్టుబడి గణనీయంగా తగ్గింది. తగినంత నీటిపారుదల, పురుగు మందులు మరియు ఎరువుల సమక్షంలో HYV లు సాంప్రదాయ రకాలను గణనీయంగా అధికమిస్తాయి.

హరిత విప్లవం లేదా నూతన వ్యవసాయక వ్యూహం అనునది ఒక ప్యాకేజి కార్యక్రమం. 1966వ సంవత్సరం ఖరీఫ్ కాలంలో ఉత్పత్తి పెంపునకు అధికదిగుబడి వంగడాల కార్యక్రమంను ప్రవేశపెట్టారు. అధిక దిగుబడి వంగడాలలో ముఖ్యమైనది 1965 సంవత్సరంలో సోనారా, 64, లైర్మలోజా-64 లాంటి గోధుమ వంగడాలను మన దేశం దిగుమతి చేసుకున్నది. వరిలో ఐఆర్-8 అధిక ఫలితాన్ని ఇచ్చింది. అంతేకాకుండా, అల్ప ఫలన కాల పంటలను ప్రవేశపెట్టారు. అందులో ముఖ్యమైనవి ఐఆర్-3, జయ, పద్మ లాంటి వరి రకాలు 4 నెలలలో పంట కోతకు రావడం ముఖ్యమైనది.

8.7.4. ఆధునిక సాంకేతిక పద్ధతులు:

నూతన వ్యవసాయ వ్యూహంలో భాగంగా వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టారు. అవి:

- పంటల మార్పిడి విధానం, బహుళ పంటల విధానం.
- నీటిపారుదల వసతుల కల్పన
- వ్యవసాయ యాంత్రీకరణ
- పరపతి సదుపాయాల కల్పన
- పంటల రక్షిత విధానం (విత్తన శుద్ధి), క్రిమి సంహారకాలు మరియు రసాయనాలు
- మద్దతు ధర

అంతేకాకుండా 1964వ సంవత్సరం నుండి మద్దతు ధరల విధానం ప్రారంభమైనది. 1965వ సంవత్సరంలో ఆహార ధాన్యాల ధరలపై సలహాకు వ్యవసాయ ధరల కమీషన్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా 1965వ సంవత్సరంలో ఆహార ధాన్యాల కొనుగోలుకు భారత ఆహార సంస్థ (ఎఫ్.సి.ఐ) ని ఏర్పాటు చేశారు.

8.7.5. నీటిపారుదల సౌకర్యం:

1951వ సంవత్సరంలో శాశ్వత నీటిపారుదల ఉన్న సాగు విస్తీర్ణం 15.0% మాత్రమే ఉండేది. సాగు విస్తీర్ణంలో అధిక భాగం వర్షపాతంపై ఆధారపడి ఉండటం వలన వ్యవసాయ రంగం అల్ప ఉత్పత్తి, ఉత్పాదకత సమస్యలను ఎదుర్కొన్నది. హరిత విప్లవ సాధనకు నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఏర్పడినది. ఈ క్రమంలోనే ప్రభుత్వం అనేక చిన్న, మధ్య మరియు భారీ తరహా ప్రాజెక్టులను నెలకొల్పడం ద్వారా ఎక్కువ విస్తీర్ణానికి సాగునీటి వసతులను కల్పించడానికి కృషి చేసింది.

8.7.6. బ్యాంకుల జాతీయీకరణ:

1969వ సంవత్సరం వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణకు ముందు కాలంలో రైతులు వారి వ్యవసాయ పరపతి

నిమిత్తం వడ్డీ వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు, భూస్వాములు మరియు మధ్యవర్తులపై అధికంపై ఆధారపడేవారు. ఇవన్నీ సంస్థాగతం కాని ఆధారాలు కావడం వలన గ్రామీణ రుణగ్రస్థత పెరిగింది. వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ అనంతరం చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం తక్కువ వడ్డీ రూపంలో పరపతిని సమకూర్చడం వలన వ్యవసాయ కార్యకలాపాలు మెరుగయ్యాయి. తద్వారా వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగింది.

8.7.7. ప్రధాన పంటల సాగు విస్తీర్ణం-సాంకేతిక పరిజ్ఞానం ప్రభావం:

హరిత విప్లవ కాలంలో ముఖ్యమైన పంట సాగు విస్తీర్ణంలో పెరుగుదల ఏర్పడినది. 1966-67వ సంవత్సరంలో మేలురకమైన వంగడాలను వినియోగించిన భూ విస్తీర్ణం 1.89 మిలియన్ హెక్టార్లు కాగా, 1998-99 నాటికి ఇది 78.4 మిలియన్ హెక్టార్లకు పెరిగింది. 1970-71 వ సంవత్సరంలో మొత్తం ఆహార ధాన్యాల క్రింద ఉన్న భూ విస్తీర్ణం 124.3 మిలియన్ హెక్టార్ల నుండి 2013-14వ సంవత్సరంలో 126.2 మిలియన్ హెక్టార్లకు చేరింది. 1970-71వ సంవత్సరంలో గోధుమ పంట భూ విస్తీర్ణం 18.2 మిలియన్ హెక్టార్ల నుండి 31.3 మిలియన్ హెక్టార్లకు పెరిగింది. అదేవిధంగా వరి విస్తీర్ణం 37.6 మిలియన్ హెక్టార్ల నుండి 43.9 మిలియన్ హెక్టార్లకు, మొక్కజొన్న భూ విస్తీర్ణం 5.8 మిలియన్ హెక్టార్ల నుండి 9.3 మిలియన్ హెక్టార్లకు, నూనె గింజల భూ విస్తీర్ణం 16.6 మిలియన్ హెక్టార్ల నుండి 28.2 మిలియన్ హెక్టార్లకు పెరిగింది. ఆవిధంగా వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం ప్రధాన పంటల ఉత్పత్తి, ఉత్పాదకత పెరుగుదలకు దోహదమైనది.

8.7.8. వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రభావం:

హరిత విప్లవం కారణంగా కొంతమేరకు వ్యవసాయం ఉత్పత్తులను ఎక్కువగా ఎగుమతి చేయగలిగే అవకాశం ఏర్పడినది. 1960 ఫిబ్రవరిలో మనదేశం మొత్తం ఎగుమతులలో వ్యవసాయ ఉత్పత్తుల వాటా 44.0% కాగా, 1980 వ సంవత్సరం నాటికి 31.0% కి తగ్గింది. 2011-12 వ సంవత్సరంలో 09.08% నికి, 2022-23 వ సంవత్సరంలో 25.0% వాటా ఉన్నది. 1970-71 వ సంవత్సరంలో రూ.5 కోట్ల రూపాయల విలువ చేసే వరి ఎగుమతి చేయగలిగితే 2013-14 వ సంవత్సరంలో ఈ విలువ 7,742 మిలియన్ డాలర్లకు పెరిగింది. అలాగే 2021-22 వ సంవత్సరంలో వరి ఎగుమతి విలువ 721 బిలియన్ రూపాయలు ఉన్నది. దేశ మొత్తం వ్యవసాయ, అనుబంధ ఉత్పత్తుల ఎగుమతుల విలువ 1960-61 వ సంవత్సరంలో రూ.284 కోట్లు కాగా, 2022-23 వ సంవత్సరంలో 13,771 మిలియన్ డాలర్లుగా ఉన్నది. హరిత విప్లవంతో పాటు పరిమాణాత్మక హద్దుల నియమాలను తొలగించడం, సరళీకరణ ఆర్థిక విధానాల అమలు, ఎగుమతి దిగుమతుల విధానం, వ్యవసాయ అనుబంధాలను ప్రోత్సహించడానికి తీసుకున్న అనేక రకాల చర్యలు కూడా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు పెరగడానికి దోహదపడినాయి.

8.7.9. వ్యవసాయ యాంత్రీకరణ:

ఆధునిక వ్యవసాయంలో యాంత్రీకరణ ఒక ముఖ్యమైన అంశం. ఇది ఉత్పాదకతను పెంచుతుంది, సాగు ఖర్చులను తగ్గిస్తుంది. రైతులు రెండవ పంట లేదా బహుళ పంటలను పెంచడానికి వీలు కల్పిస్తుంది భారతీయ వ్యవసాయాన్ని జీవనాధారంగా కాకుండా వాణిజ్యంగా మార్చడం ద్వారా ఆకర్షణీయంగా మరియు జీవన విధానంగా మారుతుంది.

చిన్న చిన్న కమతాలు యంత్రాల వ్యక్తిగత యాజమాన్యాన్ని ఆర్థికంగా మరియు కార్యచరణ అనుకూలం కాదు. సహకార సంఘాలు, ఎస్.హెచ్.జి. లు ప్రైవేట్ లేదా గ్రామీణ వ్యాపార వేత్తలచే నిర్వహించబడుతున్న వ్యవసాయ యంత్రాల

అనుకూల నియామక కేంద్రాలు, రైతులకు వ్యవసాయ యంత్ర పరికాలను సులభంగా అందుబాటులో ఉంచడంలో మరియు చిన్న సన్నకారు రైతుల ప్రయోజనాల కోసం హరిత విప్లవం కృషి చేస్తుంది.

భారతదేశ వ్యవసాయంలో సాంప్రదాయ పద్ధతులు, పనిముట్లు, నాగలి, ఎద్దుల బండి మొదలైన వాటికి బదులుగా రైతులు ఆధునిక యంత్రాలు ఉపయోగించి అధిక దిగుబడిని సాధిస్తున్నారు. ఇటీవలి కాలంలో వ్యవసాయ రంగంలో యంత్రాల వాడకం అధికమైనది. ట్రాక్టర్స్, ఆయిల్ ఇంజన్‌లు, విద్యుత్ పంపు సెట్లు, ఇనుప నాగళ్ళు, హార్వెస్ట్ యంత్రాలు, స్టికర్లు, చెరకు క్రషర్లు మొదలైన వాటి వినియోగం పెరిగింది.

8.7.10. రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు:

సాధారణంగా అధిక దిగుబడినిచ్చే విధానాలకు రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడకం కూడా అధికంగా అవసరం అవుతుంది. వీటి వాడకం తగినంతగా ఉన్నప్పుడే ఈ విత్తనాల దిగుబడి ఎక్కువగా ఉంటుంది. దీనికోసం మన ప్రభుత్వం రసాయనిక ఎరువులు క్రిమి సంహారక మందుల సరఫరా అధికం చేసే ఉద్దేశ్యంతో వీటిని ఉత్పత్తి చేసే సంస్థలకు ఎన్నో సబ్సీడీలు, సాకర్యాలను కల్పించి ప్రోత్సహిస్తుంది. ఫలితంగా వీటి ఉత్పత్తి వినియోగం అధికమైన వ్యవసాయోత్పత్తి అనేక రెట్లు పెరుగుతుంది.

8.7.11. అల్ప ఫలన కాలపు పంటలు:

జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఏఆర్) ఇక్రిశాట్ మొదలైన సంస్థల పరిశోధన ఫలితంగా దేశంలో అల్ప ఫలన పంటలు ప్రవేశించాయి. ముఖ్యంగా వరి, గోధుమ, మొక్కజోన్న, పత్తి మొదలైన పంటల విషయంలో ఫలన కాలం బాగా తగ్గింది. ఒకప్పుడు '6' నెలల కాల వ్యవధిలో పండే వరి ప్రస్తుతం 120 రోజులలో పంటకు వస్తుంది. అద్భుత గోధుమగా పేరెన్నికగొన్న మెక్సికన్ రకం గోధుమలు, మసూరి, బాస్మతి లాంటి వరిని విశేషంగా పండిస్తున్నారు. ఈ పంటల ఫలన కాలం తగ్గినందువలన సంవత్సరానికి మూడు లేదా నాలుగు పంటలను పండించడం జరుగుతుంది.

8.8. హరిత విప్లవం-లాభాలు:

ఆహార ధాన్యాల ఉత్పత్తి బాగా పెరిగింది. హరిత విప్లవం, వరి, గోధుమల ఉత్పత్తిపై ప్రభావం చూపింది. మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో పప్పు ధాన్యాల ఉత్పత్తి క్రమంగా తగ్గింది.

వాణిజ్య పంటల ఉత్పత్తి పెరిగింది. నూతన వ్యవసాయక వ్యూహం ప్రధాన లక్ష్యం ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగినది. 1960-61 నుండి 1973-74 వ సంవత్సరం మధ్య కాలంలో వాణిజ్య పంటలపై హరిత విప్లవం ప్రభావం లేదు. 1973-74 వ సంవత్సరం నుండి వాణిజ్య పంటలలో పెరుగుదల ఏర్పడినది.

1960వ సంవత్సరంలో వరి ఉత్పాదకత 10 క్వింటాళ్ళు, అది 2011-12 నాటికి 23 క్వింటాళ్ళకు పెరిగింది. ఇదే కాలంలో గోధుమల ఉత్పత్తి 8 క్వింటాళ్ళ నుండి 31 క్వింటాళ్ళకు పెరిగింది.

కాయధాన్యాల నిష్పత్తి పెరిగి, పప్పు ధాన్యాల నిష్పత్తి తగ్గినది.

వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెందాయి.

అదేవిధంగా హరిత విప్లవం వలన ఉపాధి అవకాశాలు పెరిగాయి. పేదరికం తగ్గినది మరియు ఆదాయం పెరిగినది.

8.9. హరిత విప్లవం-నష్టాలు:

భారతదేశంలో హరిత విప్లవం కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికి నష్టాలను కూడా ఎదుర్కొన్నది. వాటిని ఈక్రింది విధంగా వివరించవచ్చును. అవి:

- వ్యవసాయం పెట్టుబడిదారులకు అనుకూలంగా మారిపోయింది.
- ధనిక, పేద రైతుల మధ్య ఆదాయ అసమానతలు పెరిగాయి.
- దేశంలో ప్రాంతీయ, అసమానతలు పెరిగి ప్రాంతీయ విభేధాలకు గురి అయినది.
- హరిత విప్లవం వలన కలిగిన లాభాలు కొన్ని పంటలకే పరిమితం (గోధుమలు, బంగాళదుంపలు) అయ్యాయి.
- వ్యవసాయ యంత్రాలు అధికంగా వినియోగించడం వలన వ్యవసాయ శ్రామికుల తొలగింపు.
- రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు అధిక మొత్తంలో ఉపయోగించడం వలన గ్రామీణ పర్యావరణ సమస్యలు పెరిగాయి.
- హరిత విప్లవం ద్వారా సాధించిన భారతదేశ వ్యవసాయ వృద్ధి 1991వ సంవత్సరంలో ప్రారంభించిన నూతన ఆర్థిక విధానం ద్వారా తగ్గినది. ఈ తగ్గుదలకు ప్రధాన కారణం నీటిపారుదల సౌకర్యాల కొరత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అల్ప వినియోగం, ఉత్పాదకాల వినియోగంలో అల్ప వినియోగం, ప్రభుత్వ పెట్టుబడులు తగ్గడం మరియు పరపతి సౌకర్యాల కొరత మొదలైన కారణాల వలన వృద్ధి తగ్గినది.

8.10. రెండవ హరిత విప్లవం:

హరిత విప్లవం ప్రపంచంలోని కొన్ని ప్రాంతాలలో వ్యయసాయోత్పత్తిని మెరుగుపర్చగలిగినప్పటికీ, అభివృద్ధిని ఇంకా సాధించాల్సి ఉన్నది. ఫలితంగా హరిత విప్లవంలో ఇప్పటికీ ఉపయోగించిన పద్ధతులను మెరుగుపరచడానికి అనేక సంస్థలు నూతన మార్గాలను కొనసాగిస్తున్నాయి. అందులో ముఖ్యమైనవి సిస్టమ్ ఆఫ్ రైస్ ఇంటెన్సిఫికేషన్, మార్కల్ - అసిస్టెడ్ సెలక్షన్, అగ్రోకాలజీ మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల వ్యవసాయ సమస్యలకు ఇప్పటికే ఉన్న సాంకేతికతలను వర్తింప చేయడం. తమ వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి ప్రయత్నిస్తున్న దేశాలకు ప్రస్తుత సవాళ్ళు, పట్టణ - గ్రామీణ ఆదాయ వ్యత్యాసాన్ని పెంచడం. ఏది ఏమైనప్పటికి, అభివృద్ధి చెందుతున్న దేశాలలో, పేదరికం మరియు ఆకలి లాంటి దీర్ఘకాలిక సమస్యలు వ్యవసాయ ఆధునికరణ ప్రయత్నాలను నిరోధించడానికి కారణమౌతాయి. 2050 వ సంవత్సరం నాటికి ప్రపంచ జనాభా మూడింట ఒక వంతు పెరుగుతుందని మరియు ఆహార ఉత్పత్తిలో 70.0% పెరుగుదల అవసరమని అంచనా వేయబడినది. కాబట్టి రెండవ హరిత విప్లవం సాంకేతిక ఉత్పత్తి వినియోగ సామర్థ్యంతో పాటు తెగుళ్ళు మరియు వ్యాధులను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తుంది.

8.11. హరిత విప్లవం-విమర్శ:

హరిత విప్లవం దాని ప్రారంభ సంవత్సరాలలో అధిక ఆర్థిక శ్రేయస్సును అందించినది. పంజాబ్‌లో దీనిని మొదట ప్రవేశ పెట్టారు. హరిత విప్లవం రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదలకు దారితీసింది. ఇది మన దేశం

యొక్క మొత్తం ఆర్థిక వ్యవస్థకు మద్దతునిచ్చింది. 1970 వ సంవత్సరం నాటికి పంజాబ్ దేశంలోని మొత్తం ఆహార ధాన్యాలలో 70.0% ఉత్పత్తి చేస్తుంది. అదేవిధంగా రైతుల ఆదాయాలు 70.0% పైగా పెరిగాయి. ఆ విధంగా హరిత విప్లవం తరువాత పంజాబ్ యొక్క శ్రేయస్సు ఇతర రాష్ట్రాలు చేరుకోవాలని ఆకాంక్షించిన నమూనాగా మారింది. అయితే పంజాబ్‌లో ప్రారంభ శ్రేయస్సు అనుభవించినప్పటికి, హరిత విప్లవం దేశం అంతటా చాలా వివాదాలను ఎరుర్కొన్నది.

8.11.1. భారతదేశ ఆర్థిక సార్వభౌమాధికారంపై ప్రభావం:

హరిత విప్లవం యొక్క ప్రభావంపై విమర్శలు HYV విత్తనాలను ఉపయోగిస్తున్న చాలా మంది చిన్న రైతులకు, పెరిగిన నీటిపారుదల వ్యవస్థలు మరియు పురుగుమందుల సంబంధిత డిమాండ్లతో కూడిన వ్యయం కలిగి ఉన్నాయి. ముఖ్యంగా రైతులు మోన్‌శాంటో బీటి పత్తి విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. ఈ విత్తనాలు సహజమైన క్రిమిసంహారకాలను ఉత్పత్తి చేశాయనే ఆలోచనతో విక్రయిస్తున్నారు. వాస్తవానికి, రైతులు ఇప్పటికి ఖరీదైన పురుగుమందులు మరియు నీటిపారుదల వ్యవస్థల కోసం చెల్లించాల్సి వస్తుంది. ఇది సాంప్రదాయ విత్తన రకాలను మార్చడానికి ఆర్థికంగా రుణాలు తీసుకోవడానికి దారితీసింది. అధికశాతం రైతులు ఖరీదైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ప్రత్యేకించి నకిలి విత్తనాలను వినియోగించడం వలన, అధిక సాగు ఖర్చులు గ్రామీణ రైతులను అధిక వడ్డీ రేట్లకు రుణాలు తీసుకునేలా చేసింది. ఆవిధంగా మితిమీరిన అప్పులు రైతులను అప్పుల వలయంలో చిక్కుకున్నారు.

8.11.2. సరళీకృత ఆర్థిక విధానం-రైతులపై ప్రభావం:

భారతదేశం యొక్క నూతన సరళీకృత ఆర్థిక విధానం రైతుల ఆర్థిక పరిస్థితులను మరింత తీవ్రతరం చేసింది. భారతీయ పర్యావరణవేత్త వందనా శివ దీనిని 'రెండవ హరిత విప్లవం' అని అన్నారు. ఈమే (వందనా శివ) ప్రకారం మొదటి హరిత విప్లవం, ఎక్కువగా బహిరంగంగా (ప్రభుత్వం) నిధులు సమకూర్చబడినదని సూచించారు. ఈ నూతన హరిత విప్లవం నయా ఉదారవాదం ద్వారా ప్రోత్సాహించబడిన ప్రైవేటు మరియు విదేశి ఆసక్తి. ముఖ్యంగా మోన్‌శాంటో లాంటి యమ్.ఎన్.సి. లచే నడపబడుతుందని వందనా శివ అభిప్రాయం. అంతిమంగా, హరిత విప్లవం రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తూ భారతదేశంలోని చాలా వ్యవసాయ భూములపై విదేశీ యాజమాన్యానికి దారి తీస్తుంది.

8.11.3. రైతుల ఆత్మహత్యలు:

హరిత విప్లవం ప్రభావం వలన పంజాబ్‌లో రైతుల ఆర్థిక సమస్యలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పంజాబ్ గ్రామీణ ప్రాంతాలలో ఆత్మహత్యలు పెరిగాయి. పంజాబ్‌లో 1992-93వ సంవత్సరంలో రైతుల ఆత్మహత్యల సంఖ్య 51.97% పెరిగిందని అంచనా వేయబడినది. ఇది మొత్తం దేశంలో నమోదైన 5.11% పెరుగుదలతో పోలిస్తే 2019వ సంవత్సరం నాటికి రుణ భారం ఈ రోజు పంజాబ్ ప్రజలను ప్రభావితం చేసే తీవ్రమైన సమస్యగా కొనసాగుతున్నది. గత రెండు సంవత్సరాలలో పంజాబ్‌లో 900 కంటే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు నమోదు చేయబడినది.

8.11.4. పర్యావరణ నష్టం:

ఎరువులు మరియు పురుగుమందుల మితిమీరిన వినియోగం జలమార్గాలను కలుషితం చేసింది. దీని ప్రభావం వలన ప్రయోజనకరమైన కీటకాలు మరియు వన్యప్రాణులను చంపింది. ఇది మట్టి యొక్క అధిక వినియోగానికి కారణమై నది తద్వారా పోషకాలు వేగంగా క్షీణింపచేస్తుంది. దేశంలో కొన్ని ప్రాంతాలలో ప్రబలమైన నీటిపారుదల పద్ధతులు, చివరికి

నేల క్షీణతకు దారితీశాయి. భూగర్భ జలాలు అనూహ్యంగా పడిపోయాయి. అదేవిధంగా, కొన్ని ప్రధాన పంటలపై అధికంగా ఆధార పడటం వలన రైతులు జీవ వైవిధ్యం కోల్పోవడానికి దారితీసింది. 1980వ సంవత్సరం నుండి దేశంలో పిచ్చిమొక్కల దహనం కేసులు పెరుగుతున్నాయి. డిల్లీ పరిసర ప్రాంతాలలో రైతులు పంట వ్యర్థాలను దహనం చేయడం వలన డిల్లీ నగరంపై గత కొన్ని సంవత్సరాలుగా వాతావరణ కాలుష్యం ఏర్పడుతున్నది. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో శిక్షణ లేకపోవడం వలన మరియు రసాయనాలను మితిమీరి వినియోగం, రైతుల నిరక్షరాస్యత కారణంగా ఈ విధమైన సమస్యలు తీవ్రమయ్యాయి.

8.11.5. పెరిగిన ప్రాంతీయ సమానతలు:

హరిత విప్లవం నీటిపారుదల మరియు అధికశాతం వర్షాధార ప్రాంతాలలో మాత్రమే వ్యాపించింది. తగినంత నీటి లభ్యత లేని గ్రామాలు లేదా ప్రాంతాలను దత్తత తీసుకున్నవారు మరియు దత్తత తీసుకోని వారి మధ్య ప్రాంతీయాసమానతలు విస్తరించాయి. HYV విత్తనాలు సాంకేతికంగా కేవలం నీటి సరఫరా మరియు రసాయనాలు సాంకేతికంగా కేవలం నీటి సరఫరా మరియు రసాయనాలు, ఎరువులు మొదలైన ఇతర ఉప ఉత్పత్తుల లభ్యత ఉన్న భూమిలో మాత్రమే వర్తించబడతాయి. పొడి-భూమి ప్రాంతాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం మినహాయించబడినది.

8.12. భారత ఆర్థిక వ్యవస్థపై హరిత విప్లవం ప్రభావం:

హరిత విప్లవం మన ఆర్థిక వ్యవస్థలో కొన్ని సమస్యలను కూడా తెచ్చి పెట్టింది. వరి, గోధుమ, మొక్కజొన్న మొదలైన ఆహార పంటలకు పత్తి, చెరకు లాంటి కొన్ని వాణిజ్య పంటల పెరుగుదలకు మాత్రమే హరిత విప్లవం పరిమితమైనది. పంజాబ్, హర్యానా, ఆంధ్రప్రదేశ్ లాంటి కొన్ని ప్రాంతాలలోనే హరిత విప్లవం సత్ఫలితాలను ఇచ్చింది. దీనివలన దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ఆర్థిక అసమానతలు అధికమయ్యాయి.

హరిత విప్లవం వ్యవసాయాన్ని పెట్టుబడిదారి వ్యవసాయంగా మార్చడంతో చిన్న రైతులు, కౌలుదారుల ప్రయోజనాలు దెబ్బతిన్నాయి. రైతు కూలీలలో నిరుద్యోగ సమస్య తీవ్రమైనది. వివిధ రకాల రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగం అధికమవ్వడంతో పరిసరాలు కాలుష్యమయ్యాయి. మానవ ఆహారంలో క్రిమి సంహారక మందుల ప్రభావం అధికంగా ఉండటం వలన ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఈవిధంగా నూతన వ్యవసాయ వ్యూహం ద్వారా సిద్దించిన హరిత విప్లవం వ్యవసాయ అభివృద్ధికి దోహద పడినప్పటికి వ్యవసాయ రంగంలో ఎన్నో సమస్యలు ఎదురయ్యాయి. ఈ సమస్యలను జాగ్రత్తగా పరిష్కరించవలసిన అవసరం ఉంది.

8.13. ముగింపు:

ప్రపంచంలోని అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలకు ముఖ్య భారతదేశానికి హరిత విప్లవం ఒక పెద్ద విజయం మరియు వారికి అపూర్వమైన జాతీయ ఆహార భద్రతను అందించింది. వ్యవసాయ రంగంలో పారిశ్రామిక దేశాలు ఇప్పటికే తమ కోసం స్వాధీనం చేసుకున్న శాస్త్రీయ విప్లవం యొక్క విజయవంతమైన అనుసరణ మరియు బదిలీ చేయడానికి సహాయపడినది. ముందుకు సాగే మార్గంగా, విధానకర్తలు నూతన సాంకేతిక పరిజ్ఞానం నుండి ఎక్కువ ప్రత్యక్ష ప్రయోజనాలను పొందేలా చూడటానికి పేదవారిని ఖచ్చితంగా లక్ష్యంగా చేసుకోవాలి. అలాగే 8 సాంకేతికలు కూడా పర్యావరణ హితంగా ఉండాలి. 03-06-2006న అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ భారతదేశంలో రెండో హరిత విప్లవానికి పిలుపునిచ్చారు.

8వ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయంతో పాటు, అనుబంధ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. మన దేశంలో మొదటి వ్యవసాయ విధానం-2000వ సంవత్సరంలో ప్రకటించారు. హరిత విప్లవం ద్వారా సాధించిన భారత వ్యవసాయ వృద్ధి, 1991వ సంవత్సరంలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తరువాత తగ్గింది. ఈ తగ్గుదలకు ప్రధాన కారణం నీటిపారుదల సౌకర్యాల కొరత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అల్ప వినియోగం, ఉత్పాదకాల వాడకంలో అల్ప వినియోగం, ప్రభుత్వ పెట్టుబడులు తగ్గడం మరియు పరపతి సౌకర్యాల కొరత మొదలైన కారణాల ద్వారా వృద్ధి తగ్గింది.

8.14. సాంకేతిక పదాలు:

1. ఖరీఫ్ పంట కాలం:

జూన్ నెల నుండి అక్టోబర్ వరకు సాధ్యమయ్యే పంటలను ఖరీఫ్ అంటారు. ఈ కాలంలో పండే ప్రధానమైన పంటలు వరి, జొన్నలు, మొక్కజొన్నలు, పత్తి, చెరకు, నువ్వులు, సోయాబీన్ మరియు వేరుశెనగ మొదలగునవి.

2. రబీ పంట కాలం:

అక్టోబర్ నుండి మార్చి లేదా ఏప్రియల్ వరకు సాగయ్యే పంటలు. గోధుమలు, బార్లీ, మినుములు, ప్రొద్దు తిరుగుడు పువ్వులు, ధనియాలు మరియు ఆవాలు మొదలగునవి.

3. జైడ్ పంట కాలం:

మార్చి నుండి జూన్ వరకు సాగయ్యే పంటలు. పుచ్చకాయలు, దోసకాయలు మరియు కూరగాయలు మొదలగునవి.

8.15. మాదిరి పరీక్ష ప్రశ్నలు:

I. **వ్యాసరూప ప్రశ్నలు:**

1) హరిత విప్లవం అనగానేమి? విమర్శనాత్మకంగా వివరించండి?

2) హరిత విప్లవాన్ని చారిత్రాత్మకంగా వివరించండి?

3) భారతదేశంలో హరిత విప్లవం యొక్క ప్రాధాన్యతను విశ్లేషించండి?

II. **సంక్షిప్త వ్యాసరూప ప్రశ్నలు:**

1) హరిత విప్లవం చారిత్రక పరిణామక్రమాన్ని వివరించండి?

2) హరిత విప్లవం యొక్క ప్రభావాన్ని వివరించండి?

3) రెండవ హరిత విప్లవాన్ని గురించి వ్రాయండి?

III. **సంక్షిప్త ప్రశ్నలు:**

1) I.A.D.P.

2) I.A.A.P.

3) రెండవ హరిత విప్లవం యొక్క లాభాలు?

8.16. ఆచూకి గ్రంధాలు:

1) కుమార్, మనోజ్ మరియు మధియాస్ విలియమ్స్, (2009), పంజాబ్, బ్రెడ్ బాస్కెట్ ఆఫ్ ఇండియా, హంగర్స్ ఫర్ ఛేంజ్: రాయిటర్స్.

2) స్వామినాథన్, MS (2009), "గ్రీన్ నుండి ఎవర్ గ్రీన్ విప్లవం", ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్, 16-04-2020.

3) శివ, వందన (1991). "పంజాబ్‌లో హరిత విప్లవం". జీవన వారసత్వం. ది ఎకాలజిస్ట్, Volume 21, No. 2.

4) జైన్, HK (2012). హరిత విప్లవం: చరిత్ర. భవిష్యత్తుపై ప్రభావం, స్టూడియో ప్రెస్. LLC.

5) సంఘం, కమల్‌జిత్ కౌర్ (2014). "ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు వ్యవసాయ రంగంలో అభివృద్ధి యొక్క సామాజిక-ఆర్థిక మరియు పర్యావరణ ప్రభావాల విశ్లేషణ, పంజాబ్, భారతదేశం-ఒక సమీక్ష". ఇండియన్ జర్నల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్. 48(5): 331.

6) చక్రవర్తి, A.K. (1973). "భారతదేశంలో హరిత విప్లవం" జర్నల్ ఆఫ్ ది అసోసియేషన్ ఆఫ్ అమెరికన్ జియోగ్రాఫర్స్ 63: 319-30.

7) పరాయిల్, గోవిందన్ (1992). "ది గ్రీన్ రివల్యూషన్ ఇన్ ఇండియా: ఏ కేస్ స్టడి ఇన్ టెక్నలాజికల్ ఛేంజ్", టేక్నాలజి అండ్ కల్చర్ 33: 737-56.

8) సేన్, బంధుదాస్ (1974). భారతదేశంలో హరిత విప్లవం: ఒక ధృక్పథం. న్యూయార్క్.: జాన్ విలే & సన్స్.

- డా॥ షేక్. అమీర్.

పాఠం - 9

పేదరికం - కారణాలు - పేదరిక పరిమాణం - గ్రామీణాభివృద్ధిలో పేదరిక నిర్మూలనా పధకం

9.0. లక్ష్యం:

ఈ పాఠ్య భాగము చదివిన తరువాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

- గ్రామీణ పేదరికములో వుండే సమస్యల గురించి
- పేదరికమంటే ఏమిటి? పేదరికము విశ్లేషణ-ఏ స్థాయిలో వుంది, ఎన్ని రకాలుగా విశ్లేషించవచ్చు.
- గ్రామీణ పేదరికం కారణాల గురించి
- గ్రామీణ పేదరిక నిర్మూలనకు ప్రభుత్వము తీసుకున్న స్వల్పకాలిక చర్యల గురించి
- గ్రామీణ పేదరికమును నిర్మూలించుటకు ప్రభుత్వము తీసుకున్న దీర్ఘకాలిక చర్యల గురించి తెలుసుకోగలరు.

పాఠ్య నిర్మాణ క్రమం:

9.1. పరిచయం

9.2. గ్రామీణ పేదరికం-విశ్లేషణ

9.2.1. సాపేక్ష పేదరికం

9.2.2. నిరపేక్ష పేదరికం

9.3. గ్రామీణ పేదరిక పరిమాణం

9.4. పేదరికము-కారణాలు

9.4.1. అల్పాదాయాలు

9.4.2. జనాభా పెరుగుదల

9.4.3. అసమానతలు

9.4.4. నిరుద్యోగం

9.4.5. ప్రాంతీయ అసమానతలు

9.4.6. అల్పస్థాయి ఉత్పత్తి మరియు అల్పస్థాయి వినియోగం

9.4.7. ద్రవ్యోల్బణం

9.4.8. రాజకీయ మరియు సాంఘీక అంశాలు

9.5. 1950 నుండి పేదరిక నిర్మూలనా చర్యలు-గ్రామీణాభివృద్ధి

9.6. స్వల్పకాలిక చర్యలు

9.6.1. పేదరిక నిర్మూలనా పథకాలు

9.6.2. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం

9.6.3. పనికి ఆహార పథకం

9.6.4. జాతీయ గ్రామీణ ఉద్యోగితా పథకం

9.6.5. గ్రామ ప్రాంతాలలో భూమిలేని శ్రామికుల ఉద్యోగితా హామీ పథకం

9.6.6. జవహర్ రోజ్ గార్ యోజన

9.6.7. స్వర్ణ జయంతి గ్రామ స్వరాజ్ గార్ యోజన పథకం

9.7. దీర్ఘకాలిక చర్యలు

9.7.1. భూ సంస్కరణలు

9.7.2. గ్రామీణ పారిశ్రామికీకరణ

9.7.3. గ్రామీణ ఉద్యోగితను కల్పించుట

9.7.4. జనాభా నియంత్రణ

9.7.5. వ్యవస్థాపూర్వకమైన మార్పులు

9.8. సారాంశం

9.9. గుర్తుంచుకోవలసిన విషయాలు

9.10. కఠిన పదాలు

9.11. నమూనా ప్రశ్నలు

9.12. ఆధార గ్రంథాలు

9.1. పరిచయం:

పేదరికమనేది ఒక విపత్కరమైన పరిస్థితి. పేదరికం పేదల సమస్య మాత్రమే కాదు. ఇది ఒక సామాజిక సమస్య. సామాజిక భద్రత, స్వేచ్ఛ, మనుగడ, ప్రశాంతత, సుస్థిర అభివృద్ధి అన్నీ పేదరిక నిర్మూలన పైనే ఆధారపడి ఉన్నాయి. పేదరికం శాపం కాదు, పాపం కాదు. కొన్ని శతాబ్దాలుగా మన సమాజం సృష్టించుకున్న అస్తవ్యస్థ పర్యవసానం. పేదరికం ఎక్కడ వుంటుందో అక్కడ అభద్రత, అనారోగ్యం, నిరక్షరాస్యత, మూఢ నమ్మకాలు, దుర్వ్యసనాలు, అంటరానితనం అన్నీ చెలరేగుతుంటాయి. పుష్కలంగా లభించే భౌతిక వనరులు, సామాజిక విలువలు మరియు కొరతగా వున్న ఆర్థిక వనరులను రాతి యుగం నాటి నుండి నేటి వరకు సక్రమంగా వినియోగించుకో లేకపోవడంతో మన దేశంలో పేదరికం బహుముఖంగా విస్తరించినది. జనాభా పెరుగుదల, నిరుద్యోగము, అల్పాదాయములు మొదలగు విస్తృత పోకడలకు నాంది పలుకుతూ, చేధించలేని విషవలయంగా తాండవిస్తుంది. ఛేదించడానికి దేశ ప్రజలు, ప్రభుత్వం కలసి కఠోర కృషి చేయడం ఒక్కటే మార్గము. ఈ కృషిలో భాగంగా విద్యార్థులకు భారతదేశ పేదరికం గురించి బహుముఖ విశ్లేషణ అవసరం.

9.2. గ్రామీణ పేదరికం–విశ్లేషణ:

పేదరికం అనేది వివిధ కోణాలతో కూడిన దీన పరిస్థితి. అనగా కనీసావసరాలు లేకపోవడం, వనరులపై నియంత్రణ లేకపోవడం, నిరక్షరాస్యత, కొనుగోలు శక్తి క్షీణించడం, అంటరానితనం మొదలగు వివక్షలకు గురికావడం. పేదరికం మన దేశానికి రోజూ రెండు పూటలా తిండికి నోచుకోని నిరుపేదలు కోట్ల మంది ఉన్నారు. ప్రపంచంలో 48 పేద దేశాల ఆదాయం కన్నా మూడు ఒక అపాయకరమైన పరిస్థితి. అభివృద్ధిని కుంటుపడేటట్లు చేసి ఆర్థిక వ్యవస్థ తిరోగమన దశకు చేరుస్తుంది. ప్రపంచ జనాభాలో కోసం చేస్తున్న వ్యయంలో ఒక్క శాతాన్ని వెచ్చిస్తే పేద దేశాల్లోని పిల్లలందరూ అక్షరాస్యులవుతారు అని ఆంక్టాడ్ తాజ్ నివేదిక. బహుళ జాతి సంస్థల రాబడి ఎక్కువగా ఉంది. అంటే ఆదాయ అసమానతలకు ఈ పరిస్థితి పరాకాష్ట ప్రపంచ దేశాలు ఆయుధాల అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, అభివృద్ధి చెందిన దేశాలు, బహుళ జాతి సంస్థలు సంయుక్తంగా కృషి చేస్తే పేదరికాన్ని తగ్గించడం కష్టం కాదు. అవసరాల తీవ్రత వ్యక్తుల మధ్య సంబంధాలను దెబ్బతీస్తుంది. ఇటువంటి పేదరికాన్ని విశ్లేషించుటకు లేదా కొలుచుటకు తలసరి ఆదాయము ముఖ్యమైన సూచిక. దీనితోపాటు తలసరి వినియోగ వ్యయము, జాతీయ కనీసావసరాల భావనలను మన దేశంలో పేదరికానికి కొలబద్ధగా తీసుకోవడం అవసరం. సామాజిక శాస్త్రవేత్తలు మరియు ఆర్థికవేత్తలు పేదరికాని వేర్వేరు దృక్పథాలతో పరిశీలిస్తున్నారు. ఆర్థికవేత్తలు ఆదాయ వనరుల లభ్యత మరియు ఆదాయ అసమానతల ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని కనీస జీవన ప్రమాణ స్థాయికి కావలసిన తలసరి ఆదాయాన్ని నిర్ణయించి ఆ స్థాయిని పొందలేని జనాభాను పేదరికం కోరల్లో చిక్కుకున్న వారు అని అంటున్నారు.

సామాజిక శాస్త్రవేత్తలు గ్రామీణ పేదరికాన్ని ఆదాయ సంబంధిత అంశాలు మరియు మానవ వనరుల సంబంధిత అంశాల ద్వారా వివరించినారు. తలసరి ఆదాయము, తలసరి వినియోగ వ్యయము మరియు తలసరి ఉపాధి అవకాశాలు మొఎఎనవి. ఆదాయ సంబంధిత అంశాలు అని, తలసరి విద్య, వైద్య సదుపాయాలు, రోడ్డు రవాణా సౌకర్యాల లభ్యత, ఆర్థిక మరియు సామాజిక అవస్థాపనా సౌకర్యాలు మొదలగునవి. మానవ వనరుల సంబంధిత అంశాలుగా గుర్తించి వాటి లభ్యతను బట్టి పేదరికాన్ని విశ్లేషించినారు. టీన్సెండ్ (Tensend) ఉద్దేశ్యంలో పేదలు అనగా సగటు స్థాయి కన్నా అత్యల్ప, ఆదాయ వనరులుండడం కారణంగా సమాజంలో సభ్యులు ఆర్థిక మరియు సామాజిక వనరులను పొందలేని వారు అని పేర్కొన్నారు. పేదరికాన్ని రెండు రకాలుగా విశదీకరించడం జరిగినది. అవి:

1. సాపేక్ష పేదరికం
2. నిరపేక్ష పేదరికం.

9.2.1. సాపేక్ష పేదరికం:

సాపేక్ష పేదరికాన్ని సంపన్న దేశాలలో చూస్తారు. ఆదాయ అసమానతలను ఆధారంగా సాపేక్ష పేదరికాన్ని గుర్తిస్తాము. అత్యధిక ఆదాయ వర్గంలోని 5 నుండి 10 శాతం జనాభా యొక్క వినియోగ స్థాయి మరియు జీవన శైలిని అత్యల్ప ఆదాయ వర్గంలోని 5 నుండి 10 శాతం జనాభా యొక్క వినియోగ స్థాయి మరియు జీవనశైలితో పోల్చి పేదరిక స్థాయిని నిర్ణయించడం. 'మన దేశంలో ఆదాయ అసమానతలు ఎక్కువగా వున్నందున సాపేక్ష పేదరికం శాతం కూడా ఎక్కువగా ఉన్నది. నిరపేక్ష పేదరికం ద్వారా మన దేశ ప్రజల స్థితిగతులను ఎక్కువగా పరిశీలించగలము.

9.2.2. నిరపేక్ష పేదరికం:

ఇది అభివృద్ధి చెందుతున్న దేశాలలో వుండే పరిస్థితి. జాతీయ కనీసావసర వ్యయం చేయుటకు తగిన ఆదాయం పొందలేని వారు అనగా ఆకలిగా వున్నప్పుడు తినడానికి తిండి, వేసుకోవడానికి వస్త్రములు మరియు వుండుటకు ఇల్లు లేక మనోభావాలు దెబ్బతీసే జీవనాన్ని కొనసాగించే వారిని నిరుపేదలని, ఆ పరిస్థితిని నిరపేక్ష పేదరికం అని పేర్కొనడం జరిగినది. అనగా వ్యవసాయ కూలీలు, నిత్యం కూలిపై ఆధారపడేవారు, వెట్టిచాకిరీ చేసేవారు, ఒంటరి స్త్రీలు, జోగినీలు, ఏ ఆధారం లేనివారు, భూమి లేని వారిని "నిరుపేదలు" అంటాము.

పై విశ్లేషణ ఆధారంగా తీసుకుని మన దేశంలో పేదరిక పరిమాణాన్ని అంచనా వేయవచ్చును.

9.3. గ్రామీణ పేదరిక పరిమాణం:

మన దేశంలో గ్రామీణ పేదరికాన్ని అంచనా వేయడానికి దారిద్ర్యరేఖను ఆధారంగా తీసుకుంటారు. ఐక్యరాజ్య సమితి వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ బాయ్-ఒర్ "ఆకలి రేఖ" భావన ఆధారంగా దారిద్ర్యరేఖ స్థాయిని నిర్ణయించడం జరిగినది. గ్రామీణ ప్రాంతాలలో సగటున ఒక వ్యక్తికి రోజుకు 2400 కాలరీలు శక్తి నివ్వడానికి కావలసిన ఆహార అవసరాలు పొందలేని వారిని ఆకలి రేఖ మీద ఉన్నట్లు గుర్తించారు. ప్రణాళికా సంఘం పైన పేర్కొనిన కనీసావసరాలు పరిమాణాన్ని పొందలేని వారిని దారిద్ర్యరేఖకు దిగువన వున్న వారిగా గుర్తించినారు. దారిద్ర్యరేఖ స్థాయికి కావలసిన కాయ ధాన్యాలు, పప్పు ధాన్యాలు, పాలు, వెన్న మొదలైన వస్తువుల పరిమాణాన్ని ఆయా వినియోగ వస్తువుల ధరలతో వెచ్చించి, కనీసావసరాల వస్తువుల ద్రవ్య విలువను కలిపి కనీస తలసరి వినియోగ వ్యయంను నిర్ణయించి ఆ వ్యయానికి తగిన ఆదాయాన్ని పొందలేని వారిని దారిద్ర్య రేఖ దిగువన వున్న వారని పేర్కొన్నారు. సుభాత్మ అంచనాల ప్రకారం పోషక విలువలతో కూడిన కనీస జీవన స్థాయికి కావలసిన కేలరీలు పొందలేని వారే దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారని పేర్కొన్నారు.

ఓర్ఘూ పేదరికం అంచనాల ప్రకారంగా 1960-61 ధరలలో మనిషికి రోజుకు 2250 కాలరీల శక్తినిచ్చే ఆహారం కోసం గ్రామీణ ప్రాంతాలలో తలసరి వినియోగం రూ.8-11 గల వారు, గ్రామీణ జనాభాలో 51.8 శాతం అనగా 184 మిలియన్లు వున్నారు. అదే పట్టణ ప్రాంతాలలో తలసరి వినియోగం రూ.15-18 గల జనాభా 7.6 శాతం అనగా 6 మిలియన్లు ఉన్నారు. 1960-61లో మొత్తం దేశ జనాభాలో 44 శాతం పేదరికంలో వున్నారు. అనగా 190 మిలియన్లుండగా 1967-68 నాటికి గ్రామీణ ప్రాంతాలలో జనాభాలో 70 శాతం అంటే 289 మిలియన్లు పేదరికంలో వున్నారు. అదేవిధంగా ధండేకర్, రాత్‌లు ప్రకారం 2250 కాలరీలను కనీస ప్రమాణంగా తీసుకుని 1968-69 ధరలలో గ్రామీణ ప్రాంతాలలో తలసరి ఆదాయం నెలకు రూ.324. అయితే పట్టణ ప్రాంతాలలో రూ.486గా వుండవలెనని నిర్ణయించినారు. ఈ ప్రకారంగా గ్రామీణ ప్రాంతాలలో 40 శాతం, పట్టణ ప్రాంతాలలో 50 శాతం పేదరికంలో ఉన్నట్లు పేర్కొన్నారు.

మిన్హాస్ ప్రకారం 1967-68లో గ్రామీణ జనాభాలో 50.6 శాతం తలసరి వార్షిక వినియోగం రూ.240 గా వుండి పేదరికంలో వున్నట్లు అంచనా.

బర్దన్ అంచనాల ప్రకారం గ్రామీణ పేదరికం 1960-61లో 38 శాతం వుంటే 1968-69 నాటికి 54 శాతానికి పెరిగినట్లు మాంటెక్ ఆహు వాలియా ప్రకారం గ్రామీణ పేదరికం 1956-57లో 54.1 శాతం వుండగా 1973-74కు 46.1

శాతానికి తగ్గినట్లు అంచనా. పేదరికం తీవ్రత పంటలు బాగా వున్న సంవత్సరాలలో తగ్గడం, పంటలు విఫలమైన సంవత్సరాలలో ఎక్కువగా వుండటంతో పాటు దారిద్ర్యరేఖ వ్యయం 1960-61 ధరలలో గ్రామీణ ప్రాంతాలలో రూ.15గా పేర్కొన్నారు.

ప్రపంచ బ్యాంకు అంచనాల ప్రకారం భారతదేశంలో గ్రామీణ ప్రాంతాల పేదరికం 1970వ సంవత్సరంలో 53 శాతం వుంటే 1988వ సంవత్సరం నాటికి 42 శాతానికి తగ్గినది. సంఖ్యా రూపంలో అదే సమయంలో పేద వారి సంఖ్య 237 మిలియన్ల నుండి 252 మిలియన్లకు పెరిగినది. అయితే పట్టణ పేదరికం 1970వ సంవత్సరంలో 45.5 శాతం వుంటే 1988వ సంవత్సరానికి 39.6 శాతానికి తగ్గినది. సంఖ్యా రూపంలో అదే సమయంలో 50.5 మిలియన్ల నుండి 70.1 మిలియన్లకు పెరిగినది. వీరిలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారు మూడవ వంతు వున్నారు.

భారతదేశములో పేదరికం అంచనాలను డా॥ గోపాల్, సుమన్ చక్రీలు ఈ క్రింది పట్టిక ద్వారా తెలిపినారు. 2007 నాటికి పేదరికపు ప్రవృత్తి అంచనాలను కూడా పేర్కొన్నారు.

సం॥ము	పేదల సంఖ్య మిలియన్లలో			పేదరికం శాతం		
	గ్రామీణ	పట్టణ	ఉమ్మడి	గ్రామీణ	పట్టణ	ఉమ్మడి
1973-74	261.3	60.0	321.3	56.4	49.0	54.9
1977-78	264.3	64.6	328.9	53.1	45.2	51.3
1983	252.0	70.9	322.9	45.7	40.8	44.5
1987-88	231.9	75.2	307.1	39.1	38.2	38.9
1993-94	244.0	76.3	320.3	37.3	32.4	30.0
1999-2000	193.2	67.1	260.3	27.1	23.6	26.1
2007	170.5	49.6	220.1	21.1	19.3	19.3

పట్టికలో ఇవ్వబడిన సుమన్ మరియు గోపాల్ అంచనాల ప్రకారం సగటున మనిషికి 2250 కాలరీల పౌష్టికాహారం వుండవలెనని, ఇందుకు అవసరమైన కనీస తలసరి నెల వ్యయం గ్రామీణ ప్రాంతాలలో 1999-2000 ధరలలో రూ.486.08 వుండవలెనని, పట్టణ ప్రాంతాలలో రూ.854.96 గాను, ఉమ్మడిగా రూ.590.98గా వుండవలెనని ఈ మేరకు తలసరి వ్యయం చేయుటకు ఆదాయం లేని వారిని పేదరికపు రేఖకు దిగువన వున్న వారిగా పేర్కొన్నారు. ఇటువంటి జనాభా 1999-2000 నాటికి మన దేశంలో గ్రామీణ ప్రాంతాలలో 27 శాతం అనగా 193.2 మిలియన్లని 2007 నాటికి ఈ జనాభా 170.5 మిలియన్లకు తగ్గుతుందని అంచనా.

1973-74లో పై పట్టిక ప్రకారం దేశ జనాభాలో 54.9 సాతం అనగా 321.3 మిలియన్ల పేదరికం గీతకు క్రింద వున్నారు. అయితే మొత్తం పేదరిక జనాభాలో 56.4 శాతం గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు. 1977-78 నాటికి గ్రామీణ పేదరిక జనాభా 53.1 శాతంనకు తగ్గుతూ 1999-2000 నాటికి 27.1 శాతం అనగా 193.2 మిలియన్లుండగా, పట్టణ ప్రాంతంలో 23.6 శాతం అనగా 67.1 మిలియన్లు వున్నారు. 2007 నాటికి గ్రామీణ పేదరిక జనాభా 170.5 మిలియన్లు

అనగా 21.1 శాతం గాను, పట్టణ ప్రాంత పేదరిక వర్గం వారు 49.6 మిలియన్లు అనగా 15.1 శాతం గానూ తగ్గుతుందని అంచనా వేశారు. అయితే పేదరిక నిర్మూలనా కార్యక్రమాలను వ్యూహాత్మకంగా అమలు చేయడం వలన గ్రామీణ పేదరికం జనాభా తగ్గుదలకు కారణమని గోపాల్ మరియు సుమన్ చక్రీలు తెలియజేశారు. 1973 నుండి పేదరిక అంచనాలు వేయడానికి మంచి కృషి జరిగినది. దారిద్ర్యరేఖను నిర్ణయించుటకు ప్రైవేటు వ్యక్తుల వినియోగం మరియు ప్రభుత్వ వ్యయాన్ని జత చేయడం జరిగినది. ప్రభుత్వ వ్యయమనగా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, నీటి సరఫరా, పరిశుభ్రత, విద్య, పాలనా సంబంధిత పోలీసు జైళ్ళు, కోర్టులు, రోడ్లు, సాంఘీక సంక్షేమ ఖర్చు మొదలైనవి. ఈ వ్యయాలను ఆధారంగా తీసుకుని వృద్ధి చేసిన దారిద్ర్యరేఖను నిర్ణయించి 1999–2000 నాటికి 260.3 మిలియన్లు (మొత్తం జనాభాలో 26.1 శాతం) గాను, గ్రామీణ ప్రాంతాలలో 193.2 మిలియన్లు (మొత్తం జనాభాలో 27.1 శాతం) గాను మరియు పట్టణ ప్రాంతాలలో 67.1 మిలియన్లు (మొత్తం జనాభాలో 20.6 శాతం) గాను వున్నారు. దేశం మొత్తం మీద 13 రాష్ట్రాలలో పేదరికం గీతకు దిగువన వున్న వారు ఎక్కువ శాతంలో వున్నారు. ఆంధ్రప్రదేశ్ కూడా వీటిలో ఒకటిగా మనం గమనించుకోవాలి.

9.4. పేదరికము–కారణాలు:

ఏదైనా ఒక దేశం వెనుకబడి ఉండడానికి కారణం ఆ దేశం హానికరమైన పేదరికపు విష వలయంలో కొనసాగడమే. ఆ బావనను రగ్నార్‌నర్క్స్ (Ragnar Nurkse), రూపొందించాడు. దీనిలో అభివృద్ధి చెందుచున్న దేశాలలో కొన్ని శక్తులు చక్రగతిని ఒకదానిపై మరొకటి ప్రభావం కలిగి వుంటాయి.

ఆ శక్తుల ప్రభావం వలన ఒక పేద దేశం, పేద దేశం గానే మిగిలిపోతుంది. అందుచేతనే ఒక దేశం ఎందుకు పేదగా ఉందంటే అది అతి పేద దేశం కాబట్టి అనే సూక్తి ప్రచారంలోనికి వచ్చింది. ఈ పేదరికపు చక్రం ఈ దేశాలలో డిమాండ్, సప్లయిల రెండు వైపుల నుండి పని చేస్తుంది. ఇది ఏ విధంగా జరుగుతుందో ఈ క్రింది పటాలు తెలియచేస్తాయి.

డిమాండు వైపు పేదరిక చక్రం



సప్లయి వైపు పేదరికపు చక్రం



పై పటాలను బట్టి పేదరికపు చక్రం ఏ విధంగా పని చేస్తుందో మనం చూద్దాము. డిమాండు వైపు చక్రాన్ని పరిశీలిస్తే తక్కువ ఉత్పాదకత, సహజంగానే తక్కువ ఆదాయానికి దారి తీస్తుంది. ఆదాయం తక్కువగా ఉన్నపుడు వస్తు సేవలకు డిమాండు కూడా తక్కువగానే ఉంటుంది. డిమాండ్ తక్కువగా ఉన్నప్పుడు ఎక్కువ పెట్టుబడి, తక్కువ మూలధనం సంచయనం

ద్వారా మూలధనం కొరతకు దారితీస్తుంది. ఇదే సప్లయి వైపు చక్రాన్ని పరిశీలిస్తే తక్కువ ఉత్పత్తి, తక్కువ ఆదాయానికి, తక్కువ ఆదాయం తక్కువ పొదుపునకు దారితీస్తుంది. ప్రజల పొదుపు చేసే శక్తి తక్కువగా ఉండడం వలన పెట్టుబడి కూడా తక్కువగానే ఉంటుంది. తక్కువ పెట్టుబడి సహజంగానే మూలధనం కొరతకు దారితీస్తుంది.

ఈ రెండు విధానాలు గానే గాక మెయిర్, బాల్‌జ్విన్‌లు మూడవ పేదరికపు చక్రాన్ని గూర్తించారు. అది సహజ వనరులను ఉపయోగంలోనికి తీసుకురాకపోవడం వలన ఏర్పడుతుంది. వీరి ప్రకారం మార్కెట్‌లో ఉండే అస్తవ్యస్త విధానాలు, సహజ వనరులు పూర్తిగా వినియోగంలోకి రాకుండా అడ్డుపడతాయి. ఆ విధంగా సహజ వనరులు సరిగ్గా ఉపయోగించకపోవడం ప్రజలలో పేదరికానికి దారితీస్తుంది.

విష వలయంలో చిక్కుకున్న భారతదేశ పేదరికానికి గల కారణాలు, నివారణ చర్యలను గురించి ఆర్థిక విశ్లేషకులు, సంఘ సంస్కర్తలు, పరిశోధకుల అధ్యయనాలు విశ్లేషణకు పరిమితమయి సక్రమమైన ఫలితాలు పొందుట లేదు. పటిష్టమైన నిర్మూలనా చర్యలను అమలుపరుచుటకు పేదరికమునకు వివిధ కారణాలు తెలుసుకొనుట అవసరం.

9.4.1. అల్పాదాయాలు:

దేశ జనాభాలో ఎక్కువ భాగం కనీస నిత్యావసరాలను కూడా పొందలేరు. భారతదేశంలో ఆర్థిక వృద్ధి రేటు సంవత్సరానికి 1.5 శాతానికి మించి పెరగడం లేదు. పెరుగుతున్న జనాభాకు కావలసిన ఆర్థిక వృద్ధి రేటు తక్కువగా వుండి తక్కువ తలసరి ఆదాయం ఏర్పడి ప్రజల జీవన ప్రమాణ స్థాయి పడిపోయి, ఆదాయ అసమానతలు పెరిగి పేదరికపు స్థాయి నానాటికి పెరుగుతుంది.

9.4.2. జనాభా పెరుగుదల:

జనాభా పెరుగుదల ఆర్థికాభివృద్ధికి ప్రతిబంధకంగా ఏర్పడుతుంది. మన దేశంలో 1901వ సంవత్సరంలో స్థానాన్ని వున్నది. అనగా 5.75 శాతం నుండి 330.80 శాతం వరకు పెరిగినది. ప్రపంచ జనాభాలో రెండవ ఆక్రమించినది. 1911వ సంవత్సరం నుండి 1921వ సంవత్సరం వరకు జనాభా క్షీణ దశలో వుండగా, 0.56 నుండి 0.03కు తగ్గితే, 1921వ సంవత్సరం నుండి 1991వ సంవత్సరంకు 2.14 శాతానికి పెరిగి 2001 నాటికి 1.93 శాతానికి తగ్గినది. అయితే జనాభా పెరుగుదల పెరుగుదల కంటే 2 రెట్లు ఎక్కువగా వుంటుంది. ఉత్పత్తి పెరుగుదల రేటు 1.2 శాతం వుంటే జనాభా పెరుగుదల ఉత్పత్తి 24 అయినచో ఆహార ధాన్యాల కొరత, వస్తూత్పత్తి డిమాండ్‌ల మధ్య అంతరం ఎక్కువై ప్రజల కనీసావసరాలు కూడా తీరక పేదరికం తీవ్రతరమవుతున్నది.

9.4.3. అసమానతలు:

ఆదాయ సంపదల పంపకంలో అసమానతలు విపరీత ధోరణులలో వుంది. సహజ వనరులు మరియు సాంకేతిక వనరుల పంపిణీలో అసమానతలు, గ్రామ ప్రాంతాలలో భూకమతాలు మరియు పశువులు, పట్టణ ప్రాంతాలలో యంత్ర సామాగ్రి, భవనాలు, చర మూలధనం పరపతి వనరుల పంపిణీలో అసమానతల వలన తలసరి ఆదాయమును పెంచుకున్న ధనికులు పొదుపు మరియు మూలధన సంచయనాన్ని పెంచుకుని అధిక పెట్టుబడులు పెట్టి అధిక లాభాలు గడించి మరింత ధనికులుగా మారుతున్నారు. కాబట్టి ఈ ఆదాయ అసమానతలు ధనికుల్ని మరింత ధనికులు గాను, పేదవారిని మరింత పేదవారుగా చేస్తుంది. మన జాతీయాదాయంలో 61 శాతాన్ని గ్రామాలలోని 50 శాతం మంది ధనికులు అనుభవిస్తుంటే 31 శాతం జాతీయాదాయాన్ని మిగిలిన వారు అనుభవిస్తున్నారని రిజర్వ్ బ్యాంకు పేర్కొంది.

9.4.4. నిరుద్యోగం:

నిరుద్యోగానికి పేదరికానికి సహసంబంధం ఉన్నది. పేదవారిలో ఎక్కువ భాగం నిరుద్యోగులు. మన దేశంలోని నిరుద్యోగులలో గ్రామీణ ప్రాంతాలలో ప్రచ్ఛన్న నిరుద్యోగులు, పట్టణ ప్రాంతాలలో విద్యాధికుల నిరుద్యోగం ఎక్కువగా వున్నది. నిరుద్యోగము ఆర్థిక అసమానతలను పెంచుతుంది. ఆర్థికాభివృద్ధికి ప్రతిబంధకంగా వుంటుంది. 1983వ సంవత్సరంలో 21.76 మిలియన్లు అంటే 8.3 శాతం నిరుద్యోగులుండగా 2000వ సంవత్సరం నాటికి 26.58 మిలియన్లు 7.32 శాతానికి పెరిగింది. అనగా 1993 నుండి 2000వ సంవత్సరం నాటికి 4.74 శాతానికి పెరిగినది. గ్రామీణ ప్రాంతాలలో 16.26 మిలియన్లుండగా 2000వ సంవత్సరం నాటికి 19.50 మిలియన్లకు పెరిగినది. 1980వ సంవత్సరం అంచనాల ప్రకారం సుమారు 33 మిలియన్ల మంది అల్ప ఉద్యోగితకు, 17 శాతం మంది ప్రచ్ఛన్న నిరుద్యోగితకు గురవుతున్నట్లు తెలుస్తున్నది. తత్ఫలితంగా ఋతుసంబధమైన నిరుద్యోగిత ఏర్పడుతుంది. తద్వారా ఉపాంత ఉత్పత్తి తగ్గి ఆదాయాలు పడిపోయి పేదరికం ఏర్పడుతుంది.

9.4.5. ప్రాంతీయ అసమానతలు:

ప్రాంతీయ అసమానతల వలన కొన్ని ప్రాంతాల ప్రజలు పేదరికంలో మరికొన్ని ప్రాంతాల ప్రజలు భాగ్యవంతులుగాను వున్నారు. బీహార్, ఒరిస్సా, రాజస్థాన్, యు.పి., యం.పి.లు వెనుకబడి వుండడం వల్ల ఆ రాష్ట్రాలలో పేదరికం ఎక్కువగా వుంది.

9.4.6. అల్పస్థాయి ఉత్పత్తి మరియు అల్పస్థాయి వినియోగం:

నిత్యావసరాల లభ్యత తక్కువగా వుంటే పేదరికం పెరుగుతుంది. ప్రణాళికాభివృద్ధి కాలంలో నిత్యావసరాల తలసరి లభ్యత పెరిగినది. కాయ ధాన్యాల తలసరి లభ్యత 1951వ సంవత్సరంలో రోజుకు 360 గ్రాములుంటే, 1985వ సంవత్సరంకు 424 గ్రాములకు పెరిగినది. పప్పు ధాన్యాల లభ్యత అదే సమయంలో 70 గ్రాముల నుండి 39 గ్రాములకు తగ్గినది, వంటనూనె తలసరి లభ్యత సంవత్సరానికి 2.5 కిలోల నుండి 5.5 కిలోలకు పెరిగనది. ఈ తలసరి పరిమాణాలు ధరల ప్రభావం వలన మనిషికి రోజుకు కావలసిన పరిమాణంలో పేదవారు వినియోగించరు. తద్వారా పేదవారి తలసరి వినియోగం అల్పస్థాయిలో వుంటుంది. ఒక వినియోగ వస్తువులే కాక భూమి, నీరు మొదలగు సహజ వనరుల తలసరి వినియోగం కూడా తక్కువగా వుంటుంది. మన దేశంలో 350 మిలియన్లు హెక్టార్ల వ్యవసాయ భూమి వుండగా 44 శాతము మాత్రమే సాగుచేయుచున్నది. అదేవిధంగా మనకు లభించే నీటి పరిమాణంలో 30 శాతం మాత్రమే ఉపయోగించుకుంటున్నాము. మన దేశంలో సౌరశక్తి, అణుశక్తి మొదలగునవి సక్రమంగా వినియోగించుకోవడానికి తగిన సాంకేతిక విజ్ఞానం లేదు. పెరుగుతున్న జనాభా అవసరాలకు కావలసిన ఉత్పత్తిని పెంచలేక అల్పాదాయాలు పేదరికానికి దారితీస్తుంది.

9.4.7. ద్రవ్యోల్బణం:

ధరలు పెరిగితే కొనుగోలు శక్తి తగ్గుతుంది. మన దేశంలో పెరుగుతున్న జనాభాకు కావలసినంత నిత్యావసరాల ఉత్పత్తి పరిమాణం పెరగక అధిక డిమాండ్ వలన ద్రవ్యోల్బణం ఏర్పడుతుంది. నిత్యావసరాల ఉత్పత్తిని పెంచుట అభివృద్ధి వ్యూహంలో ఒక అల్ప భాగం మాత్రమే. ఆధునిక విజ్ఞానం లభ్యతతో ఈ హైటెక్ యుగంలో నిరుద్యోగిత పెరుగుతుంది. తద్వారా ఆదాయాలు పడిపోయి పెరుగుతున్న ధరలలో కొనుగోలు శక్తి తగ్గి ద్రవ్యోల్బణము ఏర్పడి పేదరికం నానాటికి పెరుగుతుంది.

9.4.8. రాజకీయ మరియు సాంఘీక అంశాలు:

1947వ సంవత్సరంకు పూర్వం వలస ఆర్థిక వ్యవస్థగా వున్న మన దేశంలో ఆర్థిక ప్రగతి కుంటుపడినది. 1947వ సంవత్సరం తరువాత స్వేచ్ఛా వ్యాపారానికి అనుకూలంగా పారిశ్రామిక రంగం అభివృద్ధి లేకపోవడం, దేశంలో 70 శాతం జనాభా వ్యవసాయ రంగం మీద ఆధారపడడం మరియు చిత్తశుద్ధి లేని పాలకులు, రాజకీయ అనిశ్చిత పరిస్థితులు, ఆర్థికాభివృద్ధికి ఆటంకాలుగా ఏర్పడి పేదరికం 1970వ సంవత్సరం నాటికి తారాస్థాయికి చేరుకుంది.

మన సాంఘిక వ్యవస్థలో ఉమ్మడి కుటుంబ ప్రాబల్యము, కులమత ఆచారాలు, అజ్ఞానం మరియు మూఢ నమ్మకాలు, నిరక్షరాస్యత, కర్మ సిద్ధాంతంనకు ఎక్కువ ప్రాధాన్యత మొదలగునవి కాగా ప్రాచీన ఉత్పత్తి పద్ధతులు, కుల వివక్షత, సాంఘిక దురాచారాలు, అధిక వడ్డీలు, పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, రవాణా సౌకర్యాలు లేకపోవడం, సాగునీరు లేకపోవడం, పేదవారికి రాజకీయ అధికారం లేకపోవడం, లంచగొండితనం, కరువు కాటకాలు, సంవత్సరంలో ఎక్కువ కాలం పని దొరకకపోవడం మొదలగు కారణాలు పేదరికాన్ని ఎక్కువ చేస్తున్నాయి.

9.5. 1950 నుండి పేదరిక నిర్మూలనా చర్యలు–గ్రామీణాభివృద్ధి:

1950 నుండి జరుగుతన్న ప్రణాళికాభివృద్ధి కృషిలో భాగంగా గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించి తద్వారా గ్రామీణాభివృద్ధిని సాధించుటకు అనేక చర్యలు చేపట్టడం జరిగినది. కొన్ని వ్యవస్థాపూర్వకమైన మార్పులకు సంబంధించినవి మరికొన్ని అభివృద్ధికి సంబంధించినవి. వ్యవస్థా పూర్వక చర్యలు దీర్ఘకాలానికి సంబంధించినవి. అభివృద్ధికి సంబంధించిన చర్యలు స్వల్పకాలంలో పేదరిక నిర్మూలనకు తోడ్పడతాయి. పేదరిక నిర్మూలనా చర్యలు రెండు రకాలుగా విభజించవలెను. అవి: 1) స్వల్పకాలిక చర్యలు, 2) దీర్ఘకాలిక చర్యలు.

9.6. స్వల్పకాలిక చర్యలు:

అభివృద్ధి చెందుతున్న మన దేశంలో అభివృద్ధితో పాటు ద్రవ్యోల్బణం వుంటుంది. ద్రవ్యోల్బణం వలన పేదరికంలో వున్న వారి ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుంది. పేదరికం నిర్మూలనకు ఉద్యోగిత కల్పించాలి. అల్ప ఉద్యోగితలో వున్న వారికి ఉత్పాదకతను పెంచాలి. వాటిలో ముఖ్యమైనది గరీబీ హటావో కార్యక్రమం. ఈ కార్యక్రమం ఐదవ ప్రణాళికలో పేదరిక నిర్మూలనకై ప్రత్యేకంగా అమలులో పెట్టినది. తద్వారా ఎనిమిదవ ప్రణాళికా కాలానికి గ్రామీణ పేదరికం 39.14 శాతం 231 మిలియన్లు నుండి 2000వ సంవత్సరం నాటికి 27.1 శాతానికి తగ్గుతుందని ఆశించారు. ఏడవ ప్రణాళికా కాలంలో అనగా 1983వ సంవత్సరంలో పేదవారి సంఖ్య 252 మిలియన్లు అనగా 45.7 శాతానికి చేరుకుంది. అదే ప్రకారంగా 2007వ సంవత్సరం నాటికి అంటే పదవ ప్రణాళికా చివరి నాటికి గ్రామీణ పేదరికపు జనాభాను 170.5 మిలియన్లకు అనగా 21.1 శాతానికి తగ్గించాలని నిర్దేశించడమైనది. అందుకై పేదరిక నిర్మూలనకు ఈ క్రింది పేర్కొన్న పథకాలను దశల వారీగా అమలుపరుస్తూ వచ్చారు.

9.6.1. పేదరిక నిర్మూలనా పథకాలు: R.W.P., S.F.D.A., M.F.A.L.D.A., E.G.P.:

గ్రామీణ పనుల కార్యక్రమం చిన్న రైతుల అభివృద్ధి ఏజన్సీ, ఉపాంత రైతుల మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధి ఏజన్సీ. వర్షాభావ ప్రభావిత కార్యక్రమం పనికి ఆహార పథకం, ఉద్యోగ హామీ పథకం మొదలైన పథకాలను ప్రవేశపెట్టి ఉ

ద్యోగావకాశాలను కల్పించడం ద్వారా ఆదాయాలు, ఉత్పత్తిని పెంచి పేదరికాన్ని నిర్మూలించవచ్చని ప్రభుత్వం నిశ్చయించినది.

9.6.2. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం (I.R.D.P.):

పైన పేర్కొన్న పథకాలన్నింటిని అమలు చేయడంలో పాలనాపరంగా వున్న ఇబ్బందులను తొలగించుటకు 1980 అక్టోబరు 2వ తేదీన సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకము ద్వారా పైన పేర్కొనబడిన వివిధ పథకాలన్నింటిని అమలులో పెట్టడం జరిగినది. సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకంలో పేదరికం నిర్మూలనకు ప్రత్యక్ష చర్యలను తీసుకోవాలని నిర్ణయించినారు. ఈ పథకం ద్వారా 1986వ సంవత్సరం నాటికి 30.61 లక్షల మంది, 1987వ సంవత్సరం నాటికి 37.47 లక్షల మంది లబ్దిపొందారు. ప్రత్యేకంగా 1993–94 నాటికి 8.54 లక్షల మంది గ్రామీణ ప్రాంతాలలో పేద మహిళలకు ఆర్థిక సహాయాన్ని అందించడమైనది. 1992వ సంవత్సరం నాటికి ప్రణాళికలలో ఈ పథకానికి వివిధ శ్రేణులలో వనరుల కేటాయింపు జరిగినది.

9.6.3. పనికి ఆహార పథకం (F.W.P. - Food for Work Programme):

ఆరవ పంచవర్ష ప్రణాళికలో పేదరికపు గీతకు దిగువన ఉన్న జనాభా క్రమేపి పెరుగుతుండడం రాజకీయ అస్థిరత్వం వలన ఆహార లేక 20 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల బఫర్ నిల్వలను దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి పంచుటకు 1977వ సంవత్సరంలో పనికి ఆహార పథకాన్ని ప్రవేశ పెట్టినారు. ఈ పథకం ద్వారా శాశ్వత ఆస్తులు సృష్టించడానికి సాంఘీక ధాన్యాల పంపిణీ సక్రమంగా అవస్థాపనా సౌకర్యాలను పటిష్ఠం చేయడానికి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉద్యోగితను కల్పించి ఆహార ధాన్యాల నిల్వలను నిజ వేతనాల రూపంలో చెల్లించుటకు పంచాయితీలు, మండలాలు, జిల్లా పరిషత్లు అమలు పరిచేటట్లుగా రూపొందించినారు. 1979–80లో కేంద్ర ప్రభుత్వం 27 లక్షల టన్నులను కేటాయించగా రాష్ట్రాలలో 50 శాతం మాత్రమే ఉపయోగించినారు. ఈ పథకంలో పనిచేసే వారిలో 70 శాతం శ్రామికులకు, 22.4 శాతం రైతులకు ఉద్యోగిత లభించినది. ఈ పథకం ద్వారా సమాజ ఆస్తులు అనగా పాఠశాల భవనాలు, ఆస్పత్రులు, మంచినీటి బావులు, వరద నివారణ, చెరువుల త్రవ్వకం పెరిగినది.

9.6.4. జాతీయ గ్రామీణ ఉద్యోగితా పథకం (N.R.E.P.):

పనికి ఆహార పథకమునే 1980వ సంవత్సరం అక్టోబరు నుండి జాతీయ గ్రామీణ ఉద్యోగితా పథకంగా పేరు మార్చారు. ఈ పథకం కింద శాశ్వత సమాజ ఆస్తులు సృష్టించాలనే నిర్ణయంతో 1843.76 కోట్లు ఖర్చు చేసి 1774.37 మిలియన్ల పని దినాలకు ఉద్యోగితను కల్పించగా, 1987వ సంవత్సరంలో 395.23 మిలియన్ల పని దినాలకు, 1988వ సంవత్సరంలో 370.77 మిలియన్ల పని దినాలకు, 1989వ సంవత్సరం నాటికి 394.96 మిలియన్ల పని దినాలకు ఉద్యోగిత కల్పించడమైనది.

9.6.5. గ్రామ ప్రాంతాలలో భూమిలేని శ్రామికుల ఉద్యోగితా హామీ పథకం (R.R.E.G.P.):

గ్రామీణ ప్రాంతాలలో లాభసాటి ఉద్యోగిత, ఉత్పాదకత ఆస్తులు సృష్టించి గ్రామీణ జీవితం నాణ్యతను పెంచుటకు గ్రామ ప్రాంతాలలో భూమి లేని శ్రామికుల ఉద్యోగితా హామీ పథకము 1983 ఆగష్టు 15న ప్రవేశ పెట్టినారు. భూములు లేని శ్రామికులు, మహిళలు, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు ఉద్యోగితను కల్పించడం ప్రధాన ఆశయం. 1986–87 నుండి 1989 వరకు రూ.1743 కోట్లు ఖర్చు చేసి 258 మిలియన్ పని దినాల ఉద్యోగత కల్పించారు. ఈ పథకం వలన

గ్రామీణ ప్రాంతాలలో లక్షల హెక్టారులలో సామాజిక అడవుల పెంపకం జరిగినది. 4.27 లక్షల గృహాల నిర్మాణం జరిగింది.

9.6.6. జవహర్ రోజ్ గార్ యోజన (J.R.Y.):

1980వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన జాతీయ గ్రామీణ ఉద్యోగితా పథకం మరియు 1983వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన గ్రామ ప్రాంతాలలో భూమి లేని శ్రామికుల ఉద్యోగితా హామీ పథకాన్ని కలిపి 1989వ సంవత్సరంలో రాజీవ్ గాంధీ జవహర్ రోజ్ గార్ యోజన పథకాన్ని ప్రకటించారు. దారిద్ర్యరేఖకు దిగువన వున్న 4 కోట్ల 40 లక్షల కుటుంబాలకు ఈ పథకాన్ని అమలుపరుచుటకు 1989–90లో రూ. 2160 కోట్లు కేటాయించి 8643.87 లక్షల పని దినాలు కల్పించారు. 1990–91 నాటికి 8745.59 లక్షల పని దినాలు, 1991–92 నాటికి 8081 లక్షల పని దినాలు కల్పించడమైనది. ఈ పథకం క్రింద లభించే ఉద్యోగవకాశాలలో 30 శాతం మహిళలకు కేటాయించినారు.

9.6.7. స్వర్ణ జయంతి గ్రామ స్వరాజ్ గార్ యోజన పథకం (S.G.S.Y.-1999):

1999 ఏప్రియల్ 1వ తేదీ నుండి సమగ్ర గ్రామీణాభివృద్ధి క్రింద ఉన్న పథకాలన్నింటిని మరియు గ్రామీణ పేద మహిళలు మరియు శిశువులు అభివృద్ధి పథకాన్ని, అదే విధంగా గ్రామీణ వృత్తుల వారికి కావలసిన పనిముట్లను సప్లయి చేయడం, గంగా కళ్యాణ యోజన (G.R.Y.) మరియు (Million Wells Scheme (MWS)) నీటి పారుదల అభివృద్ధి పథకము మొదలగు వాటన్నింటిని కలిపి స్వర్ణ జయంతి స్వరోజ్ ఘార్ యోజన అనే పథకాన్ని ప్రవేశ పెట్టినారు. ఈ పథకంలో గ్రామీణ పేదల సర్వతోముఖాభివృద్ధికి పటిష్టమైన చర్యలను చేపట్టినది. లబ్దిదారులను స్వరోజ్ ఘార్స్ అని పిలవబడి వారి అభివృద్ధికి ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని కల్పించడమైనది.

9.7. దీర్ఘకాలిక చర్యలు:

5వ పంచవర్ష ప్రణాళికలో మొదలు పెట్టిన పేదరిక నిర్మూలనా చర్యలు స్వల్పకాలానికి సంబంధించిన పథకాలేకాక వ్యవస్థాపరంగా అభిలషణీయమైన చర్యలు అవసరాన్ని కనుగొని దీర్ఘకాలికమైన చర్యలను ప్రతిపాదించినారు. అవి:

9.7.1. భూ సంస్కరణలు:

వ్యవసాయ భూమి యాజమాన్యం ఎక్కువ మందికి లభించే విధంగా వ్యవసాయ సంబంధాలుండాలి. పటిష్ఠమైన కౌలు సంస్కరణలుండాలి. తద్వారా కౌలు భద్రత అవసరం. దీర్ఘకాలిక గ్రామీణ పేదరిక నిర్మూలనా పథకాలు వ్యవస్థాపరమైన మార్పులు చేయజాలవు. పైగా దీర్ఘకాలిక పేదరిక నిర్మూలనా పథకాలు, సన్న చిన్నకారు రైతుల కనుగుణంగా భూమి పంపిణీ చేయడంతో పాటు పరపతి సౌకర్యాలు, మంచి ఉత్పాదకత సాధనాలనందించి వారిని పేదరికం గీత పైకి తీసుకురావాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అల్ప ఉద్యోగితలో ఉన్న వారి ఉత్పాదకతను పెంచాలి. ముఖ్యంగా 18–25 ఎకరాల భూ గరిష్ఠ పరిమితిని నిర్ణయించి తీసుకున్న మిగులు భూమిని చిన్న, సన్నకారు రైతులకు పంపిణీ చేయాలి. కౌలుదారులకు కౌలు సంస్కరణల ద్వారా కౌలు భద్రత నిర్వహించాలి. వ్యవసాయ యోగ్యం కాని భూములు, బంజరు భూములు, బీడు భూముల పై 5.63 మిలియన్ల కుటుంబాలకు ఉద్యోగిత కల్పించే పథకం రూపొందించాలి.

9.7.2. గ్రామీణ పారిశ్రామికీకరణ:

శ్రమ సాంద్రమైన పద్ధతులలో గ్రామీణ పారిశ్రామికీకరణ చర్యలు చేపట్టాలి. ప్రజలందరూ ఎక్కువగా వుపయోగించే వస్తువులను ముఖ్యంగా వేతన వస్తువులు, చిన్న తరహా, కుటీర పరిశ్రమలు ఉత్పత్తి చేయడాన్ని ప్రోత్సహించడం ద్వారా ఉద్యోగిత పెరుగుతుంది. మరియు అల్పాదాయ వర్గాల వారి ఆదాయ స్థాయి కూడా పెరుగుతుంది. గ్రామీణ పారిశ్రామికీకరణతో పాటు శ్రమ సాంద్రతమైన పద్ధతుల ద్వారా గ్రామీణ అవస్థాపనా సౌకర్యాలు అభివృద్ధి చెంది గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగుపరచాలి. 10వ ప్రణాళికా కాలంలో ప్రభుత్వము గ్రామీణ విద్యుద్దీకరణను, గ్రామీణ ఆరోగ్యం, విద్య మరియు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది. విద్యాభివృద్ధి లేకుండా గ్రామ ప్రాంతాలలో సైతం హైటెక్ ఉత్పత్తి విధానాలు మరియు మార్కెటింగ్ సాధ్యం కాదు. అందుబాటులో వున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వుపయోగించుటకు నిరక్షరాస్యత నిర్మూలన అవసరం. 1951వ సంవత్సరంలో 16.67 శాతం వున్న అక్షరాస్యత 2001వ సంవత్సరం నాటికి 65.37 శాతంకు పెరిగినది. జనాభాలో 35 శాతం నిరక్షరాస్యులుగా వుండి సాంకేతిక విజ్ఞానం నిరుపయోగమవుతున్నది. గ్రామీణ పారిశ్రామికీకరణ నిరుద్యోగాన్ని తద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తుంది.

9.7.3. గ్రామీణ ఉద్యోగితను కల్పించుట:

గ్రామీణాభివృద్ధి పథకాలు ముఖ్యంగా J.R.Y. క్రింద 1999–2000 నాటికి 5.87 లక్షల పని దినాలు కల్పించడమైనది. E.A.S. ద్వారా 1999–2000 నాటికి 752.49 లక్షల పని దినాలు కల్పించడమైనది. TRYSEM, DWCRA, IAY, MWS, ARWSP, Central Rural Sanitation Programme, NSAP (NOAPS, NFBS, NMBS) మొదలగు పథకాలన్నింటిని 1999 నుండి SJSY ద్వారా శాశ్వత మూలధన ఆస్తులను సృష్టిస్తూ గ్రామీణ ప్రాంతాలభివృద్ధికి తోడ్పడుచున్నది. ఈ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో శాశ్వత ఆస్తులను సృష్టించడానికి కాంట్రాక్టర్ల విధానం తక్కువ వేతనాలకు మరియు నాణ్యత లేని పనికి దారి తీస్తుంది. ఈ పథకాల అమలుకు ప్రతి గ్రామంలోనూ శాశ్వత యంత్రాంగం అవసరం. ఈ శాశ్వత యంత్రాంగంలో గ్రామస్తులు ముఖ్యంగా చిన్న రైతులు, భూమిలేని కూలీలకు అధికారం, బాధ్యత ఉండాలి. స్థానిక శ్రమ, ముడి సరుకులు ఉపయోగించి 10,000 నుండి 20,000 జనాభా వుండే చిన్న పట్టణాలను వృద్ధి కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి. దీనికోసం జిల్లా స్థాయి ప్రణాళికలుండాలి. వృద్ధి కేంద్రాలలో పాడి పరిశ్రమ, కోళ్ళ పెంపకం, చేపల పెంపకం, చిన్న తరహా పరిశ్రమలభివృద్ధికి పెట్టుబడి పెట్టాలి. చిన్న తరహా నీటి పారుదల పథకాల ద్వారా మెట్ట ప్రాంతాలకు నీరు లభించాలి. గ్రామీణ పట్టణ ప్రాంతాలకు నీరు లభించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో అల్పాదాయ వర్గాల వారికి సూక్ష్మ పరపతినందించడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి.

9.7.4. జనాభా నియంత్రణ:

రోజురోజుకీ పెరుగుతున్న జనాభా అభివృద్ధికి అవరోధకమని అనేక పరిశోధనల ద్వారా వెల్లడయినది. ప్రభుత్వం ప్రణాళికలలో కుటుంబ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టినప్పటికి జనాభా పెరుగుదల రేటు 2.14 శాతంగా వుండి అభివృద్ధి రేటు 1.4 శాతంగా వుంటే అభివృద్ధి ఫలితాలు తక్కువగా వుంటాయి. ప్రభుత్వం ప్రజలలో స్వచ్ఛందంగా మార్పులు వచ్చేటట్లుగా పెరుగుతున్న జనాభా అవరోధాలను గురించి మీడియా ద్వారా, సంఘ సంస్కర్తల ద్వారా, స్వచ్ఛంద సంస్థల ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి, ఆరోగ్య పరిరక్షణ గురించి మరియు కుటుంబ నియంత్రణ సాధనాల గురించి పౌష్టికాహారం లభ్యతను గురించి, కుటుంబ సమస్యల గురించి వున్న అధ్యయనాలను గ్రామ ప్రాంతాలలో పెద్ద ఎత్తున సెమినార్లు నిర్వహించి తెలియజేయాలి.

9.7.5. వ్యవస్థాపూర్వకమైన మార్పులు:

1980వ సంవత్సరంలో జరిగిన పేదరిక నిర్మూలనా చర్యలలో భాగంగా సంస్థ పరమైన చర్యలు విరివిగా చేపట్టిన ఇండోనేషియా మరియు మలేషియాలలో సత్ఫలితాలు లభించాయి. అదేవిధంగా 1993వ సంవత్సరంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశంలో అభివృద్ధి చెందుచున్న దేశాలలో గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి అవకాశాలను విశ్లేషించడం జరిగినది. గ్రామీణ అవస్థాపన, గ్రామీణ పారిశ్రామికీకరణ మొదలగు శ్రమ సాంద్రత పద్ధతులను అవలంభించుటకు అనేక ప్రోత్సాహకాలను అందించుటకు ప్రపంచ బ్యాంకు సన్నద్ధమైనది. బంగ్లాదేశ్‌లో గ్రామీణ బ్యాంకు లక్ష్యాల ఆధారంగా తీసుకుని 1999 ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థలను, స్థాపించి వెలుగు పథకం ద్వారా గ్రామీణ నిరుద్యోగులకు, గ్రామీణ పేద మహిళలకు, గ్రామీణ అవస్థాపనా సౌకర్యాల కొరకు సూక్ష్మ పరపతినందించడం మరియు పేదవారిని స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పరచి అభివృద్ధి మార్గాలను నిర్దేశించినారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళా సాధికారతకు డ్వాక్రా పథకం ద్వారా 1982 నుండి దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టినారు. అయితే ఈ చర్యలను సమర్థవంతంగా నిర్వహించుటకు ప్రత్యేకమైన గ్రామీణాభివృద్ధి విభాగం వుంటే పేదరిక నిర్మూలనా చర్యలు సత్ఫలితాలిస్తాయి.

9.8. సారాంశం:

పేదరికం పేదల సమస్య మాత్రమే కాదు. మొత్తం సమాజం బాధ్యత. ఎప్పటికప్పుడు పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు పలు పేర్లతో కొత్త పథకాలు ప్రవేశ పెట్టడం కన్నా ఉన్న పథకాలు సక్రమంగా కొనసాగిస్తూ అత్యవసర సమయాలలో ముఖ్యంగా అనావృష్టి కరువు కాటకాలు, వరదలు, భూకంపాలు మొదలగు విపత్కర పరిస్థితులలో అదనపు వనరులను బాధితులకు అందించడం ద్వారా పథకాల అమలుపై గట్టి పర్యవేక్షణ ఏర్పాటు చేయడం ద్వారా పథకాలు లబ్దిదారులకు లభింప చేసి పేదరికాన్ని నిర్మూలించవచ్చు. మన దేశంలో పేదరికం నిర్మూలనా పథకాలు ఆచరణలో విఫలమవుతున్నాయి. ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు సంక్షేమ పథకాలకు వెచ్చించడం జరుగుతున్నది. అయితే అభివృద్ధి, పాలనా యంత్రాంగం, విత్త సంస్థలు, పంచాయితీలు, మధ్యవర్తులు, రాజకీయ నాయకుల ప్రమేయంతో ఈ పథకాల సహాయం నిజమైన పేదవారికి లభించడం లేదు. తీవ్ర పేదరికంలో వున్న వారికి శాశ్వత పునరావాసాలు కల్పించడం లేదు.

కనుక ఈ పథకాలు అమలు జరిపే యంత్రాంగంలో గ్రామ స్థాయిలో లబ్ది పొందేవారు ప్రధాన పాత్ర వహించాలి. గ్రామ స్థాయిలో వున్న పేదలను సమన్వయపరిచి వారికి కనీస జీవన ప్రమాణాన్ని అందించుటకు ప్రభుత్వం మరియు పర్యవేక్షకులు విశాల దృక్పథంతో పేదవారి ఆదాయ స్థాయి పెరిగి దారిద్ర్యరేఖ దాటి పైకి వస్తారు. తద్వారా గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుంది.

9.9. గుర్తుంచుకోవలసిన విషయాలు:

- ✦ భారతదేశంలో పేదరికం గురించి బహుముఖ విశ్లేషణ అవసరం. పేదరికం ఒక సామాజిక సమస్యగా ఆవిర్భవించడం వలన విష వలయంగా మారిన పేదరిక నిర్మూలన చర్యలు గురించి తెలుసుకోవాలి. వనరుల అల్ప వినియోగం, జనాభా పెరుగుదల, నిరుద్యోగము, ఆకలి చావులు మొదలగు సమస్యల బారి నుండి బయటపడుటకు మార్గాలన్వేషించటం ప్రజలందరి ముందు ఉన్న సామాజిక బాధ్యత.

- ✦ పేదరికం రెండు రకాలు. అవి: (1) సాపేక్ష పేదరికం, (2) నిరపేక్ష పేదరికం. సాపేక్ష పేదరికం సంపన్న దేశాలలో చూస్తాము. నిరపేక్ష పేదరికాన్ని అభివృద్ధి చెందుచున్న దేశాలలో చూస్తాము. నిరుపేదలు మరియు పేదరికపు గీతకు దిగువన వున్న వారిని నిరపేక్ష పేదరికంలో వున్న వారని అంటాము.
- ✦ పేదరికపు గీత–దీనినే దారిద్ర్య రేఖ, ఆకలి రేఖ అని కూడా అంటారు. ఐక్యరాజ్య సమితి అంచనాల ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో సగటున రోజుకు 2400 కాలరీలు, పట్టణ ప్రాంతాలలో సగటున రోజుకు 2100 కాలరీలు శక్తినివ్వడానికి కావలసిన ఆహార అవసరాలు పొందలేని వారిని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్లు అంచనా. సుభాత్మ అంచనాల ప్రకారం పోషక విలువలతో కూడిన కనీస జీవన స్థాయికి కావలసిన కేలరీలు పొందలేని వారిని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారని పేర్కొంటాము.
- ✦ పేదరికపు అంచనాలు – ఓఘూ, మిన్హాస్, బర్జన్, రాత్ మరియు దండేకర్, సుమన్ మరియు గోపాల్ మొదలగు అంచనాల ప్రకారం 1999–2000 నాటికి గ్రామీణ పేదరిక జనాభా 193.2 మిలియన్లు 27.1 శాతం వుండగా 2007 నాటికి గ్రామీణ పేదరిక జనాభా 170.5 మిలియన్లు అనగా 21.1 శాతంగాను, పట్టణ ప్రాంతాలలో 49.6 మిలియన్లు అనగా 15.1 శాతానికి వుంటుందని అంచనా.
- ✦ డిమాండు కారణాలు
- ✦ డిమాండు వైపు పేదరికపు విష వలయం – తక్కువ డిమాండు, తక్కువ పెట్టుబడి, మూలధనం కొరత, తక్కువ ఉత్పాదకత, తక్కువ ఆదాయం.
- ✦ సప్లయి వైపు పేదరికపు విష వలయం – తక్కువ పొదుపు, తక్కువ పెట్టుబడి, మూలధన కొరత, తక్కువ ఉత్పాదకత, తక్కువ ఆదాయం. ఇవికాక జనాభా పెరుగుదల, ఆదాయ అసమానతలు, నిరుద్యోగం, ప్రాంతీయ అసమానతలు, అల్పస్థాయి ఉత్పత్తి మరియు అల్పస్థాయి వినియోగం, ద్రవ్యోల్బణం, రాజకీయ మరియు సాంఘీక కారణాలు.
- ✦ పేదరిక నిర్మూలనా చర్యలు
- ✦ స్వల్పకాలిక చర్యలు–గ్రామీణ పనుల కార్యక్రమము, చిన్న రైతులు, అభివృద్ధి ఏజన్సీ, ఉపాంత రైతులు మరియు వ్యవసాయ కూలీల అభివృద్ధి ఏజన్సీ, వర్షాభావ ప్రభావిత ప్రాంతాల కార్యక్రమం, పనికి ఆహార పథకం, సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం, పనికి ఆహార పథకం, జాతీయ గ్రామీణ ఉద్యోగితా పథకం, గ్రామ ప్రాంతాలలో భూమి లేని శ్రామికుల ఉద్యోగిగా హామీ పథకం, జవహర్ రోజ్ గార్ యోజనా, స్వర్ణ జయంతి స్వరోజ్ గార్ యోజన, డ్వాక్రా పథకం మొదలగునవి.
- ✦ దీర్ఘకాలిక చర్యలు–భూ సంస్కరణలు, గ్రామీణ పారిశ్రామికీకరణ, గ్రామీణ ఉద్యోగితను కల్పించుట, జనాభా నియంత్రణ, వ్యవస్థాపరమైన మార్పులు.

9.10. కఠిన పదాలు:

1) పేదరికము విష వలయము–పేదరికానికి పేదరికమే కారణము. డిమాండు వైపు కారణాలు, సప్లయి వైపు కారణాలు.

2) పేదరిక గీత – గ్రామీణ ప్రాంతాలలో మనిషికి రోజుకు 2400 కాలరీలు, పట్టణ ప్రాంతాలలో 2200 కాలరీలు శక్తినిచ్చే పౌష్టికాహారం పొందలేని జనాభాను పేదరికపు గీతకు దిగువన వున్నవారని అర్థము.

3) సాపేక్ష పేదరికము

4) నిరపేక్ష పేదరికము

5) R.W.P – గ్రామీణ పనుల కార్యక్రమము (Rural Works Programme)

6) SFDA – చిన్న రైతుల అభివృద్ధి ఏజన్సీ (Small Farmers Development Agency)

7) M.F.A.L.D.A. – ఉపాంత రైతులు, వ్యవసాయ శ్రామికులభివృద్ధి ఏజన్సీ (Marginal Farmers and Agricultural Labours Development Agency)

8) E.G.P. - ఉద్యోగితా హామీ పథకం (Employment Guarantee Programme)

9) EP - జాతీయ గ్రామీణ ఉద్యోగితా పథకం (National Rural Employment Programme)

10) R.L.E.G.P. - గ్రామ ప్రాంతాలలో భూమి లేని శ్రామికుల ఉద్యోగితా హామీ పథకం (Rural Landless Employment Guarantee Programme)

11) J.R.Y. - జవహర్ రోజ్ గార్ యోజన (Jawahar Rojgar Yojana)

12) S.J.S.Y. - స్వర్ణ జయంతి స్వరాజ్ ఘూర్ యోజన (Swarna Jayanti Swarojghar Yojana)

13) Development of Women and Children in Rural Areas

9.11. నమూనా ప్రశ్నలు:

I. వ్యాసరూప ప్రశ్నలు:

1) పేదరికము అనగానేమి? ఎన్ని రకములు, గ్రామీణ పేదరికము కారణాలు మరియు నిర్మూలనా చర్యలను క్లుప్తముగా వివరింపుము?

జ) గ్రామీణ పేదరికము అర్థము, గ్రామీణ పేదరికము రకాలు, గ్రామీణ పేదరికము కారణాలు, గ్రామీణ పేదరికము నిర్మూలనా చర్యలు.

2) గ్రామీణ పేదరికమును విశ్లేషించి, నిర్మూలనా చర్యలను పేర్కొనుము?

జ) గ్రామీణ పేదరికము నిర్వచనము, గ్రామీణ పేదరికం అంచనాలు, నిర్మూలనా చర్యలు.

II. సంక్షిప్త వ్యాసరూప ప్రశ్నలు:

1) పేదరికము కారణాలు, నివారణ చర్యలు

జ) పేదరికము అర్థం, కారణాలు– పేదరికం అంచనాలు – క్లుప్తంగా

2) పేదరికము రకాలు–విశ్లేషణ

జ) పేదరికం అర్థము, రకాలు–విశ్లేషణ–కారణాలు–నివారణ చర్యలు.

III. సంక్షిప్త ప్రశ్నలు:

1) పేదరికము – విష వలయము

జ) పేదరికము నిర్వచనము, విషవలయము

2) పేదరికము కారణాలు

జ) గ్రామీణ పేదరికము కారణాలు

3) పేదరికము రకాలు

జ) గ్రామీణ పేదరిక రకాలు

4) పేదరికము–నివారణ చర్యలు

జ) గ్రామీణ పేదరికము నివారణ చర్యలు, స్వల్పకాలిక మరియు దీర్ఘకాలికము

5) పేదరికము విశ్లేషణ

జ) పేదరికపు అంచనాలు.

9.12. ఆధార గ్రంథాలు:

1) A Study of Rural Economics - Vasant Desai

2) తెలుగు యోజన

3) Kurukshetra

4) Fundamentals of Rural Economics - S.S.M. Desai

5) Indian Economy - Ruddar Dutt & K.P.S. Sudaram 49th Revised Edition

6) Economics and Political Weekly - Journal

7) Indian Economy - P.K. Dhas

8) Artical on Poverty - Rath and Dandekar

– డా॥ వై. ఇందిరా కుమారి.

పాఠం - 10

ప్రజా పంపిణీ వ్యవస్థ

పాఠ్య నిర్మాణ క్రమం:

10.0. ఉద్దేశ్యాలు

10.1. పరిచయం

10.2. ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) చరిత్ర

10.3. ఆహార భద్రత

10.4. ఆహార భద్రత ఎందుకు అవసరం

10.5. ఆహార అభద్రతకు లోనయ్యేవారు

10.6. ఆహార భద్రత-ప్రభుత్వ కృషి

10.7. ప్రజా పంపిణీ వ్యవస్థ

10.8. కేంద్ర రాష్ట్ర బాధ్యతలు

10.9. సరసమైన ధరల దుకాణం

10.10. ప్రజా పంపిణీ వ్యవస్థ - లోటుపాట్లు

10.11. ప్రజా పంపిణీ వ్యవస్థ - సూచనలు

10.12. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పౌష్టికాహార బియ్యం పంపిణీ

10.13. ప్రజా పంపిణీ వ్యవస్థ - ఆంధ్రప్రదేశ్

10.13.1. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు పెరిగితే?

10.13.2. ఖరీఫ్ పంట కాలం

10.13.3. ఆహార భద్రతకు విఘాతం

10.13.4. నగదు బదిలీ పథకం - ఆహార భద్రత చట్టం పరిధి లేని కార్డులకు మాత్రమే అమలు

10.14. ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ

10.15. జాతీయ ఆహార భద్రతా చట్టం-2013

10.16. ఆహార భద్రత - సవాళ్ళు

10.17. ఒకేదేశం - ఒకే రేషన్ కార్డు

10.18. ముగింపు

10.19. మాదిరి పరీక్ష ప్రశ్నలు

10.20. ఆచూకి గ్రంథాలు

10.0. ఉద్దేశ్యాలు:

- సరసమైన ధరకు నిర్దిష్ట కనీస పరిమాణంలో ఆహార ధాన్యాల సరఫరాకు హామీ ఇవ్వడం ద్వారా తక్కువ ఆదాయ వర్గాలను ఆదుకోవడం.
- ఆహార ధాన్యాలను సమాన పంపిణీని నిర్ధారించడం.
- ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) అనునది ప్రైవేట్ డీలర్లచే నిర్వహించబడే సరసమైన ధరల దుకాణాల ద్వారా ఎంపిక చేయబడిన నిత్యావసర వస్తువుల పంపిణీ వ్యవస్థ అంటారు.
- ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయబడే వస్తువులు బియ్యం, గోధుమలు, పంచదార, కందిపప్పు, వంటనూనె మరియు కిరోసిన్ మొదలగునవి.
- ప్రజా పంపిణీ వ్యవస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం సమాజంలోని పేద వర్గాలకు అతి తక్కువ ధకు కనీస పరిమాణమైన నిత్యావసర వస్తువులను అందించడం.
- అవసరమైన వస్తువులను ప్రభుత్వం సేకరేణ లేదా దిగుమతి ద్వారా పొందుతుంది. అదేవిధంగా బఫర్‌స్టాక్ నిర్వహించబడుతుంది.
- అదేవిధంగా ధాన్యం మార్కెట్‌లో ధరల స్థిరీకరణను నిర్ధారించడానికి ప్రభుత్వ ప్రాధమిక సాంఘిక సంక్షేమం మరియు పేదరిక నిర్మూలన కార్యక్రమంగా ప్రజా పంపిణీ వ్యవస్థను రూపొందించారు.

10.1. పరిచయం:

చైనాతో పాటు ప్రపంచంలోనే అత్యధిక ధాన్యం నిల్వ ఉన్న దేశం భారతదేశం. కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.750 బిలియన్లు దేశ వ్యాప్తంగా పేద ప్రజలకు ఆహార ధాన్యాల పంపిణీ రాష్ట్ర ప్రభుత్వాలచే నిర్వహించబడుతుంది. 2022 సంవత్సరం నాటికి మన దేశంలో 5,47,059 సరసమైన ధరల దుకాణాలున్నాయి. PDS పధకం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబం ప్రతి నెల 35 కిలోల బియ్యం లేదా గోధుమలకు అర్హమైనది. అయితే దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న కుటుంబానికి నెలవారీ ప్రాతిపదికన 15 కిలోల ఆహార ధాన్యం రేషన్ కార్డుతో రీడిమ్ చేసుకోవచ్చు. దేశంలో ప్రభుత్వ వ్యయంలో అత్యంత ముఖ్యమైన ఆహార భద్రతా నెట్‌వర్క్‌గా పరిగణించబడుతుంది. అయితే షాపుల ద్వారా సరఫరా అయ్యే ఆహార ధాన్యాలు పేదల వినియోగ అవసరాలకే సరిపోవడం లేదు. భారతదేశంలో PDS వితరణల సగటు వినియోగం నెలకు ఒక వ్యక్తికి '1' కిలో మాత్రమే PDS దాని పట్టణ పక్షపాతం మరియు జనాభాలోని పేద వర్గాలకు సమర్థవంతంగా సేవ చేయడంలో విఫలమైందని విమర్శించారు. లక్షిత ప్రజాపంపిణీ ఖరీదైనది మరియు తక్కువ అవసరం ఉన్న వారు నుండి పేదలను వెలికితీసే ప్రక్రియలో చాలా అవినీతికి దారితీస్తుంది.

10.2. ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) చరిత్ర:

PDS పధకం మొదట రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో 14-01-1945 వ సంవత్సరంలో ప్రారంభించబడినది. అదేవిధంగా ప్రస్తుత రూపంలో జూన్, 1947 వ సంవత్సరంలో ప్రారంభించబడినది. ముఖ్యంగా మన దేశంలో రేషన్‌ను ప్రవేశపెట్టడం 1940వ సంవత్సరం బెంగాల్ కరువు కాలం నాటిది. హరిత విప్లవానికి ముందు 1960వ సంవత్సరం ప్రారంభంలో

తీవ్రమైన ఆహార కొరత నేపధ్యంలో ఈ రేషన్ వ్యవస్థ పునరుద్ధరించబడినది. ఇందులో RPDS మరియు TPDS అనే రెండు రకాలు ఉంటాయి. 1962వ సంవత్సరంలో PDS అనునది RPDS. (పునరుద్ధరణ చేయబడి PDS) గా మారింది. ముఖ్యంగా దూరప్రాంతాలు, కొండలు, మారుమూల ప్రాంతాలలో ఉన్న పేద కుటుంబాలపై దృష్టి సారించింది. 1997 వ సంవత్సరంలో RPDS, TPDS (లక్షీత P.D.S.) గా మారింది. ఇది సబ్సిడి ధరలకు ఆహార ధాన్యాల పంపిణీ కోసం సరసమైన ధరల దుకాణాలను ఏర్పాటుచేసింది.

10.3. ఆహార భద్రత:

ఆరోగ్యదాయక జీవితాన్ని పొందేందుకు అవసరమైన, తగినంత, సురక్షితమైన పౌష్టికాహారాన్ని ప్రజలందరికీ అన్ని కాలాలలో ఆర్థికంగా, భౌతికంగా అందుబాటులో ఉంచడమే ఆహార భద్రత అంటారు. దీని ముఖ్యమైన అంశం ఆహార లభ్యత అనగా దేశీయంగా ఆహార ఉత్పత్తి, ఆహార దిగుబడులు, ప్రభుత్వ ధాన్యాగారాలలోని ఆహార నిల్వలు అంటారు. ముఖ్యంగా ప్రతి వ్యక్తికి ఆహారం అందుబాటులో ఉండాలి మరియు ప్రతి వ్యక్తి తన ఆహార అవసరాలను తీర్చుకునేలా తగినంత, సురక్షితమైన, పౌష్టిక ఆహారాన్ని కొనుగోలు చేసేందుకు అవసరమైన నగదు కలిగి ఉండాలి.

10.4. ఆహార భద్రత ఎందుకు అవసరం:

దేశంలో ఆహార భద్రత లేకుంటే ఆకలి చావులు సంభవించే ప్రమాదం ఉన్నది. దీని ద్వారా ప్రజల రోగ నిరోధక శక్తి క్షీణించి వ్యాధి గ్రస్తులౌతున్నారు. మన దేశంలో 1943వ సంవత్సరంలో బెంగాల్‌లో సంభవించిన క్షామం కారణంగా దాదాపు 30 లక్షల మంది చనిపోయారు. నేటికి మన దేశంలో కొన్ని ప్రాంతాలలో ఆకలి చావులు సంభవిస్తున్నాయి. ఉదాహరణకు ఒడిశాలోని కలహండి, కాశీపూర్ జిల్లాలు, రాజస్థాన్‌లోని బరాన్ జిల్లా మరియు జార్ఖండ్‌లోని పలమావు జిల్లా.

ఆహార భద్రత లోపిస్తే ఆకలి ఏర్పడుతుంది. ఆకలి అనునది పేదరికానికి సూచిక మాత్రమే కాదు, పేదరికాన్ని పెంచుతుంది. ముఖ్యంగా పేదవారి వద్ద తగినంత ఆదాయం లేక, ఆహార పదార్థాలు కొనుగోలు చేయలేక తీవ్ర ఆకలితో బాధపడుతున్నారు. అంతేకాకుండా, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయంపై ఆధారపడిన వారికి, పట్టణ ప్రాంతాలలో నిర్మాణ రంగ కార్మికులకు సంవత్సరంలో కొన్ని రోజులు పని ఉండదు. అప్పుడు వారు రుతు సంబంధ ఆకలికి గురవుతారు.

10.5. ఆహార అభద్రతకు లోనయ్యేవారు:

గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని పేదలు, చిన్న ఉపాంత రైతులు మరియు సంప్రదాయ చేతి వృత్తుల వారు. పట్టణ ప్రాంతాలలో రోజువారి శ్రామిక మార్కెట్‌లో పనిచేసే వారు. ఎస్.సి. (SC), ఎస్.టి. (ST), మరియు ఓ.బి.సి. (OBC) లలోని కొన్ని వర్గాల వారు తగినంత భూమి లేక అల్ప ఉత్పాదకతతో ఆహార అభద్రతకు లోనవుతుంటారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పనికోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళే బాధిత ప్రజలు అదేవిధంగా బాలింతలు, గర్భిణీలు, 5 సంవత్సరాల లోపు చిన్నారులు ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలు, పేదరిక రేటు అధికంగా ఉన్న గిరిజన ప్రాంతాలు అధికంగా ఉన్న రాష్ట్రాలు, ప్రకృతి వైపరీత్యాలకు లోనయ్యే ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, చత్తీస్‌గఢ్ మరియు మహారాష్ట్రలాంటి రాష్ట్రాలలో ఆహార అభద్రతకు లోనయ్యే ప్రజలు అధికంగా ఉన్నారు.

10.6. ఆహార భద్రత-ప్రభుత్వ కృషి:

దేశంలో ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టాయి. ఇలా అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన కార్యక్రమాలలో కొన్ని పూర్తిగా ఆహార భద్రత కల్పించేందుకు ఉద్దేశించినవే. ఉదాహరణకు, ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS-Public Distribution System), మధ్యాహ్న భోజన పధకం (Mid-Day Meal) సమగ్ర శిశు అభివృద్ధి పధకం (Integrated Child Development Scheme-ICDS) మరికొన్ని పధకాల ద్వారా పేద ప్రజల కొనుగోలు శక్తిని పెంచి, ఆహార భద్రతను కల్పించేందుకు కృషి చేస్తున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్వహణకు జాతీయ ఆహార సంస్థ (FCI) ఆహార ధాన్యాలను రైతుల నుండి కొనుగోలు చేసి నిల్వ చేస్తుంది. ఈ విధమైన నిల్వలనే "బఫర్ నిల్వలు' (వరి, గోధుమలు) అని అంటారు. బఫర్ నిల్వలను ప్రభుత్వం ఈ క్రింది విధంగా ఉపయోగిస్తాయి. అవి:

- మార్కెట్‌లో ఆహార ధాన్యాల ధరలు తక్కువగా ఉన్నప్పుడు FCI జోక్యం చేసుకొని కనీస మద్దతు ధరల వద్ద ఆహార ధాన్యాలు కొనుగోలు చేస్తుంది.
- ప్రతి కూల వాతావరణ స్థితిగతులు మరియు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆహార ధాన్యాలను వినియోగిస్తాయి.
- ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు తక్కువ ధరలకు (మార్కెట్ ధర కంటే తక్కువ ధర = జారీ ధర) అందిస్తాయి.

10.7. ప్రజా పంపిణీ వ్యవస్థ:

భారతదేశంలో ఆహార భద్రతను సాధించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న అతి ముఖ్యమైన కార్యక్రమం ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) దీని పరిణామ క్రమాన్ని ఈక్రింది విధంగా వివరించబడినది. అవి:

- 1943వ సంవత్సరంలో బెంగాల్ క్షామం సంభవించిన అనంతరం రేషనింగ్ వ్యవస్థకు అంకురార్పణ జరిగింది.
- 1960వ సంవత్సరంలో హరిత విప్లవానికి ముందు తీవ్రమైన ఆహార కొరత సంభవించినప్పుడు ఈ రేషనింగ్ వ్యవస్థను మరింత విస్తరించారు.
- 1970వ సంవత్సరంలో NSSO నివేదికలో పేదరిక స్థాయిలు అధికంగా ఉండటంతో మూడు ముఖ్యమైన ఆహార సంబంధ కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. అవి:

  - ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS)
  - సమగ్ర శిశు అభివృద్ధి పధకం (ICDS-1975)
  - పనికి ఆహార పధకం (1977-78).

ప్రారంభంలో ప్రజా పంపిణీ వ్యవస్థ సార్వత్రికంగా ఉండేది. పేదలు కాని వారి మధ్య ఏ విధమైన విచక్షణ ఉండేది కాదు. 1992 వ సంవత్సరంలో పరిచయం చేసిన పునరుద్దరించబడిన (Revamped PDS) (RPDS) దేశవ్యాప్తంగా 1700 బ్లాకులలో అమలు చేయబడినది. మారుమూల, వెనుకబడిన ప్రాంతాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ప్రయోజనాలను అందించడం

దీని ప్రధాన ఉద్దేశ్యం.

దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో పేదలను దృష్టిలో ఉంచుకొని 1997వ సంవత్సరంలో లక్షీత ప్రజా పంపిణీ వ్యవస్థ (TDPS) ను ప్రారంభించారు. మొదటిసారిగా పేదలు, పేదలు కాని వారికి వేర్వేరు ధరలను అమలు చేశారు. ఒక కుటుంబానికి 35 కిలోల ఆహార ధాన్యాలు అందించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు కిలో బియ్యం రూ.5.65/- లకు, దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న కుటుంబాలకు కిలో బియ్యం రూ.8.30/- చొప్పున అందించారు. గోధుమలు, మూతక ధాన్యాల ధరలలోనూ వ్యత్యాసాలు ఉన్నాయి.

2000 వ సంవత్సరంలో అంత్యోదయ అన్న యోజన (AAY), అన్నపూర్ణ పధకం అనే రెండు ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభించారు.

దారిద్ర్య రేఖకు దిగువన్న ఉన్న కుటుంబాలలోని అత్యంత నిరుపేదలే లక్ష్యంగా డిసెంబర్-2000 ల సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అంత్యోదయ అన్న యోజన పధకాన్ని ప్రారంభించింది. ఈ పధకం ద్వారా ఒక కోటి నిరుపేద కుటుంబాలకు 25 కిలోల ఆహార ధాన్యాలను అధిక సబ్సిడీ ధరలకు (గోధుమలు కిలో రూ.2/-, బియ్యం కిలో రూ.3/-) అందించారు. ఏప్రియల్-2002 వ సంవత్సరంలో ఆహార ధాన్యాల పరిమాణాన్ని 25 కిలోల నుండి 35 కిలోలకు పెంచారు. జూన్-2003వ సంవత్సరంలొ 50 లక్షల నిరుపేద కుటుంబాలు, ఆగస్టు - 2004 వ సంవత్సరంలో మరో 50 లక్షల కుటుంబాలను అదనంగా ఈ పధకంలో చేర్చడంతో ప్రస్తుతం దీని ద్వారా రెండు కోట్ల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.

నిరుపేద సీనియర్ సిటిజన్లకు (65 సంవత్సరాల వయస్సు దాటిన వారు) 10 కిలోల ఆహార ధాన్యాలను ఉచితంగా అందించే ఉద్దేశ్యంతో ఏప్రియల్-2000 సంవత్సరంలో అన్నపూర్ణ పధకాన్ని ప్రారంభించారు. ప్రజలు గౌరవ ప్రద జీవనాన్ని పొందేందుకు, చౌక ధరల దుకాణాల ద్వారా తగినంత పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో 2013 వ సంవత్సరంలో జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని తీసుకొచ్చారు. ఈ పధకం జూలై-2013వ సంవత్సరం నుండి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం 75% గ్రామీణ ప్రజలు, 50% పట్టణ ప్రజానీకం ఆహార భద్రత పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలుగా వర్గీకరించారు. ఈ కుటుంబాలనే "ప్రాధాన్యత కుటుంబాలు" అంటారు. దేశ జనాభాలో 2/3 వ వంతు ఆహార భద్రతా చట్టం పరిధిలోకి వస్తారు. NSSO హౌసింగ్ సెన్సస్ డేటా ఆధారంగా ప్రణాళిక సంఘం నిర్ణయించింది. ఈ డేటా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 60.96% గ్రామీణ కుటుంబాలు, 41.14% పట్టణ కుటుంబాలను ఎంపిక చేశారు.

ఈ చట్టం క్రింద ICDS ద్వారా గర్భిణులు మరియు బాలింతలకు, మధ్యాహ్న భోజనం ద్వారా 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల వయస్సున్న పిల్లలకు భోజన సౌకర్యం కల్పిస్తున్నారు మరియు గర్భిణులకు మాతృత్వ ప్రయోజనాల క్రింద రూ.6,000/- లను అందిస్తారు.

ఆహార భద్రత చట్టం ద్వారా లబ్ధిదారులను రెండు వర్గాలుగా వర్గీకరిస్తారు. అంత్యోదయ అన్న యోజన, ప్రధాన్య కుటుంబాలు, ప్రాధాన్య కుటుంబాలకు చెందిన ప్రతి వ్యక్తికి నెలకు '5' కిలోల చొప్పున ఆహార ధాన్యాలు (ముతక ధాన్యాలు కిలో రూ.1, గోధుమలు కిలో రూ. 2, బియ్యం కిలో రూ.3 లకు పంపిణీ చేస్తారు.

పేదలలో అత్యంత పేదలకు AAY కార్యక్రమాల ద్వారా ప్రతి ఇంటికి నెలకు 35 కిలోలల ఆహార ధాన్యాలు

అందిస్తారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో మొత్తం 80 కోట్ల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలను పంపిణీ చేసేందుకు దేశ వ్యాప్తవంగా అన్ని ప్రాంతాలలో రేషన్ దుకాణాలు ఏర్పాటు అయ్యాయి. వీటినే చౌక ధరల దుకాణాలు అంటారు. వీటిలో ఆహార ధాన్యాలు, పంచదార, కిరోసిన్ మొదలైనవి నిల్వ చేస్తారు. ఈ సామాగ్రిని మార్కెట్ ధరల కంటే తక్కువకు పేదలకు పంపిణీ చేస్తారు. రేషన్ కార్డు ఉన్న ఏ కుటుంబమైనా నిర్దిష్ట పరిమాణంలో ఈ వస్తువులను దగ్గర లోని రేషన్ దుకాణం ద్వారా ప్రతి నెల కొనుగోలు చేయవచ్చును. ప్రస్తుతం దేశంలో మూడు రకాలైన రేషన్ కార్డులు ఉన్నాయి. అవి:

- నిరుపేదలకు ఇచ్చే అంత్యోదయ కార్డులు.
- దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వారికి అందించే BPL కార్డులు.
- మిగతా అందరికి APL కార్డులు.

10.8. కేంద్ర రాష్ట్ర బాధ్యతలు:

ప్రజా పంపిణీ వ్యవస్థను నియంత్రించే బాధ్యతను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకుంటాయి. ఆహార ధాన్యాల సేకరణ, నిల్వ, రవాణా మరియు భారీ కేటాయింపులకు కేంద్ర ప్రభుత్వ బాధ్యత వహిస్తుంది. సరసమైన ధరల దుకాణాలు (FPS) ఏర్పాటు చేసిన నెట్‌వర్క్ ద్వారా వినియోగదారులకు పంపిణీ చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలు కలిగి ఉంటాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల కేటాయింపు మరియు గుర్తింపు, రేషన్ కార్డుల జారీ మరియు FPS ల పనితీరును పర్యవేక్షించడం లాంటి కార్యచరణ బాధ్యతలను కూడా రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహిస్తాయి.

10.9. సరసమైన ధరల దుకాణం (FPS):

ప్రజా పంపిణీ దుకాణం, సరసమైన ధరల దుకాణం (FPS) అని కూడా పిలుస్తారు. ఇది బారత ప్రభుత్వంచే స్థాపించబడిన భారతదేశ ప్రజా వ్యవస్థలో ఒక భాగం. ఇది పేదలకు సబ్సిడీ ధరకు రేషన్‌లను పంపిణీ చేస్తుంది. స్థానికంగా వీటిని రేషన్ దుకాణాలు మరియు ప్రజా పంపిణీ దుకాణాలు అని పిలుస్తారు. ప్రధానంగా గోధుమలు, బియ్యం మరియు పంచదారను ఇష్యూ ధర అని అంటారు. మార్కెట్ ధరకంటే తక్కువ ధరకు విక్రయిస్తారు. ఇతర నిత్యావసర వస్తువలను కూడా విక్రయించవచ్చును. వస్తువులను కొనగోలు చేయాలంటే తప్పనిసరిగా రేషన్ కార్డు ఉండాలి. ఈ దుకాణాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో పనిచేస్తాయి. అదేవిధంగా, రేషన్ దుకాణాలు ప్రస్తుతం చాలా ప్రాంతాలు, గ్రామాలు, పట్టణాలు మరియు నగరాలలో ఉన్నాయి.

10.10. ప్రజా పంపిణీ వ్యవస్థ - లోటుపాట్లు:

భారతదేశ ప్రజా పంపిణీ వ్యవస్థ లోపాలు లేకుండా లేదు. దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న లోపాలు లేదా అవాంతరాలను ఎదుర్కొంటున్నాయి. అవి:

- రేషన్ దుకాణాలలో నాసిరకం ఆహార ధాన్యాలు వినియోగదారులకు అందుతున్న ఉదంతాలు పెరుగుతున్నాయి.

- అవినీతి డీలర్లు FCI నుండి వచ్చిన మంచి సరఫరాలను నాసిరకం స్టాక్‌తో మార్చుకుంటారు మరియు మంచి నాణ్యత గల FCI నిల్వలను ప్రైవేటు దుకాణాదారులకు విక్రయిస్తారు.
- బహిరంగ మార్కెట్‌లో ఆహార ధాన్యాలను విక్రయించేందుకు అక్రమంగా న్యాయ ధరల దుకాణం యజమానులు పెద్ద ఎత్తున భోగస్ కార్డులను సృష్టిస్తున్నట్లు గుర్తించారు.
- చాలామంది FPS డీలర్‌లు తమకు లభించే కనీస జీతం, కారణంగా దుర్వినియోగం, వస్తువుల అక్రమ మళ్ళింపులు, హోల్డింగ్ మరియు బ్లాక్ మార్కెటింగ్‌లను ఆశ్రయిస్తున్నారు.
- అనేక దుష్ప్రవర్తలు సురక్షితమైన మరియు పోషకమైన ఆహారాన్ని అందుబాటులో లేకుండా చేస్తాయి.
- చాలామంది పేదలకు అందుబాటులో లేకుండా చేస్తాయి. దీని ఫలితంగా వారి ఆహార అభద్రత ఏర్పడుతుంది.
- PDS లో సూచించబడే గృహాల గుర్తింపు మరియు మంజూరు చేయబడిన PDS సేవల పంపిణీ వివిధ రాష్ట్రాలలో చాలా సక్రమంగా మరియు వైవిధ్యంగా ఉన్నవి.
- FPS యొక్క ప్రాంతీయ కేటాయింపు మరియు కవరేజి సంతృప్తికరంగా లేవు మరియు నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణ యొక్క ప్రధాన లక్ష్యం నెరవేరలేదు.
- దారిద్ర్యరేఖకు ఎగువున లేదా దిగువున ఉన్న కుటుంబాలు ఏవీ నిర్ణీత ప్రమాణాలు లేవు. ఈ అస్పష్టత PDS వ్యవస్థలలో అవినీతి మరియు పతనాలకు భారీ ఆస్కారం ఇస్తుంది, ఎందుకంటే ప్రయోజనం పొందేందుకు ఉద్దేశించిన కొందరు చేయలేరు.

అనేక పథకాలు PDS ద్వారా సహాయం పొందే వ్యక్తుల సంఖ్యను పెంచాయి, కాని వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. FPS యొక్క పేలవమైన పర్యవేక్షణ మరియు జవాబుదారీతనం లేకపోవడం వలన పేదలకోసం ఉద్దేశించిన నిల్వలో మంచి నిష్పత్తిని వినియోగించే మధ్యవర్తులు ప్రోత్సహించారు. దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న కుటుంబాలను ఏవి చేర్చాలి, ఏవి ఉండవు అనే విషయాలలో కూడా స్పష్టత ఉండదు. దీని ఫలితంగా అసలైన పేదలు మినహాయించబడుతున్నారు. అయితే అనర్హులు అనేక కార్డులను పొందుతారు. పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న సమాజాలకు, గ్రామీణ పేదలకు PDS మరియు FPS ఉనికి గురించిన అవగాహన దుర్భరంగా ఉన్నది.

ఒకే కుటుంబానికి కేటాయించిన నిల్వను వాయిదాల పద్ధతిలో కొనుగోలు చేయడం సాధ్యం కాదు. మన దేశంలో PDS యొక్క సమర్థవంతమైన పనితీరు మరియు మొత్తం విజయానికి ఇది నిర్ణయాత్మక అవరోధం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న చాలా కుటుంబాలు కాలానుగుణంగా వలస కార్మికులుగా లేదా అనధికార కాలనీలలో నివసిస్తున్నందున రేషన్ కార్డులను పొందలేకపోతున్నాయి. చాలా కుటుంబాలు తమ రేషన్ కార్డులను కూడా డబ్బు కోసం తాకట్టు పెడుతున్నాయి. దేశంలో సామాజిక భద్రత మరియు భద్రతా కార్యక్రమాల ప్రణాళిక మరియు నిర్మాణంలో స్పష్టత లేకపోవడం వలన పేదల కోసం అనేక కార్డులను రూపొందించడానికి దారితీసింది. కార్డుల మొత్తం వినియోగానికి సంబంధించిన పరిమితి సమాచారం దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న కుటుంబాలను నూతన కార్డుల కోసం నమోదు చేయకుండా నిరుత్సాహపరిచింది మరియు

కుటుంబ సభ్యులకు గరిష్ట ప్రయోజాన్ని అందించడానికి అటువంటి కుటుంబాలు గరిష్ట ప్రయోజనాన్ని అందించడానికి అటువంటి కుటుంబాలు చట్టవిరుద్ధంగా కార్డులను సృష్టించడాన్ని పెంచాయి.

10.11. ప్రజా పంపిణీ వ్యవస్థ-సూచనలు:

ప్రజా పంపిణీ వ్యవస్థ యొక్క ప్రస్తుత వ్యవస్థను మెరుగుపర్చుటకు ఈక్రింది సూచనలు చేయడం జరిగింది. అవి:

- పన్ను చెల్లింపుదారులకు అదనపు వ్యయం అయిన అవినీతిని గుర్తించేందుకు విజిలెన్స్ స్క్వాడ్‌ను బలోపేతం చేయాలి.
- డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జ్ పర్సనల్‌ను స్థానికంగానే ఎంపిక చేసుకోవాలి.
- నిజాయితి వ్యాపారం కోసం లాభాల మార్జిన్ పెంచాలి, ఈ సందర్భంలో మార్కెట్ వ్యవస్థ ఏమైనప్పటికి మరింత సముచితంగా ఉంటుంది.
- FCI మరియు ఇతర ప్రముఖ ఏజెన్సీలు నాణ్యమైన ఆహార ధాన్యాలను పంపిణీకి అందించాలి. ఇది నిజమైన ప్రోత్సాహకం లేని ఏజెన్సీకి పెద్ద ఆర్డర్.
- భోగస్ మరియు డూప్లికేట్ కార్డులను తొలగించడానికి తరచుగా తనిఖీలు మరియు దాడులు నిర్వహించాలి.
- పౌరసరఫరాల సంస్థ గ్రామీణ ప్రాంతాలలో మరిన్ని సరసమైన ధరల దుకాణాలను ప్రారంభించాలి.
- మార్చి-2008 వ సంవత్సరంలో ప్రణాళిక సంఘం అధ్యయనం ప్రకారం, మొత్తంగా, సెంట్రల్ పూల్ జారీ చేసిన సబ్జిడి ధాన్యాలలో కేవలం 42% మాత్రమే లక్ష్య సమూహాన్ని చేరుకుంటుంది.
- 2004 వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన యునైటెడ్ ప్రోగ్రెసివ్ కూటమి ఉమ్మడి కనీస కార్యక్రమం నిర్ణయం తీసుకుంది.

10.12. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పౌష్టికాహార బియ్యం పంపిణీ:

దేశాన్ని పౌష్టికాహార భద్రత దిశగా నడిపించే ప్రక్రియలో భాగంగా, కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ (DFPD) ఒక విభిన్నమైన పథకాన్ని నిర్వహిస్తూ వస్తుంది. ముఖ్యంగా బియ్యాన్ని పౌష్టికాహార నాణ్యతలో బలవర్ధకం చేయడానికి, ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సరఫరా చేసేందుకు కేంద్రం ఆధ్వర్యంలో ఒక ప్రయోగాత్మక పథకాన్ని చేపట్టారు. మొత్తం రూ.174.6 కోట్ల మేర బడ్జెట్ కేటాయింపుతో 2019-20 వ సంవత్సరం నుండి మూడు సంవత్సరాల వరకు ఈ ప్రయోగాత్మక పథకం అమలు చేయబడుతుంది. దీని అమలు కొరకు 15 రాష్ట్ర ప్రభుత్వాలను గుర్తించారు. అందులో భాగంగా రాష్ట్రానికి ఒక జిల్లా చొప్పున మొత్తం 15 జిల్లాలలో అమలు చేస్తున్నారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు మరియు చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలోని గుర్తించిన జిల్లాలలో పౌష్టికాహార బియ్యం పంపిణీని ఇప్పటికే ప్రారంభించారు.

ఈ ప్రయోగాత్మక పథకంపై కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాలు, రైల్వేలు, వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయుష్ గోయల్ గారు 31-10-2020 న సమీక్ష సమావేశం నిర్వహించి దీని అభివృద్ధి కొరకు తీసుకోవాల్సిన చర్యలను ప్రతిపాదించారు. దీనిలో భాగంగా సమగ్ర శిశు అభివృద్ధి సేవలు (ICDS), మధ్యాహ్న భోజన (MDA) పథకం

క్రింద దేశం లోని అన్ని జిల్లాలలో 2021-22 వ సంవత్సరం నుండి పౌష్టికాహార బియ్యం పంపిణీ చేయడానికి ఒక సమగ్రమైన ప్రణాళికను రూపొందించవలసినదిగా ఈ సమావేశంలో FCI ను ఆదేశించారు. తద్వారా ఆశావాహ జిల్లాలుగా ప్రత్యేకంగా గుర్తించిన '112' జిల్లాలలో ఈ పధకాన్ని అమలు చేయుటకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు.

ఈ లక్ష్య సాధన కోసం పౌష్టికాహార నాణ్యత కలిగిన గుళికల సరఫరా పెంచవలసిన అవసరం ఉన్నది. ప్రస్తుత సంవత్సరానికి 15,000 మెట్రిక్ టన్నుల గుళికలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. తాజా పధకం క్రింద దేశంలో 112 ఆశావాహ జిల్లాలలో పంపిణీ చేసేందుకు దాదాపు 130 లక్షల మెట్రిక్ టన్నుల పౌష్టికాహార బియ్యం అవసరం. ఇందుకోసం దేశంలో పౌష్టికాహార గుళికల పంపిణీ సామర్థ్యం 130 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ పెరగాల్సి ఉంది. PDS పధకం క్రింద దాదాపు 350 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పౌష్టికాహార నాణ్యతలో బలవర్ధకంగా తయారు చేయాలంటే పరిశ్రమలను నిరాటంకంగా 3.5 లక్షల మెట్రిక్ టన్నుల పౌష్టికాహార గుళికల సరఫరా చేయవలసి ఉంటుంది. దీని కొరకు దేశంలో దాదాపు 28,000 బియ్యం మిల్లులకు బ్లెండింగ్ యంత్రాలను అమర్చవలసి ఉంటుంది. ముఖ్యంగా సాధారణ బియ్యాన్ని పౌష్టికాహార గుళికలతో కలిపేందుకు బియ్యం మిల్లులకు ఈ యంత్రాలు అమర్చాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన అవసరమైన పెట్టుబడులకు గాను, వివిధ ప్రాంతాలలోని బియ్యం మిల్లులతో తగిన అనుసంధానం ఏర్పాటు చేసుకోవాలని FCI ని ఆదేశించారు.

10.13. ప్రజా పంపిణీ వ్యవస్థ-ఆంధ్రప్రదేశ్:

ప్రజా పంపిణీ బియ్యానికి నగదు బదిలీ అమలు చేస్తే అది పేద కుటుంబాలపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉన్నది. ఇది ప్రస్తుతానికి ప్రయోగాత్మకమే అయినా ఈ పధకాన్ని రాష్ట్రమంతా విస్తరించి, ముఖ్యంగా అది ఏ కారణంతోనైనను రేషన్ కార్డు దారులు అంగీకరించినట్లయితే, లక్షల కుటుంబాల ఆహార భద్రత ప్రశ్నార్థకం అవుతుంది. ప్రభుత్వ లక్ష్యం రేషన్ బియ్యం పక్క దారి పట్టకూడదని, రీసైక్లింగ్‌కు అవకాశం ఇవ్వకూడదనే నగదు బదిలీ అమలు చేస్తామని, అది కూడా వినియోగదారులు కోరుకుంటేనే అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతుంది. అయితే, దీనివలన బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు పెరిగే ప్రమాదం ఉన్నది. ముఖ్యంగా ఒక నెల బియ్యం అందకపోతే పూట గడవని కుటుంబాలు రాష్ట్రంలో లక్షలలో ఉన్నాయి. నగదు బదిలీని అంగీకరిస్తే, ఈ కుటుంబాలపై ప్రతి నెల ఆర్థిక భారం పడుతుంది.

ప్రతి కుటుంబానికి బియ్యం నిత్యావసరమే. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో 1.45 కోట్ల కుటుంబాలకు ప్రభుత్వం చౌక ధరల దుకాణాలు, మొబైల్ వాహనాల ద్వారా నెలకు సగటున 2.34 లక్షల టన్నుల బియ్యం సరఫరా చేస్తుంది.

10.13.1. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు పెరిగితే?

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 28 లక్షల టన్నుల బియ్యం పంపిణీ చేస్తుంది. అందువలన బహిరంగ మార్కెట్‌లో ధరలు పెరగటం లేదు. నగదు బదిలీ అమలు చేసినట్లయితే ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం తగ్గుతుంది. దీనిని ఆసరగా తీసుకొని వ్యాపారులు బియ్యం ధరలను పెంచే అవకాశం ఉంటుంది. మన దేశంలో గతంలో నగదు బదిలీ అమలు చేసిన రాష్ట్రాలలో ఈ పరిస్థితి ఎదురైనది.

10.13.2. ఖరీఫ్ పంట కాలం:

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 28 లక్షల టన్నుల బియ్యం పంపిణీ చేస్తుంది. అందువలన

బహిరంగ మార్కెట్‌లో ధరలు పెరగటం లేదు. నగదు బదిలీ అమలు చేసినట్లయితే ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం తగ్గుతుంది. దీనిని ఆసరగా తీసుకొని వ్యాపారులు బియ్యం ధరలను పెంచే అవకాశం ఉంటుంది. మన దేశంలో గతంలో నగదు బదిలీ అమలు చేసిన రాష్ట్రాలలో ఈ పరిస్థితి ఎదురైనది.

10.13.3. ఆహార భద్రతకు విఘాతం:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రేషన్ కార్డుల వారీగా రేషన్ బియ్యం తీసుకునే వారి సంఖ్యను ఈక్రింది పట్టిక ద్వారా వివరించబడినది.

పట్టిక 13.1

రేషన్ బియ్యం తీసుకునే వారి సంఖ్య

క్రమ సంఖ్య	రేషన్ కార్డు	కేటాయింపుదారులు	కార్డుల సంఖ్య
1	తెల్ల కార్డులు	దారిద్ర్యరేఖకు దిగువన ఉండే కుటుంబాలకు, కిలో 'రూ.1' చొప్పున ఒక్కో కుటుంబ సభ్యునికి '5' కిలోలు	1.3 కోట్లు
2	అంత్యోదయ అన్న యోజన	నిరుపేదలు, ఆదిమ తెగలు, నిరాశ్రయులైన వితంతువులు. కిలో 'రూ.1' చొప్పున ఒక్కో కుటుంబానికి '35' కిలోలు	9.8 లక్షలు
3	అన్నపూర్ణ	నిస్సహాయులైన వృద్ధులకు, ప్రతి లబ్ధిదారునికి '10' కిలోల చొప్పున ఉచితం	7,230

నగదు బదిలీ ద్వారా పేదల ఆహార భ్రదత ప్రశ్నార్థకం అవుతుంది. కుటుంబానికి ఆహారానికి లోటు ఉండకూడదనే, ప్రభుత్వం ప్రతి కుటుంబ సభ్యునికి నెలకు '5' కిలోల చొప్పున బియ్యం ఇస్తుంది. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాతో పాటు మరికొన్ని జిల్లాలలో పోషక లోప నివారణకు అవసరమైన విటమిన్లు, ఖనిజాలతో కూడిన బలవర్ధక బియ్యం (ఫోర్టిఫైడ్) పంపిణీ చేస్తుంది. భవిష్యత్తులో ప్రజా పంపిణీ ద్వారా మొత్తం ఈ విధమైన బియ్యమే ఇవ్వాలి అనునది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. అయితే నగదు బదిలీ ద్వారా ప్రభుత్వ రేషన్ కార్డు దారుల ఖాతాలలో నగదు వేస్తుంది. కార్డుదారులు వీటికి బ్యాంకు నుండి తీసుకున్నాక, బియ్యమే కొనుగోలు చేస్తారని చెప్పలేం. ఇది ఇతర సమస్యలకు దారితీస్తుంది.

10.13.4. నగదు బదిలీ పధకం - ఆహార భద్రత చట్టం పరిధి లేని కార్డులకు మాత్రమే అమలు:

ప్రయోగాత్మక అమలులో భాగంగా ఆహార భద్రత చట్టం పరిధిలో లేని కార్డులకే నగదు బదిలీ వర్తింప చేయాలని పౌరసరఫరాల శాఖ ప్రతిపాదన. ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రస్తుత విధానాన్ని సరిదిద్దడంతో పాటు మరింత సమర్ధవంతంగా,

పారదర్శకంగా మరియు జవాబుదారీతనంతో అమలు చేయడానికే నగదు బదిలీ అని ప్రకటించింది. అంతేకాకుండా కార్డుదారుల కోరిక మేరకే నగదు బదిలీ అమలు చేస్తామని, దీని కొరకు వాలంటీర్ ఇచ్చే ఒప్పంద పత్రంపై సంతకం చేయాలి. ముఖ్యంగా కార్డు రద్దు కాదని, బియ్యం తప్ప మిగిలిన సరుకులు తీసుకోవచ్చని వాలంటీర్ తనకు చెప్పినట్లు ఆ పత్రంలో ఉంటుంది.

- ఏడాదికి పంపిణీ చేసే బియ్యం: **27, 72,000** టన్నులు
- కేంద్రం ఇచ్చేది: **18,49,776** టన్నులు
- రాష్ట్రం భరించాల్సింది: **9,22,224** టన్నులు
- రాష్ట్రం పంపిణీ చేసే బియ్యం: **8,33,000** టన్నులు
- రాష్ట్రం భరించేది: రూ.**3,173** కోట్లు (కిలో రూ.**38.24/-**)

10.14. ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీ:

కేంద్ర ప్రభుత్వ పథకాలలో పోషక విలువలు జోడించిన ఫోర్టిఫైడ్ బియ్యాన్ని పంపిణీ చేసేందుకు **08-08-2022** న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. పేదప్రజలు, మహిళలు, పిల్లలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్ని అధికమించడానికి ఫోర్టిఫైడ్ బియ్యాన్ని వారికి అందించాలని నిర్ణయించింది. **15-08-2022** స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని ఈ బియ్యం కోటా గురించి ప్రకటించారు. జూన్-**2024**వ సంవత్సరం వరకు ఫోర్టిఫైడ్ బియ్యం పంపిణీకి కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.**2,700** కోట్లను ఆహార సబ్సిడీలో భాగంగా భరించనుంది. ఇప్పటికే **88.65** లక్షల మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ బియ్యాన్ని పంపిణీ కోసం FCI, మరియు వివిధ రాష్ట్ర ఏజెన్సీల ద్వారా ప్రభుత్వం సేకరిస్తుంది.

మూడు దశలలో భాగంగా తొలిదశలో ఈ పథకం మార్చి-**2022** వరకు ICDS మరియు PM పోషణ్ క్రింద దేశమంతటా అమలవుతుంది. మార్చి-**2023** వరకు రెండవ దశలో '**291**' జిల్లాలలో అమలు చేస్తారు. అదేవిధంగా, మార్చి-**2024** వరకు మూడో దశలో దేశంలోని మిగిలిన జిల్లాలలో ఫోర్టిఫైడ్ బియ్యాన్ని పంపిణీ చేస్తారు. కేంద్ర ప్రాయోజిత పైలట్ పథకం **2019-20**వ సంవత్సరం నుండి ప్రారంభమైన ఈ బియ్యం పంపిణీ 3 సంవత్సరాల పాటు అమలు చేయబడినది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, చత్తీస్‌ఘడ్, ఉత్తర ప్రదేశ్, ఒడిశా, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ మరియు జార్ఖండ్‌తో సహా '**11**' రాష్ట్రాలలో గుర్తించిన జిల్లాలలో పైలట్ పథకం క్రింద ఈ బలవర్ధక బియ్యాన్ని విజయవంతంగా పంపిణీ చేశారు.

10.15. జాతీయ ఆహార భద్రతా చట్టం-2013:

జాతీయ ఆహార భద్రతా చట్టం-**2013** (ఆహార హక్కు చట్టం) అనునది దేశంలోని **1.2** బిలియన్ల జనాభాలో దాదాపు మూడింట రెండు వంతుల మందికి సబ్సిడీతో కూడిన ఆహార ధాన్యాలను అందించాలనే లక్ష్యంగా పెట్టుకున్న చట్టం. జాతీయ ఆహార భద్రతా చట్టం-**2013** భారత ప్రభుత్వం యొక్క ప్రస్తుత ఆహార భద్రతా కార్యక్రమాలకు చట్టపరమైన అర్హతలుగా మారుస్తుంది. ఇందులో మధ్యాహ్న భోజన పథకం (MDM), సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం (ICDS) మరియు ప్రజా పంపిణీ వ్యవస్థలు ఉన్నాయి.

ఆహార భద్రత అనగా దేశీయ డిమాండ్‌ను తీర్చడానికి తగినంత ఆహార ధాన్యాల లభ్యత మరియు అందరికి అందుబాటులో ఉంచుట. వ్యక్తిగత స్థాయిలో, సరసమైన ధరలకు తగిన పరిమాణంలో ఆహారాన్ని అందించడం. ఈ చట్టం ప్రకారం దేశ జనాభాలో 67.0% ప్రజలు సబ్సిడీ ఆహార ధాన్యాలను పొందేందుకు అర్హులు.

వ్యవసాయ ఖర్చులు మరియు ధరలపై భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ కమీషన్ (CACP) ఈ బిల్లును హక్కుల ఆధారిత విధానం ద్వారా ఏ ప్రభుత్వమైన అధిక సబ్సిడీతో కూడిన ఆహారాన్ని పంపిణీ చేయడానికి ప్రపంచంలో అతి పెద్ద ప్రయోగంగా పేర్కొన్నది.

10.16. ఆహార భద్రత - సవాళ్ళు:

భారతదేశంలో ఆహార లభ్యత అంతనమ్మదగినది కాదు. పెరుగుతున్న జనాభా కోసం మరింత ఎక్కువ ఉత్పత్తి చేయడం సవాలు దాని పరిమాణం మరియు ఆర్థిక వృద్ధికి చాలా కష్టంగా మారుతుంది. మన దేశంలో భూమి వ్యవసాయానికి సంకోచించే వనరు కాబట్టి, వ్యవసాయానికి ఉత్పత్తి రేటు యూనిట్ భూమి మరియు నీటిపారుదల ఉండాలి. మన దేశ జనాభాలో 60.0% పైగా వారి రోజువారీ భోజనం కోసం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం దాదాపు 200 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేస్తుంది. మన దేశంలోని మొత్తం జనాభాకు తగినంత ఆహారం ఉన్నప్పటికి, ఆర్థిక సమస్యల కారణంగా దేశంలోని అనేక కుటుంబాలు ముఖ్యంగా పిల్లలకు ఆహారం అందుబాటులో లేదు. అందువలన దేశంలో మిలియన్ల మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.

సాంకేతిక పరిష్కారాలు కూడా ఆహార భద్రతపై ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా అదనపు భూమి మరియు నీటిపారుదల అవసరం లేకుండా తాజా పర్యావరణ అనుకూల సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రోటీన్స్ అధికంగా లభించే ఆహార ఉత్పత్తుల లభ్యత మరియు స్థోమతను మెరుగుపరిచే పద్ధతులపై దృష్టి సారించాలి.

10.17. ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు:

కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి శ్రీ.ఎస్. రామ్ విలాస్ పాశ్వాన్ 01-09-2020వ సంవత్సరంలో ప్రారంభించారు. 24 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలైన లద్దాఖ్, లక్షద్వీప్‌లను ఈ పథకంలో అనుసంధానం చేశారు. ఆ తరువాత ఈ పథకం మొత్తం 26 రాష్ట్రాలతో పాటు వివిధ కేంద్ర పాలిత ప్రాంతాలలోని వలస PDS లబ్ధిదారులు తమకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీతో కూడిన ఆహార ధాన్యాలను ఒకే రూపంలో మరియు ప్రభుత్వం నిర్ణయించిన జారీ ధరలలో తమకు నచ్చిన ఏదైనా సరసమైన ధర దుకాణంలో (FPS) లో పొందే సౌకర్యం అందుబాటులోకి వచ్చింది.

దీని ద్వారా దాదాపు 65 కోట్ల మంది లబ్ధిదారులకు లబ్ధి కలిగింది. ఈ విధానాన్ని గోవా, ఆంధ్రప్రదేశ్, బీహార్, దాద్రానగర్ హవేలి మరియు డామన్ & డయ్యూ, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్ము & కాశ్మీర్, జార్ఖండ్, కర్ణాటక, కేరళ, లద్దాఖ్, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, మిజోరాం, నాగాలాండ్, ఒడిశా, పంజాబ్, తెలంగాణా, రాజస్థాన్, సిక్కిం, త్రిపుర, ఉత్తర ప్రదేశ్ మరియు ఉత్తరాఖండ్ ఉన్నాయి. మార్చి-2021 సంవత్సరం నాటికి మిగిలిన రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు జాతీయ పోర్టబిలిటీలో విలీనం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశంలో ఎక్కడైనా వారి భౌతిక స్థానంతో సంబంధం లేకుండా, జాతీయ ఆహార భద్రతా చట్టం-2013 (NFSA) పరిధిలో ఉన్న లబ్ధిదారులందరికి

ఆహార భద్రత అర్హతలను అందజేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసిన ప్రయత్నమే ఒకే దేశం - ఒకే రేషన్ కార్డ్ వ్యవస్థ.

10.18. ముగింపు:

భారతదేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ అనునది ప్రైవేట్ డీలర్లచే నిర్వహించబడే సరసమైన ధరల దుకాణాల ద్వారా ఎంపిక చేయబడిన నిత్యావసర వస్తువుల పంపిణీ వ్యవస్థ. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయబడే వస్తువులు బియ్యం, గోధుమలు, పంచదార, వంటనూనె మరియు కిరోసిన్. ప్రజా పంపిణీ యొక్క ఉద్దేశ్యం సమాజంలోని పేద వర్గాలకు అతి తక్కువ ధరకు కనీస మరియు నిత్యావసర వస్తువులను అందించడం. అంతేకాకుండా అవసరమైన వస్తువులను ప్రభుత్వం సేకరణ లేదా దిగుమతి ద్వారా పొందుతుంది మరియు బఫర్ నిల్వను నిర్వహించబడుతుంది. ధాన్యం మార్కెట్‌లో ధరల స్థిరీకరణను నిర్ధారించడానికి ప్రభుత్వ ప్రాధమిక ఆహార వస్తువులకు సహేతుకమైన ధరలను అందించాలనే ప్రభుత్వ లక్ష్యం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా పంపిణీ వ్యవస్థ అయిన భారత ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సాధించబడుతుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రాధమిక ఆహార వస్తువులను పంపిణీ చేయడం అనునది నిజంగా అవసరమైన వారిని చేరుకోవడానికి మరియు సాధారణ వినియోగదారుల ధరలను అదుపులో ఉంచే వ్యవస్థగా ఉపయోగపడుతుంది. మన దేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థకు 80% కంటే అధికంగా ధాన్యాన్ని పంజాబ్, హర్యానా మరియు పశ్చిమ ఉత్తరప్రదేశ్ అందిస్తున్నాయి. పేదరిక రేఖకు దిగువన నివసించే వారు బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు నిత్యావసర వస్తువులను కొనగోలు చేయలేని వారిని ఆదుకోవాలని అనే పవిత్ర ఆశయంతో మన దేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది.

10.19. మాదిరి పరీక్ష ప్రశ్నలు:

I. **వ్యాసరూప ప్రశ్నలు:**

1) ప్రజా పంపిణీ వ్యవస్థ అనగానేమి?
2) భారతదేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ యొక్క అభివృద్ధి క్రమాన్ని వివరించండి?
3) భారతదేశంలో ఆహార భద్రత యొక్క విశ్లేషణను వివరించండి?

II. **సంక్షిప్త వ్యాసరూప ప్రశ్నలు:**

1) PDS యొక్క చరిత్రను వివరించండి?
2) PDS పంపిణీలో సరసమైన దుకాణాల పాత్రను వివరించండి?

III. **సంక్షిప్త ప్రశ్నలు:**

1) ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పౌష్టికాహార పంపిణీ?
2) ప్రజా పంపిణీ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్ గురించి వ్రాయండి?
3) ఫోర్టిఫైడ్ బియ్యం అనగానేమి?
4) ఆహార భద్రత సవాళ్ళు?

10.20. ఆచూకి గ్రంధాలు:

1) చక్రవర్తి. M. (2000). "భారతదేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థ". పబ్లిక్ అడ్మినిస్ట్రేటివ్ బోధన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అహ్మదాబాద్ 20(2): 27-33.

2) స్వామినాథన్, మధుర (2004). "టార్గెటెడ్ ఫుడ్ స్టాంపులు" ది హిందూ. 17-08-2004.

3) అశోక్ గులాటి మరియు సురభిజైన్ (2013). "NFSB" నేపథ్యంలో బఫర్ స్టాకింగ్ పాలసీ: భావన, ఎంపిరిక్స్ మరియు పాలసీ ఇంప్లికేషన్స్. 'వ్యవసాయ ఖర్చులు మరియు ధరలపై కమీషన్, వ్యవసాయ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం. 06-08-2013.

4) జోషి, ప్రమోద్, కె. (2013). జాతీయ ఆహార భద్రత బిల్లు మరియు బలమైన అమలు వ్యూహం అవసరం. "ప్రభుత్వ నాలెడ్జ్ సెంటర్ థింక్ పీసెస్. 07-03-2013.

5) సేవ్, జాహ్నవి (2022). "జార్ఖండ్ యొక్క ప్రత్యక్ష నగదు బదిలీ ప్రయోగం పని చేయకపోతే, ఇది ఇంకా ఎందుకు కొనసాగుతుంది? ది ఫైర్. 24-04-2022.

6) ప్రణాళిక సంఘం 11వ పంచవర్ష ప్రణాళిక డాక్యుమెంట్: న్యూట్రిషన్ మరియు సామాజిక భద్రత. PDS మరియు లోపాలు.

- డా॥ షేక్. అమీర్.

పాఠం - 11

స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన (SGSY)

పాఠ్య నిర్మాణ క్రమం:

11.0. ఉద్దేశ్యాలు

11.1. పరిచయం

11.2. SGSY పథకం యొక్క ప్రయేయాలు

11.3. నైపుణ్యాభివృద్ధి పెంపొందించుట

11.4. కార్యచరణ క్లస్టర్స్ కీలక కార్యకలాపాలు

11.5. స్వయం సహాయక బృందాలు

11.6. రివాల్వింగ్ నిధి

11.7. రుణ నిబంధనలు

11.8. భీమా నియంత్రణ

11.9. భద్రతా నిబంధనలు

11.10. సబ్సిడీ

11.11. రుణాలను పొందిన తరువాత అనుసరించాల్సిన వ్యూహం

11.12. వినియోగ నగదు కొరకు రిస్క్ ఫండ్

11.13. రుణం తిరిగి చెల్లించడం

11.14. రుణ రికవరీ

11.15. SGSY రుణాల రీఫైనాన్స్

11.16. SGSY లో బ్యాంకులు మరియు రాష్ట్ర సంస్థల పాత్ర

11.17. DRDA లకు బ్యాంకు అధికారుల డిప్యుటేషన్

11.18. పర్యవేక్షణ మరియు నియంత్రణ

11.19. ప్రాంతీయ సేవా అప్రోచ్

11.20. డేటా సమర్పణ

11.21. SGSY పథకం యొక్క కవరేజ్

11.22. SGSY యొక్క ముఖ్య లక్షణాలు

11.23. ముగింపు

11.24. మాదిరి పరీక్ష ప్రశ్నలు

11.25. ఆచూకి గ్రంధాలు

11.0. ఉద్దేశ్యాలు:

- SGSY ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో సూక్ష్మ ఆర్థిక సంస్థలను స్థాపించడం, గ్రామీణ పేదల సామర్థ్యాన్ని పెంపొందించడం.
- SGSY యొక్క సహాయక కుటుంబాలను స్వరోజ్ గారిన్ అని పిలుస్తారు. ఇందులో వ్యక్తులు లేదా సమూహాలు లేదా SHG ల స్వయం సహాయక బృందాలు కావచ్చును, ఇందులో సమూహ విధానానికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
- SGSY పథకం ద్వారా చిన్న తరహా పరిశ్రమల స్థాపనలో, ప్రజలు, వనరులు, వృత్తి నైపుణ్యాలు మరియు మార్కెట్ల ఆధారంగా SGSY పథకం కేటాయించబడుతుంది.
- SGSY పథకం అనునది నగదు మరియు సబ్సిడీ పథకం.

11.1. పరిచయం:

పూర్వపు సమీకృత గ్రామీణాభివృద్ధి పథకం (IRDP) మరియు గ్రామీణ యువత స్వయం ఉపాధి కోసం శిక్షణ (TRYSEM) గ్రామీణ ప్రాంతాలలో మహిళలు మరియు పిల్లల అభివృద్ధి (DWCRA), మిలియన్ బావుల పథకం లాంటి అనుబంధ పథకాల సమీక్ష మరియు పునర్నిర్మాణం తరువాత SGSY పథకం ప్రారంభించబడినది. గ్రామీణ కళాకారులకు మెరుగైన టూల్ కిట్ల సరఫరా (SITRA) మరియు గంగా కళ్యాణ్ యోజన మొదలగు అనుబంధ పథకాలకు బదులుగా అమలులోకి వచ్చింది.

స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన (SGSY) **01-04-1999** వ సంవత్సరంలో ప్రారంభమైనది. గ్రామీణ పేదలకు స్వయం ఉపాధి కల్పించే సమీకృత కార్యక్రమంగా SGSY రూపొందించబడినది. ఇది **75:25** నిష్పత్తిలో కేంద్రం మరియు రాష్ట్రాలచే నిధులు సమకూరుస్తుంది. వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మరియు సహకార బ్యాంకులచే అమలు చేయబడినది. జిల్లాలలోని ఇతర ఆర్థిక సంస్థలు, పంచాయితీ రాజ్ సంస్థలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు (DRDA), ప్రభుత్వేతర సంస్థలు (NGO's) మరియు సాంకేతిక సంస్థలు కూడా SGSY యొక్క ప్రణాళిక అమలు మరియు పర్యవేక్షణ ప్రక్రియను చేపట్టనున్నాయి. SGSY పథకం ప్రారంభమైనప్పటి నుండి ఏప్రిల్-**2004** వ సంవత్సరం వరకు మొత్తం కేటాయింపులు రూ.**6,734** కోట్లు కేంద్రం, రాష్ట్రాలు అందుబాటులో ఉంచాయి. రూ.**4,980** కోట్లు, ఏప్రిల్-**2004** వ సంవత్సరం వరకు వినియోగించబడినాయి. దీని ద్వారా **45.67** లక్షల స్వరోజ్ గారీలకు ప్రయోజనం చేకూరినది. **2009-10** కేంద్ర బడ్జెట్‌లో SGSY పథకం క్రింద యాక్టివిటి క్లస్టర్లు మరియు గ్రూప్ అప్రోచ్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో మైక్రో ఎంటర్‌ప్రైజెస్ స్థాపనకు రూ.**2,350** కోట్లు కేటాయించారు. ముఖ్యంగా స్వరోజ్ గారీలలో కనీసం **50.0%** ఎస్.సి. (SC), ఎస్.టి. (ST) లు, **40.0%** మహిళలు మరియు **3.0%** వికలాంగులు ఉన్నారు.

11.2. SGSY పథకం యొక్క ప్రయేయాలు:

SGSY పథకం యొక్క ప్రమేయాలను ఈక్రింది విధంగా వివరించవచ్చును. అవి:

- మన దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో సూక్ష్మ సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా పేదరిక నిర్మూలనపై దృష్టి కేంద్రీకరించబడినది.

- గ్రూప్ రుణాల పెట్టుబడి ఒకదానికి ఒకటి అతివ్యాప్తి చెందుతున్న బహుళ పథకాలను అమలు చేసే సమస్యను అధికమించడం.
- స్వయం ఉపాధికి సంబంధించిన అన్ని అంశాలను పరిమితం చేసే సూక్ష్మ వాణిజ్య సంస్థల యొక్క సమగ్ర కార్యక్రమం. ఇందులో గ్రామీణ పేదలను స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేయడం కూడా ఉంటుంది.
- జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలు, బ్యాంకులు, లైన్ విభాగాలు, పంచాయితీరాజ్ సంస్థలు, NGO లు మొదలైన వివిధ ఏజెన్సీల ఏకీకరణ.
- SGSYద్వారా బ్యాంకు ఆర్థిక సహాయం మరియు ప్రభుత్వ సబ్సిడీ లాంటి ఆదాయాన్ని సంపాదించే ఆస్తుల మిశ్రమాన్ని అందించడం ద్వారా సహాయం పొందిన పేద కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి దశలోకి తీసుకురావడానికి SGSY పథకం ఉపయోగపడుతుంది.

11.3. నైపుణ్యాభివృద్ధి పెంపొందించుట:

ఆర్థిక సహాయం కోసం వ్యక్తి లేదా వ్యక్తుల సమూహాన్ని గుర్తించిన తరువాత, కనీస నైపుణ్యం అవసరం. దానికి సంబంధించిన వారి శిక్షణ అవసరాలను కూడా నిర్ధారించాలి. రుణ ధరఖాస్తులను పరిశీలించేటప్పుడు సాంకేతిక నైపుణ్యాలకు సంబంధించి లైన్ విభాగాలు మరియు బ్యాంకుల నిర్వహణ నైపుణ్యాలను కలిగి ఉన్న స్వరోజ్ గారిస్ తప్పనిసరిగా ప్రాధమిక శిక్షణ పథకం ద్వారా నేర్చుకుంటారు. ఈ పథకంలో బుక్ కీపింగ్, మార్కెట్ పరిజ్ఞానం, గుర్తింపు, మదింపు ఉత్పత్తి ఖరీదుతో పరిచయం, ఉత్పత్తి ధర, బ్యాంకుల ద్వారా ప్రాజెక్ట్ ఆర్థిక సహాయంతో పరిచయం, అలాగే గుర్తించిన కీలక కార్యచరణలో ప్రాధమిక నైపుణ్యాలు ఉన్నాయి. ఈ విధమైన కేవలం రెండు రోజులు మాత్రమే ఉంటుంది. శిక్షణ ఇవ్వడానికి BDO లు, బ్యాంకర్లు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తారు. అందుకు అయ్యే వ్యయాన్ని DRDA లు భరిస్తాయి.

అదనపు నైపుణ్యాభివృద్ధి మరియు నైపుణ్యాలు అప్‌గ్రేడేషన్‌కు అవసరమయ్యే లబ్ధిదారులకు, ప్రభుత్వ సంస్థలు, ఐ.టి.ఐ.లు, పాలిటెక్నిక్‌లు, విశ్వవిద్యాలయాలు మరియు NGO లు, మొదలగు వాటి ద్వారా నైపుణ్య శిక్షణను సంతృప్తికంగా పూర్తి చేసినప్పుడే రుణ పంపిణి జరుగుతుంది.

SGSY ల శిక్షణతో స్వరోజ్ గారీస్ వారం కంటే ఎక్కువ శిక్షణ పొందవలసి వచ్చినట్లయితే ఆర్థిక సహాయం కోసం అర్హులు, సహాయం రేటు స్థానికంగా నిర్ణయించబడుతుంది. ఇందుకోసం స్వరోజ్‌గారికి బ్యాంకు రుణాలను మంజూరు చేస్తుంది. ఏది ఏమైనప్పటికి SGSY ప్రాజెక్ట్ క్రింద రుణం ఇవ్వడానికి సాధారణ భద్రతా నిబంధనలు ఉన్నప్పటికి, ప్రాజెక్ట్ చేపట్టడానికి ముందు క్రెడిట్‌ను పొడగించవలసి ఉంటుంది. కాబట్టి, బ్యాంకులు తమ అభీష్టానుసారం ప్రత్యామ్నాయ మార్గం మరియు మూడవ పార్టీ గ్యారంటితో లేదా లేకుండా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కోసం రుణాలను అందించవచ్చును.

11.4. కార్యచరణ క్లస్టర్స్ కీలక కార్యకలాపాలు:

75.0% వరకు (సంఖ్య మరియు నిధులు రెండు) సహాయంలో ప్రధాన వాటా కీలక కార్యకలాపాల కోసం ఉంటుంది. వాటిని క్లస్టర్‌లలో తీసుకోవాలి. దీనికోసం, బ్లాక్ స్థాయిలో పంచాయితీ సమితిలు మరియు జిల్లా స్థాయిలో

DRDA లేదా జిల్లా పరిషత్ ఆమోదంతో ప్రతి బ్లాక్‌కు 4-5 కీలక కార్యకలాపాలు గుర్తించబడతాయి. ఆ విధంగా 1999-2000 వ సంవత్సరంలో ప్రతి బ్లాక్‌లో ఒకటి లేదా రెండు కార్యకలాపాలు గుర్తించబడినాయి. వ్యవసాయ కార్యకలాపాలకు సహాయం చేయాలంటే పొలాల వద్ద ఉండే బహిరంగ నూతులు (బావి), బోరింగ్ పంపు, గొట్టపు బావి, లిఫ్ట్ ఇరిగేషన్, చెక్ డ్యామ్ లాంటి నీటిపారుదల సౌకర్యాలు ఉండాలి. వ్యవసాయ రంగానికి యూనిట్ ధరను నిర్ణయించేటప్పుడు NABARD ప్రాంతీయ కమిటిలు నిర్ణయించిన యూనిట్ ధరను సూచిక ధరగా పరిగణించాలి. అంతేకాకుండా, ఇతర సాంకేతిక, ఆర్థిక పారామితులను నిర్ణయించే భాద్యత జిల్లా SGSY కమిటిది. స్వరోజ్‌గారీ కి మూడు సంవత్సరాలలో తన ఆస్తి మరియు నైపుణ్యాన్ని విస్తరించుకునే అవకాశం కల్పించేలా కార్యకలాపాల ఎంపిక ఉండాలి. అదేవిధంగా, కనీసం మూడవ సంవత్సరంలో నికర ఆదాయం రూ.2,000/- ప్రతి నెలకు తక్కువ కాకుండా ఉంటుంది.

11.5. స్వయం సహాయక బృందాలు (SHG's):

గ్రామ సభ ద్వారా ఆమోదించబడిన పేదరిక రేఖకు దిగువన నివసించే (BPL) జాబితా నుండి తీసుకోబడిన స్వరోజ్‌గారీస్ ద్వారా స్వయం సహాయక బృందాలు (SHG) నిర్వహించబడతాయి. ఈ SGSY పధకం SHG ల ఏర్పాటు మరియు బ్యాంకులతో వాటి అనుసంధాలను అందిస్తుంది. సమూహ కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. బ్లాక్ స్థాయిలో ఏర్పడిన సగం గ్రూపులు ప్రత్యేకంగా మహిళా గ్రూపులుగా ఉండాలి.

SGSY క్రింద SHG లో BPL కుటుంబాలు చెందిన 10 నుండి 20 మంది సభ్యులను కలిగి ఉండవచ్చును. సమూహంలో ఒకే కుటుంబానికి చెందిన ఒకరి కంటే ఎక్కువ మంది సభ్యులు ఉండకూడదు. అదేవిధంగా ఒకరు ఒక గ్రూప్ కంటే ఎక్కువ గ్రూప్‌లలో సభ్యులుగా ఉండకూడదు. SHG లు అనధికారిక సమూహం కావచ్చు లేదా సొసైటీ చట్టం, రాష్ట్ర సహకార చట్టం లేదా భాగస్వామ్య సంస్థగా నమోదు చేయబడవచ్చు. సహాయం మరియు సబ్సిడీ ఒక సమూహంలోని సభ్యులందరి ఆదాయ ఉత్పాదక కార్యకలాపాలను చేపట్టడానికి విస్తరించవచ్చును.

11.6. రివాల్వింగ్ నిధి:

కనీసం ఆరు నెలల పాటు ఉనికిలో ఉన్న మరియు ఆచరణీయ సమూహం యొక్క సామర్థాన్ని ప్రదర్శించిన ప్రతి SHG కి రివాల్వింగ్ ఫండ్ రూ.25,000/- నగదు రుణ సౌకర్యంగా బ్యాంకుల నుండి ఇందులో రూ.10,000/- మొత్తాన్ని DRDA ద్వారా బ్యాంకుకు అందచేస్తుంది. బ్యాంకులు రూ.10,000/- కంటే ఎక్కువ మొత్తంపై మాత్రమే వడ్డీని వసూలు చేయవచ్చును. రివాల్వింగ్ ఫండ్ గ్రూప్ కార్పోస్‌ను పెంచడానికి సమూహాలకు అందించబడుతుంది. తద్వారా అధిక సంఖ్యలో సభ్యులు రుణాలను పొందేందుకు వీలుగా మరియు సభ్యులకు అందుబాటులో ఉన్న తలసరి రుణాన్ని పెంచడానికి వీలు కల్పిస్తుంది. రివాల్వింగ్ ఫండ్ సభ్యులకు క్రెడిట్ క్రమశిక్షణ మరియు ఆర్థిక నిర్వహణ నైపుణ్యాలను అందచేస్తుంది. తద్వారా వారు క్రెడిట్ యోగ్యమైనదిగా మారతారు ఈ విధంగా తమ విజయవంతమైన ఉనికిని ప్రదర్శించిన స్వయం సహాయక సంఘాలు SGSY పధకం ద్వారా ఆర్థిక కార్యకలాపాలకు సహాయం పొందుతారు.

11.7. రుణ నిబంధనలు:

SGSY పధకం క్రింద రుణ పరిమాణం ప్రాజెక్టు స్వభావంపై ఆధారపడి ఉంటుంది. యూనిట్ ధర తప్ప పెట్టుబడి

పరిమితి లేదు. అనగా ప్రాజెక్టు కోసం పెట్టుబడి అవసరం. SGSY పధకం క్రింద రుణాలు, కాలవ్యవధి రుణాలు మరియు మూలధన పెట్టుబడితో కూడిన మిశ్రమ రుణంగా ఉంటాయి. రుణ మొత్తం మరియు అనుమతించబడిన సబ్సిడీ మొత్తం ప్రాజెక్టు వ్యయానికి సమానంగా ఉంటుంది. బ్యాంకులు స్వరోజ్‌గారిస్ ప్రాజెక్టు వ్యయాన్ని ఖరారు చేయడానికి జిల్లాల యొక్క ముఖ్య కార్యకలాపాలలో నిర్దేశించిన మోడల్ ప్రాజెక్టు నివేదికను అనుసరించవచ్చు. ఎట్టి పరిస్థితులలోను ఫైనాన్సింగ్‌కు దూరంగా ఉండాలి. ఆ విధంగా స్వరోజ్ గారీస్‌కు పూర్తి రుణం మరియు సబ్సిడీ ఇవ్వబడుతుంది. SGSY క్రింద రూ.10,000/- వరకు చెల్లింపులు అనేక వస్తువులను కొనుగోలు చేయడానికి నగదు రూపంలో చేయవచ్చును.

SGSY లో అనేక మోతాదుల సహాయంపై ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. దీని అర్థం స్వరోజ్ గారీస్ రెండవ పర్యాయం రుణ సౌకర్యంలో కొంతకాల వ్యవధిలో సహాయం చేయడం ద్వారా దారిద్ర్య రేఖను దాటడానికి మరియ అధిక మొత్తంలో రుణాన్ని పొందుటకు వీలు కల్పిస్తుంది. ఆ విధంగా తీసుకున్న రుణాన్ని సబ్సిడీ అర్హత ఆ వర్గానికి సూచించిన పరిమితిని మించకూడదు. మొదటి లేదా రెండవ విడత యొక్క ఆర్థిక క్రమశిక్షణ గురించి బ్యాంకులు సంతృప్తి చెందినట్లయితే, అవే బ్యాంకు నుండి లేదా ఏదైనా ఇతర బ్యాంకుల నుండి రుణం మంజూరు చేయబడుతుంది.

11.8. భీమా నియంత్రణ:

SGSY రుణం ద్వారా కొనుగోలు చేసిన ఆస్తులు లేదా లైవ్ స్టాక్‌కు భీమా అందుబాటులో ఉంటుంది. SGSY మార్గదర్శకాల ప్రకారం రోజ్‌గారీలు గ్రూప్ భీమా పధకంలో అర్హులుగా పరిగణించబడతారు.

11.9. భద్రతా నిబంధనలు:

SGSY లో రూ.50,000/- వరకు వ్యక్తిగత రుణాలు మరియు రూ. 3 లక్షల వరకు సమూహ రుణాల కోసం, బ్యాంకు రుణం నుండి సృష్టించబడిన ఆస్తులు ప్రాధమిక భద్రతగా బ్యాంకుకు సూచించబడతాయి. తవ్విన బావి, మైనర్ నీటిపారుదల మొదలైన భూమి ఆధారిత కార్యకలాపాలలో వలే చరాస్తులు సృష్టించబడని సందర్భాలలో భూమి తనఖా పొందవచ్చును. భూమిని తనఖా పెట్టడంలో సాధ్యం కాని పక్షంలో బ్యాంకు యొక్క అభీష్టానుసారం మూడవ పార్టీ గ్యారంటిని పొందవచ్చును.

SGSY లో రూ.50,000/- లకు మించిన అన్ని వ్యక్తిగత రుణాలు మరియు రూ.3 లక్షలకు మించిన గ్రూప్‌లోన్స్ కోసం ప్రాధమిక భద్రతకు అదనంగా భూమి యొక్క ఊహ లేదా తనఖా లేదా మూడవ పార్టీ గ్యారంటీ లాంటివి ఉండవచ్చును. తగిన మార్జిన్ ద్రవ్యం, ఇతర కోలేటరల్ భద్రత భీమా పాలసి, మార్కెట్ చేయదగిన భద్రత మరియు ఇతర ఆస్తుల యొక్క డిడ్‌లను బ్యాంకుల యొక్క అభీష్టానుసారం పొందవచ్చును.

11.10. సబ్సిడీ:

SGSY పధకం క్రింద సబ్సిడీ ప్రాజెక్ట్ వ్యయంలో 30.0% ఏకరీతిగా ఉంటుంది. గరిష్టంగా రూ.7,500/- ఎస్.సి. / ఎస్.టి. లకు సంబంధించి ఇది గరిష్టంగా రూ.10,000/- కి లోబడి ప్రాజెక్ట్ వ్యయంలో 50.0% ఉంటుంది. స్వరోజ్‌గారిస్ (SHG) గ్రూపులకు రూ.1.25 లక్షల సీలింగ్‌కు లోబడి ప్రాజెక్ట్ వ్యయంలో 50.0% సబ్సిడీ ఉంటుంది. నీటి పారుదల ప్రాజెక్ట్‌లకు సబ్సిడీపై ఎలాంటి ద్రవ్య పరిమితి లేదు.

11.11. రుణాలను పొందిన తరువాత అనుసరించాల్సిన వ్యూహం:

ప్రాంతీయ భాషలలో రుణ పాస్ పుస్తకాలు స్వరోజ్ గారిస్‌లకు జారీ చేయబడును. అందులో వారికి పంపిణి చేయబడిన రుణాల వివరాలన్నీ ఉంటాయి. బ్యాంకు శాఖలు వారంలో ఒక రోజు ప్రజా వ్యాపార పనిదినంగా పాటించి సిబ్బందిని క్షేత్ర స్థాయికి వెళ్లి స్వరోజ్ గారి సమస్యలను పరిష్కరించేందుకు వీలు కల్పిస్తాయి. ముఖ్యంగా స్వరోజ్ గారిస్ ద్వారా నాణ్యమైన ఆస్తులు సేకరించబడినాయని బ్యాంకులు సరియైన పర్యవేక్షణ మరియు ధృవీకరణ ద్వారా నిర్ధారించుకోవాలి. ఆస్తుల స్వాధీనానికి సంబంధించిన అవసరమైన పత్రాలను బ్యాంకు పొందాలి. సహేతుకమైన సమయం మరియు అవకాశం ఉన్నప్పటికి స్వరోజ్ గారి ఆస్తులను సేకరించని పక్షంలో, బ్యాంకు రుణాన్ని రద్దు చేసి, డబ్బును రికవరీ చేసుకునే స్వేచ్ఛను కలిగి ఉంటుంది. రుణం రికవరి కోసం స్వరోజ్ గారికి వ్యతిరేకంగా మరియు SHG ల విషయంలో సభ్యులందరికి వ్యతిరేకంగా అవసరమైన చోట చట్టపరమైన చర్యలు ప్రారంభించవచ్చును.

11.12. వినియోగ నగదు కొరకు రిస్క్ ఫండ్:

ఈ పథకం జిల్లా స్థాయిలో 1.0% SGSY నిధులతో రిస్క్ నిధిని రూపొందించడానికి అందిస్తుంది. ఒక్కొక్క స్వరోజ్ గారికి రూ.2,000/- మించకుండా వినియోగ రుణాలను బ్యాంకుల ద్వారా అందించబడతాయి. ఒక సంవత్సరంలో SGSY స్వరోజ్ గారీస్‌కు బ్యాంకులు పంపిణి చేసిన మొత్తం వినియోగ రుణాలలో 10.0% మేరకు సహాయం ఈ రిస్క్ నిధి ద్వారా అందించబడుతుంది.

11.13. రుణం తిరిగి చెల్లించడం:

అన్ని SGSY ల రుణాలను '5' సంవత్సరాల కనీస తిరిగి చెల్లించే వ్యవధితో మధ్యకాలీక రుణాలుగా పరిగణించాలి. NABARD మరియు జిల్లా SGSY కమిటీ ఆమోదించిన యూనిట్ ధర ప్రకారం రుణం తిరిగి చెల్లింపు కోసం వాయిదాలు నిర్ణయించబడతాయి. అంతేకాకుండా, నిర్దేశిత లాక్-ఇన్ కాలం కంటే ముందే రుణాన్ని పూర్తిగా తిరిగి చెల్లించినట్లయితే, స్వరోజ్ గారీలకు సబ్సిడీ ప్రయోజనం ఉండదు. SGSY క్రింద వివిధ కార్యకలాపాలకు తిరిగి చెల్లించే వ్యవధి, ప్రాజెక్ట్ ఆధారంగా 5, 7 మరియు 9 సంవత్సరాలుగా వర్గీకరించబడుతుంది. సంబంధిత లాక్-ఇన్ వ్యవధి వరుసగా 3, 4 మరియు 5 సంవత్సరాలు.

11.14. రుణ రికవరీ:

SGSY కార్యక్రమం విజయవంతం కావడానికి రుణాల సత్వర రికవరీ అవసరం. బ్యాంకులు రికవరీని నిర్ధారించడానికి సాధ్యమైన అన్ని చర్యలను తీసుకుంటాయి, అనగా వ్యక్తిగత పరిచయం, జిల్లా పరిపాలనతో సంయుక్త తిరిగి చెల్లించే క్యాంపుల ఏర్పాటు, చట్టపరమైన చర్యలు మొదలగునవి. ఒక వేళ దీని తరువాత కూడా, మొత్తం బకాయిలను తిరిగి పొందడంలో బ్యాంకులు విఫలం అయితే, బకాయిలకు వ్యతిరేకంగా సర్దుబాటు కోసం సబ్సిడీని జప్తు చేసే ప్రక్రియను చేపట్టవచ్చును. జిల్లా SGSY కమిటి ఆమోదం పొందిన తరువాత సంబంధిత బ్యాంకు స్వరోజ్ గారి బకాయిలకు వ్యతిరేకంగా రాయితీని సర్దుబాటు చేయవచ్చును. అదేవిధంగా, బ్యాంకు ఏదైనా మొత్తానికి బకాయి ఉన్న మొత్తానికి ఎక్కువ మొత్తంలో చెల్లించగలిగితే, ఆ మొత్తానికి DRDA కి తిరిగి ఇవ్వవచ్చును.

బ్యాంకులు కమీషన్ ప్రతిపాదికన మానిటర్-కమ్-రికవరీ ఫెసిలిటేటర్‌లుగా NGO లు లేదా వ్యక్తులు (ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా) సేవలను నిమగ్నం చేయవచ్చు. ఈ వ్యయాన్ని తీర్చడానికి రుణం మొత్తలో 0.5% ప్రోసెసింగ్-కమ్-మానిటరింగ్ రుసుమును స్వరోజ్‌గారీలకు విధించవచ్చును. SGSY యొక్క రుణ రికవరీ యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని, బ్యాంకులు సెప్టెంబర్-1999 చివరి లోపు IRDP క్రింద రుణ డిఫాల్టర్ల జాబితాను సిద్ధం చేయాలి మరియు దానిని గ్రామ సభ, BDO లేదా DRDA కి అందించాలి.

11.15. SGSY రుణాల రీఫైనాన్స్:

బ్యాంకులు వారి మార్గదర్శకాల ప్రకారం SGSY క్రింద పంపిణి చేయబడిన రుణాల కోసం NABARD నుండి రీఫైనాన్స్ చేయడానికి అర్హులు. రీఫైనాన్స్ కోసం అర్హత బ్యాంకుల రికవరీ స్థితికి సంబంధించినది.

11.16. SGSY లో బ్యాంకులు మరియు రాష్ట్ర సంస్థల పాత్ర:

ప్రాజెక్టుల అమలు, ప్రణాళిక, ఉత్పత్తి, కీలక కార్యకలాపాల గుర్తింపు, క్లస్టర్లు, స్వయం సహాయక బృందాలు, వ్యక్తిగత స్వరోజ్ గారిస్ మౌళిక సదుపాయాల ప్రణాళిక గుర్తించడం, అలాగే సామర్థ్యం పెంపుదల SHG ల ఎంపిక, గ్రేడింగ్‌లలో బ్యాంకుల ప్రభుత్వ సంస్థలతో సన్నిహితంగా పాల్గొంటాయి. SHG లు, స్వరోజ్‌గారిస్ ఎంపిక, ప్రి-క్రెడిట్ కార్యకలాపాలు మరియు రుణ రికవరీతో సహా బ్యాంకులతో అంతిమ నిర్ణయం.

11.17. DRDA లకు బ్యాంకు అధికారుల డిప్యుటేషన్:

DRDA లను బలోపేతం చేయడానికి మరియు మెరుగైన రుణ వాతావరణాన్ని ప్రోత్సహించడానికి, DRDA లకు బ్యాంకు అధికారులను డిప్యూటేషన్ చేయాలని సూచించబడినది. బ్యాంకులు వారితో సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వాలు, DRDA లకు వివిధ స్థాయిలలోని అధికారులను డిప్యూటింగ్ చేయడాన్ని పరిగణించవచ్చును.

11.18. పర్యవేక్షణ మరియు నియంత్రణ:

బ్యాంకులు ప్రాంతీయ లేదా జోనల్ కార్యాలయాలలో SGSY సెల్‌లను ఏర్పాటు చేస్తాయి. ఈ సెల్‌లు కాలానుగుణంగా SGSY స్వరోజ్‌గారిస్ కు నగదు ప్రవాహాన్ని పర్యవేక్షించాలి మరియు సమీక్షించాలి. SGSY పథకం యొక్క మార్గదర్శకాల అమలును నిర్ధారించాలి, శాఖల నుండి డేటాను సేకరించి, బ్యాంకు ప్రధాన కార్యాలయానికి ఏకీకృత డేటాను అందుబాటులో ఉంచాలి. బ్యాంకులు ఎలాంటి ప్రశ్నలను ప్రధాన కార్యాలయం గమనించకుండా చూసుకోవాలి. బ్యాంకు యొక్క ప్రధాన కార్యాలయ స్థాయిలో పథకం యొక్క పర్యవేక్షణను సీనియర్ అధికారికి అప్పగించాలి.

SGSY పథకం బ్లాక్, జిల్లా, రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలో SGSYకమిటీల ఏర్పాటుకు సహాయపడుతుంది. ఈ కమిటీలు కాలానుగుణంగా సమావేశాలు నిర్వహిస్తాయి. ఇందులో పథకం అమలును సమీక్షించి పర్యవేక్షిస్తారు. బ్యాంకులు ఈ సమావేశాలలో చురుకుగా పాల్గొంటాయని మరియు SGSY అమలుకు బాధ్యత వహించే వివిధ ఏజెన్సీలతో సన్నిహిత సమన్వయాన్ని కొనసాగించాలని భావిస్తాయి.

11.19. ప్రాంతీయ సేవా అప్రోచ్:

ఈ పధకం క్రింద ఏర్పాటైన జిల్లా SGSY కమిటీకి ఏ బ్యాంకు శాఖ పరిధిలోకి రాని లేదా సంబంధిత శాఖ ఏ కారణం చేతనైనా నిర్వహించలేని గ్రామాలను తిరిగి కేటాయించేందుకు అధికారం పొందినది. అంతేకాకుండా, పునర్విభజనపై జిల్లా SGSY కమిటి నిర్ణయం దాని పరిశీలన మరియు తదుపరి అవసరమైన చర్య కోసం DRC ముందు ఉంచబడుతుంది.

11.20. డేటా సమర్పణ:

అన్ని స్థాయిలలో నిశిత పర్యవేక్షణ పధకం యొక్క ప్రభావవంతమైన అమలుకు బాగా దోహదపడుతుంది. సమాచార ప్రవాహాన్ని సులభతరం చేయడానికి, బ్యాంక్ బ్రాంచ్‌లు నెలవారీ ప్రాతిపదికన SGSY పధకం క్రింద పురోగతికి సంబంధించిన డేటాను తదుపరి నెల 10వ తేది లోపు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ BDO, లీడ్ బ్యాంక్ ఆఫీసర్ ప్రాంతీయ కార్యాలయానికి సమర్పించవచ్చును. ఆ విధంగా బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం తదుపరి నెల 20వ తేది లోపు తమ జోనల్ కేంద్రానికి సమర్పిస్తుంది. అంతేకాకుండా, జోనల్ ఆఫీస్ ఏకీకృత డేటాను తదుపరి నెల 25వ తేది లోపు ప్రధాన కార్యాలయానికి సమర్పిస్తుంది. బ్యాంక్ యొక్క ప్రధాన కార్యాలయం ఏకీకృత డేటాను గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (కేంద్ర ప్రభుత్వం) కు ఆ తరువాత నెల చివరి నాటికి అందిస్తుంది.

11.21. SGSY పధకం యొక్క కవరేజ్:

SGSY పధకం యొక్కనిర్వహణ భూమి లేని కార్మికులు, చదువుకున్న నిరుద్యోగులు, గ్రామీణ కళాకారులు మరియు వికలాంగులు లాంటి గ్రామీణ వర్గాల వారికి ఈ పధకం వర్తిస్తుంది. రుణ సహాయం పొందిన తక్కువ ఆదాయ కుటుంబాలు, వ్యక్తులు లేదా సమూహాలు కావచ్చును. ఇందులో BDO బ్యాంకర్ మరియు సర్పంచ్‌లతో కూడిన ముగ్గురు సభ్యుల బృందం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన (BPL) ఉన్న కుటుంబాలను ఎంపిక చేయబడుతుంది. ఈ పధకం ప్రత్యేకంగా గ్రామీణ పేదల, బలహీన వర్గాలపై దృష్టి సారిస్తుంది. ఎస్.సి./ఎస్.టి. లకు సహాయంలో 50.0% కేటాయించ బడుతుంది. అయితే, మిగిలిన నిధులలో కొంత భాగం మహిళలు మరియు వికలాంగులకు కేటాయించబడుతుంది. ఎంపిక చేసిన కార్యకలాపాలు మరియు ప్రతి స్వరోజ్ గారి అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన శిక్షణ పద్ధతుల ద్వారా స్వరోజ్ గారి అభివృద్ధికి ఈ పధకం ఉద్దేశించబడినది.

11.22. SGSY యొక్క ముఖ్య లక్షణాలు:

SGSY యొక్క ముఖ్య లక్షణాలను ఈ క్రింది విధంగా వివరించవచ్చును. అవి:

- గ్రామీణ ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో సూక్ష్మ సంస్థలను స్థాపించడం, గ్రామీణ పేదల సామర్థ్యాన్ని పెంచడం దీని లక్ష్యం.
- స్వయ సహాయక కుటుంబాలను స్వరోజ్ గారిన్ అని పిలుస్తారు. వారు వ్యక్తులు లేదా సమూహాల కావచ్చు. అయితే, సమూహ విధానానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

- సూక్ష్మ పరిశ్రమల స్థాపనలో, ప్రజల వనరులు, ప్రజల వృత్తి నైపుణ్యాలు మరియు మార్కెట్ల లభ్యత ఆధారంగా ప్రతి బ్లాక్‌లో 4 లేదా 5 కీలక కార్యక్రమాలను గుర్తించాలి. SGSY సహాయం యొక్క ప్రధాన వాటా కార్యాచరణ క్లస్టర్‌లలో ఉంటుంది.
- SGSY ప్రతి కీలక కార్యకలాపానికి ఒక ప్రాజెక్టు విధానాన్ని అవలంబిస్తుంది. గుర్తించిన కీలక కార్యకలాపాలకు సంబంధించి ప్రాజెక్ట్ నివేదికలు తయారు చేయాలి. దీనికి బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలు దగ్గరి సంబంధం కలిగి ఉంటాయి. ఇవి ప్రాజెక్ట్ నివేదికలను తయారు చేయుటలో నిమగ్నమై ఉంటాయి.
- SGSY లో క్లస్టర్ ఆఫ్ యాక్టివిటీస్ కోసం ప్రస్తుతం ఉన్న అవస్థాపన సౌకర్యాలను సమీక్షించి, ఖాళీలను గుర్తిస్తుంది. ప్రతి జిల్లాకు మొత్తం కార్యక్రమాల కేటాయింపులో 20.0% ఈశాన్య రాష్ట్రాల విషయంలో 25.0% సీలింగ్‌కు లోబడి SGSY క్రింద పెట్టుబడులలో కీలకమైన ఖాళీలు చేయబడతాయి. ఈ మొత్తాన్ని DRDA లు SGSY అవస్థాపన సౌకర్యాల నిధిగా నిర్వహిస్తాయి.
- SGSY అనునది నగదు మరియు సబ్సిడీ పథకం. ఏదిఏమైనప్పటికి, SGSY లో నగదు అనునది కీలకమైన భాగం. సబ్సిడీ అనునది ఒక చిన్న మూలకం మాత్రమే. దీని ప్రకారం, SGSY బ్యాంకుల ప్రమేయాన్ని ఎక్కువగా అంచనా వేస్తుంది.
- SGSY లో ఇది ఒకసారి నగదు ఇవ్వడం కంటే బహుళ దఫాలుగా నగదును ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుంది.
- చక్కగా రూపొందించిన శిక్షణా కోర్సుల ద్వారా నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి.
- SGSY గుర్తించిన కార్యాచరణ క్లస్టర్‌లలో సాంకేతికత యొక్క అప్‌గ్రేడ్‌ను నిర్ధారిస్తుంది.
- ఇది SGSY స్వరోజ్‌గారీస్ ద్వారా ఉత్పత్తి చేయబడిన వస్తువుల మార్కెటింగ్‌ను ప్రోత్సహించడానికి అందిస్తుంది. ఇందులో మార్కెట్ సమాచారం, మార్కెట్ల అభివృద్ధి, కన్సల్టెన్సీ సేవలు, ఎగుమతులలో సహా వస్తువుల మార్కెటింగ్ కోసం సంస్థాగత ఏర్పాట్లు ఉంటాయి.
- SGSY కార్యక్రమాన్ని DRDA లు, పంచాయితి సమీతుల ద్వారా అమలు చేస్తారు. ప్రణాళిక అమలు మరియు పర్యవేక్షణ ప్రక్రియ జిల్లాలలో బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలు, NGO లు సాంకేతిక సంస్థలను ఏకీకృతం చేస్తుంది. అదేవిధంగా DRDA లను తగిన విధంగా పునరుద్ధరించడం మరియు బలోపేతం చేయడం జరుగుతుంది.
- SGSY క్రింద 15.0% నిధులు జాతీయ స్థాయిలో దీర్ఘకాల ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టులు మరియు ఇతర శాఖలు లేదా సెమి ప్రభుత్వ మరియు అంతర్జాతీయ సంస్థలలో కలిసి చేపట్టడానికి సాధ్యమయ్యే ప్రత్యామ్నాయ వ్యూహాలకు సూచికలుగా కూడా పని చేస్తాయి.

- SGSY యొక్క నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు **75:25** నిష్పత్తిలో పంచుకుంటాయి.
- రాష్ట్రాలకు కేటాయించిన కేంద్ర కేటాయింపులు రాష్ట్రాలలోని పేదరికానికి సంబంధించి పంపిణి చేయబడతాయి. ఇందులో పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, గ్రామీణ ప్రాంతాలలో మౌళిక సదుపాయాల కల్పన లాంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుంది.

11.23. ముగింపు:

స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్ గార్ యోజన (SGSY) అనునది బ్యాంకు క్రెడిట్ మరియు ప్రభుత్వ సబ్సిడీల మిశ్రమం ద్వారా ఆదాయాన్ని పెంచే ఆస్తులను అందించే ఉపాధి కల్పన కార్యక్రమం. **01-04-1999** వ సంవత్సరంలో గ్రామీణాభివృద్ధిపై ప్రభుత్వ ప్రధాన కార్యక్రమం అయిన సమగ్ర గ్రామీణాభివృద్ధి పధకం (IRDP) స్థానంలో SGSY నేడు దేశంలో అతి పెద్ద స్వయం ఉపాధి కార్యక్రమంగా అవతరించింది. SGSY పధకాన్ని ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారి వాజ్‌పేయి ప్రారంభించారు. దీని ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో దీనిని ప్రారంభించారు.

ప్రారంభ పధకం స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్ గార్ యోజన (SGSY) దీనిని **2011** వ సంవత్సరంలో జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్‌గా పేరు మార్చారు. ఆ తరువాత దీనిని దీన్ దయాళ్ ఉపాధ్యాయ యోజన (DDU-DY) లో విలీనం చేయబడినది. దేశంలో లక్షలాది గ్రామస్తులకు స్వయం ఉపాధి కల్పించేందుకు SGSY కృషి చేస్తుంది. బ్యాంకు క్రెడిట్ మరియు ప్రభత్వ సబ్సిడీ ద్వారా వారిని స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేయడం ద్వారా సహాయం పొందిన పేద కుటుంబాలను ఆర్థిక వృద్ధిని కల్పిస్తుంది. SGSY పధకాన్ని జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (NRLM) గా మార్చబడిన తరువాత ఈ పధకం **2014** వ సంవత్సరం నాటికి సార్వత్రికమైనది.

11.24. మాదిరి పరీక్ష ప్రశ్నలు:

I. **వ్యాసరూప ప్రశ్నలు:**

1) స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన పధకం గురించి ఒక వ్యాసం వ్రాయండి?

2) SGSY అనగానేమి? SGSY యొక్క ప్రమేయాలను గురించి వివరిస్తూ SGSY యొక్క ముఖ్యమైన అంశాలు పరిశీలించండి?

II. **సంక్షిప్త వ్యాసరూప ప్రశ్నలు:**

1) SGSY యొక్క ముఖ్య లక్షణాలను వివరించండి?

2) SGSY పధకం వివిధ భాగాలను విశ్లేషించండి?

III. **సంక్షిప్త ప్రశ్నలు:**

1) SGSY పధకం యొక్క కవరేజ్ అర్థం?

2) రుణ రికవరి అనగానేమి?

3) SGSY యొక్క సబ్సిడీని వివరించండి?

11.25. ఆచూకి గ్రంధాలు:

1. బారుహ్, బి. (2014). SGSY పధకం అస్సాంలో విజయవంతం.
2. ఫిరోజ్, యస్.యం. మరియు చౌహన్, ఎ.కె. (2011). మైక్రోఫైనాన్స్ భారతదేశం, న్యూ డిల్లీ: న్యూ సెంచరి పబ్లికేషన్స్.
3. ఘోశ్, యం. (2014). మైక్రోఫైనాన్స్ మరియు గ్రామీణ పేదరికం, SHG ల బ్యాంక్ లింకేజ్ పధకం. గ్రామీణాభివృద్ధి జర్నల్, 21(3), 23-27.
4. గోగి, జె.కె. (2004). గ్రామీణ రుణ గ్రస్తత పశ్చిమ భారతదేశం. దిబ్రూఘర్ విశ్వవిద్యాలయం. అర్థశాస్త్ర విభాగం: యూనివర్సల్ ప్రెస్.

- డా॥ షేక్. అమీర్.

పాఠం - 12

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పధకం

పాఠ్య నిర్మాణ క్రమం:

12.0. ఉద్దేశ్యాలు

121. పరిచయం

12.2. NREGS లక్ష్యం

12.3. NREGS పధకం యొక్క చారిత్రక పరిణామ క్రమం

12.4. NREGS యొక్క నిబంధనలు

12.5. NREGS చట్టం - భారత రాజ్యాంగం

12.6. NREGA చట్టం చర్చ

12.7. NREGS పధకంపై ప్రభుత్వ మూల్యాంకం చేస్తుంది

12.8. NREGS పధకం యొక్క పరిమాణాత్మక విజయాలు

12.9. సామాజిక తనిఖీ (SOCIAL AUDIT)

12.10. వేతనాలు

12.11. NREGS పధకం ద్వారా ఆస్తి సృష్టించుట

12.12. యువ శ్రామిక శక్తి యొక్క కూర్పు

12.13. MGNREGS నూతన ప్రతిపాదనలు

12.14. MGNREGS ని రక్షించండి

12.15. MGNREGA పధకం అభివృద్ధి కొరకు చర్యలు

12.16. ముగింపు

12.17. మాదిరి పరీక్ష ప్రశ్నలు

12.18. ఆచూకి గ్రంధాలు

12.0. ఉద్దేశ్యాలు:

- NREGS ద్వారా గ్రామీణ కూలీల వలసలను తగ్గించడంతో పాటు ప్రజల కొనుగోలు శక్తిని పెంపొందించే దిశగా ధనిక, పేద వ్యత్యాసాన్ని తగ్గించేందుకు కృషి చేస్తుంది.
- గ్రామీణ ప్రాంత ప్రజలు పని కల్పించాలని సంబంధిత కార్యాలయంలో ధరఖాస్తు చేసుకుంటే, సుమారు 5 కిలోమీటర్ల పరిధిలోనే ఉపాధి కల్పించాలి.

- జాబ్ కార్డు పొందిన 15 రోజులలోగా పని చూపించలేకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాల్సి ఉంటుంది.
- ఉపాధికి సంబంధించిన వేతనాలు సంబంధిత లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తారు.
- గ్రామ పంచాయితీలలో అమలు చేసే పనులలో కాంట్రాక్టర్ల ప్రమేయాన్ని నిషేదిస్తూ చట్టం రక్షణ కల్పించింది.
- ఉపాధి పనులలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం నిర్వహణను నోడల్ ఏజెన్సీలకు బదలాయించారు.
- గ్రామ సభలను ఏర్పాటు చేసి ఖర్చుచేసిన నిధులపై సామాజిక తనిఖీ నిర్వహించి అవినీతికి పాల్పడిన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకునేలా చేస్తుంది.

12.1. పరిచయం:

కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం లేదా జాతీయ గ్రామీణ ఉపాధి పధకం 25-08-2005 న చట్టంగా రూపొందించి అమలు చేస్తున్నది. ప్రతి ఆర్థిక సంవత్సరంలో నైపుణ్యంలేని వయోజనులందరికీ ప్రతి గ్రామీణ కుటుంబంలో కోరిన వారికి స్థానికంగానే '100' రోజుల పని కల్పించడం దీని ముఖ్యోద్దేశ్యం. దీనిని 02-02-2006 వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా 200 జిల్లాలలో ప్రారంభించారు. 2008 వ సంవత్సరంలో దీనిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పధకంగా మార్పు చేశారు. ఈ పధకం క్రింద గ్రామాలలో రహదారుల అభివృద్ధి, కాలువలు, చెరువులు, బావులు, సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ, కరువు నివారణ చర్యలు, అడవుల పెంపకం, వరదల నియంత్రణ, రక్షణ పనులు చేపట్టడం. అదేవిధంగా ఎస్.సి. / ఎస్.టి. (SC / ST) ల భూములలో వ్యవసాయాభివృద్ధికి అనువైన పనులు చేపట్టి సాగులోకి తీసుకురావడం. ఇది భారతీయ కార్మిక చట్టం మరియు సామాజిక భద్రతా చర్య. ఇది పని చేసే హక్కుకి హామీ ఇవ్వడం లక్ష్యంగా ఉంటుంది. ఈ చట్టం 23-08-2005 న గౌరవ ప్రధానమంత్రి "డా॥ మన్మోహన్ సింగ్" యొక్క యు.పి.ఏ. (UPA) ప్రభుత్వంలోని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి రఘువంశ్ ప్రసాద్ సింగ్ పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టిన తరువత ఆమోదించబడినది.

12.2. NREGS లక్ష్యం:

నైపుణ్యం లేని మాన్యువల్ పనిచేయడానికి వయోజన సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రతి కుటుంబంలో కనీసం ముందుకు వచ్చిన ప్రతి కుటుంబంలో కనీసం ఒక సభ్యునికి ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల వేతన ఉపాధిని అందించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధి భద్రతను పెంపొందించడం దీని లక్ష్యం. MGNREGA యొక్క మరొక లక్ష్యం మన్నికైన ఆస్తులను ఉదాహరణకు రోడ్లు, కాలువలు, చెరువులు మరియు బావులు మొదలగునవి సృష్టించడం. అంతేకాకుండా దరఖాస్తుదారుని నివాసానికి '5' కిలోమీటర్ల లోపల ఉపాధి కల్పించాలి మరియు కనీస వేతనాలు చెల్లించాలి. అదేవిధంగా దరఖాస్తు చేసిన '15' రోజుల లోపు పనిని అందించకపోతే, దరఖాస్తుదారులు నిరుద్యోగ భృతికి అర్హులు. అనగా ప్రభుత్వం ఉపాధి కల్పించుట లో విఫలమైతే, ఆ ప్రజలకు నిర్దిష్ట నిరుద్యోగ భృతిని అందించాలి. అందువలన ఈ పధకంలో ఉపాధి అనునది చట్టపరమైన అర్హత. ఆర్థిక భద్రతను అందించడం మరియు గ్రామీణ ఆస్తులను సృష్టించడంతో పాటు, NREGA ని ప్రోత్సహించడానికి ఇతర విషయాలు పర్యావరణాన్ని రక్షించడంలో, గ్రామీణ మహిళలకు సాధికారత కల్పించడంలో, గ్రామీణ, పట్టణ వలసలను తగ్గించడంలో మరియు సామాజిక సమానత్వాన్ని పెంపొందించడంలో సహాయపడగలవు.

ఈ చట్టం మొట్టమొదట 1991వ సంవత్సరంలో ప్రధానమంత్రి, శ్రీ పి.వి. నరసింహారావుచే ప్రతిపాదించబడినది. ఆ తరువాత దేశంలో 625 జిల్లాలలో అమలు చేయడం ప్రారంభించింది. ఈ పైలెట్ అనుభవం ఆధారంగా, NREGA ను 01-04-2008 వ సంవత్సరం నుండి భారతదేశంలోని అన్ని జిల్లాలలో కవర్ చేయడానికి సిద్ధం చేయబడినది. ముఖ్యంగా ఈ చట్టం ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన సామాజిక భద్రత మరియు ప్రజా పనుల కార్యక్రమంగా ప్రభుత్వంచే ప్రశంసించబడినది. ఈ పధకాన్ని ప్రధానంగా గ్రామ పంచాయితీలు అమలు చేయాలి. ఈ చట్టం దాని సమర్ధవంతమైన నిర్వహణ మరియు అమలును ప్రోత్సహించడానికి అనేక రక్షణలను అందిస్తుంది. ఈ చట్టం అమలుకు సంబంధించిన సూత్రాలు మరియు ఏజెన్సీలు, అనుమతించబడిన పనుల జాబితా, ఫైనాన్సింగ్ నమూనా, పర్యవేక్షణ మరియు మూల్యాంకనం, పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి వివరణాత్మక చర్యలను స్పష్టంగా పేర్కొన్నది.

12.3. NREGS పధకం యొక్క చారిత్రక పరిణామ క్రమం:

1960వ సంవత్సరం నుండి భారతదేశంలోని విస్తారమైన గ్రామీణ లోతట్టు ప్రాంతాలలో తగిన ఉపాధి పధకాలను కనుగొనడంలో గత 30 సంవత్సరాల నుండి పోరాడుతూనే ఉన్నారు. ఈ విధంగా దశాబ్దాల అనుభవాలు ప్రభుత్వానికి ముఖ్యమైన పాఠాలను అందించాయి. ఆర్థిక నిర్వహణ యొక్క కష్టాలను బహిర్గతం చేసే గ్రామీణ మానవ శక్తి పధకం ఫలితాల కోసం ప్రణాళికలపై క్షేత్ర స్థాయి పధకాల నిర్వహణ, గ్రామీణ ఉద్యోగిత, ఫైలట్ ఇంటెన్సివ్ గ్రామీణ ఉద్యోగిత పధకం, శ్రామిక సామర్థ్య పనులు, కరువు పీడిత ప్రాంతాల కార్యక్రమం మొదలగునవి వీటిలో ఉన్నాయి. సమగ్ర గ్రామీణాభివృద్ధి, గ్రామీణాభివృద్ధికి ఉపాంత రైతులు మరియు వ్యవసాయ కార్మికుల పధకం, పనికి ఆహార పధకం, సమగ్ర అభివృద్ధి మరియు రాష్ట్రాలలో మెరుగైన సమన్వయం, సంఘం యొక్క జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమం (NREP) అభివృద్ధి మరియు గ్రామీణ భూమి లేని వారికి ఉపాధి హామి పధకం (RLEGP) భూమి లేని కుటుంబాలపై దృష్టి సారిస్తుంది.

ఏప్రిల్-1989 వ సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పన, మౌళిక సదుపాయాల అభివృద్ధి మరియు ఆహార భద్రత కోసం, ప్రభుత్వం NREP మరియు RLEGP పధకాలను ఒక నూతన పధకం జవహర్ రోజ్‌గార్ యోజన (JRY) లో విలీనం చేసింది. స్థానిక గ్రామ ప్రభుత్వాలు లేదా పంచాయితీ రాజ్ సంస్థల ద్వారా అమలులో వికేంద్రీకరణ అత్యంత ముఖ్యమైన మార్పు అందువలన ప్రభుత్వ అధికారుల పాత్ర తగ్గుతుంది. ప్రభుత్వం 02-10-1993 వ సంవత్సరంలలో సన్నకారు వ్యవసాయదారులకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామి పధకం (EAS) ప్రారంభించింది. ఆ తరువాత EAS పధకాన్ని 2001 వ సంవత్సరంలో సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (SGRY) లో విలీనం చేయబడింది.

01-04-1999 వ సంవత్సరంలో ఇదే లక్ష్యంతో జవహర్ రోజ్‌గార్ యోజన (JRY) పునరుద్దరించబడినది మరియు జవహర్ గ్రామ సంవృద్ధి యోజన (JGSY) గా మార్చబడినది. పంచాయితీరాజ్ సంస్థల పాత్ర గ్రామ స్థాయిలో స్థానిక స్వపరిపాలనతో గ్రామ పంచాయితీలు అని పిలవబడే ఏకైక అమలు అధికారంతో మరింత బలోపేతం చేయబడినది. 2001 వ సంవత్సరంలో ఇది SGRY లో విలీనం చేయబడినది. 25-09-2001 వ సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పన, అవస్థాపన సౌకర్యాల అభివృద్ధి మరియు ఆహార భద్రత కోసం ప్రభుత్వం నూతన పధకం SGRY లో EAS మరియు JGSY లను విలీనం చేసింది. ఆ తరువాత SGRY అమలు సమస్యల కారణంగా ఇది 2006 వ సంవత్సరంలో NREGA లో విలీనం చేయబడినది. జనవరి 2001 వ సంవత్సరంలో ప్రభుత్వం 1977 వ సంవత్సరంలో ప్రారంభించిన మాదిరిగానే పనికి

ఆహార పధకం ప్రవేశపెట్టినది. NREGA అమలులోకి వచ్చిన తరువాత, 2006 వ సంవత్సరంలో పనికి ఆహార పధకాన్ని NREGA లో విలీనం చేయబడినది.

12.4. NREGS యొక్క నిబంధనలు:

నమోదు ప్రక్రియలో గ్రామ పంచాయితీకి ధరఖాస్తు మరియు జాబ్‌కార్డు జారీ చేసే అధికారం ఉంటుంది. ధరఖాస్తు చేసిన తేది నుండి 15 రోజుల లోపు వేతన ఉపధి కల్పించాలి. ఒక కుటుంబానికి సంవత్సరానికి '100' రోజుల పని హక్కును ఒకే కుటుంబానికి చెందిన వివిధ వయోజన సభ్యుల మధ్య పంచుకోవచ్చును. ఈ పధకం అనుమతించబడిన ముఖ్యమైన పనుల జాబితాను ఈక్రింది విధంగా వివరించవచ్చును. అవి:

- నీటి సంరక్షణ
- నీటి సేకరణ
- అడవుల పెంపకం
- కరువు ప్రూఫింగ్
- నీటి పారుదల పనులు
- సాంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ
- భూమి అభివృద్ధి
- వరద నియంత్రణ
- గ్రామీణ కనెక్టివిటీ
- ప్రభుత్వం నోటిఫై చేసిన పనులు

ముఖ్యంగా ఈ పధకంలో వేతన వస్తు నిష్పత్తికి కనీస పరిమితిని 60:40 గా నిర్ణయించింది. గుర్తింపు పొందిన ఇంజనీర్లు, వర్క్‌సైట్ సౌకర్యాలు మరియు వర్క్‌సైట్‌లపై సౌకర్యాలు మరియు నెట్‌వర్క్‌సైట్ సౌకర్యాలు మరియు వర్క్‌సైట్‌లపై వారం వారీ నివేదిక కూడా చట్టం ద్వారా తప్పనిసరి చేయబడినది. ఈ చట్టం వేతనాలకు కనీస పరిమితిని నిర్దేశిస్తుంది. లింగ సమానత్వంతో చెల్లించాల్సిన సమయం రేటు ఆధారంగా, పనుల కొరత మరియు కొలత మరియు రేట్ల షెడ్యూల్ కోసం రాష్ట్రాలు నిబంధనల సమితిని రూపొందించాలి. NREGA పనుల కోసం గ్రామ పంచాయితీలు ఒకే బ్యాంకు ఖాతాను కలిగి ఉండాలని చట్టం నిర్దేశిస్తుంది. ఇది ప్రజల పరిశీలనకు లోబడి ఉంటుంది. జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి, ఈ చట్టం నెలవారీ ఖాతాల వర్గీకరణను తప్పనిసరి చేస్తుంది. పబ్లిక్ విజిలెన్స్ ద్వారా ప్రజా అకౌంటబిలిటీని నిర్ధారించడానికి, NREGA దాని అమలుకు కీలకంగా సోషల్ ఆడిట్‌లను నిర్దేశిస్తుంది.

12.5. NREGS చట్టం - భారత రాజ్యాంగం:

ఈ చట్టం భారత రాజ్యాంగంలోని IV వ భాగంలో పేర్కొనబడిన రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలను అనుసరించడం లక్ష్యంగా పెట్టుకున్నది. పని చేసే హక్కు అందించడం ద్వారా చట్టం పౌరులందరికీ పనిచేసే హక్కును పొందేలా రాష్ట్రాన్ని

నిర్దేశించే ఆర్టికల్ 41 కి అనుగుణంగా ఉంటుంది. అంతేకాకుండా పర్యావరణాన్ని పరిరక్షించమని రాష్ట్రాన్ని నిర్దేశించే ఆర్టికల్ 48A కి అనుగుణంగా ఉండే గ్రామీణ పనుల ద్వారా పర్యావరణాన్ని రక్షించడానికి కూడా చట్టం ప్రయత్నిస్తుంది.

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-21 ప్రకారం భారత దేశంలోని ప్రతి పౌరుడికి గౌరవంగా జీవించే హక్కుకు హామీ ఇస్తుంది. ఈ చట్టం జీవనోపాధి భద్రతకు హామీ ఇస్తుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-16 లో పొందుపరిచిన ప్రాధమిక హక్కు ప్రభుత్వ ఉద్యోగ విషయాలలో సమాన అవకాశాలకు హామీ ఇస్తుంది మరియు కేవలం మతం, జాతీ, కులం, లింగం, సంతతి ఆధారంగా ఉద్యోగ విషయాలలో ఎవరిపైనా వివక్ష చూపకుండా రాష్ట్రాన్ని నిరోధిస్తుంది. ఆ విధంగా NREGA కూడా ఆర్టికల్-46 ని అనుసరిస్తుంది. ఇది రాష్ట్ర ప్రయోజనాలను ప్రోత్సహించడం మరియు ఎస్.సి. / ఎస్.టి. (SC / ST) ల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయడం, వివక్ష, దోపిడి నుండి వారిని రక్షించడం అవసరం.

ఆర్టికల్-40 ప్రకారం రాష్ట్రాన్ని గ్రామ పంచాయితీలుగా విభజించాలని మరియు స్వయం ప్రభుత్వ యూనిట్లుగా పనిచేయడానికి అవసరమైన అధికారాలను అందించాలని ఆదేశించింది. గ్రామ పంచాయితీలకు అమలు యొక్క ప్రాధమిక బాధ్యతను అప్పగిస్తూ, చట్టం ఈ రాజ్యాంగ సూత్రానికి కట్టుబడి ఉన్నది. అదేవిధంగా, భారత రాజ్యాంగానికి 73 వ సవరణ ద్వారా ప్రారభించబడిన వికేంద్రీకరణ ప్రక్రియ పంచాయితీలకు రాజ్యాంగ హోదాను కల్పించింది.

12.6. NREGA చట్టం చర్చ:

దేశంలో విద్యా సంబంధ పరిశోధన ఈ పధకంలోని అనేక కోణాలపై దృష్టి సారించింది. ముఖ్యంగా ఆర్థిక భద్రత, స్వీయ లక్ష్యం, మహిళ సాధికారత మరియు ఆస్తుల సృష్టి మొదలగున్నవి వ్యవసాయ వేతనాలను ఏవిధంగా ప్రభావితం చేస్తుంది అనునది తెలియ చేయబడినది. 2008 వ సంవత్సరంలో '06' ఉత్తర భారత రాష్ట్రాలలో జరిగిన ముందస్తు అంచనా ప్రకారం ఈ పధకం గ్రామీణ పేదల జీవితాలను నెమ్మదిగా కానీ కచ్చితంగా మార్పు తెస్తుందని సూచించింది. ఈ పధకంలోని వారిలో అధిక శాతం కచ్చా గృహాలలో నివసిస్తున్నారు. ఎస్.సి. / ఎస్.టి. లకు చెందిన వారు, నిరక్షరాస్యులు, విద్యుత్తు సౌకర్యం లేని వారు అనే అంశాలను తెలియజేయడమైనది.

ఈ పధకం ప్రారంభమైనప్పటి నుండి వ్యవసాయ వేతనాలు ముఖ్యంగా మహిళలకు పెరిగాయి. ఈ పధకం సమర్ధవంతమైన భీమా పధకం అని, సాధారణ పని కోసం పట్టణ ప్రాంతాల వలసలను తగ్గించింది అనే అంశాన్ని ప్రత్యేక దృష్టి పెట్టబడినది. అదేవిధంగా అంతర్‌రాష్ట్ర సమస్యలున్నప్పటికీ, మహిళల భాగస్వామ్యం అధికంగానే ఉన్నవి. ముఖ్యంగా రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్ సరిహద్దు గ్రామాలలోని అధ్యయనం ప్రకారం స్వల్ప కాలిక వలసలు, శిశు సంక్షేమంపై ప్రభావాన్ని అధ్యయనం చేసింది. తద్వారా ఈ పధకంలో పనికి ఎక్కువగా డిమాండ్ ఉందని అధ్యయనం కనుగొన్నది.

ఈ పధకం ద్వారా ప్రచారం చేయబడిన నీటి సేకరణ మరియు నేల సంరక్షణ పనులు, పర్యావరణ భద్రత మరియు జీవవైవిధ్యం అను అంశాలు అధిక సానుకూల ప్రభావాలు ఉంటాయి. ఈ పధకం క్రింద సహజ వనరుల నిర్వహణ 2030 సంవత్సరం నాటికి 249 మెట్రిక్ టన్నుల కార్బన్‌డైయాక్సైడ్‌కు సమానం. 2021 వ సంవత్సరంలో వాతావరణ మార్పుఐ యు.ఎన్. ఫ్రేమ్ వర్క్ కన్వెన్షన్‌కు సమర్పించిన మూడవ ద్వై వార్షిక నవీకరణ నివేదికలో భారతదేశం కార్బన్ సీక్వెస్ట్రేషన్‌కు కంట్రిబ్యూటర్‌గా ఈ పధకాన్ని ప్రాధాన్యత ఇచ్చింది.

12.7. NREGS పధకం పై ప్రభుత్వ మూల్యాంకం చేస్తుంది:

12-07-2012 వ సంవత్సరంలో MGNREGA పై సమీక్ష సంకలానాన్ని భారత ప్రధాన మంత్రి "డా॥ మన్మోహన్ సింగ్" విడుదల చేశారు. 2008-12 సంవత్సర మధ్య కాలంలో ప్రచురించిన UNDP సహకారంతో, IIM లు, IIT లు మొదలగు సంస్థలచే నిర్వహించబడిన MGNREGA యొక్క స్వతంత్ర అంచనాలను ఈ సంకలనం రూపొందించినది.

ప్రధానమంత్రి ఈ విధంగా అన్నారు సంఖ్యలలో MGNREGA కథ చెప్పదగ్గ కథ, కానీ గణాంకాలు పూర్తి సత్యాన్ని చెప్పవు.

12.8. ఈ పధకం యొక్క పరిమాణాత్మక విజయాలు:

- ఈ పధకం ప్రారంభమైనప్పటి నుండి దాదాపు రూ.1,10,000 కోట్ల గ్రామీణ కుటుంబాలకు నేరుగా వేతన చెల్లింపుగా అందించబడినాయి. 1200 కోట్ల వ్యక్తి రోజుల ఉపాధి కల్పించబడినది.
- 2008 వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం సగటున 5 కోట్ల కుటుంబాలకు ఉపాధి కల్పించబడినది.
- 80.0% కుటుంబాలకు నేరుగా బ్యాంకు లేదా పోస్టాఫీస్ ఖాతాల ద్వారా చెల్లించబడుతుంది.
- పధకం ప్రారంభం నుండి రాష్ట్ర స్థాయి వ్యత్యాసాలతో ఒక వ్యక్తి రోజు సగటు వేతనం 81% పెరిగింది. ఆ విధంగా వేతనం బీహార్, జార్ఖండ్‌లలో కనిష్టంగా రూ.122/- మరియు హర్యానాలో రూ.191/- వరకు ఉన్నది.
- ఎస్.సి. / ఎస్.టి. లలో మొత్తం వ్యక్తి పని రోజులలో 51% మరియు మహిళలు 47% మరియు చట్టం ప్రకారం తప్పనిసరి 33% కంటే ఎక్కువగా మహిళలు లబ్ది పొందుతున్నారు.
- పధకం ప్రారంభం నుండి 146 లక్షల పనులు జరిగాయి. వీటిలో 60% వరకు పనులు పూర్తి అయ్యాయి.
- 12 కోట్ల జాబ్ కార్డులు ఇవ్వబడినాయి.
- మస్టర్ రోల్స్‌తో పాటు ఇవి మేనేజ్‌మెంట్ ఇన్ఫర్‌మేషన్ సిస్టమ్ (MIS) అప్‌లోడ్ చేయబడినాయి.
- 2010-11 వ సంవత్సరం నుండి ఈ పధకం యొక్క వ్యయానికి సంబంధించిన అన్ని వివరాలు పబ్లిక్ డోమైన్‌లోని MIS లో అందుబాటులో ఉన్నాయి.

12.9. సామాజిక తనిఖీ (SOCIAL AUDIT) :

పౌర సమాజ సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు (NGO) లు, రాజకీయ ప్రతినిధులు, పౌర సేవకులు, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ కార్మికులు NREGA క్రింద అవినీతిని నిరోధించడానికి సమిష్టిగా సామాజిక తనిఖీలను నిర్వహిస్తారు. అవినీతికి పాలనలో గోప్యత కారణమని చెప్పబడినందున 2005 వ సంవత్సరంలో రూపొందించబడిన జన్సున్‌వై లేదా పబ్లిక్ హియరింగ్ మరియు సమాచార హక్కు ఈ గోప్యత పై పోరాడేందుకు ఉపయోగించబడతాయి. అధికారిక రికార్డులను సమీక్షించడం మరియు రాష్ట్ర నివేదించబడిన ఖర్చులు, భూమిపై ఖర్చు చేసిన వాస్తవ డబ్బును ప్రతిబింబిస్తారు లేదో నిర్ణయించే ఈ ప్రక్రియను సామాజిక తనిఖీగా సూచిస్తారు.

NREGA పనులపై సామాజిక తనిఖీ యొక్క నిరంతర ప్రక్రియలో నిర్దేశించిన దశలలో ప్రజలు అప్రమత్తత వహించాల్సి ఉంటుంది. ఆ దశలను ఈక్రింది విధంగా వివరించవచ్చును.

- కుటుంబాల నమోదు
- పని దరఖాస్తుల రసీదు
- సాంకేతిక అంచనాల తయారీ
- అమలు మరియు పర్యవేక్షణ
- నిరుద్యోగ భత్యం చెల్లింపు
- జాబ్ కార్డుల పంపిణి
- తగిన ప్రజా పనుల ఎంపిక
- పని కేటాయింపు
- వేతనాల చెల్లింపు
- ఫలితాల మూల్యాంకనం
- గ్రామ సభ లేదా సామాజిక ఆడిట్ ఫోరమ్‌లో తప్పనిసరి సామాజిక తనిఖీ.

పై విధంగా అన్ని దశలలో సామాజిక తనిఖీని నిర్వహించేందుకు గ్రామ పంచాయితీ కార్యదర్శి బాధ్యత వహించాల్సి ఉంటుంది. కొన్ని దశలకు, సర్పంచ్‌తో పాటు ప్రోగ్రామ్ అధికారి మరియు జూనియర్ ఇంజనీర్ కూడా బాధ్యత వహిస్తారు.

సామాజిక తనిఖీని నిర్వహించేందుకు నిర్వహించే గ్రామ సభ సమావేశాలను సోషల్ ఆడిట్ ఫోరమ్స్‌గా పేర్కొంటారు. వాటిని ప్రభావితం చేయడానికి మూడు దశలను సూచించింది. అవి

- ప్రచారం
- పత్రాల తయారీ
- సంస్థాగత మరియు విద్యాపరమైన అంశాలు.

ఆంధ్రప్రదేశ్‌లో NREGA పనులపై సామూహిక సామాజిక తనిఖీల ప్రభావాన్ని అంచనా వేయడానికి, NREGA అమలుపై దాని ప్రభావం మరియు ఫిర్యాదుల పరిష్కారానికి సామాజిక తనిఖీ ప్రభావం గురించి ప్రపంచ బ్యాంక్ అధ్యయనం చేసింది. ఇందులో యంత్రాంగం, సామాజిక తనిఖీ ముందు NREGA గురించి ప్రజలలో ఉన్న అవగాహన దాదాపు 30% నుండి 99% కి పెరిగిందని అధ్యయనం ద్వారా తెలిసింది. ఇంకా NREGA అమలు యొక్క సమర్థత సగటున 60% నుండి దాదాపు 97% కి పెరిగింది.

12.10. వేతనాలు:

NREGS కి సంబంధించి వేతన బదిలీ ప్రక్రియలు దాని ప్రారంభ అమలు నుండి గణనీయమైన మార్పులకు లోనయ్యాయి. వేతన చెల్లింపు పద్ధతి జాతీయ ఎలక్ట్రానిక్ ఫండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ప్రత్యక్ష బదిలీ మార్చబడినది. ముఖ్యంగా వినియోగదారుల ధరల సూచిక - వ్యవసాయ కార్మికులు (CPI-AL) MGNREGA ద్వారా వేతనాలు నిర్ణయించడానికి మార్గదర్శకాన్ని అందిస్తుంది.

2019 సంవత్సరం నాటికి, మెజారిటీ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో కనీస వేతనాలు కంటే వేతనాలు తక్కువగా ఉన్నాయి. వేతనాల చెల్లింపులు కొన్ని సందర్భాలలో 200 రోజుల వరకు ఆలస్యం అవుతాయి. కేంద్ర, రాష్ట్రాలలో అనైక్యత, సమ్మతి మరియు అవస్థాపన అడ్డంకులు జాప్యానికి ప్రధాన కారణాలు. 2021వ సంవత్సరం నాటికి 97.7% వేతన చెల్లింపులు ఎలక్ట్రానిక్ బదిలీ ద్వారా జరిగాయి.

పట్టిక - 12.1

దేశంలోని వివిధ రాష్ట్రాలలో వేతనాలు

క్రమ సంఖ్య	రాష్ట్రాల పేర్లు	వేతనాలు (రూ. లలో)		
		2012	2018	2022
1	ఆంధ్రప్రదేశ్	137	205	257
2	అరుణాచల్ ప్రదేశ్	124	177	216
3	అస్సాం	136	189	229
4	బీహార్	122	168	210
5	ఛత్తీస్‌ఘడ్	132	174	204
6	గోవా	158	254	315
7	గుజరాత్	134	194	239
8	హర్యానా	191	281	331
9	హిమాచల్ ప్రదేశ్	157	184	266
10	జార్ఖండ్	122	168	210
11	కర్ణాటక	155	249	309
12	కేరళ	164	271	311
13	మధ్యప్రదేశ్	132	174	204
14	మహారాష్ట్ర	145	203	256
15	మణిపూర్	144	209	251
16	మేఘాలయ	128	181	230
17	మిజోరాం	136	194	233
18	నాగాలాండ్	124	177	216
19	ఒడిస్సా	126	182	222
20	పంజాబ్	166	240	281
21	రాజస్థాన్	133	192	231
22	సిక్కిం	124	177	222
23	తమిళనాడు	132	224	281
24	తెలంగాణ	---	205	257
25	త్రిపుర	124	177	212
26	ఉత్తరప్రదేశ్	125	175	213
27	ఉత్తరాఖండ్	125	175	213
28	పశ్చిమ బెంగాల్	136	191	223

ఆధారం: NREGS **2021-22** వేతన రేట్లు

పట్టిక 12.1 లో దేశంలో వివిధ రాష్ట్రాలలో MGNREGA వేతనాల రేట్లను వివరించబడినది. దీని ప్రకారం 2012వ సంవత్సరంలో మొత్తం రాష్ట్రాలలో హర్యానా, పంజాబ్ మరియు కేరళ లలో అధిక వేతనాలను పొందుతున్నారు. 2018వ సంవత్సరం వేతన రేట్ల ప్రకారం హర్యానా, కేరళ మరియు కర్ణాటక రాష్ట్రాలు మొదటి మూడు స్థానాలలో ఉన్నాయి. అదేవిధంగా 2022వ సంవత్సరం వేతన రేట్ల ప్రకారం వరుసగా హర్యానా, గోవా మరియు కేరళ రాష్ట్రాలు ఉన్నాయి.

12.11. MGNREGS పధకం ద్వారా ఆస్తి సృష్టించుట:

ఈ పధకం ద్వారా సృష్టించబడిన ఆస్తులలో పక్కా రోడ్లు, ఇటుకల తయారీ లాంటి గ్రామీణ ఆస్తులు ఉన్నాయి. నూతన తోటల ఏర్పాటు లాంటి భూమి ఉత్పాదకతను మెరుగుపరిచే భూమి అభివృద్ధి ఆస్తులు, పౌల్ట్రీ షెడ్లు, పశువుల ఆశ్రయాలు, చేపల డ్రెయింగ్ యార్డ్ ప్లాట్ ఫారమ్ లాంటి నైపుణ్యం లేని నిర్మాణాలు. నీటి సంబంధిత ఆస్తులలో గ్రామ ట్యాంకులు మరియు చెరువులు, చెక్ డ్యామ్‌లు, వాటర్ హార్వెస్టింగ్ ట్యాంకులు, నీటి పారుదల మార్గాలు, ఇప్పటికీ ఉన్న నీటి ఆస్తుల పునరుద్ధరణ మొదలగున్నవి ఉన్నాయి. అదేవిధంగా, మౌళిక సదుపాయాలు నిర్మాణంలో పారిశుద్ధ్య పనులు మరియు ధాన్యం నిల్వ సౌకర్యాలు కూడా ఉన్నాయి.

గత దశాబ్దంలో, నీటి సంబంధిత ప్రాజెక్టుల కోసం NREGA నిధులు సగానికి పైగా ఖర్చు చేయబడినట్లు గమనించబడినది. ముఖ్యంగా గ్రామీణ భారతదేశంలో నీటి వనరులు తగ్గిపోతున్నందువలన ఇది చాలా అవసరం. ఈ పధకం క్రింద గ్రామీణ నీటి వనరులు, బావులు, జలాశయాలు, పరీవాహక ప్రాంతాలు మొదలైన వాటి అభివృద్ధి కొరకు గత దశాబ్దంలో MGNREGA క్రింద ప్రతి సంవత్సరం రూ.20,000/- కోట్లకు పైగా ఖర్చు చేయబడినప్పటికి, ఇది శాశ్వత ఆస్తులు కావు.

12.12. యువ శ్రామిక శక్తి యొక్క కూర్పు:

2013-14 వ సంవత్సరంలో MGNREGA కార్మికులలో యువ కార్మికుల నిష్పత్తి 13.64% గా ఉన్నది. ఇది 2017-18 లో 7.73% నికి తగ్గినది. ఇది 2018-19 వ సంవత్సరంలో 9.1% నికి మరియు 2019-20 వ సంవత్సరంలో 10.06% నికి పెరిగింది. ఈ చట్టం ప్రకారం 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉన్న యువ కార్మికుల నిష్పత్తిలో స్థిరమైన క్షీణత, రూ.500/-, రూ.1,000/- నోట్ల రద్దు మరియు జిఎస్‌టి (GST) అమలు నేపధ్యంలో ఆగిపోయింది. ప్రస్తుతం క్రమంగా పెరుగుదల ప్రారభమైనది.

12.13. MGNREGA నూతన ప్రతిపాదనలు:

2015 వ సంవత్సరంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ నితీన్ గడ్కరీ MGNREGA కార్యక్రమాలను గిరిజన మరియు పేద ప్రాంతాలలో మాత్రమే పరిమితం చేయాలని ప్రతిపాదించారు. అదేవిధంగా శ్రామికులు మరియు ముడిపదార్థాల నిష్పత్తిని 60:40 నుండి 51:46 నిష్పత్తికి మార్చాలని ప్రతిపాదించారు. ఈ విధంగా నూతన ప్రతిపాదనల ప్రకారం, ఈ కార్యక్రమం 2,500 వెనుకబడిన బ్లాకులలో అమలు చేయబడుతుంది. ఈ రెండు ప్రతిపాదనలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. విభిన్న అభిప్రాయాలు కలిగిన అనేక మంది ఆర్థిక వేత్తలు కొన్ని జిల్లాలు లేదా బ్లాకులలో అమలును పరిమితం చేయడం లేదా కేంద్రీకరించడం అనే ఆలోచనను వ్యతిరేకించారు. నవంబర్ -2014 వ సంవత్సరంలో క్యాబినేట్

విస్తరణలో గడ్కరీ స్థానంలో శ్రీ బీరేందర్ సింగ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా నియమించారు. నూతన మంత్రి చేసిన తొలి ప్రకటనలో NREGA ని అన్ని జిల్లాలలో కొనసాగుతుందని హామీ ఇచ్చారు. అయితే, అదే సమయంలో NREGA బడ్జెట్‌లో తీవ్ర కోత పడినది. అంతేకాకుండా, కొన్ని బ్లాకులపై ఫోకస్ పేరుతో పథకం ఆ బ్లాకులకే పరిమితం చేయబడినది.

12.14. MGNREGS ని రక్షించండి:

సెప్టెంబర్-2014 లో సేవ్ MGNREGA అనునది సెంటర్ ఆఫ్ ఇండియాన్ ట్రేడ్ యూనియన్ (CITU), ఆల్ ఇండియా అగ్రికల్చరల్ యూనియన్ (AIAWU). ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ (AIDWA) ల ఉమ్మడి సమావేశంలో ప్రతిపాదించబడిన డిమాండ్ల సమాహారం. అందులో ముఖ్యమైన ఈక్రింది విధంగా వివరించవచ్చును.

అవి:

- భారత ప్రభుత్వం ఈ పథకానికి కేంద్ర కేటాయింపులను పెంచాలి.
- పని దినాల సంఖ్య 200 రోజులకు పెంచాలి.
- రోజుకు రూ.300/- వేతనం ఉండాలి.
- జాబ్‌కార్డు ఉద్యోగం డిమాండ్ చేసే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేయబడుతుంది లేని పక్షంలో 15 రోజుల తరువాత ఉపాధి ప్రయోజనాలను అందించాలి.
- కార్డుదారులందరికి కనీసం '150' రోజుల పని ఉండేలా చూడాలి.
- వేతన జాప్యాన్ని పరిష్కరించాలి.
- MGNREGA ను పట్టణ ప్రాంతాలకు కూడా విస్తరించాలి.
- ఈ పథకం యొక్క సక్రమమైన అమలును పర్యవేక్షించడానికి మరియు అవినీతికి అరికట్టడానికి గ్రామ సభలను బలోపేతం చేయాలి.

12.15. MGNREGA పథకం అభివృద్ధి కొరకు చర్యలు:

MGNREGA పథకం యొక్క ప్రధానమైన ప్రమేయం గ్రామీణ జీవనోపాదుల భద్రత మరియు 100 రోజుల ఉపాధి కల్పించుట. అయితే 100 రోజుల ఉపాధి అనునది దేశంలో వివిద రాష్ట్రాలలో కల్పించలేకపోతున్నాయి. అందువలన ఈ చట్టం ప్రకారం అన్ని రాష్ట్రాలు 100 రోజుల గ్యారంటీ పని కల్పించుటకు కృషి చేయాలి. 100 రోజుల పని కల్పించుట వలన గ్రామీణ కుటుంబాల వారికి అదనపు ఆదాయం లభిస్తుంది. తద్వారా వారి కుటుంబాల అభివృద్ధి చెందుటకు అవకాశం కలుగుతుంది. అదేవిధంగా పనిచేసే ప్రదేశంలో మధ్యాహ్న భోజనం అందించుట ద్వారా ఆహార భద్రత కల్పించవచ్చును. ఆ విధంగా చేయుట ద్వారా ఆహారంపై అధిక వ్యయం తగ్గి గ్రామీణ కుటుంబాల వారికి అదనపు ఆదాయం లభిస్తుంది.

12.16. ముగింపు:

గ్రామీణ ప్రాంతాలలో ప్రధానంగా కాలానుగుణ హెచ్చు తగ్గుల కారణంగా ప్రధాన ఆర్థిక కార్యకలాపాలు మార్పులు

చెందుతూ ఉంటాయి. దీనివలన శ్రామిక శక్తిని కాలానుగుణంగా ఉపసంహరించుకోవడానికి దారితీస్తుంది. ముఖ్యంగా ఉపాంత కార్మికులు, మహిళలు, గృహ మరియు లాభదాయకమైన పనిగా నివేదించబడిన వాటి మధ్య ముందుకు, వెనుకకు మారతారు. గ్రామీణ ప్రజల ఆర్థిక స్థితి తక్కువ ఉండటం వలన వారు తమ పిల్లలను ఏదో ఒక పనికి ఉపయోగించుకోవలసి వస్తుంది. ఈ పధకం ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యత ఇవ్వబడినది. పేదరికాన్ని తొలగించడం, పూర్తి స్థాయి ఉపాధిని సృష్టించడం దీని ప్రధాన లక్ష్యం. పేదల స్థితిని ప్రభావితం చేసే అతి ముఖ్యమైన అంశం ఉపాధి. గ్రామీణ నిరుద్యోగం, కార్మికుడు ఎక్కువ గంటలు పనిచేయడానికి లేదా ఎక్కువ ఆదాయంతో ఎక్కువ గంటలు పని చేయడానికి లేదా ఎక్కువ ఆదాయంతో ఎక్కువ పని చేయడానికి సిద్ధంగా ఉంటాడు, అయితే పని చేయడానికి అవకాశాలు లేకపోవడం వలన అలా చేయడానికి అవకాశం ఉండదు.

భారతదేశంలో గ్రామీణాభివృద్ధికి అలాగే పేదరిక నిర్మూలనకు అనుసరించే వ్యూహాన్ని నీటిపారుదల, రోడ్ల నిర్మాణం, గ్రామీణ గృహ నిర్మాణం, గ్రామీణ నీటిసరఫరా, గ్రామీణ విద్యుధీకరణ మరియు గ్రామీణ టెలికమ్యూనికేషన్ కనెక్టివిటీ రంగాలలో జవాబుదారీతనం ఉండేలా నిర్దిష్ట లక్ష్యాలను నిర్ణీత కాలవ్యవధిలో సాధించాలి.

దాదాపుగా 17 రాష్ట్రాలలో, శాశ్వత లోక్ అదాలత్ యంత్రాంగం పరిధిలోకి పధకాలను తీసుకురావడానికి జాతీయ ఉపాధి హామీ పధకం పబ్లిక్ యుటిలిటి సర్వీసెస్‌గా గుర్తించబడిన NREGA కి సంబంధించిన వివాదాలను పరిష్కరించడానికి మరియు పేదలకు సహాయపడుతుంది. ప్రజల జీవన నాణ్యతలో మెరుగుదల మరియు పురోగతి మంచిపాలనపై ఆధారపడి ఉంటుంది. పంచాయితీ రాజ్ సంస్థలు, గ్రామ సభతో కూడిన వికేంద్రీకృత అభివృద్ధి ప్రణాళిక సుస్థిరత మరియు పేదరిక నిర్మూలన సమస్యలను పరిష్కరించేటప్పుడు భాగస్వామ్య పాలనకు మార్గాన్ని మెరుగుపరుస్తుంది.

12.17. మాదిరి పరీక్ష ప్రశ్నలు:

I వ్యాసరూప ప్రశ్నలు:

1) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పధకం యొక్క విశ్లేషణను వివరించండి?

2) NREGS అనగానేమి? NREGS యొక్క లక్ష్యం మరియు పరిణామ క్రమాన్ని గురించి వ్రాయండి?

II సంక్షిప్త వ్యాసరూప ప్రశ్నలు:

1) NREGS మన దేశంలో ఏవిధంగా అభివృద్ధి చెందినదో వివరించండి?

2) NREGS ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ఏ మేరకు సాధించిందో వివరించండి?

III సంక్షిప్త ప్రశ్నలు:

1) NREGS నూతన ప్రతిపాదనలు?

2) NREGS యొక్క వివిధ రాష్ట్రాల యొక్క వేతనాల స్థాయి?

3) NREGS యొక్క విజయాలు?

12.18. ఆచూకి గ్రంధాలు:

1. మిశ్రా, ఎస్.కే. మరియు పూరి. వి. కె. (2011). ఇండియన్ ఎకానమీ. 162. హిమాలయ పబ్లిషింగ్ హౌస్, ముంబై 29వ ఎడిషన్.
2. దత్తా. కె.ఎల్. మరియు సవితా శర్మ (2002).
3. రావు, యమ్.వి., హనుమంతరావు కె, వేరజు సి మరియు సౌరభ్ కుమార్ (2010). భారతదేశంలో MGNREGA యొక్క కన్వర్జెన్స్ ఇనిషియేట్‌లపై స్టేటస్ రిపోర్ట్, సెంటర్ ఫర్ వేజ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ పావర్టి రిడక్షన్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్.
4. రెడ్డప్ప రెడ్డి. వై. (2010), NREGS పధకం ఆహార భద్రత హామి గ్రామీణ ప్రాంతాలలో న్యాయ ఆధారిటీ పాత్ర, XI నయదిప్. 28, 2010.
5. రుద్ర యన్ మిశ్రా (2014). జాతీయ గ్రామీణ ఉపాధి హామి పధకం ప్రభావం భారతదేశం యొక్క పేదరికం మరియు ఆహార భద్రత, 5(1), అంతర్జాతీయ సైన్స్ మరియు పరిశోధన జర్నల్, 2015.

- డా॥ షేక్. అమీర్.

పాఠం - 13

స్వయం సహాయక సంఘాలు (SELF HELP GROUPS)

పాఠ్య నిర్మాణ క్రమం:

13.0. ఉద్దేశ్యాలు

13.1. పరిచయం

13.2. స్వయం సహాయక సంఘాల అవసరం

13.3. స్వయం సహాయక సంఘాలు - ప్రమేయాలు

13.4. స్వయం సహాయక సంఘాల అర్థం

13.5. యానిమేటర్ లక్షణాలు

13.6. స్వయం సహాయక సంఘాల పరిమాణం

13.7. SHG లలో సభ్యత్వం

13.8. స్వయం సహాయక సంఘాలు - సమావేశాలు

13.9. స్వయం సహాయక సంఘాల విధులు

13.9.1. పొదుపు

13.9.2. మొదట పొదుపు - తరువాత క్రెడిట్

13.9.3. అంతర్గత రుణాలు

13.9.4. సమస్యల పరిష్కారం

13.9.5. బ్యాంకుల నుండి రుణం తీసుకోవడం

13.10. స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక అక్షరాస్యత

13.11. మార్జిన్ మరియు సెక్యూరిటీ నిబంధనలు

13.12. స్వచ్ఛంద పొదుపు

13.13. స్వయం సహాయక సంఘాల అంతర్గత రుణం

13.13.1. సకాలంలో తిరిగి చెల్లింపులు

13.13.2. వ్యక్తిగత సభ్యుల క్రెడిట్ స్కోరు

13.13.3. SHG ల ఖాతా వ్రాయుట (Book Keeing)

13.14. భారతదేశంలో స్వయం సహాయక సంఘాల ఆవిర్భావం

13.15. ఆంధ్రప్రదేశ్‌లో స్వయం సహాయక సంఘాలు

13.16. స్వయం సహాయక సంఘాల ప్రయోజనాలు

13.16.1. సాంఘిక దురాచారాలను ఎదుర్కోవడం

13.16.2. మహిళ సాధికారత

13.16.3. ప్రజాస్వామ్యంలో మహిళల భాగస్వామ్యం

13.16.4. ఉపాధి అవకాశాలను పెంచడంలో కృషి చేస్తుంది

13.16.5. ప్రభుత్వ పథకాలను సులభంగా పొందడం

13.16.6. జీవన ప్రమాణాన్ని మెరుగుపరుస్తుంది

13.16.7. ఆర్థిక క్రమశిక్షణ

13.17. స్వయం సహాయక సంఘాల పరిమితులు

13.17.1. ప్రభుత్వం మరియు NGO లపై ఎక్కువగా ఆధారపడటం

13.17.2. అర్హత కలిగిన ఫెసిలిటేటర్ లేకపోవడం

13.17.3. సాంకేతిక నైపుణ్యత మరియు అప్-గ్రేడేషన్ సమస్య

13.17.4. SHG లు నైపుణ్యత లేని వారిచే నిర్వహించబడతాయి

13.17.5. అల్ప భద్రత

13.18. ముగింపు

13.19. మాదిరి పరీక్ష ప్రశ్నలు

13.20. ఆచూకి గ్రంధాలు

13.0. ఉద్దేశ్యాలు:

- స్వయం సహాయక బృందాలు (SHG) అనునది పేద ప్రజల యొక్క చిన్న చిన్న సమూహాలు.
- SHG ల సభ్యులు తమ సమస్యలను పరిష్కరించడానికి, ఒకరికొకరు సహాయం చేసుకుంటారు.
- SHG ల ద్వారా తమ సభ్యులలో చిన్న మొత్తంలో పొదుపులను ప్రోత్సహిస్తాయి. ఆ పొదుపు బ్యాంకుల వద్ద జమ చేయబడుతుంది.
- ఒక కుటుంబం నుండి ఒక మహిళ సభ్యురాలుగా ఉంటారు.
- మహిళ సంఘాలు సాధారణంగా మెరుగైన పనితీరు కనబరుస్తాయి. అదేవిధంగా వారు సాధారణంగా రుణాలను సక్రమంగా వినియోగించుకొనేలా చూస్తారు. కాబట్టి SHG లు దేశంలో అభివృద్ధి చెందాయి.

13.1. పరిచయం:

SHG అనునది స్వయం ఉపాది, గ్రామీణ పేదలను స్వయం సహాయక బృందాలుగా మార్చడం మరియు వారి సామర్థ్యాన్ని పెంపొందించడం, కార్యచరణ క్లస్టర్ల ప్రణాళిక, మౌళిక సదుపాయాలను నిర్మాణం, సాంకేతికత, నగదు మరియు

మార్కెటింగ్ యొక్క అన్ని అంశాలను నియంత్రణ చేసే సూక్ష్మ సంస్థల సమగ్ర కార్యక్రమం SHG ద్వారా వనరులు మరియు ప్రజల వృత్తి నైపుణ్యాలు మరియు మార్కెట్ల లభ్యత ఆధారంగా కార్యచరణ క్లస్టర్లకు ప్రాధాన్యత ఇస్తుంది.

స్వయం సహాయ సమూహం (SHG) అనునది స్వీయ పరిపాలన, పీర్ నియంత్రణ, ఒకే సామాజిక ఆర్థిక నేపధ్యం కలిగిన వ్యక్తుల యొక్క అనధికారిక సమూహాన్ని సూచిస్తుంది. ఉమ్మడి ప్రయోజనాలను సమిష్టిగా నిర్వహించాలనే కోరికను కలిగి ఉంటుంది. ఇందులో పేద ప్రజలు తమ సంపాదన నుండి సౌకర్యవంతంగా పొదుపు చేయగలిగిన మొత్తాన్ని ఆదా చేయడానికి స్వచ్ఛందంగా కలిసి, ఉమ్మడి నిధికి సహకరించడానికి పరస్పరం అంగీకరించడానికి, వారి ఉత్పాదక మరియు అత్యవసర అవసరాలను తీర్చడానికి సభ్యులకు రుణాలు ఇవ్వడానికి ఉపయోగపడుతుంది.

SHG లు ఎలాంటి పొదుపును కలిగి ఉండకూడదని భావించిన వ్యక్తుల నుండి వారానికో లేదా నెలవారీగా చిన్న పొదుపులను సమీకరించగలిగాయి. సమూహంలోని సభ్యుల అత్యవసర నగదు అవసరాలను తీర్చడం కోసం వారు సభ్యుల మధ్య ఉత్పత్తి చేయబడిన వనరులన పునః ఉత్పత్తి చేయగలిగారు.

SHG లు అనునది సంఘం మహిళలచే ఏర్పడిన సమూహం, ఇందులో నిర్దిష్ట సంఖ్యలో 15 లేదా 20 మంది సభ్యులు ఉంటారు. ఈ సమూహంలో పేద మహిళలు అత్యవసర విపత్తు, సామాజిక కారణాల కోసం ఒకరికొకరు ఆర్థిక మద్దతు సంభాషణ, సామాజిక సౌలభ్యం కోసం కలిసి వస్తారు. అంతేకాకుండా SHG లలో పరస్పర మరియు ఆర్థిక పరస్పర చర్య అనునది అతి ముఖ్యమైన అంశం. SHG లు అనునది సభ్యుల ఆర్థిక భద్రతను ప్రాధమిక దృష్టిగా మరియు సభ్యుల యొక్క ఇతర సాధారణ ఆసక్తిని పెంపొందించడానికి ఒక అనధికార సంఘం, అనగా ప్రాంతీయాభివృద్ధి, అవగాహన, ప్రేరణ, నాయకత్వం, శిక్షణ మరియు మొత్తం సమాజం ప్రయోజనం కోసం ఇతర సామాజికి అంతర్ మధ్య వర్తిత్వ కార్యక్రమాలలో అనుబంధం చేయబడుతుంది.

13.2. స్వయం సహాయక సంఘాల అవసరం:

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలను ఆశాజనకంగా మరియు స్వావలంబనగా మార్చడానికి SHG ల ఉనికి చాలా సందర్భోచితమైనది. SHG లు వారి ఆదాయాన్ని పెంచుకోవడానికి, వారి జీవన ప్రమాణాలు మరియు సమాజంలో వారి స్థితిని మెరుగుపరచడానికి వీలు కల్పిస్తాయి. సమాజంలోని ఈ వర్గాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి SHG లు ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. తద్వారా అంతిమంగా, దేశం యొక్క సోషలిజం ప్రయోజనాలను పొందుతుంది.

భారత ప్రభుత్వం మరియు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణాభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ, దేశంలో గ్రామీణ పేదరికం మరియు నిరుద్యోగం ఇంకా కొనసాగుతున్నాయి. భారతీయ ఆర్థిక వ్యవస్థ సంబంధించి అందుబాటులో ఉన్న 2022వ సంవత్సరపు గణాంకాలు ప్రకారం దేశంలోని మొత్తం జనాభాలో దాదాపు 26.0 శాతం గ్రామీణ పేదరికం ఉన్నదని సూచిస్తున్నాయి.

సమస్య యొక్క తీవ్రత మరియు తీవ్రతను పరిగణనలోకి తీసుకొని, దేశంలోని గ్రామీణ పేదల కోసం అనేక స్వచ్ఛంద అభివృద్ధి సంస్థలు విభిన్న కార్యక్రమాలతో ముందుకు వచ్చాయి. ఈ సంస్థలు మన దేశంలోని ఉన్న పేదరికం మరియు నిరుద్యోగ సమస్యలను పరిష్కరించుటకు అనేక వినూత్న కార్యక్రమాలను మరియు పధకాలను చేపట్టాయి.

స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్‌గార్ యోజన (SGSY) పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 01-04-1999 వ సంవత్సరంలో ప్రారంభించింది. SGSY లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య 75:25 ఖర్చుల భాగస్వామ్యంలో ప్రారంభించబడినది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం లబ్ధిదారులకు బ్యాంకు నిల్వలను (నగదు) మరియు ప్రభుత్వ సబ్సిడి ద్వారా ఆదాయాన్ని సంపాదించే ఆస్తులను అందించడం ద్వారా వారిని దారిద్ర్యరేఖకు ఎగువకు తీసుకురావడం స్వయం సహాయక బృందాలు (SHG) ఈ పథకంలో ప్రధాన భాగం.

జాతీయ మరియు గృహ స్థాయిలలో భారత ఆర్థిక వ్యవస్థలో మహిళలు కీలకమైన భాగం. మహిళలు జాతీయ కార్మిక శక్తిలో మూడింట ఒక వంతు మందిని కలిగి ఉన్నారు. మహిళలు పురుషులతో పోల్చినట్లయితే, భారతీయ మహిళలు తమ సంపాదనలో చాలా ఎక్కువ వాటాను ప్రాథమిక కుటుంబ నిర్వహణకు అందజేస్తారు. దీని ఫలితంగా మహిళల సంపాదన సానుకూలంగా మరియు తక్షణమే పేదరికం మరియు భద్రతను ప్రభావితం చేస్తుంది.

ఇవన్నీ ఉన్నప్పటికీ, సామాజిక సంప్రదాయాలు మరియు లింగ భావజాలం వారి ఉత్పాదకతను పెంచడానికి వీలు కల్పించే వనరులకు ప్రాప్యత మరియు నియంత్రణను కోల్పోతాయి. వ్యవసాయ కార్యకలాపాలకు మహిళలు వెన్నెముకగా ఉంటారు మరియు వ్యవసాయ కూలీలలో అధిక శాతం మహిళలు, అంతేకాకుండా ఫీల్డ్‌వర్క్‌లో 70 శాతం నుండి 80 శాతం మహిళలే పని చేస్తున్నారు.

వ్యవసాయ రంగంలో మహిళలు వ్యవసాయంతో పాటు వ్యవసాయ ఆధారిత పనులు, పశుపోషణ మరియు పాల ఉత్పత్తిలో నిమగ్నమైన వారిలో 85.0 శాతం వరకు మహిళలు ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మహిళల అభివృద్ధిపై ప్రభుత్వ విధానం వివిధ రకాలైన ప్రాధాన్యతలను సంతరించుకున్నది.

'9' వ పంచవర్ష ప్రణాళికలో మహిళలకు సామాజిక మరియు ఆర్థికాభివృద్ధి రంగంలో ప్రయోజనాలను సమీకరించే లక్ష్యంతో, ప్రణాళిక ప్రక్రియ నుండి సంబంధిత మంత్రిత్వ శాఖల కార్యక్ర7మాలలో గుర్తించదగిన మహిళ సాధికారత ప్రణాళికను చేర్చడం, పర్యవేక్షణ మరియు మహిళలకు ప్రయోజనాలు చేరేలా కార్యక్రమాల అమలు పర్చడం. '9' వ పంచవర్ష ప్రణాళిక ప్రతం (1997-2002) ప్రణాళిక ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం మరియు స్వయం సహాయక బృందాల (SHG) ప్రోత్సాహానికి కూడా ప్రాధాన్యతనిచ్చింది. స్వయం సహాయక బృందాలు (SHG) అనునది పేద మహిళల సజాతీయ సమూహం. ఈ సమూహం వారి అభివృద్ధి కోసం ఉమ్మడి ఆసక్తి ఉన్న ప్రాంతాలపై ఏర్పడిన స్వచ్ఛంద సమూహం.

SHG లు సహకార సూత్రాల ఆధారంగా పనిచేస్తాయి మరియు ఒకరికొకరు మద్దతునిచ్చేలా సభ్యులకు ఫోరమ్‌ను అందిస్తాయి. SHG లను సాధికారత సాధనంగా పరిగణించబడుతుంది. సంఘటిత రంగంలో ఆర్థిక వ్యవస్థకు ప్రాప్యత లేని చాలా పేద ప్రజలను SHG లు నిర్వహిస్తాయి.

13.3. స్వయం సహాయక సంఘాలు - ప్రమేయాలు:

స్వయం సహాయక బృందాల యొక్క ముఖ్యమైన ప్రమేయాలను ఈక్రింది విధంగా వివరించవచ్చును. అవి:

- సభ్యులలో పొదుపు మరియు బ్యాంకింగ్ అలవాట్లను పెంపొందించడం.
- ఆర్థిక, సాంకేతిక మరియు నైతిక బలాల నుండి వారిని సురక్షితంగా ఉంచడం.
- ఉత్పాదక ప్రయోజనాల కోసం రుణం పొందడాన్ని ప్రారంభించడానికి అవకాశం కల్పించడం.

- వారి స్వంత ఆర్థిక వ్యవస్థను నిర్వహించడం, ప్రయోజనాలను తమలో తాము పంచుకోవడంలో సామూహిక జ్ఞానం నుండి పొందడం.
- SHG ల యొక్క ఆవశ్యకత మరియు వారి సాధికరతలో దాని ఔచిత్యం కోసం లక్ష్య ప్రాంతంలోని మహిళలకు అవగాహన కల్పించడం.
- మహిళలలో సమూహ భావన కలిగించడం.
- మహిళల విశ్వాసం మరియు సామర్థ్యాలను పెంపొందించడం.
- మహిళల్లో సమిష్టి నిర్ణయం తీసుకోవడాన్ని అభివృద్ధి చేయడం.
- మహిళల్లో పొదుపు అలవాట్లను ప్రోత్సహించడం మరియు వారి స్వంత మూలధన వనరులను సమకూర్చుకోవడం.
- మహిళల అభివృద్ధికి సంబంధించిన సామాజిక బాధ్యతలను చేపట్టే మహిళలను ప్రోత్సహించడం.
- SHG లు ముఖ్యంగా సభ్యులు ఒకరికొకరు సహకారం మరియు మద్దతను అందించుటకు ఫోరమ్‌గా పనిచేస్తుంది.

పై ప్రమేయాలతో పాటు మహిళల ఆర్థిక సాధికారత కొరకు భాగస్వామ్య విధానాన్ని అవలంభించడానికి SHG లు అత్యంత ముఖ్యమైన సాధానాలలో ఒకటిగా పరిగణించబడుతుంది, SHG లు అనునది మహిళలకు ఆశక్తి కల్గించే సమస్యలను చర్చించడానికి మరియు సాధారణ సమస్యల పరిష్కారాలను చూపేందుకు క్రమం తప్పకుండా సమావేశమయ్యే వ్యక్తుల సమూహం.

13.4. స్వయం సహాయక సంఘాల అర్థం:

స్వయం సహాయక బృందాలు (SHG) అనునవి పేద ప్రజల యొక్క చిన్న చిన్న సమూహాలు. SHG సభ్యులు తమ సమస్యలను పరిష్కరించడానికి, ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. SHG లు తమ సభ్యులలో చిన్న పొదుపులను ప్రోత్సహిస్తాయి. ఆ విధంగా సేకరించబడిన పొదుపును జాతీయ బ్యాంకులలో జమ చేయబడుతుంది. ఇది SHG పేరుతో ఉన్న ఉమ్మడి నిధి. SHG దాని సభ్యులకు దాని సాధారణ నిధి నుండి చిన్న చిన్న రుణాలను ఇస్తుంది. SHG అనునది ఒక అనధికారిక సమూహం మరియు ఏదైనా సొసైటీల చట్టం, రాష్ట్ర సహకార చట్టం లేదా భాగస్వామ్య సంస్థ క్రింద నమోదు అనునది కేంద్ర ప్రభుత్వం సర్క్యులర్ RPCD No. ప్రణాళిక BC 13/PL/09.22/90-91 తో **24-07-1991** న విడుదల చేసింది.

స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు ఎవరు సహాయం చేస్తారు? సహేతుకమైన విద్యావంతులు మరియు సహాయకారిగా ఉన్న స్థానిక వ్యక్తి మొదట పేద ప్రజలకు సమూహాలను ఏర్పాటు చేయడానికి సహాయం చేయాలి. అతను లేదా ఆమె పొదుపు యొక్క ప్రయోజనాలు మరియు సమూహాలను ఏర్పాటు చేయడం వలన కలిగే ప్రయోజనాల గురించి వారికి తెలియజేస్తారు. ఈ వ్యక్తిని యానిమేటర్ లేదా ఫెసిలిటేటర్ అంటారు.

13.5. యానిమేటర్ లక్షణాలు:

ఈ క్రింద పేర్కొన్న ఎవరినైనాను యానిమేటర్ కావచ్చును. వారి యొక్క ముఖ్యమైన లక్షణాలను ఈవిధంగా పేర్కొనవచ్చును. అవి:

- రిటైర్డ్ స్కూల్ టీచర్ లేదా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి మరియు స్థానికంగా సుపరిచితుడై ఉండాలి.
- ఆరోగ్య కార్యకర్త లేదా ఒక అభివృద్ధి సంస్థ లేదా రాష్ట్ర ప్రభుత్వ విభాగం యొక్క ఫీల్డ్ ఆఫీసర్ లేదా సిబ్బంది.
- వాణిజ్య బ్యాంకు సిబ్బంది లేదా స్థానిక సహకార బ్యాంకు లేదా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు సిబ్బంది లేదా సొసైటి నుండి ఫీల్డ్ స్టాఫ్.
- ఒక NGO యొక్క క్షేత్ర స్థాయి కార్యకర్త, నిరుద్యోగి అదేవిధంగా ఇతరులకు సహాయం చేయాలనే కోరిక కలిగి ఉండేవారు.
- జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (NABARD) యొక్క వికాస్ వాలంటీర్ వాహిని (VVV) కార్యక్రమంలో సభ్యుడు లేదా పాల్గొనే వారు.

మహిళ SHG లను నిర్వహించడంలో మహిళ యానిమేటర్లు మరింత ప్రభావవంతమైన పాత్రను పోషిస్తారు. యానిమేటర్ ఒంటరిగా సమూహాలను నిర్వహించలేరు. అతనికి లేదా ఆమెకు మార్గదర్శకత్వం, శిక్షణ, రీడింగ్ మరియు మెటీరియల్ ముఖ్యమైనవి అవసరం. అందువలన ఈక్రింది ఏజెన్సీలలో ఒకటి వీటికి సహాయం చేస్తుంది. అవి:

- స్వచ్ఛంద సంస్థ
- ప్రభుత్వేతర సంస్థ (NGO)
- రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి శాఖ
- బ్యాంక్ యొక్క స్థానిక శాఖ

యానిమేటర్ పాత్ర గ్రామాలలో లేదా వారి ఇళ్ళలోని వ్యక్తులలో మాట్లాడతారు. పొదుపు మరియు సమూహ నిర్మాణం యొక్క ప్రయోజనాలను వివరిస్తాడు. అదేవిధంగా బ్యాంకు రుణాల హామి ఎవరికీ ఇవ్వలేదు. గ్రూప్ సభ్యులకు ఒకటి లేదా రెండు ప్రారంభ సమావేశాలను నిర్వహించడానికి సహాయం చేస్తారు.

13.6. స్వయం సహాయక సంఘాల పరిమాణం:

SHG ల యొక్క ఆదర్శ పరిమాణం 10 నుండి 20 మంది సభ్యులు. ముఖ్యంగా పెద్ద సమూహంలో సభ్యులు చురుకుగా పాల్గొనలేరు. అదేవిధంగా చట్టబద్ధంగా ఒక అనధికారిక సమూహం 20 మంది కంటే అధికంగా ఉండకూడదు. ఒక కుటుంబం నుండి, ఒక మహిళను మాత్రమే SHG లలో సభ్యురాలు కావచ్చు. ఈ విధంగా చేయుట వలన మరిన్ని కుటుంబాలను SHG లలో చేరవచ్చును. ప్రతి సమూహంలో సాధారణంగా మహిళలను మాత్రమే సభ్యులుగా ఉంటారు. మహిళ సంఘాలు సాధారణంగా మెరుగైన పనితీరును కనబరుస్తాయి. వారు పొదుపులో మెరుగ్గా ఉంటారు మరియు వారు రుణాలను సక్రమంగా వినియోగించేలా కృషి చేస్తారు.

SHG లలోని సభ్యులకు ఒకే సామాజిక ఆర్థిక నేపధ్యం ఉండాలి. దీనివలన ప్రయోజనం ఇది సభ్యులు ఒకరితో ఒకరు స్వేచ్ఛగా సంభాషించడాన్ని సులభతరం చేస్తుంది. అదేవిధంగా సభ్యులు ఇద్దరూ ధనవంతులు మరియు పేదవర్గాలకు చెందిన వారైతే, పేదవారు తమ భావాలను వ్యక్తీకరించడానికి అరుదుగా అవకాశం పొందవచ్చును.

13.7. SHG లలో సభ్యత్వం:

SHG లలో సభ్యత్వం కోసం ఈక్రింది అంశాలను పరిగణించడం జరుగుతుంది. అవి:

- పేదరిక రేఖకు దిగువన నివసించే కుటుంబాలకు చెందినవారై ఉండాలి.
- నిత్యవసర వస్తువులను కూడా వడ్డీ వ్యాపారులపై ఆధారపడేవారు.
- తలసరి ఆదాయం లక్ష రూపాయల లోపు ఉన్నవారు.
- 2.5 ఎకరాల మించకుండా మెట్టభూమి ఉన్నవారు.
- కచ్చా ఇళ్ళలో నివసించేవారు, సురక్షితమైన త్రాగునీరు అందుబాటులో లేని వారు, కుటుంబంలో నిరక్షరాస్యులైన పెద్దలు ఉండటం మొదలగునవి.

13.8. స్వయం సహాయక సంఘాలు - సమావేశాలు:

స్వయం సహాయక బృందాల సమూహం క్రమం తప్పకుండా సమావేశం కావాలి. ఆదర్శవంతంగా సమావేశాలు ప్రతివారం లేదా కనీసం నెలవారీగా ఉండాలి. SHG ల సభ్యులు క్రమం తప్పకుండా కలుసుకుంటే, వారు సన్నిహితంగా ఉంటారు. దీనివలన ఒకరి కష్టాలను మరొకరు బాగా అర్థం చేసుకోవడానికి సహాపడుతుంది. అదేవిధంగా నిర్భంద హాజరు SHG ల అన్ని సమూహ సమావేశాలకు పూర్తిగా హాజరు కావడం సులభతరం చేస్తుంది. దీనివలన అందరిని సంతృప్తి పరిచేలా పనిచేయడం జరుగుతుంది. సభ్యత్వ నమోదు, నిమిషాల రిజిష్టర్ మొదలైన వాటిని క్రమం తప్పకుండా నమోదు చేయడం ద్వారా SHG లకు ప్రయోజనం చేకూరుతుంది. దీనివలన SHG ల సభ్యులలో నమ్మకాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది.

అన్ని లావాదేవిల కోసం సరళమైన స్పష్టమైన పుస్తకాలు నిర్వహించబడతాయి. గ్రూపులోని సభ్యులెవరూ పుస్తకాలను నిర్వహించలేకపోతే, SHG లు బయటి సహాయం తీసుకోవచ్చును. అదేవిధంగా యానిమేటర్ సహాయం కూడా తీసుకోవచ్చును. ముఖ్యంగా సమావేశ సమయంలో అన్ని రిజిస్టర్లు మరియు ఖాతా పుస్తకాలు వ్రాయబడాలి.

13.9. స్వయం సహాయక సంఘాల విధులు:

SHG ల ప్రధానమైన విధులను ఈక్రింది రీతిలో వివరించవచ్చును. అవి:

13.9.1. పొదుపు:

SHG ల లోని సభ్యులెందరూ క్రమం తప్పకుండా చిన్న మొత్తాన్ని ఆదా చేస్తారు. ఆ మొత్తం తక్కువగా ఉండవచ్చు. కానీ పొదుపు అనునది సభ్యులందరితో ఒక క్రమమైన మరియు నిరంతర అలవాటుగా ఉండాలి.

13.9.2. మొదట పొదుపు - తరువాత క్రెడిట్:

SHG ల ప్రధానమైన విధి మొదట పొదుపు ఆ తరువాత క్రెడిట్ అనునది ప్రతి SHG యొక్క సభ్యుని నినాదం. SHG ల సభ్యులు చిన్న పొదుపులను ప్రారంభించినప్పుడు స్వీయ ఆధారపడటం వైపు ఒక అడుగు వేస్తారు. ఆ విధంగా SHG సభ్యులు పొదుపు మరియు అంతర్గత రుణాల ద్వారా ఆర్థిక క్రమశిక్షణను నేర్చుకుంటారు.

13.9.3. అంతర్గత రుణాలు:

SHG ల ద్వారా లభించే అంతర్గత రుణాల ద్వారా పొదుపు మొత్తాన్ని సభ్యులకు రుణాలు ఇవ్వడానికి ఉపయోగించాలి. ఆ విధంగా లభించే ప్రయోజనం, మొత్తం, వడ్డీ, తిరిగి చెల్లించే షెడ్యూల్ మొదలైన వాటిని స్వయం సహాయక బృందం స్వయంగా నిర్ణయించాలి.

13.9.4. సమస్యల పరిష్కారం:

SHG ల ద్వారా సరైన ఖాతాలను ఉంచాలి. సమస్యలను చర్చించడం, ప్రతి సమావేశంలో, సమావేశంలోని సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పరిష్కారాలను కనుగొనడానికి ప్రయత్నించేలా SHG ని ప్రోత్సహించాలి. వ్యక్తిగతంగా, పేద ప్రజలు బలహీనంగా ఉంటారు, వారి సమస్యలను పరిష్కరించడానికి వనరులు లేవు. అందువలన SHG ల సమూహం దాని సభ్యులకు సహాయం చేయడానికి ప్రయత్నించినప్పుడు, వారు ఇబ్బందులను ఎదుర్కొవడం మరియు పరిష్కారాలను కనుగొనడం సులభం.

13.9.5. బ్యాంకుల నుండి రుణం తీసుకోవడం:

భారతదేశంలోని ఏదైనా జాతీయ చేయబడిన బ్యాంకుల నుండి రుణం తీసుకొని దాని సభ్యులకు రుణంగా ఇస్తుంది. ఈవిధంగా తీసుకున్న రుణాన్ని SHG ల సభ్యులు సమానంగా రుణాన్ని అందుకోని చిన్న తరహా లేదా కుటీర పరిశ్రమలను లేదా చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించి స్వయం సంపృద్ధిని సాధించుటకు SHG లు సహాయపడతాయి.

13.10. స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక అక్షరాస్యత:

భారతదేశంలో స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక అక్షరాస్యత కల్పించుటకు ముఖ్యమైన అంశాలు ఈవిధంగా ఉన్నాయి. అవి:

- స్వయం సహాయక సంఘాల పొదుపు ఖాతాలపై కె.వై.సి. నిబంధనలు.
- మార్జిన్ మరియు సెక్యూరిటీ నిబంధనలు
- స్వచ్ఛంద పొదుపు
- స్వయం సహాయక సంఘాలకు యోగ్యమైన పత్రాల అందచేత మరియు క్రమం తప్పకుండా తిరిగి చెల్లింపులు మరియు ఖాతాల నిర్వహణ.
- స్వయం సహాయ సంఘాల క్రమానుగత సమావేశాలు, సక్రమ పొదుపు మరియు సాధారణ అంతర్గత రుణాలు.

- స్వయం సహాయక సంఘంగా ఏర్పడుటకు ప్రధానమైన కారణం, సంఘానికి, పొదుపు మరియు రుణ సౌకర్యాల కొరకు.
- ఖాతా తెరచుటకు అందరు కార్యనిర్వాహకుల కె.వై.సి.
- స్వయం సహాయక సంఘం తరపున ఖాతా తెరచుటకు.
- కార్యనిర్వాహకులను అనుమతిస్తూ తీర్మానం. అంతేకాకుండా పొదుపు ఖాతా తెరచుటకు, స్వయం సహాయక సంఘంలోని సభ్యులందరి కె.వై.సి. ధృవీకరణ అవసరం ఉండదు. కేవలం కార్యనిర్వాహక వర్గం యొక్క కె.వై.సి. సరిపోతుంది. అయితే, కార్యనిర్వాహణ వర్గాన్ని, ఖాతా తెరచుటకు స్వయం సహాయక సంఘం అనుమతించినట్లు, తీర్మానం సమర్పించవలెను.

13.11. మార్జిన్ మరియు సెక్యూరిటీ నిబంధనలు:

బ్యాంకులు, స్వయం సహాయక సంఘాలకు వారి యొక్క నిధి ఆధారంగా, రుణం మంజూరు చేస్తుంది. ఉదాహరణకు, సంఘం నిధి రూ.10,000/- (నగదు + పొదుపు ఖాతాలలో నిల్వ + సభ్యులకు జారీ చేసిన రుణం) ఉన్నట్లయితే, రుణ మొత్తం రూ.10,000/- నుండి రూ.40,000/- వరకు పొందవచ్చును. అంతేకాకుండా స్వయం సహాయక సంఘాలు, రుణం కొరకు ఏ విధమైన తాకట్టు పెట్టనవసరం లేదు. దాని కొరకు ఈక్రింది షరతులు నెరవేరతే, నిధికి నాలుగురెట్లకు మించి పొందడం సాధ్యమౌతుంది. అవి:

- స్వయం సహాయక సంఘాలు ప్రారంభ కాలం.
- స్వయం సహాయక సంఘాలు విజయవంతంగా పనిచేయుట.
- పూర్వపు రుణాలు సకాలంలో తిరిగి చెల్లించడం.
- రుణ సౌకర్యాన్ని బాధ్యతాయుతంగా వినియోగించడం.

13.12. స్వచ్ఛంద పొదుపు:

స్వయం సహాయక సంఘ సభ్యునిగా, సాధారణంగా, వార / పక్ష / నెలవారీ సమావేశాలలో, కొంత నిర్ణీత మొత్తం, పొదుపు కొరకు తప్పనిసరిగా ఇస్తారు. కొంతకాలానికి, మీ సంపాదన లేదా పొదుపు సామర్థ్యం బాగా పెరిగి, అవి ఇతర సభ్యుల కన్నా అధికంగా ఉండవచ్చు. నిర్ణీత మొత్తానికి మించి, స్వచ్ఛందంగా మిగతా సభ్యుల కన్నా ఎక్కువ పొదుపు చేయవచ్చును.

SHG లలో ఒక సభ్యుడు రెండు విధాలుగా పొదుపు చేయవచ్చును. అవి:

- ఒకటి సంఘం నిర్ణయించిన మొత్తం.
- రెండు స్వచ్ఛందంగా పొదుపు చేసే మొత్తం.

సంఘం సభ్యుల భవిష్యత్తు అవసరం కొరకు, మీరు వ్యక్తిగతంగా ఖాతా తెరవవచ్చును. ప్రస్తుత ప్రాధమిక ఖాతాలో ఈ సొమ్మును జమచేసి పునరుద్ధరించవచ్చును లేదా మిగిలిన మొత్తం (సంఘం నిర్ణయించిన నిర్ణీత మొత్తం కన్నా అదనంగా) సంఘంలోనే ఉంచి, స్వచ్ఛందంగా పొదుపు చేయవచ్చు. స్వచ్ఛంద పొదుపును ప్రత్యేకంగా లెక్కించడానికి, తగిన విధానం,

సంఘానికుందని రూడిపరచుకోవలెను.

స్వచ్ఛంద పొదుపు రెండు విధాలుగా పరిగణించవచ్చును.

మొదటిది - సంఘం యొక్క నిధిలో భాగం కాకుండా.

రెండవది - నిధిలో భాగంగా, సంఘ సభ్యులకు వినియోగించుట కొరకు.

రెండవ విధానంలో స్వచ్ఛంద పొదుపు మొత్తం, సంఘానికి రుణం జారీ చేయుటకు లెక్కించబడుతుంది. అందువలన బ్యాంకు నుండి అధిక రుణం అందుతుంది. సభ్యులు స్వచ్ఛందంగా పొదుపు చేసిన నిష్పత్తిలో వారికి వడ్డీ రాబడి లేదా డివిడెంట్ చెల్లించే నిర్ణయం, సభ్యులందరు కలిసి తీసుకుంటారు.

13.13. స్వయం సహాయక సంఘాల అంతర్గత రుణం:

స్వయం సహాయక సంఘాల పొదుపు ద్వారా తగినంత సొమ్ము కూడబెట్టిన సంఘాలు (ఉదాహరణకు మూడు నుండి ఆరు నెలల కాలం) సభ్యులు పొదుపు చేసిన మొత్తం హామిగా, వినియోగ అవసరాలకు లేదా అదనపు ఆదాయం సంపాదించుటకు పెట్టుబడి కొరకు రుణం ఇవ్వబడుతుంది.

సంఘం సభ్యుల అవసరాల ప్రాధాన్యత ఆధారంగా ఈ రుణాలు ఈక్రింది విధంగా ఇవ్వబడతాయి.

అవి:

- ఉమ్మడి నిధి నిర్వహించడం వలన సభ్యుల పరస్పర ఆర్థిక అవసరాలు నెరవేరడమే కాకుండా, ఆర్థిక నిర్వహణలో వారు నైపుణ్యం సాధిస్తారు.
- సభ్యులకు రుణం కల్పించిన అనుభవంతో, వడ్డీ రేట్లు నిర్ణయించుట, రుణ కాలపరిమితులు నిర్ణయించుట, రుణాల వసూలు మొదలైన విషయాలలో పరిజ్ఞానం మెరుగవుతుంది.
- రుణం యొక్క వినియోగం, రుణ మొత్తం, వడ్డీ రేటు మరియు తిరిగి చెల్లించే కాలం మొదలగునవి సభ్యులు నిర్ణయిస్తారు. అంతేకాకుండా, స్వయం సహాయక సంఘాల యోగ్యత సూత్రాలు ఈక్రింది విధంగా వివరించవచ్చును.

13.13.1. సకాలంలో తిరిగి చెల్లింపులు:

రుణాలు ఇవ్వడం, పుచ్చుకోవడం ముఖ్యంగా, నమ్మకంపై, వ్యక్తి యొక్క ఆర్థిక స్థోమతపై ఆధారపడి ఉంటుంది. వాయిదాలు సకాలంలో తిరిగి చెల్లించడం, రుణ గ్రహీత బాధ్యత, వాయిదాలు ఆలస్యంగా చెల్లించవలసిన ఎక్కువ వడ్డీ చెల్లించవలసి వస్తుంది. అంతేకాకుండా సంఘం పరపతి చరిత్ర దిగజారీ, పరపతి మూల్యాంకనం (క్రెడిట్ స్కోర్) తగ్గడం కారణంగా, భవిష్యత్తులో రుణం పొందడం కష్టమౌతుంది.

13.13.2. వ్యక్తిగత సభ్యుల క్రెడిట్ స్కోరు:

క్రెడిట్ స్కోర్ అనగా, పరపతి సమాచార సంస్థలు, గణాంకాల ద్వారా ఒక వ్యక్తి ఆర్థిక స్థోమత లెక్కించగా వచ్చిన

సంఖ్య. దీని ఆధారంగా, బ్యాంకులు, ఒక వ్యక్తి రుణం తిరిగి చెల్లించగలదా లేదా అని అంచనా వేస్తారు. క్రెడిట్ స్కోర్, పరపతి చరిత్రపై ఆధారపడి ఉంటుంది. ఈ సంఖ్య 300-900 మధ్యలో ఉంటుంది. ఈ సంఖ్య ఎంత అధికంగా ఉంటే, వారి ఆర్థిక స్థోమత అంత చక్కగా ఉన్నట్లు భావించాలి.

13.13.3. SHG **ల ఖాతా వ్రాయుట: (**Book Keeing**)**

స్వయం సహాయక సంఘాలలో, అన్ని ఆర్థిక లేదా ఆర్థికేతర లావాదేవీలు, పారదర్శకంగా ఉన్నప్పుడు, సభ్యులలో నమ్మకం, విశ్వాసం, ధైర్యం పెరుగుతుంది. ఖాతా పుస్తకాలు, సభ్యుల నమోదు చిట్టా, మినిట్స్ పుస్తకం, హాజరు పుస్తకం మరియు నగదు ఖాతా మొదలగునవి నిర్వహిస్తూ, లావాదేవిలు సక్రమంగా నమోదు చేయవలెను.

13.14. భారతదేశంలో స్వయం సహాయక సంఘాల ఆవిర్భావం:

భారతదేశంలో SHG ల మూలాన్ని 1972వ సంవత్సరంలో స్వయం ఉపాది మహిళా సంఘం (SEWA) స్థాపనలో ప్రారంభమైనది. అంతకుముందు కూడా SEWA వ్యవస్థీకరణలో ప్రయత్నం జరిగింది. ఉదాహరణకు, 1954 వ సంవత్సరంలో, అహ్మదాబాద్‌లోని టెక్స్‌టైల్ లేబర్ అసోసియేషన్ (TLA) మిల్లు కార్మికుల కుటుంబాలకు చెందిన మహిళలకు కుట్టు, అల్లడం మొదలైన నైపుణ్యాలలో శిక్షణానిచ్చేందుకు దాని మహిళా విభాగాన్ని ఏర్పాటు చేశారు. అసంఘటిత రంగంలోని వివిధ వృత్తుల వారికి మరియు విధి వ్యాపారులకు మొదలగు స్వయం ఉపాధి పొందిన మహిళ కార్మికులు, వారి ఆదాయాలను పెంచే లక్ష్యంతో, NABARD 1992 వ సంవత్సరంలో, SHG బ్యాంక్ లింకేజ్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసింది, ఇది నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సూక్ష్మ ఆర్థిక ప్రాజెక్ట్. 1993 వ సంవత్సరం నుండి NABARD, భారతీయ రిజర్వ్ బ్యాంక్‌తో పాటు, బ్యాంకులలో పొదుపు బ్యాంక్ ఖాతాలను తెరవడానికి SHG లను అనుమతించింది. స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్ గార్ యోజన 1999వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధిని పెంపొందించే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టబడినది. దీని ఆ తరువాత 2011 వ సంవత్సరంలోజాతీయ గ్రామీణ జీవనోపధి మిషన్ (NRLM) గా పరిణామం చెందినది.

పట్టిక 13.1

భారతదేశంలో వివిధ రాష్ట్రాలలో SHG ల సభ్యత్వం

క్ర.సం.	రాష్ట్రం	సభ్యులు	ఎస్.సి.	ఎస్.టి.	మైనారిటి	ఇతరులు	మొత్తం	పి.డబ్ల్యూ.డి.
1	ఆంధ్రప్రదేశ్	8,20520	1742098	524284	301922	5740577	8308881	123865
2	అస్సాం	323802	352102	651913	1072577	1504675	3581267	3097
3	బీహార్	1011422	2911706	213415	1315561	7264603	11705285	4502
4	ఛత్తీస్‌ఘడ్	239550	282804	1089409	15802	1171125	2559140	107602
5	గుజరాత్	267637	298101	827025	76324	1474590	2676040	29989
6	జార్ఖండ్	270113	542884	1105345	185323	1524347	3357899	19933
7	కర్ణాటక	242664	539808	245009	147204	1993388	2925409	113801
8	కేరళ	254050	422830	74431	659738	2473503	3630502	104982
9	మధ్యప్రదేశ్	406435	856764	1685624	66659	1931277	4540324	67315
10	మహారాష్ట్ర	586226	782053	890895	209056	4020714	5902718	111473
11	ఒడిస్సా	522899	1012118	1317345	83969	3004745	5418177	86688
12	రాజస్థాన్	242964	664221	873940	82301	1079161	2699623	62608
13	తమిళనాడు	314672	1065051	64143	151161	2385156	3665511	368773
14	తెలంగాణ	437817	983818	611833	141605	2856207	4593463	16687
15	ఉత్తరప్రదేశ్	649465	2360028	69565	426451	3979647	6835691	263638
16	పశ్చిమబెంగాల్	1029078	3511100	752375	2794683	3653019	10711177	91995
	మొత్తం	**7619314**	**18327486**	**10996551**	**7730336**	**46056734**	**83111107**	**1576948**

ఉత్తర ఈశాన్య రాష్ట్రాలు

1	హర్యానా	53768	265704	231	38819	254662	559416	2207
2	హిమాచల్ ప్రదేశ్	41725	103173	16253	3250	215446	338122	3134
3	జమ్ము- కాశ్మీర్	68697	72090	38426	2665	450683	563864	4299
4	పంజాబ్	37048	255220	7	13667	105294	374188	4170
5	ఉత్తరాఖండ్	49595	96684	20304	20070	235118	372176	10455
	మొత్తం	**250833**	**792871**	**75221**	**78471**	**1261203**	**2207766**	**24265**

తూర్పు ఈశాన్య రాష్ట్రాలు

1	అరుణాచల్ ప్రదేశ్	5265	93	40606	761	2437	43897	1085
2	మణిపూర్	5192	1037	12770	5626	36375	55808	315
3	మేఘాలయ	42760	4029	393957	14773	4040	416799	5324
4	మిజోరాం	8857	105	72760	0	8	72873	1276
5	నాగాలాండ్	13123	115	113556	3	260	113934	1025
6	సిక్కిం	5403	3037	19435	5679	22592	50743	747
7	త్రిపుర	42930	90419	132324	29180	134768	386691	2839
	మొత్తం	**123530**	**98835**	**785408**	**56022**	**200480**	**1140745**	**12611**

కేంద్ర పాలిత ప్రాంతాలు

1	అండమాన్ నికోబార్ దీవులు	1081	7	256	1773	8716	10752	111
2	గోవా	3559	1075	8597	3688	32539	45899	109
3	లడఖ్	519	2	4139	13	161	4315	34
4	లక్షద్వీప్	323	1	3657	24	0	3682	104
5	పుదుచ్చేరి	4027	12977	193	1855	36650	51675	804
6	దాద్రానగర్ హవేలి మరియు డామన్-డయ్యూ	792	275	6882	14	1298	8469	81
	మొత్తం	**10301**	**14337**	**23724**	**7367**	**79364**	**124792**	**1243**
	దేశం మొత్తం	**8003978**	**19233529**	**11880904**	**7872196**	**47597781**	**86584410**	**1615067**

సేకరణ: NRLM **భారతదేశం 15-11-2022.**

పై పట్టిక 13.1 ద్వారా దేశంలో వివిధ రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో 15-11-2022 నాటికి స్వయం సహాయక బృందాల సభ్యుల సంఖ్యను వివరించబడినది. దేశం మొత్తం సభ్యుల సంఖ్య 80,03,978 కి చేరుకున్నది. మొత్తం సభ్యులలో ఎస్.సి. ల సంఖ్య 1,92,33,529 లు ఉన్నారు. ఎస్.టి. ల సంఖ్య 1,18,80,904 లు ఉన్నారు. మొత్తం సభ్యులలో మైనారిటీ సభ్యుల సంఖ్య 78,72,196 లు ఉన్నారు. ఇతర సభ్యుల సంఖ్య 4,75,97,781 లు ఉన్నారు.

13.15. ఆంధ్రప్రదేశ్‌లో స్వయం సహాయక సంఘాలు:

దేశవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల పనితీరుపై నాబార్డ్ రూపొందించిన నివేదిక ప్రకారం 2019-20 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ స్వయం సహాయక సంఘాల పొదుపులో దక్షిణాది రాష్ట్రాలలో మొదటి స్థానంలో ఉన్నది. అదేవిధంగా 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా దేశంలో కెల్లా అగ్రస్థానం సాధించినది.

స్వయం సహాయక సంఘాల పొదుపు పెరగడమే కాకుండా వారి అప్పులు కూడా తగ్గాయని నాబార్డ్ పేర్కొన్నది. 2019-20 ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘాల పొదుపు రూ.4,153.37 కోట్లు పెరిగింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పొదుపులో ఆంధ్రప్రదేశ్ SHG ల పొదుపు 29.17 శాతం ఉన్నది. అప్పులు అదేకాలంలో రూ.5,940.97 కోట్ల మేర తగ్గాయి. గత 2 సంవత్సరాల కాలంలో వై.ఎస్.ఆర్. ఆసరా పథకాన్ని అమలు చేయడంతో పాటు, సకాలంలో రుణాల కిస్తీలను చెల్లించిన సంఘాలకు సున్నా వడ్డీ రాయితీలను SHG సభ్యుల ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. తద్వారా మహిళ సంఘాల కార్యకలాపాలు ఊపందుకున్నాయి. దక్షిణాది రాష్ట్రాలలో SHG ల పొదుపును ఈక్రింది పట్టిక ద్వారా వివరించవచ్చును.

పట్టిక 13.2.

దక్షిణాది రాష్ట్రాలలో SHG ల సొమ్ము (2020-21)

క్రమ సంఖ్య	రాష్ట్రం	సంఘాల సంఖ్య	రుణాల మంజూరు (రూ. కోట్లలో)
1	ఆంధ్రప్రదేశ్	4,16,621	14,609.84
2	కర్ణాటక	2,16,788	4,692.45
3	కేరళ	1,54,691	4,638.49
4	పుదుచ్చేరి	6,410	191.26
5	తమిళనాడు	1,99,988	6,510.22
6	తెలంగాణ	3,42,801	7,818.25

సేకరణ 2021-జులై 16 SHG డేటా ప్రకారం

పై పట్టికలోని సమాచారం ప్రకారం దక్షిణాది రాష్ట్రాలలోని SHG ల పొదుపు సొమ్మును మరియు సంఘాలకు బ్యాంకులు చెల్లించిన రుణాలను వివరించబడినది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూ.10,58,053 SHG ల సంఖ్యతో, రూ.10,933.04/- కోట్లతో దక్షిణాది రాష్ట్రాలలో అగ్రగామిగా ఉన్నది. దీని తరువాత తమిళనాడు రూ.9,03,102/- SHG సంఘాలతో రెండవ స్థానంలో, పొదుపు సొమ్ములో 3 వ స్థానంలో ఉన్నది. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం రూ.7,28,018/- SHG సంఘాలతో, పొదుపు సొమ్ములో రెండవ స్థానంలో ఉన్నది. అదేవిధంగా SHG లకు బ్యాంకు రుణాలలో ఆంధ్రప్రదేశ్ 4,16,621 సంఘాలకు, రూ.14,609.84/- కోట్ల రుణాలు అందించింది. ఆ తరువాత స్థానంలో

తెలంగాణ రాష్ట్రం, మూడవ స్థానంలో రుణాల మంజూరులో తమిళనాడు ఉన్నది.

13.16. స్వయం సహాయక సంఘాల ప్రయోజనాలు:

స్వయం సహాయక సంఘాల ప్రయోజనాలను ఈక్రింది విధంగా వివరించవచ్చును. అవి:

13.16.1. సాంఘిక దురాచారాలను ఎదుర్కోవడం:

మద్యపానం, మాదక ద్రవ్యాల వ్యసనం, జూదం మరియు అనేక ఇతర సమస్యలను మరియు సాంఘిక దురాచారాలను అధిగమించడంలో స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయి.

13.16.2. మహిళ సాధికారత:

మహిళ స్వయం సహాయక సంఘాలు తమ సభ్యులను సామాజిక పరిమితుల నుండి స్వతంత్రంగా చేస్తాయి. మహిళలు స్వతంత్ర నిర్ణయాలు తీసుకునేలా అనుమతిస్తాయి. అంతేకాకుండా మహిళలు గ్రామ సభలలో చురుకైన పాత్ర పోషించుటకు స్వయం సహాయక సంఘాలు కృషి చేస్తాయి.

13.16.3. ప్రజాస్వామ్యంలో మహిళల భాగస్వామ్యం:

దేశంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర రంగాలలో మరియు స్థానిక ప్రభుత్వాలకు సంబంధించిన పాలనకు సంబంధించిన అంశాలలో చురుకుగా పాల్గొంటాయి. దీని అర్థం సమాజంలోని బలహీన మరియు అట్టడగు వర్గాలను స్థానిక పాలనలో భాగస్వామ్యం చేయుటలో స్వయం సహాయక సంఘాలు కృషి చేస్తాయి.

13.16.4. ఉపాధి అవకాశాలను పెంచడంలో కృషి చేస్తుంది:

SHG ల వలన గ్రామీణ భారతదేశంలో ఉపాధి అవకాశాలను పెంచడంలో కృషి చేస్తుంది. అంతేకాకుండా SHG లు గ్రామీణ సమాజంలో సూక్ష్మ స్థాయి వ్యవస్థాపకతను ప్రారంభించడంలో సహాయపడుతుంది. అదేవిధంగా, వ్యవసాయంపై ఎక్కువగా ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. దానితో పాటు వ్యవసాయేతర రంగంపై ఆధారపడేటట్లు చేస్తుంది.

13.16.5. ప్రభుత్వ పథకాలను సులభంగా పొందడం:

భారతదేశం కేంద్ర మరియు రాష్ట్రాల ప్రభుత్వాల పథకాలు అధికంగా సమాజంలోని అట్టడగు వర్గాలకు ఉద్దేశించబడినది. ఈవిధమైన వ్యక్తులను చేర్చడం మరియు గుర్తించడం చాలా కష్టమౌతుంది. అందువలన వారు ఒక సమూహంగా ఉన్నట్లయితే, సహాయం అవసరమైన వారిని త్వరగా మరియు సమర్థవంతంగా గుర్తించడం ప్రభుత్వాలకు సులభమవుతుంది.

13.16.6. జీవన ప్రమాణాన్ని మెరుగుపరుస్తుంది:

SHG ల ఏర్పాటు ద్వారా వారి యొక్క జీవన ప్రమాణాన్ని మెరుగుపరచుటలో ఉపయోగపడుతుంది. ఆర్థిక చేయూత కోసం SHG ల సామూహిక బృందం యొక్క ప్రయత్నం సమాజంలోని వివిధ బలమైన వర్గాల జీవన ప్రమాణం, కుటుంబ నియంత్రణ మరియు ఆరోగ్య సంరక్షణ మొదలైన వాటిలో మెరుగుదలను పెంపొందిస్తుంది.

13.16.7. ఆర్థిక క్రమశిక్షణ:

స్వయం సహాయక సంఘాల సభ్యులను వివిధ జాతీయం చేయబడిన బ్యాంకులలో పొదుపు ఖాతాలను తెరవడానికి ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా మెరుగైన జీవన పరిస్థితులు, పొదుపు, విద్య, వైద్యం మరియు కుటీర చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేయుటలో స్వయం సహాయక సంఘాలు కృషి చేస్తాయి.

13.17. స్వయం సహాయక సంఘాల పరిమితులు:

స్వయం సహాయక సంఘాల యొక్క పరిమితులను ఈక్రింది విధంగా వివరించవచ్చును.

13.17.1. ప్రభుత్వం మరియు NGO లపై ఎక్కువగా ఆధారపడటం:

మన దేశంలో SHG ల సభ్యులు ప్రభుత్వం మరియు NGO లపై అధికంగా ఆధారపడుతున్నాయి. ముఖ్యంగా SHG లు తమ మనుగడ కోసం ప్రమోటర్ ఏజెన్సీలపై ఎక్కువగా ఆధారపడుతున్నాయి. అదే సమయంలో ఈ ఏజెన్సీలు తమ మద్దతుగా ఉపసంహరించుకున్నట్లయితే, స్వయం సహాయక సంఘాలు తీవ్రంగా నష్టపోతున్నాయి.

13.17.2. అర్హత కలిగిన ఫెసిలిటేటర్ లేకపోవడం:

SHG లను సక్రమంగా నిర్వహించడానికి సంబంధించిన ఫెసిలిటేటర్‌లకు వృత్తిపరమైన శిక్షణ లేకపోవడం వలన స్వయం సహాయక సంఘాలకు నిర్వహణ సమస్యలను ఎదుర్కొంటున్నాయి.

13.17.3. సాంకేతిక నైపుణ్యత మరియు అప్-గ్రేడేషన్ సమస్య:

దేశంలో అధిక శాతం స్వయం సహాయక సంఘాలకు సాంకేతిక నైపుణ్యం మరియు అప్-గ్రేడేషన్ లోపం ఉన్నది. తద్వారా చాలా SHG లు నూతన సాంకేతిక ఆవిష్కరణలు మరియు నైపుణ్యాలను ఉపయోగించుకోవడం లేదు. ఎందువలన అనగా, నూతన సాంకేతిక పద్ధతులకు సంబంధించి పరిమితమైన అవగాహన ఉన్నందువలన, అదేవిధంగా వాటిని ఉపయోగించుకోవడానికి అవసరమైన నైపుణ్యాలు లేనందువలన అదేవిధంగా, గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించే సమర్థవంతమైన యంత్రాంగాల కొరత ఉంటుంది.

13.17.4. SHG లు నైపుణ్యత లేని వారిచే నిర్వహించబడతాయి:

SHG ల సభ్యులకు వృత్తినైపుణ్యత ఉండదు. దీనివలన SHG ల యొక్క విస్తరణ మరియు అభివృద్ధిని ప్రోత్సహించదు. ఇది సభ్యుల వేతనాల పెంపుదలకు మరియు వారి జీవన మెరుగుదలకు అనుమతించదు. దీని ద్వారా SHG ల యొక్క అకౌంటింగ్‌లో లోపాలు మరియు నిధుల దుర్వినియోగానికి దారితీస్తుంది.

13.17.5. అల్ప భద్రత:

స్వయం సహాయక సంఘాలు ఎక్కువగా నమోదు చేయబడవు. సభ్యుల మధ్య విశ్వాసం ఆధారంగా మాత్రమే ఇవి నడుస్తాయి. అంతేకాకుండా, SHG ల సభ్యులు చేసే పొదుపులు సురక్షితంగా ఉండకపోవచ్చును. ఇది సభ్యుల మధ్య అపనమ్మకాన్ని కలిగిస్తుంది.

13.18. ముగింపు:

భారతదేశంలో స్వయం సహాయక బృందాలు 30-05-2022 సంవత్సరం నాటికి దాదాపు 74.80 లక్షల స్వయం సహాయక బృందాలు పనిచేస్తున్నాయి. భారతదేశంలో మొట్టమొదటి సారి 1991-92 వ సంవత్సరంలో NABARD స్వయం సహాయక సంఘాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం ప్రారంభించినది. ఆవిధంగా నాబార్డ్ SHG ల ఉద్యమానికి ప్రారంభ సూచిక. అదేవిధంగా, 1993 వ సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) కూడా SHG లను బ్యాంకులలో పొదుపు ఖాతాలను తెరవడానికి అనుమతించింది. తద్వారా బ్యాంకు సేవలను పొందే సదుపాయం SHG ల ఉద్యమానికి పెద్ద ఊపునిచ్చింది. మనదేశంలో SHG ల ఉద్యమం బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ప్రధానమైనది ఆంధ్రప్రదేశ్. SHG ల మొత్తం 69,25,963 లక్షల సభ్యులు మరియు 6,52,541 లక్షల స్వయం సహాయక సంఘాలు ఆంధ్రప్రదేశ్‌లో SHG ల నియంత్రణ వెలుగు పథకంలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో అమలు చేయబడుతున్నది. స్వయం సహాయక సంఘాల పితామహుడిగా మహమ్మద్ యూనస్‌ను అంటారు. 1976 వ సంవత్సరంలో బంగ్లాదేశ్‌కు చెందిన ఆచార్య మహమ్మద్ యూనస్ ఈ భావనను విజయవంతంగా ప్రయోగించారు. ఆవిధంగా మన దేశంలో, కొన్ని NGO లు 1987-88 వ సంవత్సరంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టాయి. NABARD 1991-92 వ సంవత్సరంలో పైలెట్ ప్రాజెక్టు ప్రాతిపదికన SHG పథకాన్ని చేపట్టింది. ఆ తరువాత దేశంలోని అన్ని రాష్ట్రాలకు SHG విస్తరించింది.

13.19. మాదిరి పరీక్ష ప్రశ్నలు:

I వ్యాసరూప ప్రశ్నలు:

1) స్వయం సహాయక సంఘాలు అనగానేమి? ప్రమేయాలను, SHG ల స్వరూపాన్ని వివరించండి?

2) స్వయం సహాయక సంఘాల అభివృద్ధి క్రమాన్ని వివరణాత్మకంగా విశ్లేషించండి?

II సంక్షిప్త వ్యాసరూప ప్రశ్నలు:

1) SHG ల పరిమాణ క్రమాన్ని వ్రాయండి?

2) స్వయం సహాయక సంఘాల విధులను వివరించండి?

3) స్వయం సహాయక సంఘాల ప్రమేయాలను వివరించండి?

4) స్వయం సహాయక సంఘాల పరిమితులను వివరించండి?

III సంక్షిప్త ప్రశ్నలు:

1) స్వచ్ఛంద పొదుపు అనగానేమి?

2) ఆర్థిక అక్షరాస్యత అనగానేమి?

3) భారతదేశంలో స్వయం సహాయక సంఘాల ఆవిర్భావం?

13.20. ఆచూకి గ్రంధాలు:

1. APMAS (2003), స్వయం సహాయక సంఘాల బ్యాంకుల లింక్‌జిపై ఒక పరిశోధన, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.
2. బామిస్కర్. B.S. (2003), స్థానిక ప్రభుత్వాలలో మహిళల భాగస్వామ్యం - గ్రామీణ ప్రాంతాలు. సామాజిక శాస్త్రం. న్యూఢిల్లీ.
3. దేశ్‌ముఖ్, రణదేవ్, J. (2003), స్వయం సహాయక సంఘాలలో మహిళల ప్రభావం - పంచాయితీ రాజ్ సంస్థలు, సూచనలు మరియు లింకేజిలు, సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ మరియు అభివృద్ధి, న్యూఢిల్లీ.
4. ప్రణాళిక సంఘం, (2002), పేదరిక అంచనా 2000, భారత ప్రభుత్వం.
5. రామకృష్ణ R, (2006), SHG ల బ్యాంక్ లింకేజి విధానంలో నిర్వహణ సాంకేతిక వ్యవస్థ, నాబార్డ్, న్యూఢిల్లీ.
6. రావు. S, (2005), మహిళ స్వయం సహాయక సంఘాలు మరియు పేదవారి కొరకు నగదు, ఆంధ్రప్రదేశ్ ఒక పరిశీలన, న్యూఢిల్లీ.
7. నందా, Y.S., (2005). బ్యాంక్ లింకేజి సామర్థ్యం, స్వయం సహాయక సంఘాలు మరియు బ్యాంకులు, నాబార్డ్, న్యూఢిల్లీ.
8. మంజునాథ. S. (2013), స్వయం సహాయక సంఘాల పాత్ర గ్రామీణాభివృద్ధిలో కర్ణాటక, ఇండియా, అంతర్జాతీయ పరిశోధన జర్నల్, సామాజిక శాస్త్రాలు (సెప్టెంబర్), 2 (9), PP 23-25.

- డా॥ షేక్. అమీర్.

పాఠం - 14

గ్రామీణాభివృద్ధిలో సహకార సంస్థలు

14.0. లక్ష్యం:

ఈ పాఠ్య భాగము చదివిన తరువాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

- సహకారం మరియు సహకార సూత్రాలను నిర్వచించడం.
- భారతదేశంలో సహకార సంఘాల పరిణామాన్ని గుర్తించడం.
- ఇతర సంస్థలతో సహకార సంస్థయొక్క లక్షణ లక్షణాలను సరిపోల్చడం.
- సహకార సంఘాలు వాటి పనితీరులో పురోగతి మరియు సమస్యలను మరియు గ్రామీణాభివృద్ధిలో వాటి సామర్థ్యాన్ని సమీక్షించడం.
- మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో సహకార సంస్థల ఔచిత్యాన్ని సరిపోల్చడం గురించి తెలుసుకోగలరు.

పాఠ్య నిర్మాణ క్రమం:

14.1. పరిచయం

14.2. సహకారం యొక్క అర్థం మరియు నిర్వచనం

14.3. భారతదేశంలో సహకార పరిణామం యొక్క సహకార సూత్రాలు

14.4. సహకార సంఘాల లక్షణాలు

14.5. నాన్-క్రెడిట్ కోఆపరేటివ్స్ యొక్క వృద్ధి మరియు అభివృద్ధి

14.5.1. సహకార మార్కె టింగ్

14.5.2. మార్కెటింగ్ సహకార సంఘాలను ప్రోత్సహించడం యొక్క లక్ష్యాలు

14.5.3. ప్రాసెసింగ్ కో-ఆపరేటివ్స్

14.5.4. పాల సహకార సంఘాల ప్రధాన లక్ష్యాలు

14.5.5. సహకార సంఘాలు మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వాటి సహకారం

14.5.6. క్రెడిట్ సౌకర్యాలను అందించడం

14.5.7. తక్కువ ఆదాయ వర్గాలకు గృహ సౌకర్యాలు

14.5.8. వినియోగదారులకు సరసమైన ఉత్పత్తులను పొందడంలో సహాయపడడం

14.5.9. చిన్న వ్యాపారాలు లాభదాయకంగా ఉండటానికి సహాయం చేయడం

14.5.10. సభ్యుల మధ్య లాభాలను పంచుకోవడం

14.6. సారాంశం

14.8. ఆధార గ్రంథాలు

14.1. పరిచయం:

భారతదేశం చాలా మంది చిన్న, సన్నకారు, భూమిలేని రైతులు మరియు చేతి వృత్తుల వారు ఉన్న గ్రామాలలో నివసిస్తుంది. స్వాతంత్ర్యం తరువాత, వ్యవసాయం ఒకటిగా గుర్తించబడింది.

గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుంది. ప్రజల భాగస్వామ్యం మరియు సంస్థాగత మద్దతు లేకుండా గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగడం సాధ్యం కాదని విధాన నిర్ణేతలు ఆ సమయంలో కూడా దృశ్యమానం చేశారు. గ్రామీణ రంగం యొక్క పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, పంచాయతీ వ్యవస్థ మరియు సహకార సంఘాల ప్రాముఖ్యతను గుర్తించి, ఈ సంస్థలకు నిర్దిష్ట పాత్రలను కేటాయించారు. సమాజ అభివృద్ధికి, గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించడానికి, అసమానతలను తగ్గించడానికి మరియు ప్రత్యేకాధికారాలను తొలగించడానికి ఈ సంస్థలకు అప్పగించబడిన ప్రధాన పని. 1960వ సంవత్సరం నుండి, పంచాయతీరాజ్ మరియు భూ సంస్క రణలు లేదా సాంకేతిక మరియు సహకార మిషన్‌ల ద్వారా హరిత మరియు శ్వేత విప్లవాలు వంటి అనేక గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి మరియు అమలు చేయబడ్డాయి.

ఒక గ్రామంలో, సహకార సంఘం ఒక ముఖ్యమైన సామాజిక–ఆర్థిక సంస్థగా కేంద్ర స్థానాన్ని పొందుతుంది. సహకార సంఘం యొక్క లక్ష్యం దాని సభ్యులకు (అంటే గ్రామీణ సంఘం) సేవలను అందించడం మరియు మీరు తదుపరి యూనిట్లలో అధ్యయనం చేసే ఈ సేవలు బహుముఖంగా ఉంటాయి. సహకార సంఘాల సభ్యత్వం ఒక గ్రామం యొక్క మొత్తం జనాభాను కలిగి ఉండనప్పటికీ, ఇది గ్రామీణ జనాభా యొక్క ప్రధాన భాగాన్ని మరియు విస్తృత పరిధిని కలిగి ఉంటుంది. అంతేకాకుండా, ఇతర ఏజెన్సీల ద్వారా ఏదైనా కమ్యూనిటీ అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో (ఉదాహరణకు, నిరక్షరాస్యతను తొలగించడం, వారి పర్యావరణం, ఆరోగ్య సంరక్షణ, పేదరిక నిర్మూలన, నీటి నిర్వహణ మొదలైన వాటిపై ప్రజలకు స్పృహ కల్పించడం), సహకార సంస్థల ప్రమేయం ఏకాభిప్రాయాన్ని పొందేందుకు ఉద్దేశించబడింది.

గ్రామ సంఘం, సహకార సంఘాలు మెజారిటీ మరియు గ్రామ సంఘం యొక్క క్రాస్ సెక్షన్‌ను కలిగి ఉంటాయి. అంతేకాకుండా, సహకార అనేది ఒక చట్టపరమైన సంస్థ. ఇది గ్రాస్ రూట్స్ స్థాయిలో సంస్థాగత నెట్‌వర్క్‌లు మరియు మౌలిక సదుపాయాల సౌకర్యాలను కలిగి ఉంది. ఇది గ్రామ దత్తత, భీమా, పాఠశాలల ప్రచారం, ఆసుపత్రులు, సామాజిక అటవీ అభివృద్ధి మొదలైన గ్రామీణ ప్రజల సామాజిక సంక్షేమ మరియు సామాజిక రక్షణ కార్యకలాపాలలో కూడా పాల్గొంటుంది.

వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు. కింది వాటిలో, మీరు సహకార సంస్థల ఆవిర్భావం, సహకార సూత్రాలు మరియు వాటి విలువలు, నిర్మాణం, విధులు, సంస్థాగత నెట్‌వర్క్‌లు, కార్యాచరణ రకాలు గురించి వివరంగా అధ్యయనం చేస్తారు మరియు చివరకు మీరు గ్రామీణాభివృద్ధిలో సహకార సంస్థల పనితీరుపై సమీక్ష ద్వారా పని చేస్తారు.

ఈ యూనిట్ యొక్క ప్రధాన లక్ష్యం సహకార సంఘాల భావన, వాటి సూత్రాలు, విలువలు, విధానాలు మరియు వ్యవసాయం మరియు గ్రామీణ ఉపాధి అభివృద్ధిలో వారు పోషించిన పాత్ర గురించి మీకు పరిచయం చేయడం. అంతేకాకుండా, భారతదేశంలో పనిచేస్తున్న వివిధ రకాల సహకార సంఘాలు మరియు వాటి సామాజిక–ఆర్థిక లక్ష్యాలు మరియు గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి ప్రణాళికలను మీకు పరిచయం చేయడం కూడా దీని లక్ష్యం.

14.2. సహకారం యొక్క అర్థం మరియు నిర్వచనం:

సహకారం అనే పదానికి చాలా అర్థాలు ఉన్నా యి, కానీ సాధారణ ఉపన్యాసంలో దీని అర్థం కలిసి పనిచేయడం,

జీవించడం మరియు ఆలోచించడం. అయితే, మన ప్రస్తుత సామాజిక-ఆర్థిక సందర్భంలో, మేము దానిని కొంత భిన్నంగా నిర్వచించవలసి ఉంది. "సహకారం అనేది పరస్పర ఆర్థిక ప్రయోజనాలను పెంపొందించడానికి సమానత్వం ఆధారంగా వ్యక్తులు స్వచ్ఛందంగా మానవులుగా పరస్పరం సహవాసం చేసే సంస్థ యొక్క ఒక రూపం". ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ILO) ఇచ్చిన నిర్వచనం ప్రకారం, కో-ఆపరేటివ్ సొసైటీ అనేది వారి ఉమ్మడి ప్రయోజనం కోసం సమావేశమై ప్రజాస్వామ్య మార్గాల్లో స్వచ్ఛందంగా కలిసి పనిచేసే వ్యక్తుల సంఘం. "ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ అలయన్స్" (ICA) ఇచ్చిన నిర్వచనం ప్రకారం, ఒక సహకార అనేది ఉమ్మడి యాజమాన్యంలోని మరియు ప్రజాస్వామ్య నియంత్రణలో ఉన్న సంస్థ ద్వారా వారి ఉమ్మడి ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక అవసరాలు మరియు ఆకాంక్షలను తీర్చడానికి స్వచ్ఛందంగా ఐక్యమైన వ్యక్తుల సంఘం.

సహకార సంఘాలు తమ వ్యవస్థాపకుల సంప్రదాయంలో స్వయం-సహాయం, స్వయం బాధ్యత, ప్రజాస్వామ్యం, సమానత్వం, సమానత్వం మరియు సంఘీభావం వంటి విలువలపై ఆధారపడి ఉన్నాయని అర్థం. సహకార సభ్యులు నిజాయితీ, బహిరంగత, సామాజిక బాధ్యత మరియు ఇతరుల పట్ల శ్రద్ధ వహించడం వంటి నైతిక విలువలను విశ్వసిస్తారు. అందువల్ల, సహకార సంఘాలు యాజమాన్యం, నియంత్రణ, లాభాల పంపిణీ, సమానత్వ విలువలు, ఈక్విటీ, సంఘీభావం మరియు సామాజిక బాధ్యత వంటి వాటి రూపాల్లో ప్రైవేట్ సంస్థకు భిన్నంగా ఉంటాయి.

14.3. భారతదేశంలో సహకార పరిణామం యొక్క సహకార సూత్రాలు:

సహకార సంస్థలు తమ విలువలను ఆచరణలో పెట్టే సూత్రాలు మరియు మార్గదర్శకాలు.

1. స్వచ్ఛంద మరియు బహిరంగ సభ్యత్వం:

సభ్యత్వం స్వచ్ఛందంగా మరియు లింగం లేదా సామాజిక, రాజకీయ లేదా మతపరమైన అనుబంధాల ఆధారంగా ఎటువంటి పరిమితులు / వివక్ష లేకుండా అందుబాటులో ఉండాలి. సభ్యులందరూ తమ సహకార సంస్థ సేవలను ఉపయోగించుకోవచ్చు మరియు సభ్యత్వ బాధ్యతలను ఇష్టపూర్వకంగా అంగీకరించవచ్చు.

2. ప్రజాస్వామ్య సభ్యుల నియంత్రణ:

సహకార సంఘాలు తమ స్వంత సభ్యులచే నియంత్రించబడే మరియు నిర్వహించబడే ప్రజాస్వామ్య సంస్థలు. సహకార సంఘాల ప్రాథమిక సభ్యులు ఓటింగ్ (ఒక సభ్యుడు ఒక ఓటు) మరియు పాల్గొనే సమాన హక్కు లను అనుభవిస్తారు.

3.సభ్యుల ఆర్థిక భాగస్వామ్యం:

సొసైటీ కార్యకలాపాల వల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక ఫలితాలు సభ్యులకు చెందుతాయి మరియు సొసైటీతో వారి లావాదేవీల పరిమాణానికి అనుగుణంగా వారి మధ్య పంపిణీ చేయబడుతుంది, అయితే నిధులలో కొంత భాగాన్ని నిర్దిష్ట ప్రయోజనాల కోసం ప్రక్కన పెట్టాలి.

4. స్వయం ప్రతిపత్తి మరియు స్వాతంత్ర్యం:

సహకార సంస్థలు స్వయం ప్రతిపత్తి కలిగిన స్వయం-సహాయ సంస్థలు తమ సభ్యులచే నియంత్రించబడతాయి. వారు బాహ్య వనరుల నుండి మూలధనాన్ని సేకరించేందుకు ప్రభుత్వాలతో సహా ఇతరులతో ఒప్పందాలు కుదుర్చుకుంటే,

వారు తమ సభ్యులచే ప్రజాస్వామ్య నియంత్రణను నిర్ధారించే మరియు వారి సహకార స్వయం ప్రతిపత్తిని కొనసాగించే నిబంధనలపై అలా చేస్తారు.

5. సహకార సంస్థల మధ్య సహకారం:

అన్ని సహకార సంస్థలు, తమ సభ్యులు మరియు సంఘం ప్రయోజనాలను ఉత్తమంగా అందించడానికి, స్థానిక, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో ఇతర సహకార సంస్థలతో ప్రతి ఆచరణాత్మ క మార్గంలో చురుకుగా సహకరిస్తాయి.

14.4. సహకార సంఘాల లక్షణాలు:

సహకార సంఘాల ప్రధాన లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి.

1. స్వచ్ఛంద మరియు బహిరంగ సభ్యత్వం:

సహకార సంఘాలు గ్రామీణ సమాజంలోని ప్రతి సభ్యునికి అందుబాటులో ఉంటాయి. వారు తమ ఎంపిక ప్రకారం సంస్థలో చేరవచ్చు లేదా నిష్క్రమించవచ్చు. సభ్యుడు సహకార సంఘం నుండి నిష్క్రమించాలనుకుంటే, వారు నిష్క్రమించే ముందు నోటీసు ఇవ్వాలి. ఇది మతం, కులం, లింగం, మతం లేదా భాష ఆధారంగా ఎవరిపైనా వివక్ష చూపదు.

2. నమోదు:

సహకార సంస్థలు చట్టపరమైన సంస్థగా మారడానికి చట్టం ప్రకారం నమోదు ప్రక్రియను అనుసరించాలి. వారు తమ సొసైటీని నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే కాంట్రాక్టులలోకి ప్రవేశించవచ్చు లేదా ఆస్తిని పొందవచ్చు.

3. పరిమిత బాధ్యత:

సభ్యుల బాధ్యత వారు పెట్టుబడి పెట్టే మూలధనం మేరకు పరిమితం చేయబడింది. ఇది వారి ఆర్థిక ప్రయోజనాలను కాపాడటానికి కూడా సహాయపడుతుంది.

4. ప్రభుత్వ పర్యవేక్షణ:

రాష్ట్ర ప్రభుత్వాలు సహకార సంఘాలు మరియు వాటి కార్యకలాపాలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తాయి. దాని సభ్యుల ఆర్థిక ప్రయోజనాలను రక్షించడానికి వారు దీన్ని చేస్తారు. సంస్థ అన్ని సమయాల్లో సరైన ఖాతాలను నిర్వహించాలి. ఆర్థిక అవకతవకలు జరగకుండా చూసుకోవడానికి స్వతంత్ర ఆడిటర్‌లు వారి ఖాతాలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారు.

5. ప్రజాస్వామ్య సూత్రాలు:

ఏదైనా సహకార సంఘం తన సభ్యులకు ఓటింగ్ హక్కులను నిర్ధారించాలి. సభ్యులు సంస్థ నిర్వహణకు సంబంధించిన ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే మేనేజింగ్ కమిటీని ఎన్నుకుంటారు.

14.5. నాన్-క్రెడిట్ కోఆపరేటివ్స్ యొక్క వృద్ధి మరియు అభివృద్ధి:

మునుపటి యూనిట్లలో, భారతదేశంలో వ్యవసాయం అభివృద్ధిలో క్రెడిట్ సహకార సంఘాల ప్రాముఖ్యత మరియు పాత్ర గురించి మీరు తెలుసుకున్నారు. రుణ రహిత సహకార సంఘాలు మరియు గ్రామీణాభివృద్ధిలో వాటి పాత్ర కూడా అంతే ముఖ్యమైనది. రుణేతర సహకార సంస్థలలోని ముఖ్యమైన విభాగాలు మార్కెటింగ్, వినియోగదారులు, పాడి పరిశ్రమ,

మత్స్య, ఎరువులు, చేనేత మరియు హస్త కళలు, కార్మిక, నీటిపారుదల, వ్యవసాయ–ప్రాసెసింగ్, రవాణా, నేత కార్మికులు, పరిశ్రమలు, వ్యవసాయం, విద్యుత్తు, పౌల్ట్రీ మొదలైనవి. పాక్షికంగా అవసరం మరియు పాక్షికంగా సైద్ధాంతిక కారణాల వల్ల ఉనికిలోకి వచ్చింది. రుణేతర రంగం మౌళిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో గణనీయమైన పాత్రను పోషించింది, ఇది వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపులను అందించడంలో మరియు గ్రామీణ రంగంలో ఉపాధిని పెంచడంలో సహాయపడింది.

14.5.1. సహకార మార్కెటింగ్:

వ్యవసాయోత్పత్తుల కొనుగోలు మరియు అమ్మకాలలో పెరుగుతున్న అవకతవకల దృష్ట్యా సహకార మార్కెటింగ్ అవసరం గ్రహించబడింది. ఉత్పత్తిదారులకు వ్యవసాయోత్పత్తుల వాటా దక్కలేదు. వారు తమ ఉత్పత్తులను తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులను రక్షించడానికి, సహకార సంఘాల చట్టం–1912 అమలులోకి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సహకార సంఘాలు ఉద్భవించాయి. తదనుగుణంగా, సహకార మార్కెటింగ్ యొక్క సమగ్ర కార్యక్రమం ప్రణాళిక చేయబడింది మరియు ఒక సహకార మార్కెటింగ్ నిర్మాణం వివిధ స్థాయిలలో ఏర్పాటు చేయబడింది. సహకార మార్కెటింగ్ యొక్క ప్రాముఖ్యతను 1928వ సంవత్సరంలోనే రాయల్ కమీషన్ ఆన్ అగ్రికల్చర్ గుర్తించింది. ముఖ్యంగా భారతదేశంలో ఆ కాలంలో ఉన్న పరిస్థితులలో వ్యక్తుల మార్కెటింగ్ కంటే సమూహ మార్కెటింగ్ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని వ్యాఖ్యానించింది.

14.5.2. మార్కెటింగ్ సహకార సంఘాలను ప్రోత్సహించడం యొక్క లక్ష్యాలు:

ఎ) సభ్య సాగుదారుల బేరసారాల సామర్థ్యాన్ని బలోపేతం చేయడం, తద్వారా వారి ఉత్పత్తులకు మంచి ధర లభించేలా చేయడం.

బి) నిర్మాత సభ్యుల సామాజిక–ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడంలో సహాయం చేయడం,

సి) వస్తువుల సరఫరాను క్రమబద్ధీకరించడానికి మార్కెటింగ్ పరిస్థితులను స్థిరీకరించడంలో సహాయం,

డి) మధ్యవర్తులు మరియు వడ్డీ వ్యాపారులను నిర్మూ లించడం,

ఇ) మధ్యవర్తులను పరిమితం చేయడం మరియు వినియోగదారులకు నేరుగా సహేతుకమైన ధరలను అడిగే ప్రయోజనం, ఎఫ్) సరసమైన వ్యాపార పద్ధతులను క్రమబద్ధీకరించడం,

జి) మెరుగైన నాణ్యమైన ఉత్పత్తులను పండించడానికి రైతులకు అవగాహన కల్పించడం మరియు ఒప్పించడం,

హెచ్) వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, గ్రేడింగ్ మరియు నిల్వ సౌకర్యాలను ఏర్పాటు చేయడం మరియు అందించడం,

ఐ) వ్యవసాయం మరియు

జె) గురించి వారికి అవగాహన కల్పించడం ద్వారా సభ్యుల ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించడం సహకార మార్కెటింగ్ సొసైటీ సభ్యులలో స్వయం సహాయం మరియు పొదుపు అలవాట్లను పెంపొందించడం.

దేశంలో సహకార మార్కెటింగ్ నిర్మాణం రెండు అంచెలను కలిగి ఉంది, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, మణిపూర్, పంజాబ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ మరియు పాండిచ్చేరిలో మినహాయించి,

మూడు అంచెలను కలిగి ఉంది, అంటే బ్లాక్ వద్ద ప్రాథమికమైనది. స్థాయి, జిల్లా స్థాయిలో జిల్లా మార్కెటింగ్ మరియు రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్యలు. ప్రారంభంలో, సాధారణ ప్రయోజన సహకార మార్కెటింగ్ సొసైటీలు నిర్వహిం చబడ్డాయి మరియు తరువాత మరింత ప్రత్యేకమైన లేదా సరుకుల మార్కెటింగ్ సహకార సంఘాలపై దృష్టి సారించారు, అవి పండ్లు మరియు కూరగాయలు, ప్రత్తి, పొగాకు, అరెకా గింజలు, కొబ్బరి, రబ్బరు, చెరకు, తేయాకు మొదలైనవి. 30 సాధారణ ప్రయోజనం మరియు 22 ప్రత్యేక రాష్ట్ర స్థాయి సహకార మార్కెటింగ్ సమాఖ్యలు, 394 జిల్లా మార్కెటింగ్ మరియు 8869 ప్రాథమిక మార్కెటింగ్ సొసైటీలు పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, NAFED మరియు TRIFED రెండు జాతీయ స్థాయి సమాఖ్యలు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, మద్దతు ధర మరియు వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి మార్గాల కోసం NAFED నోడల్ ఏజెన్సీగా గుర్తించబడింది.

14.5.3. ప్రాసెసింగ్ కో-ఆపరేటివ్స్:

అంతకుముందు అనేక సమస్యలు కొనసాగుతున్నందున మార్కెటింగ్ సహకార సంఘాలు పెద్దగా సహాయం చేయలేకపోయాయి. వ్యవసాయోత్ప త్తులకు ఎలాంటి విలువ జోడింపులు చేయకుండా, ఉత్పత్తులకు మంచి ధర కల్పించడంలో సహకార సంఘాలు పెద్దగా సహాయం చేయలేవని భావించారు. మధ్యవర్తుల సంఖ్యను తగ్గించడానికి మరియు వ్యవసాయ ఉత్పత్తులపై ఎక్కువ రాబడిని పొందడానికి, మార్కెటింగ్ సహకార సంఘాల ద్వారా పంటల ప్రాసెసింగ్ అవసరమని భావించారు. ఇది వరి ప్రాసెసింగ్, జిన్నింగ్ మరియు ప్రత్తి బేలింగ్, రైస్ మిల్లులు మరియు పప్పు దినుసుల వంటి ప్రాసెసింగ్ సహకార సంఘాల ఆవిర్భావానికి దారితీసింది మరియు క్రమంగా ఈ ఆపరేషన్ పండ్లు మరియు కూరగాయలు, జీడిపప్పు, రబ్బరు, కోకో, కోప్రా, ఇసాబ్గోల్ మరియు స్ట్రాలకు విస్తరించబడింది. బోర్డు తరువాత, ఆల్ ఇండియా కో-ఆపరేటివ్ ప్లానింగ్ కమిటీ మార్కె టింగ్ / సేల్స్ సొసైటీ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయలేని సందర్భాల్లో ప్రత్యేక ప్రాసెసింగ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. ఫలితంగా, చక్కెర, స్పిన్నింగ్, డెయిరీ మరియు అనేక ఇతర ప్రాసెసింగ్ సహకార సంఘాలు వచ్చాయి. వాటిలో ముఖ్యమైనవి చక్కెర, స్పిన్నింగ్ మరియు డైరీ ప్రాసెసింగ్ సహకార సంఘాలు, ఇవి గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల ఆర్థిక శ్రేయస్సును ప్రోత్సహించడంలో సహాయపడటమే కాకుండా, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలను మోహరించడం మరియు ప్రచారం చేయడం ద్వారా గ్రామీణ ఉపాధిని కూడా సృష్టించాయి. అనుబంధ కార్యకలాపాలు పాల సహకార సంఘాలు భారతదేశంలో పాడి పరిశ్రమ వ్యవసాయంతో ముడిపడి ఉంది మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్రపోషిస్తుంది. విస్తారమైన ఉపాధి అవకాశాలతో పాటు, డెయిరీ పాలను మాత్రమే కాకుండా, వ్యవసాయ ఆదాయాలను స్థిరీకరిస్తుంది. చిన్న రైతులు మరియు భూమిలేని కూలీలు 53% జంతువులను మరియు 51% పాల ఉత్పత్తిని కలిగి ఉన్నారు. దేశంలో పాల ఉత్ప త్తిలో చిన్న, సన్నకారు మరియు భూమిలేని రైతులు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ప్రైవేట్ స్థానిక డెయిరీ యజమానులు మరియు ఇతర వ్యాపారులు గ్రామీణ జనాభాలోని ఈ బలహీన వర్గాలపై నిరంతర దోపిడీ కారణంగా పాడి సహకార సంఘాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఏర్పడింది.

1956వ సంవత్సరంలో పాడి పరిశ్రమపై జాతీయ విధానాన్ని ప్రకటించడంతో, డెయిరీ సహకార సంఘాల అభివృద్ధి మరియు అభివృద్ధికి పెద్ద ఊపు లభించింది. భారతదేశంలోని పాల సహకార సంఘాల ప్రస్తుత నిర్మాణం మూడు అంచెలుగా ఉంది.

14.5.4. పాల సహకార సంఘాల ప్రధాన లక్ష్యాలు:

1) ప్రస్తుతం ఉన్న సగటు 1–2 జంతువుల నుండి పాల జంతువుల సంఖ్యను పెంచడం,

2) పాల సంఘాలకు పాలను సేకరించి విక్రయించడం,

3) ఉత్పత్తిదారులకు సక్రమంగా మరియు వేతనంతో కూడిన చెల్లింపును నిర్ధారించడం,

4) పాల ఉత్పత్తిని పెంచడంలో సభ్యులకు సహాయం చేయడం,

5) వెటర్నరీ ప్రథమ చికిత్స మరియు కృత్రిమ గర్భధారణ సేవలను అందించడం,

6) పశువుల మేత విక్రయించడం,

7) పాలను సకాలంలో పెంచడం (ఇది పాడైపోయే వస్తువు) సుదూర మార్కెట్లకు మరియు

8) పాల ఉత్పత్తులు మరియు సంబంధిత కార్యకలాపాలకు విలువ జోడింపులు చేయడం.

ప్రస్తుతం ఉన్న సహకార సంఘాల నెట్‌వర్క్ లక్షకు పైగా గ్రామాలలో 11.5 మిలియన్లకు పైగా రైతులకు సేవలు అందిస్తోంది. ఈ సహకార సంఘాలు రోజుకు సగటున 165.0 లక్షల లీటర్ల పాలను సేకరిస్తాయి మరియు రోజుకు విక్రయించబడే ద్రవ పాలు 133.6 లక్షల లీటర్లకు చేరుకుంటాయి. ఏడాదికి మొత్తం టర్నోవర్ 2001–2002 నాటికి రూ.5957.90 మిలియన్‌లు. సంవత్సరాలుగా, పాడి సహకార సంఘాలు గ్రామీణ ప్రజల ఆర్థిక పరిస్థితిని మార్చడమే కాకుండా, జంతువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా శ్రద్ధ వహిస్తాయి.

పాల ఉత్పత్తి 1983–84లో 38.8 మిలియన్ టన్నుల నుండి 2002 నాటికి 81 మిలియన్ టన్నులకు పెరిగింది. ఈ సహకార సంఘాలకు సంబంధించిన ఇతర ముఖ్యమైన అభివృద్ధి గ్రామీణ మహిళల సాధికారత. ఇప్పుడు, పాడి పరిశ్రమలో మహిళలు ప్రధాన పాత్రపోషిస్తున్నారు, ఇప్పుడు 7000 గ్రామ పాడి సహకార సంఘాలు మహిళలచే నిర్వహించబడుతున్నాయి. వారు చాలా మంది స్త్రీలకు కొంత ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చారు. దాదాపు రెండు మిలియన్ల మంది మహిళలు ఈ మహిళా సహకార సంఘాలకు చెందిన వారు. మొత్తం మీద, పాల సహకార సంఘాలు శ్వేత విప్లవంలో ముఖ్యమైన పాత్ర పోషించాయి. నేడు దాదాపు ప్రతి జిల్లా మరియు రాష్ట్ర సహకార సంస్థ ప్రాసెసింగ్ కార్యకలాపాలలో నిమగ్నమై ఉంది మరియు బహుళ జాతి కంపెనీల ఉత్పత్తులతో అనుకూలంగా పోటీపడే నాణ్యమైన పాల ఉత్పత్తులను తయారు చేస్తోంది. డెయిరీ సహకార సంస్థలు కూడా తమ కార్యకలాపాలను వైవిధ్య భరితంగా మార్చాయి మరియు చమురు తయారీ, ఆహార ప్రాసెసింగ్, వాటర్ బాట్లింగ్ మరియు ఉప్పు తయారీ వంటి కొత్త వాణిజ్య రంగాలలోకి తమ అనుబంధ సంస్థల ద్వారా ప్రవేశించాయి.

14.5.5. సహకార సంఘాలు మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వాటి సహకారం:

గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర చాలా ముఖ్య మైనది మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరంగా ఉంటుంది. మేము వారి పాత్రను క్రింది పేరాల్లో చర్చిస్తాము:

14.5.6. క్రెడిట్ సౌకర్యాలను అందించడం:

సహకార సంఘాలు తమ సభ్యులకు – వ్యక్తులు లేదా చిన్న వ్యాపారాలకు – గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సహాయంతో

సహాయం చేయగలవు. క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీలు తక్కువ వడ్డీ రేట్లు మరియు సౌకర్యవంతమైన రీ-పేమెంట్ నిబంధనలతో రుణాలను పంపిణీ చేయడంలో పాల్గొంటాయి. అధిక వడ్డీకి రుణాలు ఇచ్చే ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల నుంచి తమ సభ్యులను రక్షించేందుకు గ్రామీణాభివృద్ధిలో సహకార సంఘాల పాత్ర కీలకం. వారి సభ్యుల పరిమిత ఆర్థిక వనరుల కారణంగా క్రెడిట్ సహకార సంస్థలు అరుదుగా పెద్ద మొత్తంలో మూలధనాన్ని సేకరిస్తాయి. ఏది ఏమైనప్పటికీ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ మరియు వ్యవసాయేతర వృత్తుల యొక్క సాధ్యతను కొనసాగించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి.

14.5.7. తక్కువ ఆదాయ వర్గాలకు గృహ సౌకర్యాలు:

గ్రామీణ ప్రాంతాల్లోని హౌసింగ్ కో-ఆపరేటివ్ సొసైటీలు వారి సభ్యులకు నివాస స్థలాన్ని పొందడంలో సహాయం చేస్తాయి. వారు ప్రాథమికంగా తక్కువ ఆదాయ వర్గాల ప్రజలకు సరసమైన ధరలకు గృహ సౌకర్యాలను పొందడంలో సహాయం చేయడంలో పాల్గొంటారు.

14.5.8. వినియోగదారులకు సరసమైన ఉత్పత్తులను పొందడంలో సహాయపడడం:

అనేక వినియోగదారుల సహకార సంఘాలు గ్రామీణ గృహాలు సాపేక్షంగా తక్కువ ధరలకు ఉత్పత్తులను పొందడంలో సహాయపడతాయి. వారు నేరుగా తయారీదారు నుండి ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు మరియు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు తమ సభ్యులకు విక్రయిస్తారు, తద్వారా మధ్యవర్తుల ప్రమేయాన్ని తొలగిస్తారు. ఈ ధరలకు ఉత్పత్తిని కొనుగోలు చేయాలనుకునే ఎవరైనా వినియోగదారు సహకార సంఘాలలో సభ్యులు అవుతారు.

14.5.9. చిన్న వ్యాపారాలు లాభదాయకంగా ఉండటానికి సహాయం చేయడం:

సహకార సంఘాలు చిన్న తరహా వ్యవస్థాపకులు తమ ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి తక్కువ ధరలకు ముడి పదార్థాలను సేకరించడంలో సహాయపడతాయి. వారు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించడానికి నిర్మాతలకు వేదికను కూడా అందిస్తారు. మధ్యవర్తులను తొలగించడం వలన అమ్మకం ధర తగ్గుతుంది మరియు ఉత్పత్తిదారులకు అధిక అమ్మకాలు మరియు లాభాలను నిర్ధారించడానికి సహాయపడుతుంది.

14.5.10. సభ్యుల మధ్య లాభాలను పంచుకోవడం:

గ్రామీణ వర్గాలలోని ఆర్థికంగా బలహీన వర్గాలకు సేవ చేయడానికి సహకార సంఘాలు స్థాపించబడ్డాయి. వారు డివిడెండ్‌గా తమ సభ్యుల మధ్య కార్యకలాపాల నుండి లాభాలను పంపిణీ చేస్తారు. గ్రామీణ కుటుంబాల జీవనోపాధికి ఈ సంపాదన చాలా కీలకం.

14.6. సారాంశం:

స్వాతంత్ర్యానంతర కాలంలో సహకార వ్యాపారం యొక్క పరిమాణం మరియు పరిమాణం వేగవంతమైన వృద్ధిని చూపింది మరియు అనేక రెట్లు పెరిగింది. 1950-51లో 30% ఉన్న సహకార సంఘాల ద్వారా గ్రామాల కవరేజీ శాతం శాతానికి చేరుకుంది మరియు 2001-2002 నాటికి 75% గ్రామీణ కుటుంబాలు సహకార పరిధిలోకి వచ్చాయి. సహకార సంస్థలు ఆర్థిక కార్యకలాపాల యొక్క ప్రతి రంగంలోకి ప్రవేశించాయి మరియు భారత ఆర్థిక వ్యవస్థ యొక్క ముఖ్యమైన విభాగాలలో ఒకటిగా ఉద్భవించాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను రూపొందించడంలో వారి సహకారం కూడా గణనీయమైనది.

2001–02లో గ్రామీణ ఋణ వితరణలో సహకార సంఘాల వాటా 49.3%, ఎరువుల పంపిణీ 36.0%, ఎరువుల ఉత్పత్తి 29.0%, చక్కెర ఉత్ప త్తి 59.0%, బ్రాండెడ్ ఆయిల్ మార్కెటింగ్ 50%, ఐస్ క్రీమ్ ఉత్పత్తి 45%, పశుగ్రాస ఉత్పత్తి 50%, స్పిండ్లింగ్ 12%, బట్టల ఉత్పత్తి 22.0%, చేనేత సహకార సంఘాలు 55%, గోధుమ సేకరణ 36.0%, జనపనార సేకరణ 21%, మత్స్యకారుల సహకార సంఘాలు 11%, గ్రామీణ సరసమైన ధరల సహకార సంఘాలు 28%, ఉప్పు తయారీ 7% మరియు 15.1 మిలియన్లకు ఉపాధి కల్పించబడింది. పాల ఉత్పత్తి, సేకరణ మరియు పంపిణీలో పాల సహకార సంఘాల సహకారం గణనీయమైనది.

గ్రామీణ ప్రజలను సంఘటితం చేయడానికి మరియు గ్రామీణ సమాజ అభివృద్ధికి అవసరమైన సేవలను అందించడానికి మత్స్య, అటవీ కార్మికులు, ఫారం ఫారెస్ట్రీ, పౌల్ట్రీ, చేనేత, చేనేత, హస్త కళలు మరియు నీటిపారుదల కోసం అట్టడుగు స్థాయిలో సహకార సంఘాలు కూడా నిర్వహించబడ్డాయి. సహకార సంస్థల యొక్క విద్య మరియు శిక్షణా నెట్‌వర్క్‌లు సహకార సంస్థల గొడుగు కింద జీవించే అభివృద్ధి, ప్రయోజనాలు మరియు సాంకేతికతలకు సంబంధించిన అవగాహనను ప్రోత్సహించాయి. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు గ్రామీణ ప్రజల వలసలను అరికట్టడంలో ఇది దోహదపడింది. సహకార వెంచర్ మరియు దాని కార్యక్రమాలు కూడా పంట ఉత్పత్తిలో వైవిధ్యతను ప్రోత్సహించాయి. రసాయన ఎరువులు, క్రిమి సంహారకాలు మరియు మెరుగైన విత్తనాలను సమర్థవంతంగా ఉపయోగించడం. భూమియొక్క సంతానోత్పత్తి మరియు వివిధ అనుబంధ కార్యకలాపాలను మెరుగుపరచడానికి కొత్త పద్ధతులు. మార్కెటింగ్ మరియు ప్రాసెసింగ్ సహకార సంఘాలను ఏర్పాటు చేయడం వల్ల రైతులు తమ ఉత్పత్తులకు మంచి ధరలను పొందడంలో సహాయపడటమే కాకుండా గణనీయమైన గ్రామీణ ఉపాధిని కూడా సృష్టించారు. సహకార సంఘాల ప్రస్తుత పరిమాణం మరియు నెట్‌వర్క్‌తో, వారి సహకారం ఈనాటి కంటే చాలా ఎక్కువగా ఉండాలి. వారి సహకారం యొక్క పరిమాణాన్ని పరిమితం చేసిన ప్రధాన సమస్యలు, ముఖ్యమైన వాటికి పేరు పెట్టడం, పెరుగుతున్న నిరర్థక ఆస్తులు (NPA), పరిమిత వనరులు, మౌలిక సదుపాయాలు మరియు వృత్తి నైపుణ్యం లేకపోవడం, ఆధునికీకరణ లేకపోవడం మరియు తక్కువ సాంకేతికత బదిలీ, పైగా ప్రభుత్వాలపై ఆధారపడటం, సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడం మరియు పేలవమైన మార్కెట్ సమాచార వ్యవస్థలు.

14.7. మాదిరి పరీక్ష ప్రశ్నలు:

1) సహకారం యొక్క అర్థం మరియు నిర్వచనం గురించి తెలుపండి?

2) భారతదేశంలో సహకార పరిమాణం యొక్క సహకార సూత్రాలను గురించి వివరించండి?

3) నాన్ క్రెడిట్ కో–ఆపరేటివ్స్ యొక్క వృద్ధి మరియు అభివృద్ధిని విశ్లేషించండి?

4) పాల సహకార సంఘాల ప్రధాన లక్ష్యాలు ఏమిటి?

5) సహకార సంఘాల లక్షణాలు గురించి తెలుపండి?

14.8. ఆధార గ్రంథాలు:

1) Bedi, R.D., 1983, Theory, History and Practice of Cooperation, International Publishing House, Meerut. Daman Perkash, August, 1988,

2) "Cooperative Democracy vis-à-vis Member's Education", The Co-op. Times, D-64 Saket, New Delhi.

3) P.K. Jain, 1992, Marketing Management of Cooperative Sector in India, Kanishka Publishing House, New Delhi.

4) Nalwaya, K.L., 2002, Indian Co-operative Movement.

5) A Profile, National Co-operative Union of India, New Delhi.

6) Das Banshree, Dr. Palai NK, Dr. Das Kumar. Problems and Prospects of the Co operative Movement in India under the Globalization Regime, XIV International Economic History Congress, Helsinki, 2006.

7) Deb Alok Kumar. World Cooperative Movement, www.Cooperative Movement India. Com (accessed on dt.26-07-15, 3.45pm), 2006.

8) John Mugambwa. The Saga of the Co-operative Movement in Papua New Guinea, Journal of South Pacific Law, 2005.

9) Kavitha M. Co-operative Movement in India- with Future Perspective, Co-operative Perspective, Journal of Co-operative Management, Vaikunth Mehta National Institute of Co-op. Management, Pune, 2008.

10) Ruddar Datt, KPM Sundharam. Indian Economy, S. Chand & Company Ltd., Ram Nagar, New Delhi.

11) Sami Uddin, Mahfoozur Rahman. Cooperative Sector in India, S. Chand & Company Ltd., Ram Nagr, New Delhi, 2001.

- డా॥ పందిటి శాంసన్.

పాఠం - 15

గ్రామీణ ఋణగ్రస్థత

15.0. లక్ష్యం:

ఈ పాఠ్య భాగము చదివిన తరువాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు. అవి:

- గ్రామీణ ఋణగ్రస్థతకు గల కారణాలు, ఋణభారం, దాని వల్ల వచ్చే సమస్యల గురించి.
- గ్రామీణ పరపతి ఆవశ్యకత, డిమాండ్, వర్గీకరణ మున్నగు విషయాలపై అవగాహన గురించి.
- గ్రామీణ పరపతి సరఫరా మార్గాలు, వాటి పాత్ర, ప్రాముఖ్యతతో బాటు వాటి గుణగణాలను గురించి.
- లీడ్ బ్యాంక్ పథకం గురించి
- అసంతులిత వడ్డీరేట్ల పథకం గురించి
- గ్రామీణ ఋణభార నివారణకు మరియు పరపతి సౌకర్యాలు మెరుగుపరచుటకు తీసుకోవలసిన చర్యలను గురించి తెలుసుకోగలరు.

పాఠ్య నిర్మాణ క్రమం:

15.1. పరిచయం

15.2. గ్రామీణ ఋణగ్రస్థత – సమస్యలు

15.2.1. గ్రామీణ ఋణగ్రస్థతకు కారణాలు

15.2.2. గ్రామీణ ఋణగ్రస్థత వల్ల సమస్యలు

15.2.3. ఋణగ్రస్థ నివారణా చర్యలు

15.3. పరపతి ఆవశ్యకత

15.4. పరపతి డిమాండ్

15.5. పరపతి వర్గీకరణ

15.5.1. కాల ప్రాతిపదికపై పరపతి వర్గీకరణ

15.5.2. వినియోగ ప్రాతిపదిక పరపతి వర్గీకరణ

15.6. వ్యవసాయ / గ్రామీణ పరపతి సరఫరా మార్గాలు

15.6.1. సంస్థాగతేతర మార్గాలు

15.6.2. సంస్థాగత పరపతి మార్గాలు

15.6.3. సహకార పరపతి వ్యవస్థ

15.6.4. స్వల్పకాలిక వ్యవస్థ

15.6.5. దీర్ఘకాలిక వ్యవస్థ

15.6.6. వాణిజ్య బ్యాంకులు – గ్రామీణ పరపతి

15.6.7. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు–గ్రామీణ పరపతి

15.7. లీడ్ బ్యాంకు పథకము

15.8. వ్యత్యాస / అసంతులిత వడ్డీ రేట్ల పథకం

15.9. ఋణగ్రస్థ నివారణకు, పరపతి వితరణకు తీసుకోవలసిన చర్యలు

15.10. సారాంశం

15.11. ముఖ్య పదాలు

15.12. మాదిరి పరీక్ష ప్రశ్నలు

15.13. ఆధార గ్రంథాలు

15.1. పరిచయం:

పరాయి పాలనలో భారతీయ వ్యవసాయరంగం స్థబ్దతకు గురి అయింది. దీనికి తోడు, కరువులు, కాటకాలు, వరదలు, ప్లేగు, మశూచి మున్నగు భయంకర వ్యాధులు, ఆర్థిక మాంద్యం రైతుల ఆర్థిక వ్యవస్థను కాలం కొనసాగినందున రైతులు తాము చేసిన ఋణాలు తీర్చలేక, ఋణ గ్రస్తులయ్యారు. ఈ దైనందిన పరిస్థితులలో నున్న రైతాంగాన్ని ఆదుకొనుటకు స్వాతంత్ర్యానికి పూర్వమే, ప్రభుత్వ పరంగాను, వ్యక్తిగతంగా ఉదారవంతులైన ధార్మికులు, ప్రభుత్వోద్యోగులు అనేక ప్రయోగాలు చేసారు. అయితే సమస్య తీవ్రత, విస్తృతి దృష్ట్యా ఆ ప్రయోగాలు రైతాంగానికి అంతగా ఉపశమనం కల్గించలేకపోయాయి. ఈ ప్రయోగాలకు బదులు శాశ్వత నివారణోపాయాలు కల్పించుటకై 1904వ సంవత్సరంలో సహకార పరపతి సంఘాలు ఏర్పాటు చేశారు. అనంతరం క్షేత్ర స్థాయి సమస్యలను దృష్టిలో నుంచుకొని సహకార చట్టాలకు అనేక మార్పులు చేయటం, నూతన చట్టాలను తీసుకురావటం వగైరా అనేక ప్రయత్నాలను ప్రాంతీయ ప్రభుత్వాలు చేపట్టాయి.

స్వాతంత్ర్యానంతరం, భారత ప్రభుత్వం వ్యవసాయ పరపతిలో విస్తృత పాత్ర వహించాలని రిజర్వు బ్యాంకును భారత ప్రభుత్వం ఆదేశించింది. ఈ దిశగా చర్యలు తీసుకోవటానికి ముందుగా వ్యవసాయ రంగ స్థితి గతులను, పరపతి సౌకర్యాలను కూలంకషంగా పరిశీలించి, పటిష్టతకు సూచనలు చేయుటకై రిజర్వు బ్యాంకు వారు 'భారత గ్రామీణ పరపతి దర్యాప్తు కమిటీ' ని (AII India Rural Credit Survey Committee) నియమించింది. ఆ కమిటీ వారు అధ్యయనం చేసి 1954లో సమర్పించిన నివేదికలో సహకార వ్యవస్థ విఫలమయ్యింది, కానీ సహకారం వర్థిల్లాలి' (Co-Operation has failed but cooperation must succeed) అని తెలియజేస్తూ సహకార పరపతి వ్యవస్థ అభివృద్ధికి సూచనలు చేయటం జరిగింది.

ఆ సూచనలలో సహకార రంగంలో ప్రభుత్వ భాగస్వామ్యం (state partnership) అనేది ప్రధానమైనది.

పై కమిటీ వారి సలహాల మేరకు, సహకార పరపతి సంఘాల పటిష్టతకు, వాటిని పునర్వవస్థీకరించటం, సహకార లా కమిటీ వారు (Committee Cooperative Law) 1958వ సంవత్సరంలో రూపొందించిన నమూనా సహకార చట్టం, నమూనా నిబంధనల కనుగుణంగా 1964వ సంవత్సరం నాటికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రాలలో నూతన సహకార

చట్టాలు రూపొందించి, అమలు చేసి, సహకార సంస్థలలో భాగస్వాములవటం జరిగింది.

1960 దశకం మధ్యలో వ్యవసాయరంగంలో ఆవిర్భవించిన మార్పులు ప్రధానంగా హరిత విప్లవం, దానికి సంబంధించిన ఉత్పాదకాల కొనుగోలుకు అవసరమయిన అధిక ఉత్పత్తి పరపతిని సహకార పరపతి వ్యవస్థ ఎంతవరకు అందజేయగలదో పరిశీలించుటకై 'భారత గ్రామీణ పరపతి సమీక్షా కమిటీ' (All india Rural Credit Review Committee) ని 1969 భారత ప్రభుత్వం నియమించినది. ఈ తరుణంలోనే అనగా 1969లో బ్యాంకులను జాతీయం చేయుట కూడా జరిగినది. ఈ సమీక్షా కమిటీ వ్యవసాయ పరపతి అవసరాలు, సహకార వ్యవస్థ సామర్థ్యం మున్నగు విషయాలను పరిశీలించిన ఈ కమిటీ గ్రామీణ పరపతికి 'బహు సంస్థ విధానం' (Multi Agency Approach) అవసరం అని సిఫారసు చేసింది.

1969 నుంచి వ్యవసాయ పరపతిలో, సహకార పరపతి ఏకస్వామ్యానికి ప్రతిగా వాణిజ్య బ్యాంకులు ప్రవేశించినవి. 1972వ సంవత్సరంలో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన కాలంలో 20 సూత్రాల ఆర్థిక పథకం ప్రవేశపెట్టటం జరిగింది. ఈ పథకంలో భాగంగా గ్రామీణ ఋణగ్రస్థత నిర్మూలనకు చర్యలు తీసుకోవటం జరిగింది. ఈ దృష్ట్యా ప్రైవేటు సంస్థలస్థానే సన్నకారు, చిన్న రైతులకు, గ్రామీణ చేతి వృత్తుల వారికి, వ్యవసాయ కూలీలకు మున్నగు వారికి పరపతి అందజేయుటకై 1975వ సంవత్సరం నుండి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను స్థాపించటం జరిగింది. (RRB's).

ప్రస్తుతం దేశంలో వ్యవసాయ మరియు గ్రామీణ ఆర్థిక రంగానికి సంస్థాపరంగా పరపతి అందచేయుటకు, సహకార పరపతి సంఘాలు, వాణిజ్య బ్యాంకులు మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఉన్నాయి.

స్వాతంత్ర్యానంతరం వ్యవసాయ మరియు గ్రామీణ పరపతి అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టినది. ఈ కారణంగా ఈ రంగంలో ప్రైవేటు వ్యక్తులు, వడ్డీ వ్యాపారుల ప్రాబల్యం బాగా తగ్గిపోయింది. అయితే పెరుగుతున్న అవసరాల మేరకు సంస్థాపరంగా పరపతి అందటం లేదు. వ్యవసాయ పరపతికి సంబంధించిన అనేక విషయాలు ఈ పాఠ్య భాగంలో తెలియపరచుట జరిగినది.

15.2. గ్రామీణ ఋణగ్రస్థత – సమస్యలు:

భారతీయ వ్యవసాయం చిన్న కమతాల వ్యవసాయం. వ్యవసాయ ఉత్పాదకాల కొనుగోలుకు, తిండి ఖర్చు, విద్య, వైద్య మరియు సామాజిక అవసరాలకు రైతులు అప్పులు చేస్తారు. అయితే వారికి వ్యవసాయం నుంచి వచ్చే ఆదాయం తగినంత లేనందువల్ల కానీ, అప్పుల భారం ఎక్కువ అవటం వల్ల కొని, కరువు కాటకాల వల్ల కాని, కారణాలేవైనా రైతుల ఋణభారం పెరిగిపోతున్నది. దీనినే గ్రామీణ ఋణగ్రస్థత' అంటారు. ఈ పరిస్థితుల ఆధారంగానే 'భారతీయ వ్యవసాయదారుడు అప్పులలో పుట్టి, అప్పులలో పెరిగి అప్పులతో మరణిస్తాడు' అనే నానుడి ఏర్పడినది.

భారత రైతాంగ ఋణగ్రస్థత పై అనేక అధ్యయనాలు జరిగాయి. అంచనాలు వేయబడ్డాయి. ఈ అధ్యయనాలు రైతులు చేసిన అప్పులలో ఎక్కువ భాగం ప్రస్తుత ఉత్పత్తి అవసరాలకు వినియోగిస్తారని, పెట్టుబడులకు తమ స్వంత నిధుల పై ఆధారపడతారు తెలియజేస్తున్నవి. వ్యవసాయదారుల ఆదాయాలు పెరగటంతో పాటు, ఖర్చులు, దానితో అప్పులు కూడా పెరిగాయి. అంతే ప్రస్తుతం వ్యవసాయదారులు చెల్లించే వడ్డీ రేట్లు అధికంగా ఉన్నవా? తగ్గినవా? వ్యవసాయరంగానికి వ్యవస్థాగత పరపతి పెరిగినందున. వాటి ప్రభావం గ్రామీణ ఆర్థిక స్థితిగతులపై ఎలా ఉన్నది? పై అధ్యయనాల నుంచి ఇతమిద్ధమైన సమాధానాలు చెప్పటం కష్టం.

గత శతాబ్ది పూర్వార్ధంలో వ్యవసాయరంగంలో స్థబ్దత, అప్పులు, అధిక వడ్డీల బాధతో రైతాంగం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగా చితికిపోయింది. ఈ కారణంగా గ్రామీణ ఋణగ్రస్థత పెరిగి భారంగా మారింది. ఈ సమస్యల తీవ్రత డెక్కన్ పోరాటాలతో (Deccan Riots) బయట పడింది. స్వాతంత్ర్యానికి పూర్వం రైతాంగ ఋణగ్రస్థతను విపులంగా విశ్లేషించి, అంచనాలు రూపొందించిన అధ్యయనాలలో 1901, 1913, 1918, 1919, 1925, 1936, 1940, 1946 సంవత్సరాలలో చేసినవి పేర్కొనదగినవి.

స్వాతంత్ర్యానంతరం భారతీయ రిజర్వు బ్యాంకు వారు చేసిన 1951-52 మరియు 1961-62 ఋణగ్రస్థ సర్వేలు రిజర్వు బ్యాంకు మరియు నేషనల్ శాంపుల్ సర్వే (N.S.S.) వారు కలసి చేసిన 1971-72, 1981-82 సర్వేలు, N.S.S.. ఒక్కటి చేసిన 1991-92 సర్వేలు గ్రామీణ ఋణ గ్రస్థత ప్రవృత్తిని తెలియజేస్తాయి. ఈ సర్వేల ప్రకారం గ్రామీణ ఋణాలను తీసుకున్న కుటుంబాల శాతం 1951వ సంవత్సరంలో 63.3, 1961వ సంవత్సరంలో 62.8 నుంచి 1971వ సంవత్సరం నాటికి 41.3 కు తగ్గింది. అయితే ఈ శాతం 1981వ సంవత్సరంలో 19.4 కు తగ్గి మరల 1991వ సంవత్సరం నాటికి 32 కు పెరిగింది. గ్రామీణ కుటుంబాలు తీసుకున్న సగటు ఋణం 1971వ సంవత్సరం నుంచి క్రమంగా పెరిగింది. ఈ సగటు ఋణం 1971వ సంవత్సరంలో రూ.590 కాగా, 1981వ సంవత్సరం నాటికి రూ.793 మరియు 1991వ సంవత్సరం నాటికి రూ.2,546 కు పెరిగినది. ఈ మూడు సర్వేల ప్రకారం రైతులు తమ ఋణాలలో ఉత్పత్తి నిమిత్తం చేసే ఖర్చు 1971వ సంవత్సరంలో 92 శాతం ఉండగా 1991వ సంవత్సరం నాటికి 29.4కు తగ్గినది. పెట్టుబడి ఖర్చులు తగ్గించటం, ఇతర ఖర్చులు పెరగటం, పై తగ్గుదలకు ప్రధాన కారణం.

15.2.1. గ్రామీణ ఋణగ్రస్థతకు కారణాలు:

గ్రామీణ ఋణగ్రస్థతకు ప్రధాన కారణం పేదరికం అని చెప్పవచ్చును. పేదరికం వల్ల పొదుపు చేయలేకపోవటం, పొదుపు లేని కారణంగా, అన్ని అవసరాలకు అప్పుల మీద ఆధారపడటం జరుగుతుంది. ఈ పేదరికం మూలంగా ఆదాయాలు స్వల్పం కావటంతో తిరిగి అప్పులు చెల్లించలేకపోవటం, అందుమూలముగా బకాయిలు పేరుకొని పోయి ఋణభారం అధికం కావటం జరుగుతున్నది.

రైతుకు భూమిపై మక్కువ (Attachment) ఎక్కువ. భూమి కొనుటకు, భూమికి మరమ్మత్తులు చేయాలని రైతు ఉత్సాహపడటం సహజం. అయితే సొంత నిధులతో ఈ పనులు చేయగలిగేతే మంచిదే కాని అప్పు చేసి తిరిగి చెల్లించని పరిస్థితులలో ఋణభారం పెరుగుతుంది. ఇది రెండవ కారణంగా చెప్పవచ్చును.

గ్రామీణ ప్రాంతాలలో సాంఘిక కట్టుబాట్లు, మర్యాదలు, ఆచారాలు తప్పని సరిగా పాటించటం పరిపాటి. పండుగలు, వివాహాలు, పూజలు, పుట్టిన రోజులు, కర్మ దినాలు మొదలయిన అనేక సందర్భాలలో తమ ఆర్థిక స్థోమతకు మించి సాటి వారితో పోటీగా, వారితో పోటీగా, సమానంగా గాని, వారి కన్నా ఎక్కువగా గానీ ఖర్చు పెట్టటం జరుగుతుంది. దీనితో పాటు సామాజకంగా క్రింది అంతస్థులో ఉన్నవారు, తమ కంటే పై అంతస్థుల వారి ఆచారాలు, వేష భాషలు, జీవన విధానాన్ని అనుసరించటం కూడా అప్పుల ఊబిలో పడటానికి మరొక కారణం.

నూతన ఆర్థిక విధానాల ప్రభావం వల్ల విద్య, ఆరోగ్యం మున్నగు వాటిలో ప్రభుత్వరంగ సదుపాయాలు, సేవలు తగ్గుముఖం పట్టినందున ఈ అవసరాలకు రైతులు కొత్తగా అప్పులు చేయవలసి రావటం కూడా ఋణభారం పెరుగుటకు

మరొక కారణంగా భావించవచ్చును.

అనువంశికంగా, తాత నుంచి తండ్రికి, తండ్రి నుంచి బిడ్డలకూ ఋణాలు సంక్రమించటం, అవి చక్రవడ్డీతో కలిపి అధిక ఋణంగా మారటం ఋణగ్రస్థతకు మరొక కారణం.

అవ్యవస్థీకృత రంగం (Unorganised or non institutional sources) లోని వడ్డీ వ్యాపారులు, అధిక అప్పులు ఇవ్వటం, వాటిపై అధిక వడ్డీలు వసూలు చేయటం ఋణగ్రస్థతకు వేరొక కారణమని చెప్పవచ్చును.

ఈ మధ్యకాలంలో వ్యవసాయ పెట్టుబడి ఖర్చులు పెరగటం, కల్తీ విత్తనాలు, అధికంగా ఎరువులు, పురుగు మందులు వాడటం, తద్వారా పంట నష్టాలు జరగడం కూడా ఋణగ్రస్థతకు ఒక ప్రధాన కారణం అయినది.

15.2.2. గ్రామీణ ఋణగ్రస్థత వల్ల సమస్యలు: ఋణగ్రస్థత వల్ల అనేక అనర్థాలున్నాయి.

ప్రధానంగా చిన్న మరియు సన్నకారు రైతులు ఋణభారం కారణంగా వ్యవసాయ భూములు పొగొట్టుకొని కూలీలుగా మారటం, వారి సంతానాన్ని కట్టు బానిసలుగా (Bonded Labour) ఋణదాతల దగ్గర ఉంచటం మున్నగు అనర్థాలకు దారి తీస్తుంది.

ఋణాలు వర్తకులు, కమీషన్ వ్యాపారుల నుంచి తీసుకొన్నచో రైతులు తాము ఆ వర్తకుల నుండి కొనే ఉత్పాదకాలకు అధిక ధరలు చెల్లించటం, తాము విక్రయించే వ్యవసాయోత్పత్తులను తక్కువ ధరలకు అమ్మడం అనే రెండు విధాలా నష్టపోవటం జరుగుతుంది.

సామాజికంగా సొంత వ్యవసాయదారులు వ్యవసాయ కూలీలు, కౌలుదార్లు గాను దిగజారిపోవటానికి కూడా ఋణ భారం ప్రధాన కారణం.

దేశంలో అనేక రాష్ట్రాలలో రైతుల ఆత్మహత్యలకు ఋణభారం కూడా ప్రధాన కారణమని, వార్తా పత్రికలు మరియు ఈ విషయాలపై చేసిన పరిశోధనా అధ్యయనాలు తెలియజేస్తున్నవి.

ఆంధ్ర రాష్ట్రంలో గిరిజన భూములను, గిరిజనేతరులు వడ్డీ వ్యాపారులు దగా చేసి తీసుకోవటం అటవీ ప్రాంతాలలో వస్తున్న ఉద్యమాలకు ప్రధాన కారణంగా భావిస్తారు.

15.2.3. ఋణగ్రస్థ నివారణా చర్యలు:

వడ్డీ వ్యాపారుల మీద ఆధారపడటాన్ని తగ్గించటం, పాత బకాయిలను రద్దు చేయుట లేదా శ్రేణి తగ్గించటం, పరపతి నియంత్రణ, గ్రామీణులు అనవసర ఖర్చులు తగ్గించుకొనుటకు మీడియా ద్వారా ప్రచారం, ప్రభుత్వమే విద్య, ఆరోగ్యం మున్నగు సదుపాయాలను ఇతోధికంగా పెంచి రైతాంగాన్ని, గ్రామీణ ప్రజానీకాన్ని అప్పుల ఊబి నుంచి రక్షించడం, ఆత్మహత్యలకు దిగకుండా చూడటం ఋణగ్రస్థ నివారణకు ఉపకరిస్తాయి.

15.3. పరపతి ఆవశ్యకత:

వ్యవసాయం ప్రకృతి సంబంధ పరిశ్రమ. ఈ కారణంగా వ్యవసాయంలో పెట్టుబడికి దాని ఫలసాయం చేతికి అందటానికి కొంత కాలవ్యవధి ఉంటుంది. అందువలన వ్యవసాయదారుడికి అనేక పరపతి అవసరాలు ఉంటాయి.

వ్యవసాయదారుడు ఉత్పత్తికి అవసరమయిన ఉత్పాదకాలు అనగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలి

ఖర్చులు మున్నగు వాటికి పరపతి అవసరం. అలాగే అతను పశువులు, బండ్లు చిన్నతరహా పనిముట్లు కొనటానికి పరపతి కావాలి. భూమి అభివృద్ధికి, గొట్టపు బావుల త్రవ్వకానికి, ట్రాక్టర్లు వగైరా పెద్ద వ్యవసాయ పనిముట్లు కొనుగోలుకు కూడా పరపతి అవసరం ఉంటుంది.

వ్యవసాయ అవసరాలకే కాక, తను భూమిపై శ్రమ చేసే కాలంలో కుటుంబానికి అవసరమయిన తిండి గింజలు, ఇంటికి సంబంధించిన ఇతర అవసరాలకు కూడా పరపతి అవసరం.

ఈ అవసరాలకు తీసుకొనే పరపతిని కాల, వినియోగ అవసరాలను బట్టి సాధారణంగా రెండు రకములుగా వర్గీకరణ చేస్తారు. ఈ అంశాలు ఈ పాఠ్య భాగంలోని 9.6లో విశదీకరించబడ్డాయి.

15.4. పరపతి డిమాండ్ (Demand For Credit):

పరపతి డిమాండ్ వ్యవసాయరంగంలో ఈ క్రింది అంశాల పై ఆధారపడుతుంది.

1. స్వల్పకాల ఉత్పత్తి పరపతి డిమాండు ఉత్పాదకాల స్థాయి, ఆ పైన రైతు తనకు తానుగా పెట్టుబడులు పెట్ట గల స్థోమత మీద ఆధారపడి ఉంటుంది. పై రెండు సంబంధాలు విలోమ నిష్పత్తిలో ఉంటాయి.
2. పరపతి పై వసూలు చేసే వడ్డీ రేటును బట్టి కూడా డిమాండు ప్రభావితం అవుతుంది.
3. వడ్డీ రేటు పెరుగుతుంటే పరపతికి డిమాండు తగ్గుతుంటుంది.
4. వ్యవసాయ పరపతి డిమాండు సాంకేతిక అంశాలపై కూడా ఆధారపడి ఉంటుంది.
5. సన్నకారు మరియు చిన్న రైతులలో పరపతి డిమాండు ఉత్పాదకాల మరియు ఉత్పత్తి ధరలపై ఆధారపడి ఉంటుంది.
6. దీర్ఘకాల పెట్టుబడికి అవసరమయ్యే పరపతి డిమాండు రైతుల ఆస్తుల, క్షేత్ర సహజ వనరుల పై ఆధారపడి ఉంటుంది.

15.5. పరపతి వర్గీకరణ:

సాధారణంగా పరపతిని రెండు రకాలుగా వర్గీకరించెదరు. అందులో ఒకటి కాల పరిమితిని బట్టి కాగా, రెండవది వినియోగావసారాల ఆధారంగా చేసేది.

15.5.1. కాల ప్రాతిపదికపై పరపతి వర్గీకరణ:

పరపతి తీసుకొనే కాలాన్ని బట్టి పరపతిని మూడు రకాలుగా వర్గీకరించవచ్చును.

1) స్వల్పకాలిక, 2) మధ్యకాలిక, 3) దీర్ఘకాలిక.

1) స్వల్పకాలిక పరపతి: సాధారణంగా 12 నుండి 15 మాసాల కాల పరిమితితో తీసుకొనే పరపతిని స్వల్పకాలిక పరపతి అంటారు. ఈ పరపతిని ముఖ్యంగా పంట ఉత్పత్తి వ్యయానికి వినియోగిస్తారు.

2) మధ్యకాలిక పరపతి: 15 మాసముల పై బడి 5 సంవత్సరాల కాల పరిమితితో తీసుకొనే పరపతిని మధ్యకాలిక పరపతి అంటారు. ఈ రకమైన పరపతి వ్యవసాయోత్పత్తికి అవసరమయ్యే చిన్న తరహా పెట్టుబడులకు తీసుకొంటారు.

3) దీర్ఘకాలిక పరపతి: 5 సంవత్సరాల పై బడి మరియు 20 సంవత్సరాలలోపు కాల పరిమితి కలిగిన పరపతిని దీర్ఘకాలిక పరపతి అంటారు. వ్యవసాయ మూలధన పెట్టుబడులకు ఈ తరహా పరపతి అవసరం.

15.5.2. వినియోగ ప్రాతిపదిక పరపతి వర్గీకరణ:

వినియోగాన్ని బట్టి వ్యవసాయ పరపతిని రెండు రకాలుగా విభజించెదరు.

1) ఉత్పత్తి పరపతి, 2. పెట్టుబడి పరపతి.

1. **ఉత్పత్తి పరపతి:** వ్యవసాయ ఉత్పత్తులకవసరమయిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనటానికి, యంత్రాల లేక దున్నుడు పశువుల బాడుగ, శ్రామికుల వేతనాలు మున్నగు ఖర్చులకు వినియోగించే పరపతిని ఉత్పత్తి పరపతి అంటారు.
2. **పెట్టుబడి పరపతి:** వ్యవసాయాభివృద్ధికి, ఉత్పాదక పెంపుదలకు మూలధన పెట్టుబడులు అవసరం. అదనపు భూమి కొనుగోలు, భూమి మరమ్మత్తులకు, గొట్టపు బావుల త్రవ్వకం, యంత్రాల కొనుగోలు మున్నగు వాటికి అవసరమైన పరపతిని పెట్టుబడి పరపతి అంటారు.

15.6. వ్యవసాయ / గ్రామీణ పరపతి సరఫరా మార్గాలు:

వ్యవసాయ మరియు గ్రామీణ రంగాలకు అవసరమయిన పరపతిని అందచేసే మార్గాలు అనేకం. స్థూలంగా వాటిని ఎ) సంస్థాగతేతర, బి) సంస్థాపర మార్గాలుగా విభజించవచ్చును.

15.6.1. సంస్థాగతేతర మార్గాలు:

వడ్డీ వ్యాపారస్థులు, వ్యవసాయదారు / వడ్డీ వ్యాపారస్థులు, వ్యాపారస్థులు, కమీషన్ ఏజెంట్లు, బంధువులు మున్నగు వారు సంస్థాగతేతర మార్గాలలోకి వస్తారు. ఈ మార్గాలకు కొన్ని లక్షణాలున్నాయి. అన్ని అవసరాలకు అడిగిన వెంటనే కాల వ్యవధి, తనిఖీలు లేకుండానే అడిగిన వారందరికి ప్రామిసరీ నోటుతో పరపతి అందజేయుట ఈ మార్గాల ప్రత్యేకత. అయితే ఈ మార్గాలలో వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలు వసూలు చేయటం, వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు వారు అమ్మే వస్తువులకు ఎక్కువ ధర తీసుకొంటూ, కొనే వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేసే అనర్థాలు ఈ మార్గంలో ఉన్నాయి. ఈ సమస్యలను నివారించి రైతులకు సంస్థాపర సంస్థల ద్వారా ఋణ సదుపాయాలు అందించటానికి స్వాతంత్ర్యానంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపట్టాయి. ఈ చర్యల వల్ల గ్రామీణ పరపతి రంగంలో వడ్డీ వ్యాపారుల ప్రాముఖ్యత గత అర్ధ దశాబ్దకాలంలో బాగా తగ్గినది. ఉదాహరణకు రైతులు తీసుకొన్న మొత్తం ఋణాలలో 1950-52లో 69.7 శాతం వడ్డీ వ్యాపారస్తులు సరఫరా చేయగా, 1991-92 నాటికి ఈ శాతం 17.6 కు తగ్గినది. అయితే 1991-92 తర్వాత, అనగా బ్యాంకింగ్ సంస్కరణల అమలు తదుపరి తిరిగి వడ్డీ వ్యాపారస్తుల ప్రాబల్యం పెరిగనట్లు కొన్ని రాష్ట్రాలలో ఇటీవల చేసిన అధ్యయనాల ద్వారా తెలియుచున్నది. ఉదాహరణ 1997వ సంవత్సరంలో పంజాబు రైతుల ఋణ భారాన్ని వివరిస్తూ షెర్గిల్ అనే ఆయన, పంజాబ్ రైతులు 46.3 శాతం ఋణాలు కమీషన్ వ్యాపారస్తుల నుంచి తీసుకొన్నారని చెప్పారు. 1999వ సంవత్సరంలో రాజస్థాన్‌లో వడ్డీ వ్యాపారస్థుల పాత్ర అధికంగా ఉందని సింగ్ గారు వ్రాశారు.

15.6.2. సంస్థాగత పరపతి మార్గాలు:

ఉపోద్ఘాతంలో పేర్కొనట్లుగా, స్వాతంత్ర్యానంతరం గ్రామీణ రైతాంగాన్ని వడ్డీ వ్యాపారస్తుల పరిధి నుంచి తప్పించుటకై

సంస్థాగత పరపతి విస్తరణకు ప్రభుత్వం చాలా కృషి చేసింది. ఆ సంస్థల ఆవిర్భావం, అవి అందజేసే పరపతి సేవలు, గ్రామీణ పరపతి రంగంలో వాటి పాత్ర, ప్రాబల్యం మరియు అవి ఎదుర్కొంటున్న సమస్యల గురించి స్థూలంగా ఈ దిగువ తెలియ జేయటం జరిగింది. వ్యవసాయ మరియు గ్రామీణ పరపతి సంస్థాపర నిర్మాణము పటములో చూపబడినది.

భారతీయ వ్యవసాయ మరియు గ్రామీణ పరపతి వ్యవస్థా నిర్మాణము – మార్చి 31, 2003 నాటికి



గమనిక:

1) డి.సి.సి.బి.లు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు

2) పి.సి.ఎ.ఆర్.డి.బి.లు ప్రాథమిక సహకార, వ్యవసాయ మరియు గ్రామిణాభివృద్ధి బ్యాంకులు.

జాతీయ స్థాయిలో రిజర్వుబ్యాంకు వారు మరియు భారత ప్రభుత్వ ఆర్థిక సహాయ, సహకారాలతో జాతీయ వ్యవసాయ. మరియు గ్రామిణాభివృద్ధి బ్యాంకు వ్యవసాయ మరియు గ్రామీణ పరపతి వ్యవస్థలో శిఖరాగ్రాన ఉండి, పునః ధన సహాయం, మార్గదర్శక నిర్దేశం, సమన్వయం మున్నగు ప్రకార్యాలు నిర్వహిస్తుంది. నాబార్డు, సహకార పరపతి వ్యవస్థ. వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ బ్యాంకులకు వారు వ్యవసాయ గ్రామీణాభివృద్ధి రంగాలకు అందజేసిన పరపతి పై పునః ధన సహాయం చేస్తూ

వివిధ సంస్థల కార్యకలాపాలను సమన్వయ పరచుతుంది. వ్యవస్థాపరంగా సహకార పరపతి వ్యవస్థ, వాణిజ్య బ్యాంకులు, మరియు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు వ్యవసాయ మరియు గ్రామీణ పరపతి రంగంలో ఉన్నాయి. ఈ మూడింటిని గురించి విపులంగా –

15.6.3. సహకార పరపతి వ్యవస్థ:

వ్యవస్థాపర గ్రామీణ పరపతిలో సహకార పరపతి వ్యవస్థకు 2004 మధ్య కాలానికి శత సంవత్సరాలు నిండాయి. ఈ వ్యవస్థ పటములో చూపినట్లుగా రెండు విభాగాలుగా నిర్మితమయినది. స్వల్పకాలిక వ్యవస్థ, దీర్ఘకాలిక వ్యవస్థ. మినహా మూడంచెల విధానము అమలులో

15.6.4. స్వల్పకాలిక వ్యవస్థ:

స్వల్పకాలిక పరపతి వ్యవస్థలో కొద్ది రాష్ట్రాలలో మినహా మూడంచెల విధానము అమలులో ఉన్నది. గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (PACS), జిల్లా స్థాయిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (DCCB'S), రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సహకార బ్యాంకు (APSCB) ఉన్నవి.

గ్రామ స్థాయిలో సంఘాలు సాధారణంగా ఉత్పత్తి అవసరాలకు మాత్రమే ఋణాలు ఇస్తాయి. ఈ సంఘాలకు అవసరమయిన నిధులు అందజేసి, అవి సకాలంలో రైతులకు పరపతి సహాయం అందించేటట్లు చూడవలసిన బాధ్యత జిల్లా కేంద్ర సహకార బ్యాంకులది. జిల్లా సహకార బ్యాంకులకు నిధులు అందజేసి, అవి వాటి కార్యకలాపాలు ఎలా నిర్వహిస్తున్నవో పర్యవేక్షణ చేయవలసిన బాధ్యత రాష్ట్ర సహకార బ్యాంకులది.

15.6.5. దీర్ఘకాలిక వ్యవస్థ:

రైతులకు స్వల్పకాలిక ఋణాలతో పాటు, మూలధన పెట్టుబడులకు దీర్ఘకాలిక ఋణాలు అవసరం. ఈ ఋణాలను దీర్ఘకాల సహకార పరపతి వ్యవస్థ అందజేస్తుంది. అయితే ఈ విషయంలో అన్ని రాష్ట్రాలలో ఒకే పద్ధతి లేదు. ప్రస్తుతం అనుసరణలో నాలుగు పద్ధతులున్నవి. (ఎ) ఏక నిర్మాణము (Unitary structure), (బి) సంయుక్త నిర్మాణము (Federal structure), (సి) మిశ్రమ నిర్మాణము (Mixed structure), (డి) సమగ్ర నిర్మాణము (Integrated structure).

ఏక నిర్మాణములో, రాష్ట్ర స్థాయిలో, రాష్ట్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు దాని శాఖల ద్వారా నేరుగా రైతులకు దీర్ఘకాల ఋణాలు అందజేస్తుంది. సంయుక్త నిర్మాణంలో ప్రాథమిక వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకులు రైతులకు నేరుగా దీర్ఘకాలిక ఋణాలు అందజేస్తాయి. ఈ ప్రాథమిక బ్యాంకులన్నీ రాష్ట్ర స్థాయిలో, రాష్ట్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకులో సమాఖ్యగా ఏర్పడతాయి. మిశ్రమ నిర్మాణంలో సంఘాలన్నీ ఏకంగాను లేక సంయుక్తం గాను పని చేస్తాయి. సమగ్ర నిర్మాణంలో స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ఋణాలన్నీ ఒకే సంస్థ అందజేస్తుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అమలులోనున్న ఏక గవాక్ష విధానము సమగ్ర నిర్మాణమునకు చక్కని ఉదాహరణ.

ఒకటవ పటంలో చూపినట్లుగా క్షేత్ర స్థాయిలో దాదాపు ఒక లక్ష ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, 887 రాష్ట్ర వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకులు, 768 ప్రాథమిక వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకులు మరియు వాటి 1091 శాఖలతో, పరిమాణాత్మకంగా సహకార పరపతి వ్యవస్థ దేశంలో చాలా పెద్ద వ్యవస్థ. అయితే ఈ సంస్థల సాంద్రత, అవి అందజేసే పరపతి, వాటి పటిష్టత మరియు నాణ్యతలలో ప్రాంతీయ వ్యత్యాసాలు ఉన్నాయి.

గ్రామీణ పరపతి రంగంలో 1969 వరకు సహకార వ్యవస్థ ఏకస్వామ్యం ఉన్నది. స్వాతంత్రానంతరం, ప్రభుత్వ భాగస్వామ్యం, రిజర్వు బ్యాంకు, నాబార్డు మున్నగు జాతీయ సంస్థల కృషితో గ్రామీణ పరపతి రంగంలో సహకార పరపతి వ్యవస్థ చాలా ప్రగతి సాధించినది. గ్రామీణ పరపతిలో 1951–52 నాటికి సహకార పరపతి వ్యవస్థ అందజేసిన ఋణాల శాతం కేవలం 3.1 మాత్రమే కాగా, 1961–62లో 15.5 శాతానికి, 1971–72లో 20.1 శాతం, 1980 – 81లో 28.6 శాతం వరకు పెరిగినది. అయితే 1991–92లో తిరిగి 21.6కు తగ్గినది. మార్చి 31, 2003 నాటికి సహకార పరపతి వ్యవస్థ వ్యవసాయరంగానికి దాని అనుబంధ కార్యకలాపాలకు అందజేసింది. అయితే మొత్తం సంస్థాపర ఋణ వితరణ రూ.70,810 కోట్లలో సహకార వ్యవస్థ అందించిన రూ.24,310 కోట్ల ఋణాల శాతం 34.31గా ఉన్నది.

స్వల్పకాలిక ఉత్పత్తి ఋణ వితరణలో సహకార పరపతి వ్యవస్థ అందించిన పరపతి 44 శాతం కాగా, మధ్య మరియు దీర్ఘకాలిక ఋణాలలో 17 శాతంగా ఉన్నది.

సహకార పరపతి వ్యవస్థ స్వాతంత్ర్యానంతరం బాగా పురోభివృద్ధి చెంది. గ్రామీణ ఋణ వితరణకు ఎంతో దోహదం చేసినది. అయితే అభివృద్ధితో పాటు, అనేక లోపాలు, సమస్యలు చోటు చేసుకోవటంతో వీటి ప్రాముఖ్యత, వాణిజ్య బ్యాంకులతో పోల్చి చూచిన యెడల తగ్గినదని చెప్పవచ్చును. అధిక స్థాయిలో అప్పుల బకాయిలు, నిరర్ధక ఆస్తులు, ప్రభుత్వ నియంత్రణ, రాజకీయీకరణం (Politicisation). ఎన్నికలు వాయిదా వేయటం మున్నగునవి. ప్రస్తుతం ఈ వ్యవస్థ దుస్థితికి ప్రధాన కారణాలుగా చెప్పవచ్చును. దీనికో తోడు సరైన పరిపాలన లేకపోవటం, వీటి నిర్వహణ పట్ల సభ్యులలో నిర్లిప్తత, ఈ వ్యవస్థ బలహీనపడుటకు కారణభూతాలుగా చెప్పవచ్చును.

15.6.6. వాణిజ్య బ్యాంకులు – గ్రామీణ పరపతి:

బ్యాంకులు జాతీయం చేయుటకు ముందు గ్రామీణ పరపతిలో వాణిజ్య బ్యాంకుల పాత్ర లేదని చెప్పవచ్చును. అయితే జాతీయకరణ పిమ్మట, గ్రామీణ శాఖలు విస్తరించటం, వ్యవసాయాధికారులను నియమించటం, మరియు ప్రత్యేక వ్యవసాయాభివృద్ధి శాఖలు నెలకొల్పటం ద్వారా గ్రామీణ పరపతిలో క్రియాశీలక భాగస్వామిగా ఎదగటానికి వాణిజ్య బ్యాంకులు కృషి చేసాయి.

బ్యాంకులు జాతీయం చేసే నాటికి అనగా 1969 జూలై నాటికి ఈ బ్యాంకుల గ్రామీణ శాఖలు దేశం మొత్తం మీద కేవలం 1833 మాత్రమే కాగా 2002 మార్చి 31వ తేదీ నాటికి ఈ శాఖల సంఖ్య 32, 460కి పెరిగింది. అదే విధంగా, 1969 జూన్ నాటికి వాణిజ్య బ్యాంకులు 0.2 మిలియన్ల మంది గ్రామీణులకు రూ.160 కోట్లు మాత్రమే అప్పు ఇవ్వగా 2002 మార్చి నాటికి 16 మిలియన్ల మంది వ్యవసాయదారులకు రూ.63,080 కోట్ల ఋణాలు అందజేస్తాయి.

వాణిజ్య బ్యాంకులు వ్యవసాయదారులకు నేరుగా ఋణాలు అందజేయడంతో పాటు, పరోక్షంగా వ్యవసాయరంగానికి సేవలందించే ఉత్పాదకాల పంపిణీదారులకు ఋణ సదుపాయాలు అందజేస్తున్నాయి. వీరితో పాటు, జిల్లా సహకార బ్యాంకులు ఆర్థికంగా బలహీనంగా ఉన్న ప్రాంతాలలో ప్రాథమిక సహకార పరపతి సంఘాలకు కూడా బ్యాంకులు ఋణ సదుపాయం అందజేసేవి. వ్యవసాయ ఉత్పాదకాల డీలర్లతో పాటు, మార్కెటింగ్, ప్రాసెసింగు, పాల పరిశ్రమ, కోళ్ళ పెంపకం, చేపల పెంపకం మున్నగు కార్యకలాపాలకు కూడా ఋణ సదుపాయం అందిస్తున్నాయి.

వ్యవసాయదారులలో సన్నకారు, చిన్న రైతులు అధికంగా ఉన్నందున వారికి 'చిన్న రైతుల అభివృద్ధి సంస్థల' (small

farmer's development agencies) ద్వారా అనువైన పథకాలను తయారు చేసి వారికి వాణిజ్య బ్యాంకులు ఋణ సదుపాయం అందజేసాయి. పేదరిక నిర్మూలనకు ఏర్పాటు చేసిన 'సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం' (Integrated Rural Development Programme) క్రింద దారిద్య రేఖకు దిగువనున్న వారికి పాడి పశువులు, వ్యాపారాలు చేసుకొనుటకు, షాపులు పెట్టుకొనుటకు ఈ బ్యాంకులు ఆర్థిక సహాయం చేసేవి. అయితే ఈ బ్యాంకులు సహకార వ్యవస్థ బలహీనంగా ఉన్న ప్రాంతాలలో ఆ లోటు తీర్చలేకపోయాయి. ఇవి కూడా సహకార సంఘాలు, బ్యాంకులు ఉన్నచోట, వ్యవసాయ రంగం అభివృద్ధి గాంచిన దక్షిణాది మరియు పశ్చిమ రాష్ట్రాలలోనే వాటి వ్యవసాయ పరపతి కార్యకలాపాలు సాగించాయి.

వ్యవసాయ, గ్రామీణ రంగాలకు వాణిజ్య బ్యాంకులు పరపతి సేవలను పెంచినప్పటికీ చాలా అపరిష్కృత సమస్యలు ఉన్నాయి. భారత వ్యవసాయ రంగ పరపతి '100,000 కోట్లుగా అంచనా వేయబడింది. పరిమాణాత్మకంగానే కాక 5,50,000 గ్రామాలలొ ఉన్న అసంఖ్యాక సన్నకారు చిన్న రైతులకు ఋణాలు అందచేయుటకు ప్రస్తుతం ఉన్న గ్రామీణ శాఖలు సరిపోవు. అంతేకాక చిన్న చిన్న ఋణాల బట్వాడా తిరిగి వసూలు చేయటంలో నిరర్థక ఆస్తులు, పరపతి వితరణకు మేళాలు గ్రామీణ శాఖల మనుగడకు సవాళ్ళుగా మారాయి. వీటి నీలి నీడలు గ్రామీణ శాఖ మీద గ్రామీణ పరపతి మీద పడినాయి. ఉదాహరణకు 1994 మార్చిలో 33,126 గ్రామీణ 32,244కు తగ్గినది. అదే విధంగా వ్యవసాయ ఋణాల ఖాతాలు 1995 మార్చిలో 213 మిలియన్లు ఉండగా మార్చి 2003 నాటికి 168 మిలియన్లకు తగ్గాయి. బ్యాంకుల మొత్తం ఋణ నిల్వలలో వ్యవసాయ నిల్వల శాతం 1977వ సంవత్సరంలో 16.3 ఉండగా మార్చి 31, 2003 నాటికి ఈ శాతం 15.3 కి తగ్గినది. బ్యాంకింగ్ రంగ సంస్కరణల అనంతరం అనగా 1990 నుంచి పరిమాణాత్మకంగా బ్యాంకులు వ్యవసాయ మరియు గ్రామీణ రంగాలకు అందజేస్తున్న ఋణ సహాయం పెరిగినప్పటికీ, అవి నేరుగా వ్యవసాయదారులకిచ్చే ఋణాలు, సన్నకారు మరియు చిన్న రైతులకు ఇచ్చే ఋణాల పెరుగుదల తగ్గినది. ఉదాహరణ– బ్యాంకులు నేరుగా ఇచ్చే ఋణాల వార్షిక పెరుగుదల రేటు సన్నకారు రైతుల విషయంలో 1980వ సంవత్సరంలో ఉన్న 18.1 శాతం నుంచి 1990వ సంవత్సరంలో 13 శాతానికి తగ్గగా, అదే కాలంలో చిన్న రైతుల విషయంలో ఈ పెరుగుదల రేటు 15.1 నుంచి 11.0 శాతానికి తగ్గినది. బ్యాంకులు ప్రాధాన్యతా రంగానికి ఇచ్చే పరపతిని, గ్రామీణ సేవా పథకాల నిధిలో డిపాజిట్‌లు చేయుటకు అనుమతించటంపై తగ్గుదలకు ప్రధాన కారణం.

ప్రస్తుతం అనేక రాష్ట్రాలలో రైతులు ముఖ్యంగా సన్నకారు, చిన్న రైతులు, కౌలుదార్లు వడ్డీ వ్యాపారస్తుల నుండి అధిక వడ్డీపై ఋణాలు తీసుకొని ప్రకృతి వైపరీత్యాలు, మార్కెట్ అనిశ్చితం కారణంగా, ఋణాలను తీర్చలేక ఆత్మహత్యలు చేసుకోవటం అందరికీ తెలిసిన విషయమే. దీనిని బట్టి సంస్థాపర ఋణ విస్తరణ రైతాంగ అవసరాల మేరకు అందటం లేదని ఋజువయింది. ఈ సమస్య నివారణకు ప్రభుత్వాలు, రిజర్వు బ్యాంకు వారు బ్యాంకు అధ్యక్షులకు, ఉన్నతాధికారులకు అందజేసే మార్గదర్శక సూత్రాలు, వ్యవసాయ పరపతి విస్తరణకు అనుకున్నంతగా అందటం లేదు. గ్రామీణ పరపతికి సంబంధించి అన్ని స్థాయిల బ్యాంకు సిబ్బంది వైఖరులలో నిర్ధిష్ట మార్పు రానిదే, బ్యాంకుల నుంచి గ్రామీణ రంగానికి తగినంత పరపతి విస్తరణ జరగటం సాధ్యపడదు.

15.6.7. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు–గ్రామీణ పరపతి: 20 సూత్రాల ఆర్థిక పథకంలో భాగంగా గ్రామీణ ఋణగ్రస్థతను రూపుమాపి బలహీన వర్గాల పరపతి అవసరాలను ఆదుకొనుటకు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు వర్కింగ్ గ్రూపు అన్ రూరల్ బ్యాంక్సు (1975) వారి సిఫారసు మేరకు ఏర్పాటు చేయబడినవి. గ్రామీణ పేదలకు, తక్కువ ఖర్చుతో, వారి స్థాయికి అందుబాటులో ఉండి వారు తడబాటు లేకుండా వెళ్ళగలిగిన పరపతి సంస్థ ఆవసరం అని ఆ వర్కింగ్ గ్రూపు అభిప్రాయపడింది.

సహకార సంఘాల వలె గ్రామీణ పరిస్థితుల పై అవగాహన, స్థానిక సంస్థ అనే భావన, స్థాపించిన మాతృ వాణిజ్య బ్యాంకుల వ్యాపార దక్షత మరియు ఆధునికతల మేలు కలయిక, గ్రామీణ బ్యాంకులు. పేదలకు పరపతి అందజేయుటకు అనువైన సంస్థలుగా భావించి వాటిని ఏర్పాటు చేయటం జరిగింది. స్థానిక ప్రజలు, వారి అవసరాలు, సమస్యలు, పరిమితులు తెలిసిన స్థానికులనే సిబ్బందిగా చేర్చుకొనుటకు కూడా నిర్ణయం జరిగినది.

ప్రథమంగా ఒక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకును అక్టోబరు 2వ తేదీ 1975 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్, గోరఖ్ పూర్, హర్యానా రాష్ట్రంలోని ఖివాని, రాజస్థాన్‌లోని జయపూర్, పశ్చిమ బెంగాలులోని జిల్లాలలో ఏర్పాటు చేసారు. ఒక కోటి రూపాయల మూలధన పరపతిలో రూ. 25 లక్షలు చెల్లించబడిన మూలధనంతో ఈ బ్యాంకులను ఏర్పాటు చేసారు. ఈ బ్యాంకుల షేరు ధనంలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం, మిగిలిన 35 శాతాన్ని మాతృ బ్యాంకు (sponsor bank) పెట్టుబడి పెడతాయి.

సాధారణంగా ఈ బ్యాంకుల వ్యాపార విస్తీర్ణం ఒకటి లేక ఎక్కువ జిల్లాలకు విస్తరించి ఉంటుంది. కరు బాల ఋణాలను కేవలం సన్నకారు, చిన్న రైతులకు, గ్రామీణ చేతి వృత్తుల వారికి, వ్యవసాయ కూలీలు, ఇతర బలహీన వర్గాలకు మాత్రమే ఇవ్వాలని నిర్ణయించారు. అయితే కొద్ది సంవత్సరాల తర్వాత వీటి వికసనశీలత (viability) దృష్ట్యా ఇతరులకు కూడా కొంతమేరకు సేవలు అందించటానికి అనుమతించుట జరిగినది. ఈ సంస్థలు పటిష్టంగా పని చేయుటకు మాతృ సంస్థ మరియు రిజర్వు బ్యాంకు వారు అనేక రాయితీలు కల్పించారు. ఉదాహరణకు మాతృ సంస్థ 8.5 శాతం ఋణం అందజేసి, పరిపాలన సిబ్బంది మరియు ఆర్థిక సహాయం అందజేయగా రిజర్వు బ్యాంకు వారు రొక్కపు నిల్వల నిష్పత్తిని 3 శాతం, చట్ట నిబంధ ద్రవ్యత్వ శాత నిష్పత్తిని 25 శాతం మేరకు అనుమతించగా, నాబార్డు పునఃధన సహాయం అందజేస్తుంది.

ప్రస్తుతం దేశంలో ఉన్న 196 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు 23 రాష్ట్రాలలో ఉన్నవి. మార్చి 31వ తేదీ 2002 నాటికి ఈ బ్యాంకుల శాఖలు 14,390 గానూ, ఖాతాదారుల సంఖ్య 50 లక్షలకు చేరింది. ఈ బ్యాంకులు ఈ క్రింది విధంగా మార్చి 31వ తేదీ 2002 నాటికి ఋణాలు అందజేసినవి.

పట్టిక - 14.2

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఇచ్చిన ఋణాలు

మార్చి 31 వ తేదీ 2002 నాటికి (రూ. కోట్లలో)

ఋణ వివరణ	**ఇచ్చిన మొత్తం**
స్వల్ప కాలిక ఉత్పత్తి ఋణాలు	3812
వ్యవసాయ మూలధన ఋణాలు	782
గ్రామీణ చేతివృత్తుల వారికి	198
గ్రామీణ వ్యాపారం	1279
ఇతరములు	4500
మొత్తం బట్వాడా చేసిన ఋణాలు	**10571**

గ్రామీణ బ్యాంకులు బలహీన వర్గాలకు పరపతి అందజేయుటలో వాటి లక్ష్యాలు చాలా వరకు చేరుకున్నట్లుగా 1989 – 90లో రిజర్వు బ్యాంకు అభిప్రాయం వ్యక్తం చేయింది. అయితే వాస్తవానికి ఈ బ్యాంకులు నిర్వహణలో చాలా సమస్యలను ఎదుర్కొన్నాయి. నిర్మాణ పరంగా పరిమిత వ్యాపార ప్రదేశం, బలహీన వర్గాలకు చెందిన ఖాతాదారులు, పెరుగుతున్న బకాయిలు, నిరర్థక ఆస్తులు, చాలా బ్యాంకులను నష్టాల వూబిలోకి దించాయి. ఉదాహరణకు 1994–95లో 196 బ్యాంకులలో 150 బ్యాంకులు అయిదు సంవత్సరాలు వరుసగా నష్టాలలో ఉన్నట్లు తేలింది. సిబ్బందికి తగిన శిక్షణ లేకపోవటం, పరిపాలనాపర లోపాలు కూడా పై స్థితికి కారణంగా చెప్పవచ్చును. ఈ బ్యాంకుల పునరుద్ధరణకు, భారత ప్రభుత్వం, నాబార్డు వారు అనేక పథకాలు రూపొందించి అమలు చేసారు. ఈ చర్యల ఫలితంగా ప్రస్తుతం 196 బ్యాంకులలో 167 లాభాలతో నడుస్తున్నవి.

15.7. లీడ్ బ్యాంకు పథకము (Lead Bank Scheme):

1969 సంవత్సరంలో బ్యాంకులు జాతీయం చేసిన తరువాత చాలా సంవత్సరాలకు ఈ పథకం ప్రవేశ పెట్టబడినది. 1978వ సంవత్సరంలో లీడ్ బ్యాంకు స్కీమును ప్రవేశ పెట్టినప్పటి నుంచి వార్షిక ప్రణాళికలను, జిల్లా పరపతి ప్రణాళికలను తయారు చేయుట మొదలైనవి. ఈ పథకములో జిల్లాకొక బ్యాంకు లీడ్ బ్యాంకుగా ఉండి జిల్లాలో గల అన్ని బ్యాంకులను సమన్వయ పరచి, బ్రాంచి విస్తరణ కార్యక్రమమును, పరపతి అవసరాలు తీర్చేటందుకు కావలసిన ప్రణాళికలు తయారుచేసి అమలుపరచెడివారు. లీడ్ బ్యాంకుగా జిల్లాలోని ఒక ప్రముఖ వాణిజ్య బ్యాంకును – ఆ జిల్లాలో అత్యధిక శాఖలు ఉన్న బ్యాంకును ఎంపిక చేస్తారు.

జిల్లా స్థాయిలో ఋణ వితరణకు, వివిధ బ్యాంకింగు సంస్థలను ప్రభుత్వ సమన్వయంలో ముందుకు నడిపించడానికి, జిల్లా అభివృద్ధికి అడ్డుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత సంస్థపై ఒత్తిడి తెచ్చి సమస్యల నివారణకు ఈ పథకం కొంతమేరకు తోడ్పడుతుంది. దీనితోపాటు బ్యాంకు శాఖల విస్తరణ నియంత్రణ, మార్గదర్శకత్వాన్ని కూడా పటిష్టం చేయుటకు ఈ పథకం దోహదం చేస్తుంది.

అయితే ఈ పద్ధతిలో ఏ బ్యాంకు, ఏ ప్రదేశంలో ప్రాధాన్యతా రంగానికి అభివృద్ధి కార్యక్రమములకు పరపతి నందించవలెనో నిర్దిష్టముగ లేనందున కొన్ని గ్రామములు ఏ విధమైన సహాయము పొందకుండాను, కొన్ని గ్రామములకు అనేక బ్యాంకుల ద్వారా సహాయము పొందుట జరిగినది. అదే కాకుండా కేవలం ఈ పథకంలో అప్పులు సరఫరా చేయుట మాత్రం జరిగినది గాని, అట్టి అప్పులనిచ్చుట వల్ల సదరు ఏరియాను అభివృద్ధి చేయుటకు కావలసిన సామర్థ్యము వున్నదీ లేనిదీ గమనించలేదు. దీనివలన బ్యాంకులు అప్పులు అందించినందు వల్ల సహజ సంపదలను, వనరులను వెలికి తీయుటకు, అభివృద్ధి చేయుటకు ఆశించినంతగా ఉపయోగపడలేదు. జిల్లా పరపతి ప్రణాళికలో పరపతేతర సౌకర్యముల లభ్యత, అనుకూల వాతావరణం మొదలుగా గల విషయములను గురించి ఆలోచనలోనికి తీసుకోలేదు. దీనికంతకు జిల్లా యొక్క సమగ్రమైన అభివృద్ధి ప్రణాళిక లేకపోవుటయేనని గ్రహింపబడినది.

పై అనుభవాల దృష్ట్యా 1987వ సంవత్సరములో రిజర్వు బ్యాంకు గవర్నర్ గారు జాతీయం చేయబడిన బ్యాంకుల యాజమాన్యములను వివిధ జిల్లాలలో సర్వే జరుపవలసినదిగా సూచించారు. ఈ సర్వే పని తీరును బ్యాంకు అధ్యక్షులు సెమినార్‌లో చర్చించి సర్వీసు ఏరియా పథకమును అమలు చేయవలసినదిగా సిఫార్సు చేసారు. ఈ పద్ధతిలో ప్రతి బ్యాంకు బ్రాంచి కొన్ని గ్రామముల సముదాయమునకు, సామర్థ్యమును బట్టి పరపతిని ముందుగా కనుగొనుట ఆ సర్వీసు ఏరియా

బ్రాంచి బాధ్యత అయి ఉన్నది. ఈ పద్ధతిలో సదరు బ్రాంచి తమ గ్రామములొక్కక్క దానికి పరపతి ప్రణాళికను, సామర్థ్యాన్ని, అనుకూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రూపొందించి, దానిని అమలు జరిగేలా చూస్తూ అమలులో జరిగే అభివృద్ధిని మూడు నెలలకొకసారి సమీక్ష చేస్తూ ఉండాలి. అటువంటి పరపతి ప్రణాళికను సంవత్సరమునకొకసారి తయారు చేయాలి.

15.8. వ్యత్యాస / అసంతులిత వడ్డీ రేట్ల పథకం (Differential Rates of Interest Scheme):

20 సూత్రాల పేదరిక నిర్మూలనా పథకంలో భాగంగా ఈ వ్యత్యాస వడ్డీ రేట్ల పథకం 1972వ సంవత్సరములో భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టినది. ఈ పథకమును దేశంలోని అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు అమలు చేస్తున్నాయి. ఈ పథకం క్రింద, ఉత్పత్తి తదితర లాభసాటి వ్యాపకాలు చేపట్టిన బలహీన వర్గాల వారికి సంవత్సరానికి 4 శాతం వడ్డీపై బ్యాంకులు ఋణ సహాయం చేస్తాయి. ఈ పథకంలో బ్యాంకులు వాటి గత సంవత్సరం అడ్వాన్సులలో కనీసం 1 శాతం అడ్వాన్సులను ఈ పథకం క్రింద అడ్వాన్సు చేయాలి. ఈ అడ్వాన్సులలో 2/3వ వంతు గ్రామీణ మరియు అర్థ గ్రామీణ శాఖల ద్వారా అడ్వాన్స్ చేయాలి. ఈ పథకంలో ఋణాలు పట్టణ వాసులయితే వార్షిక ఆదాయం రూ. 7,200 లు, గ్రామీణులు అయితే రూ. 6,200కు మించని వారికి మాత్రమే ఇవ్వాలి. మార్చి 31, 2003 నాటికి ఈ పథకం క్రింద బ్యాంకులు ఋణాలుగా ఇచ్చిన నిల్వలు రూ. 300 కోట్లు కాగా, లబ్ధిదారులు 3.70 మంది ఉన్నారు. ఇదే కాలానికి ఈ పథకం క్రింద బ్యాంకులు క్రితం సంవత్సరము వాటి మొత్తము అడ్వాన్సులలో 0.08 శాతం మాత్రమే ఇచ్చాయి. అంటే బ్యాంకింగ్ సంస్కరణల తరువాత ఈ పథకం అమలులో బ్యాంకులు పూర్వపు శ్రద్ధ కనబరచుట లేదని తెలియుచున్నది.

ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి 1999 మార్చి వరకు బ్యాంకులు ఈ పథకం క్రింద ఇచ్చిన అడ్వాన్సులు, లబ్ధిదారుల సంఖ్య, మున్నగు వివరాలు ఈ క్రింది పట్టికలో చూపబడినవి.

పట్టిక - 3

వ్యత్యాస వడ్డీ రేట్ల పథకం (DRI Scheme) క్రింద

జాతీయ బ్యాంకులు ఇచ్చిన ఋణాలు, ఖాతాదారుల వివరాలు (1992-1999)

డిశెంబరు చివరకు	ఖాతాదారుల సంఖ్య (000'లో)	ఋణాల నిల్వలు మొత్తం రూ.కోట్లలో	గత సం॥ ఇచ్చిన అడ్వాన్సులలో ఈ పథకం క్రింద ఇచ్చిన అడ్వాన్సుల శాతం
1972	26	0.87	0.02
1975	465	20.99	0.31
1980	2510	193.56	1.04
1985	4318	462.70	1.10
1990 మార్చి	4229	703.59	0.89
1998 మార్చి	905	544.00	0.28
1999 మార్చి	729	485.00	0.21

ఈ పథకం క్రింద బ్యాంకింగు రంగం అడ్వాన్సులు 1980వ సంవత్సరం నాటికి నిర్ణయించబడిన 1 శాతానికి కొంచెం పైగానే ఉన్నాయి. 1990వ సంవత్సరం వరకు ఈ స్థితిలో కొనసాగినదని చెప్పవచ్చును. 1990వ సంవత్సరంలో ఈ పథకం క్రింద షెడ్యూల్ట్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల లబ్ధిదారులకు రూ.335.85 కోట్లు అనగా 47.7 శాతం ఋణాలు బ్యాంకులు ఇచ్చినవి. ఈ వర్గాల వారికి ఇవ్వవలసిన 40 శాతం కంటే, ఇచ్చిన ఋణాల శాతం ఎక్కువ. 1991వ సంవత్సరం నుంచి బ్యాంకింగు రంగం సంస్కరణల ప్రారంభంలో ఈ పథకం క్రింద బ్యాంకులు వాటి మొత్తం అడ్వాన్సులలో ఇవ్వవలసిన 1 శాతం నిబంధనను అనుసరించుట లేదు. అంతేకాక రిజర్వు బ్యాంకు వారు ప్రతి ఏటా ప్రచురించే రిపోర్టు ఆన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్‌లో ఈ పథకాల సమీక్షను 1990–91 నుంచి చేయుటలేదు.

15.9. ఋణగ్రస్థ నివారణకు, పరపతి వితరణకు తీసుకోవలసిన చర్యలు:

ఋణగ్రస్థత అనే సమస్య నివారించటానికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక పథకాలు చేపట్టటం ఎంతైనా అవసరం. ఈ భారం నుంచి వెంటనే ఉపశమనం కల్గించటానికి పాత బకాయిలను రద్దు చేయుట లేదా వాటి భారం తగ్గించుటకు చర్యలు వడ్డీ వ్యాపారుల మీద గ్రామీణులు పరపతికి ఆధారపడటాన్ని తగ్గించుటతో బాటు, కొత్త ఋణాలపై నియంత్రణ ఉండటం అవసరం.

పైనుదహరించిన తాత్కాలికమయిన ఉపశమనాలు మాత్రమే. ఈ సమస్యకు అసలు కారణం, అతి చిన్న వ్యవసాయ కమతాలు, వర్షాధార వ్యవసాయం, వరదలు, కరవులు, పెరిగిన పెట్టుబడులు, మార్కెట్‌లో ధరల అనిశ్చలత, దీనితో ప్రభుత్వం విద్య మరియు ఆరోగ్య, వైద్య రంగాలలో దాని పాత్రను తగ్గించుకోవటం, వ్యవసాయేతర ఉపాధి సౌకర్యాలు తగినంతగా లేకపోవటం ప్రధాన కారణాలు. ఈ సమస్యల నివారణకు పటిష్టమైన చర్యల ద్వారానే ఋణగ్రస్థతను నివారించుట సాధ్యపడుతుంది. ఋణగ్రస్థ నివారణ పాటు, పరపతి విస్తరణ చర్యలు తీసుకొంటేనే రైతాంగం వ్యవసాయోత్పత్తి కార్యకలాపాలలో పాల్గొనటానికి వీలుంటుంది. ఈ క్రింది చర్యలు పరపతి వితరణకు దోహదం చేస్తాయి.

1. రైతుల పరపతి పరిమితులు నిర్ణయించేటప్పుడు వారి వ్యవసాయ ఖర్చులే కాక, కొంతమేర వినియోగ ఖర్చులను కూడా దృష్టిలో ఉంచుకోవాలి.
2. ఉత్పత్తి అవసరాలకే కాక, వ్యవసాయదారులకు మార్కెటింగ్ అవసరాలకు కూడా పరపతి అవసరం. ఇందు నిమిత్తం వారికి 'గిడ్డంగి రసీదు' (Ware House Receipts) ఆధారంగా పరపతి అందజేస్తే వారు తమ ఉత్పత్తులను గిట్టబాటు ధరలకు విక్రయించుకొని ఋణ బాధలను అధిగమించగలగటానికి అవకాశం ఉంటుంది.
3. ప్రస్తుతం కౌలుదార్లకు వ్యవస్థా పరపతి సంస్థల నుంచి ఋణ సహాయం అందుట లేదు. కౌలుదారీ చట్ట సవరణ కాల వ్యయంతో కూడిన పని. అందువలన వీరిని కూడా స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేసి, వాటి ద్వారా ఋణ సహాయం అందజేస్తే కొంతమేరకైనా వారి అవసరాలు తీర్చటానికి వీలవుతుంది.
4. అర్హులయిన వారందరికి కిసాన్ క్రెడిట్ కార్డులు ఇచ్చి పరపతి పరిమితులను కాలానుగుణంగా మార్పు చేయటం కూడా పరపతి వితరణకు, ఆ విధంగా ఋణభార విముక్తికి తోడ్పడుతుంది.
5. వ్యవస్థాపర పరపతి వ్యవస్థను ముఖ్యంగా సహకార వ్యవసాయ పరపతి వ్యవస్థను, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను పటిష్టం చేయటం ద్వారాను పరపతి వితరణ పెంచుటకు వీలుపడుతుంది.

ప్రస్తుతం వ్యవస్థాపర వ్యవస్థలో, గ్రామీణ పరపతి వితరణలో వాణిజ్య బ్యాంకులు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. అయినప్పటికీ, బ్యాంకింగు రంగ సంస్కరణల తరువాత, ఈ సంస్థలు వ్యవసాయ రంగానికిచ్చే ఋణాల శాతం తగ్గింది. ఈ తగ్గుదలను అరికట్టుటకు వాటి అడ్వాన్సులలో 18 శాతం గ్రామీణ పరపతికి అందజేసిన యెడల, ఈ రంగానికి పరపతి బాగా మెరుగుపడుతుంది.

వ్యవసాయదారులను గ్రామ స్థాయిలో సంఘాలుగా లేక సమూహాలుగా ఏర్పాటు చేసి ఋణాల సద్వినియోగం, సకాలంలో తిరిగి చెల్లించవలసిన ఆవశ్యకత, అలా చేయని యెడల చివరకు నష్టపోయేది వారేనని, వారిలో అవగాహన తీసుకురావలసిన ఆవశ్యకత చాలా అవసరం. దీనితో పాటు ముఖ్యంగా, సహకార పరపతి సంఘాలలో సభ్యులను చైతన్యపరచి, సంఘ కార్యకలాపాలలో వారిని ఇతోధికంగా పాల్గొనేటట్లు చేసి వాటిని పటిష్టపరచి తద్వారా వారు మేలు పొందాలని, ఎవరో వచ్చి ఏదో చేస్తారని చూస్తూ ఉంటే వారికి, నిరాశ, నిస్పృహలే చివరకు మిగులుతాయని తేల్చి చెప్పాలి.

15.10. సారాంశం:

గ్రామీణ రంగంలో పూర్వం కంటే ఋణగ్రస్థత బాగా పెరుగుతుంది. ఉత్పాదకాల ఖర్చులు, వినియోగ ఖర్చులు, విద్య, వైద్య, ఆరోగ్య సంబంధ ఖర్చులు పెరుగుటతో పాటు, ప్రకృతి వైపరీత్యాలు, ధరల అనిశ్చలత ఇందుకు కారణమయ్యాయి. ఈ ఋణ భారాలు, కొందరు అభాగ్యులను ఆత్మహత్యలకు కూడా పురికొల్పుతున్నాయి అనే విషయం అందరికీ తెలిసినదే. ప్రభుత్వం వారు ఋణ విమోచన చర్యలు చేపట్టి, వడ్డీ వ్యాపారస్థుల కార్యకలాపాల పై నియంత్రణ చేపట్టి వ్యవస్థాగత పరపతి పెంపు చేసే చర్యలు చేపట్టారు. అయితే అంతిమంగా ఈ సమస్య పరిస్కారం రైతుల ఆదాయాలు పెరుగుటపై ఆధారపడుతుంది. గాన ఈ దిశగా చర్యలు అవసరం ముఖ్యంగా వ్యవసాయేతర ఉపాధి అవకాశాలు గ్రామాలలో కల్పించటం ఎంతో అవసరం.

వ్యవసాయానికి కవసరమయిన స్వల్ప, మధ్య మరియు దీర్ఘ కాలిక ఋణాలను వ్యవస్థాపరంగా వితరణ చేసి, వడ్డీ వ్యాపారుల బలాన్ని గ్రామీణ రంగంలో రూపుమాపుటకు స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొని, వివిధ పథకాలు రూపొందించింది. ఈ చర్యల ఫలితంగా ఈ రంగంలో ప్రైవేటు సంస్థల ప్రాబల్యానికి అడ్డుకట్ట వేయటం జరిగింది. బలహీన వర్గాల వారికి పరసతి సహాయం అందజేసే నిమిత్తం 1972వ సంవత్సరంలో వ్యత్యాస వడ్డీ రేట్ల పథకం, 1995వ సంవత్సరంలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను ఏర్పాటు చేయటం జరిగింది.

సహకార పరపతి సంస్థ పెరుగుతున్న వ్యవసాయ మరియు గ్రామీణ రంగ అవసరాలు తీర్చలేదని నిర్ధారించుకొని 1969 నుంచి బహుళ సంస్థ విధానమును ప్రవేశపెట్టుట జరిగినది. ప్రస్తుతం, గ్రామీణ పరపతిలో సింహ భాగాన్ని సహకార బ్యాంకులు, వాణిజ్య బ్యాంకులు సమకూర్చుతున్నాయి. ఈ కార్యనిర్వహణా భారంలో ఈ సంస్థలు కూడా ఆటుపోట్లకు గురి అయి నష్టాలను చవిచూడటం, నిరర్థక ఆస్తులు, బకాయిలు పెరగటం ద్వారా వాటి పరపతి విస్తరణ సామర్థ్యం తగ్గిపోయింది. ఈ సంస్థల సమస్యల నివారణకు ప్రభుత్వం అనేక పథకాలు రూపొందించి, నిరంతర పరపతి విస్తరణ కృషి చేస్తుంది. ఈ చర్యలు కాలక్రమేణా సత్ఫలితాలనిస్తాయని ఆశిద్దాం.

15.11. ముఖ్య పదాలు:

ఋణగ్రస్థత: ఎల్లప్పుడు అప్పులలో ఉండుట.

స్వల్పకాలిక పరపతి: స్వల్ప వ్యవధి పరపతి – అనగా 12 మాసముల కాల పరిమితితో అందజేసే పరపతి.

మధ్యకాలిక పరపతి: మధ్య వ్యవధి పరపతి – 12 మాసాలకు మించి 5 సంవత్సరాల లోపు కాల పరిమితితో కూడినది.

దీర్ఘకాలిక పరపతి: దీర్ఘ వ్యవధి పరపతి – 5 సంవత్సరాలకు మించి 20 సంవత్సరాల లోపు కాలపరిమితితో కూడినది

లీడ్ బ్యాంకు పథకం: 1978వ సంవత్సరంలో జిల్లా స్థాయిలో పరపతి ప్రణాళికలు తయారు చేసి, బ్యాంకు శాఖల విస్తరణ కార్యక్రమములను సమన్వయపరచి పరపతి అవసరాలు తీర్చుటకు ఉద్దేశించిన పథకము.

వ్యత్యాస వడ్డీ రేటు పథకం: 1972వ సంవత్సరంలో బలహీన వర్గాలకు అతి తక్కువ వడ్డీతో (4 శాతం) బ్యాంకు ఋణాలు అందించుటకు ఏర్పాటు చేసిన పథకం.

వికపన శీలత (viability): నిర్వహణ ఖర్చులకు తగిన ఆదాయం ఉండటం.

15.12. మాదిరి పరీక్ష ప్రశ్నలు:

1) గ్రామీణ ఋణగ్రస్థతకు గల కారణములు వివరించి, వాటి నివారణోపాయమునకు చర్యలు సూచించుము?

2) వ్యవసాయ పరపతిని వర్గీకరించి, వ్యవసాయానికి వాటి ప్రాధాన్యతను తెలియజేయుము?

3) వ్యవసాయ మరియు గ్రామీణ పరపతి రంగాలలో వ్యవస్థాగత సంస్థల పాత్రను కూలంకషముగా తెలియజేయుము.

4) గ్రామీణ పరపతిలో ప్రస్తుత తీరుతెన్నులను పేర్కొని, ఋణగ్రస్థ నివారణకు, పరపతి వితరణకు తగు సూచనలు తెలుపుము?

15.13. ఆధార గ్రంథాలు:

1) నాబార్డు 2003 – NABARD and Rural Credit 2003.

2) నాబార్డు 2003 – NABARD's Annual Report 2002-2003.

పాఠం - 16

భారతదేశంలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు-నిర్మాణాలు

16.0. లక్ష్యం:

ఈ పాఠ్య భాగము చదివిన తరువాత ఈ క్రింది అంశాలను తెలుసుకోగలరు.

- గ్రామీణాభివృద్ధి యొక్క అర్థము గురించి
- గ్రామీణాభివృద్ధి యొక్క గతిశాస్త్రం (డైనమిక్స్) గురించి
- గ్రామీణాభివృద్ధి యొక్క ప్రాథమిక అంశాలు మరియు దృక్పథం గురించి
- గ్రామీణాభివృద్ధి యొక్క సెక్టోరల్ ప్రోగ్రామ్‌ల గురించి
- ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ గురించి
- భారత ప్రభుత్వం అభివృద్ధి చేసిన గ్రామీణాభివృద్ధి పథకాల గురించి తెలుసుకోగలరు.

పాఠ్య నిర్మాణ క్రమం:

16.1. పరిచయం

16.2. గ్రామీణాభివృద్ధి: అర్థం మరియు గతిశాస్త్రం

16.3. డైనమిక్స్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్

16.4. గ్రామీణాభివృద్ధికి సంబంధించిన ప్రాథమిక అంశాలు

16.5. భారతదేశంలో గ్రామీణాభివృద్ధి దృక్పథం

16.6. భారతదేశంలో గ్రామీణాభివృద్ధికి సంబంధించిన రంగాల కార్యక్రమాలు

16.6.1. ఏరియాడెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

16.6.2. కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

16.6.3. కొండ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం

16.6.4. ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్

16.6.5. 20 పాయింట్ ప్రోగ్రామ్

16.6.6. గ్రామీణాభివృద్ధి-ఒక ఓవర్‌వీవ్

16.7. ఇంటిగ్రేటెడ్ గ్రామీణ అభివృద్ధి ప్రోగ్రామ్

16.8. భారత ప్రభుత్వం అభివృద్ధి చేసిన వివిధ గ్రామీణాభివృద్ధి పథకాలు

16.9. గ్రామీణ అభివృద్ధిలో సైన్స్ & టెక్నాలజీ యొక్క ఇటీవలి అభివృద్ధి

16.10. గ్రామీణాభివృద్ధిలో తగిన సాంకేతికతలకు ఉదాహరణలు

16.11. గ్రామీణ-అభివృద్ధి కార్యక్రమాల వ్యూహాలలో ఫోకస్ యొక్క మార్పు

16.12. సారాంశం

16.13. మాదిరి పరీక్ష ప్రశ్నలు

16.14. ఆధార గ్రంథాలు

16.1. పరిచయం:

అభివృద్ధి చెందుతున్న దేశాల జనాభా ఇప్పటికీ ఎక్కువగా గ్రామీణ ప్రాంతమే–మొత్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో 60 శాతానికి పైగా మరియు ఆగ్నేయాసియాలో 70 శాతం. ఒక అంచనా ప్రకారం మరో ఇరవై సంవత్సరాల వరకు మెజారిటీ నిస్సందేహంగా గ్రామీణులుగానే ఉంటారు. సమాజంలోని గ్రామీణ మరియు వ్యవసాయ రంగాలలో జనాభా సమస్యలు లోతుగా పాతుకుపోయాయి. వాస్తవంగా ప్రతిచోటా, పట్టణ సంతానోత్పత్తి కంటే గ్రామీణ సంతానోత్పత్తి ఎక్కువగా ఉంది. గ్రామీణ వలసలు తరచుగా అధిక వేగవంతమైన పట్టణీకరణకు ప్రధాన కారణం. ఆగ్నేయాసియాతో సహా అభివృద్ధి చెందుతున్న దేశాలలో అత్యధిక జననాలు గ్రామీణ ప్రాంతాలలో జరుగుతూనే ఉన్నాయి మరియు మరో పావు శతాబ్దం లేదా అంతకంటే ఎక్కు వ కాలం పాటు కొనసాగుతాయి. ఆ కాలంలో మరియు అంతకుమించి, మాతా మరియు శిశు మరణాలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలోనే ఉంటాయి. ఈ కొన్ని ముఖ్యమైన కానీ స్పష్టమైన కారణాల వల్ల, గ్రామీణ ప్రాంతాలలో జనాభా గతి శీలత అభివృద్ధి విధానం మరియు కార్యక్రమాలలో ఇప్పటివరకు పొందుతున్న దానికంటే ఎక్కువ శ్రద్ధ అవసరం.

ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయం, తగిన మరియు నాణ్యమైన సామాజిక సేవలను అందించడం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల మరియు కనీస ప్రాథమిక అవసరాలకు సంబంధించిన గ్రామీణాభివృద్ధి చాలా అవసరం. గ్రామీణాభివృద్ధి యొక్క ప్రస్తుత వ్యూహం ప్రధానంగా పేదరిక నిర్మూలన, మెరుగైన జీవనోపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాలు మరియు వేతనాలు మరియు స్వయం ఉపాధి యొక్క వినూత్న కార్యక్రమాల ద్వారా మౌలిక సదుపాయాలను కల్పించడంపై దృష్టి పెడుతుంది. కమ్యూనిటీలు, ప్రభుత్వేతర సంస్థలు, కమ్యూనిటీ ఆధారిత సంస్థలు, సంస్థలు, PRI లు మరియు పారిశ్రామిక సంస్థలతో భాగస్వామ్యాన్ని సృష్టించడం ద్వారా అమలు చేయబడిన వివిధ ప్రోగ్రామ్ మద్దతు ద్వారా పై లక్ష్యాలు సాధించబడతాయి. అయితే గ్రామీణాభివృద్ధి శాఖ సాంకేతిక మరియు పరిపాలనా వైపు లాజిస్టిక్ మద్దతును అందిస్తుంది. కార్యక్రమం అమలు అంతిమంగా గ్రామీణ జీవన పరివర్తనకు దారితీసే ఇతర అంశాలు కూడా ఏకకాలంలో నొక్కి చెప్పబడుతున్నాయి.

16.2. గ్రామీణాభివృద్ధి: అర్థం మరియు గతిశాస్త్రం:

గ్రామీణ అభివృద్ధి యొక్క అర్థం 'గ్రామీణ అభివృద్ధి' అనే పదం కేంద్ర ఆసక్తిని కలిగి ఉంది మరియు ప్రపంచంలోని అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలలో విస్తృతంగా ప్రశంసించబడింది. అయితే గ్రామీణ అభివృద్ధికి విశ్వవ్యాప్తంగా ఆమోదయోగ్యమైన నిర్వచనం లేదు మరియు ఈ పదాన్ని వివిధ మార్గాల్లో మరియు చాలా భిన్నమైన సందర్భాలలో ఉపయోగిస్తారు. ఒక భావనగా, ఇది గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని సూచిస్తుంది (గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలుగా వర్గీకరించబడనివి. అవి మున్సిపల్ కార్పొరేషన్లు మరియు కమిటీలు మరియు నోటిఫైడ్ టౌన్ ఏరియా కమిటీల అధికార పరిధికి వెలుపల ఉన్నాయి. జీవన నాణ్యతను మెరుగుపరిచే ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రజలు ఈ కోణంలో, ఇది

సమగ్రమైన మరియు బహుమితీయ భావన మరియు వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల అభివృద్ధిని కలిగి ఉంటుంది మరియు గ్రామ మరియు కుటీర పరిశ్రమలు మరియు చేతి పనులు, సామాజిక ఆర్థిక మౌలిక సదుపాయాలు, కమ్యూనిటీ సేవలు మరియు సౌకర్యాలు మరియు అన్నింటికంటే, గ్రామీణ ప్రాంతాల్లోని మానవ వనరులను కలిగి ఉంటుంది. ఒక దృగ్విషయంగా, గ్రామీణ పేదల నిర్దిష్ట సమూహం యొక్క ఆర్థిక మరియు సామాజిక శ్రేయస్సును మెరుగుపరచడానికి ఇది రూపొందించబడింది. ఒక క్రమశిక్షణగా, ఇది వ్యవసాయ, సామాజిక, ప్రవర్తనా, ఇంజనీరింగ్ మరియు నిర్వహణ శాస్త్రాల ఖండనకు ప్రాతినిధ్యం వహించే ప్రకృతిలో మల్టీ-డిసిప్లినరీ (కర్తార్ సింగ్, 1986). రాబర్ట్ ఛాంబర్స్ మాటల్లో, గ్రామీణాభివృద్ధి అనేది ఒక నిర్దిష్టమైన వ్యక్తుల సమూహం, పేద గ్రామీణ మహిళలు మరియు పురుషులు, తమకు మరియు వారి పిల్లలకు వారు కోరుకున్న మరియు అవసరమైన వాటిని మరింతగా పొందేందుకు ఒక వ్యూహం. గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధిని కోరుకునే వారిలో అత్యంత నిరుపేదలకు గ్రామీణాభివృద్ధి ప్రయోజనాలను మరింత డిమాండ్ చేయడం మరియు నియంత్రించడంలో సహాయం చేయడం ఇందులో ఉంటుంది. ఈ బృందంలో చిన్న తరహా రైతులు, కౌలుదారులు, భూమి లేని వారు ఉన్నారు.

16.3. డైనమిక్స్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్:

గ్రామీణాభివృద్ధికి సంబంధించిన కథనాలకు-లేదా ప్రిస్క్రిప్షన్‌లకు కొరత లేదు. గత కథనాలలో 'కమ్యూనిటీ డెవలప్‌మెంట్', 'గ్రీన్ రివల్యూషన్' మరియు 'ఇంటిగ్రేటెడ్ గ్రామీణ అభివృద్ధి' ఉన్నాయి. ప్రస్తుత కథనాలలో 'కొత్త రెట్టింపు-హరిత విప్లవం', 'సుస్థిర వ్యవసాయం', 'గ్రామీణ జీవనోపాధి', గ్రామీణ పెట్టుబడులను ఆకర్షించే కార్యక్రమాల ప్రచారం, గ్రామీణ ఆర్థిక సంస్థల అభివృద్ధి మరియు గ్రామీణ సంస్థల అభివృద్ధి ఉన్నాయి.

ఈ కథనాలలో పొందుపరచబడిన గ్రామీణ అభివృద్ధి విధానం గురించిన క్లిష్టమైన ఎంపికలు:

రాష్ట్రం లేదా మార్కెట్; పెరుగుదల లేదా స్థిరత్వం; వ్యవసాయం లేదా వ్యవసాయేతర; అధిక లేదా తక్కువ సంభావ్య ప్రాంతాలు; పెట్టుబడి లేదా వినియోగం మొదలైన వాటిపై వ్యయం. వేర్వేరు ప్రదేశాలలో వేర్వేరు కథనాలు వర్తిస్తాయి, అయితే అభివృద్ధిపై ప్రస్తుత ఆలోచనకు అనుగుణంగా అన్నీ ఉండాలి. ఇంకా, ప్రస్తుతం ఆఫర్‌లో ఉన్న ప్రిస్క్రిప్షన్‌లు గ్రామీణ ప్రాంతాల్లో మార్పు యొక్క డిగ్రీ మరియు వేగాన్ని ఎల్లప్పుడూ క్యాప్చర్ చేయవు. అందువల్ల, ప్రపంచీకరణ, పట్టణీకరణ, గ్రామీణ స్థలం యొక్క 'వ్యవసాయీకరణ', పెరుగుతున్న గ్రామీణ వాతావరణాల వైవిధ్యం మరియు తక్కువ సంభావ్య ప్రాంతాల ప్రత్యేక సమస్యలు - ప్రత్యేకించి, చిన్న తరహా వ్యవసాయం వంటి సవాళ్లను ఎదుర్కోవటానికి కొత్త కథనాలు అవసరం. అపూర్వమైన మరియు నిర్వహించలేని ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నా రు. పేలవంగా పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలు మరియు దేశాలలో నిర్దిష్ట ప్రాంతాల సమస్యలు కూడా ఉంటాయి.

16.4. గ్రామీణాభివృద్ధికి సంబంధించిన ప్రాథమిక అంశాలు:

"భారతదేశం గ్రామాలలో నివసిస్తుంది" - మహాత్మా గాంధీ.

గ్రామీణ భారతదేశంలో దాదాపు 6,27,000 గ్రామాలలో ఉన్న జనాభాలో దాదాపు 70% మంది ఉన్నారు. భారతదేశంలోని ధనవంతులు & పేదలు మరియు పట్టణ మరియు గ్రామీణ జనాభా మధ్య విస్తారమైన అంతరం ఉంది. వయోజన గ్రామీణ జనాభాలో కేవలం 31% మందికి మాత్రమే సంస్థాగత రుణం అందుబాటులో ఉంది. గ్రామీణ

జనాభాలో 64% నుండి 97% మంది స్థానిక వడ్డీ వ్యాపారుల వంటి అనధికారిక మార్గాల బారిలో ఉన్నారు. ఇంకా, వారికి ఆహారం, నివాసం, తాగునీరు, పారిశుధ్యం, ఆరోగ్యం, విద్య మరియు గృహ సౌకర్యాలు వంటి కనీస సౌకర్యాలు కూడా లేవు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన జీవితాన్ని అందించడానికి మరియు సమాజంలోని ఈ అణగారిన వర్గాన్ని బలోపేతం చేయడానికి, సమగ్ర విధానం అవసరం. సమాజంలోని ఈ విభాగాన్ని చేరుకోవడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు భారత్ నిర్మాణ్ మొదలైన అనేక రకాల చర్యల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, మేము గ్రామీణ ప్రజల అవసరాలకు సరిపోలేము. వనరులలో అంతరాన్ని తగ్గించడానికి, ఈ దేశ నిర్మాణ కార్యకలాపాలలో పాలుపంచుకోవడానికి ప్రభుత్వం బ్యాంకులను ఆహ్వానిస్తోంది.

ఆర్థిక ప్రగతి అనేది అభివృద్ధికి ఆవశ్యకమైన అంశం అయినప్పటికీ, అభివృద్ధి అనేది పూర్తిగా ఆర్థిక దృగ్విషయం కాదు కాబట్టి ఇది ఒక్కటే కాదు. అంతిమ కోణంలో, ఇది ప్రజల జీవితాల భౌతిక మరియు ఆర్థిక వైపు కంటే ఎక్కువగా ఉండాలి. అందువల్ల, అభివృద్ధి అనేది మొత్తం ఆర్థిక మరియు సామాజిక వ్యవస్థల పునర్‌వ్యవస్థీకరణ మరియు పునర్–వ్యవస్థీకరణలతో కూడిన బహుమితీయ ప్రక్రియగా భావించబడాలి. ఆదాయాలు మరియు ఉత్పత్తిలో మెరుగుదలతో పాటు, ఇది సంస్థాగత, సామాజిక మరియు పరిపాలనా నిర్మాణాలలో, అలాగే జనాదరణ పొందిన వైఖరులలో మరియు అనేక సందర్భాల్లో, ఆచారాలు మరియు నమ్మకాలలో కూడా తీవ్రమైన మార్పులను కలిగి ఉంటుంది. చివరగా, అభివృద్ధిని సాధారణంగా జాతీయ సందర్భంలో నిర్వచించినప్పటికీ, దాని విస్తృతమైన సాక్షాత్కారానికి అంతర్జాతీయ ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ వ్యవస్థల్లో కూడా ప్రాథమిక మార్పులు అవసరం కావచ్చు. వేద ప్రార్థన, సర్వే సుఖినఃసంతు, సర్వే సంతు నిరామయఃా, అంటే, ప్రతి ఒక్కరూ (ఈ విశ్వంలో) సంతోషంగా మరియు ఆరోగ్యంగా ఉండాలి, అభివృద్ధి యొక్క ప్రపంచ మరియు బహుమితీయ స్వభావాన్ని హైలైట్ చేస్తుంది.

16.5. భారతదేశంలో గ్రామీణాభివృద్ధి దృక్పథం:

భారతదేశంలో గ్రామీణాభివృద్ధి దృక్పథం మరియు కార్యక్రమాలు భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ యొక్క కార్యక్రమాల ద్వారా మార్గనిర్దేశం చేయబడుతున్నాయి మరియు ప్రభావితమవుతాయి.

1974వ సంవత్సరం అక్టోబర్‌లో, ఆహార మరియు వ్యవసాయ మంత్రిత్వ శాఖలో భాగంగా గ్రామీణాభివృద్ధి శాఖ ఉనికిలోకి వచ్చింది. 18 ఆగస్ట్ 1979న, గ్రామీణాభివృద్ధి శాఖ కొత్త గ్రామీణ పునర్నిర్మాణ మంత్రిత్వ శాఖ హోదాకు పెంచబడింది. ఇది 23 జనవరి 1982న గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖగా పేరు మార్చబడింది.

1985వ సంవత్సరం జనవరిలో, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మళ్లీ వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ కింద ఒక శాఖగా మార్చబడింది, ఇది తరువాత సెప్టెంబర్ 1985వ సంవత్సరంలో వ్యవసాయ మంత్రిత్వ శాఖగా పేరు మార్చబడింది. జూలైలో 5, 1991 డిపార్ట్‌మెంట్ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖగా అప్‌గ్రేడ్ చేయబడింది. ఈ మంత్రిత్వ శాఖ క్రింద 2 జూలై 1992న వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ సృష్టించబడింది. 1995వ సంవత్సరం, మార్చిలో, గ్రామీణ ఉపాధి మరియు పేదరిక నిర్మూలన, గ్రామీణాభివృద్ధి మరియు బంజర భూముల అభివృద్ధి శాఖ అనే మూడు విభాగాలతో మంత్రిత్వ శాఖను గ్రామీణ ప్రాంతాలు మరియు ఉపాధి మంత్రిత్వ శాఖగా మార్చారు.

మళ్లీ, 1999లో గ్రామీణ ప్రాంతాలు మరియు ఉపాధి మంత్రిత్వ శాఖను గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖగా

మార్చారు. ఈ మంత్రిత్వ శాఖ పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు సామాజిక భద్రత లక్ష్యంగా విస్తృతమైన కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మార్పును ప్రభావితం చేసే ఉత్ప్రేరకంగా వ్యవహరిస్తోంది. సంవత్సరాలుగా, పొందిన అనుభవంతో, కార్యక్రమాల అమలులో మరియు పేదల అవసరాలకు అనుగుణంగా, అనేక కార్యక్రమాలు సవరించబడ్డాయి మరియు కొత్త కార్యక్రమాలు ప్రవేశపెట్టబడ్డాయి. గ్రామీణ పేదరికాన్ని నిర్మూ లించడం మరియు గ్రామీణ జనాభా ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారి జీవన నాణ్యతను మెరుగుపరచడం మంత్రిత్వ శాఖయొక్క ప్రధాన లక్ష్యం. గ్రామీణ జీవితం మరియు కార్యకలాపాల యొక్క వివిధ రంగాలకు సంబంధించిన కార్యక్రమాలను రూపొందించడం, అభివృద్ధి చేయడం మరియు అమలు చేయడం ద్వారా ఈ లక్ష్యాలు సాధించబడతాయి.

ఆర్థిక సంస్కరణల ఫలాలను సమాజంలోని అన్ని విభాగాలు పంచుకునేలా చేయడం కోసం గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యతకు కీలకమైన సామాజిక మరియు ఆర్థిక మౌలిక సదుపాయాల యొక్క ఐదు అంశాలు గుర్తించబడ్డాయి. అవి ఆరోగ్యం, విద్య, త్రాగునీరు, గృహాలు మరియు రోడ్లు. ఈ రంగాలలోని ప్రయత్నాలకు మరింత ఊపందుకునేందుకు ప్రభుత్వం ప్రధాన మంత్రి గ్రామోదయ యోజన (PMGY) ని ప్రారంభించింది మరియు PMGY లోని తాగునీరు, గృహ నిర్మాణం మరియు గ్రామీణ రహదారుల భాగాన్ని అమలు చేసే బాధ్యతను గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు అప్పగించారు.

తొమ్మిదవ ప్రణాళిక కాలంలో, గ్రామీణ పేదలకు పెరిగిన ప్రయోజనాలను అందించడానికి కార్యక్రమాల సామర్థ్యాన్ని పెంచేందుకు అనేక పేదరిక వ్యతిరేక కార్యక్రమాలు పునర్–నిర్మించబడ్డాయి. ఇంటిగ్రేటెడ్ గ్రామీణ అభివృద్ధి ప్రోగ్రామ్ (IRDP), గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు మరియు పిల్లల అభివృద్ధి (DWCRA), గ్రామీణ కళాకారులకు మెరుగైన టూల్‌కిట్‌ల సరఫరా (SITRA), గ్రామీణ యువత స్వయం ఉపాధి కోసం శిక్షణ (IRDP) విలీనం చేయడం ద్వారా స్వయం ఉపాధి కార్యక్రమాలు పునరుద్ధరించబడ్డాయి. TRYSEM, గంగా కళ్యాణ్‌యోజన (GKY), మిలియన్ వెల్స్ స్కీమ్ (MWS) మరియు స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్ గార్ యోజన (SGSY) అనే సమగ్ర స్వయం ఉపాధి పథకం.

